ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 7-7-2019 ఆదివారం సిటీ సంపుటి 45 సంచిక 328

రూ. 8-00. పేజీలు 16+16+32 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

శతకాధిరోహిత్

5 శతకాలు ఇలా..

దక్షిణాఫ్రికాపై	122 నాటౌట్
పాకిస్థాన్‌పై	140
ఇంగ్లాండ్‌పై	102
బంగ్లాదేశ్‌పై	104
శ్రీలంకపై	103

ప్రపంచకప్‌లో భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ పరుగుల ప్రవాహం అప్రతిహతంగా సాగిపోతోంది. లీగ్ దశ పూర్తయ్యేసరికే ఏకంగా 5 శతకాలతో అతను చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ చరిత్రలోనే ఒకే టోర్నీలో ఇన్ని శతకాలు బాదిన బ్యాట్స్‌మన్ మరొకరు లేరు. శనివారం శ్రీలంకపై అతను 103 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. రోహిత్‌తో పాటు మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ (111) కూడా సెంచరీ చేయడంతో 265 పరుగుల లక్ష్యాన్ని భారత్ 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. లీగ్ దశను ఘనవిజయంతో ముగించిన భారత్.. నాకౌట్ సమరానికి మరింత ఉత్సాహంతో సిద్ధమైంది. ఎంతకీ తీరని పరుగుల దాహంతో సాగిపోతున్న రోహిత్.. ఈ మ్యాచ్‌లో మరెన్నో రికార్డులు బద్దలు కొట్టాడు.

5 ఒక ప్రపంచకప్‌లో అత్యధిక శతకాలు (5) బాదిన క్రికెటర్ రోహిత్ శర్మే. 2015లో నాలుగు శతకాలతో సంగక్కర నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు.

6 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక శతకాల రికార్డును రోహిత్ సమం చేశాడు. ఆరు ప్రపంచకప్‌లు ఆడిన సచిన్.. 44 ఇన్నింగ్స్‌ల్లో 6 శతకాలతో రికార్డు నెలకొల్పాడు. రెండో ప్రపంచకప్ ఆడుతున్న రోహిత్.. 16 ఇన్నింగ్స్‌ల్లోనే 6 శతకాలు బాదడం విశేషం.

647 ఈ ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ చేసిన పరుగులు. 9 ఇన్నింగ్స్‌ల్లో అతను ఈ ఘనత సాధించాడు. ఇంకో 27 పరుగులు చేస్తే.. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా సచిన్ (2003లో 673) పేరిట ఉన్న రికార్డును బద్దలు కొడతాడు.

3 ప్రపంచకప్‌లో అత్యధిక రెండో ఇన్నింగ్స్ సెంచరీలు (3) చేసిన బ్యాట్స్‌మన్ రోహితే. అతను ఈ టోర్నీలోనే దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, శ్రీలంకలపై ఛేదనల్లో శతకాలు సాధించాడు.

10 వన్డేల్లో ఒక ఏడాది వ్యవధిలో అత్యధిక శతకాలు (10) సాధించిన ఆటగాడు రోహితే.

వివరాలు స్పోర్ట్స్ లో

మహేశ్వరం నియోజకవర్గంలోని రంగనాయకుల కాలనీలో శనివారం పార్టీ కార్యకర్త సోనీబాయి ఇంట్లో అల్పాహారం తీసుకుంటున్న భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా, రాష్ట్రాధ్యక్షుడు లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

తెలంగాణలో భాజపా జెండా ఎగరేద్దాం

- అందరి సంకల్పం అదే కావాలి
- రాబోయే ప్రభుత్వం మనదే అవ్వాలి
- పార్టీ శ్రేణులకు జాతీయాధ్యక్షుడు అమిత్‌షా దిశానిర్దేశం 3లో
- భాజపాలో చేరిన మాజీ సీఎం నాదెండ్ల, సీనియర్ ఐఏఎస్ చంద్రవదన్

సంక్షోభం..

కర్ణాటకలో రాజకీయ కల్లోలం

- 13 మంది ఎమ్మెల్యేల రాజీనామా
- అదే బాటలో మరో 10 మంది
- స్పీకర్ నిర్ణయం కోసం నిరీక్షణ
- ఏ క్షణంలోనైనా కూలనున్న కాంగ్రెస్- జేడీఎస్ సర్కారు

ఈనాడు డిజిటల్, బెంగళూరు

కర్ణాటకలో కుమారస్వామి ప్రభుత్వం రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. నిరుడు జూన్‌లో కొలువుదీరిన నాటి నుంచి ఒడిదొడుకుల్లో నడుస్తున్న సంకీర్ణ సర్కారు చివరి దశకు చేరుకుంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వారం కిందటే కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు రాజీనామా చేశారు. శనివారం ముగ్గురు జేడీఎస్ సభ్యులతో సహా 13 మంది ఎమ్మెల్యేలు రాజీనామాలను సమర్పించి ప్రకంపనలు సృష్టించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్- దళ్ మధ్య సమన్వయం మరింత జటిలమైంది. రెండు పార్టీల్లోని పలువురు ఎమ్మెల్యేలు అధిష్ఠానాల మాట వినిపించుకోవడం లేదు. దళ్ అధ్యక్షుడు దేవేగౌడ, కాంగ్రెస్- జేడీఎస్ సమన్వయ సమితి అధ్యక్షుడు సిద్ధరామయ్యతో పాటు రెండు పార్టీల కీలక నేతలు బెంగళూరులోనే ఉన్నా తమ ఎమ్మెల్యేల రాజీనామాలను నిలువరించలేకపోయారు.

రాజీనామాల పర్వం కొనసాగిందిలా..

శనివారం ఉదయం కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రామలింగారెడ్డి నేతృత్వంలో పది మంది ఎమ్మెల్యేలు, జేడీఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు హెచ్.విశ్వనాథ్ నేతృత్వంలో (మిగతా 2లో)

ప్రస్తుత సంఖ్యా బలం		రాజీనామాలు.. ఆమోదిస్తే
మొత్తం స్థానాలు : 224	★ కాంగ్రెస్ తరపున గెలిచిన రమేశ్‌కుమార్ స్పీకర్‌గా ఉన్నారు.	మొత్తం స్థానాలు : 210
మేజిక్ నంబరు : 113		మేజిక్ నంబరు : 105
మైత్రి కూటమి బలం : 118		మైత్రికూటమి బలం : 104



తెలంగాణ నయాగరా

ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత జలపాతం పరవళ్లు తొక్కుతోంది. ఎగువన ఛత్తీస్‌గఢ్‌లో కురిసిన వర్షానికి చీకుపల్లి వాగుకు నీటి ఉధృతి పెరిగింది. దీంతో ఈ వాగుపై ఉన్న బొగత జలపాతానికి భారీగా వరద చేరుతోంది. జలపాతం హొయలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.

-న్యూస్‌టుడే, వాజేడు

టీఆర్‌టీ అభ్యర్థులకు తీపికబురు

- ఎంపికైన వారికి త్వరలో పోస్టింగులు
- నియామక ఉత్తర్వుల మార్గదర్శకాలపై జీవో జారీ
- కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు
- ప్రస్తుతానికి సుమారు 3 వేల మందికి అవకాశం

ఈనాడు, హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పరీక్ష(టీఆర్‌టీ)లో ఎంపికై, నియామక ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ప్రభుత్వం ఎట్టకేలకు తీపికబురు చెప్పింది. వారికి కొలువులు ఇచ్చేందుకు అవసరమైన మార్గదర్శకాలపై శనివారం జీఓ జారీ చేసింది. కలెక్టర్లు ఛైర్మన్లుగా జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ఆ కమిటీలు త్వరలో కౌన్సెలింగ్ నిర్వహించి, ఎంపికైన వారు ఏ పాఠశాలలో పనిచేయాలో పేర్కొంటూ ఉత్తర్వులు ఇవ్వనున్నాయి. న్యాయస్థానంలో యథాతథ స్థితి ఉత్తర్వులు(స్టే) ఉన్నందున దాదాపు 3 వేల మందికే ప్రస్తుతానికి కొలువులు దక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి. (మిగతా 2లో)

సుపరిపాలనకు సూచీ

దేశానికి ఆదర్శంగా, అత్యంత పటిష్ఠంగా పురపాలక చట్టం

- ఎన్నికలకు ముందే సిద్ధం
- సత్వరమే సచివాలయ శాఖల తరలింపు
- సర్వహంగులతో సచివాలయ, శాసనసభ కొత్త భవనాల నిర్మాణం
- సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్
- నేడూ కొనసాగనున్న సమావేశం

ఈనాడు, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ నూతన పురపాలక చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, అత్యంత పటిష్ఠంగా దీనిని రూపొందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. కొత్త చట్టం అత్యుత్తమ పాలనకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. పురపాలక ఎన్నికలకు ముందే దీనిని సిద్ధం చేస్తామని తెలిపారు. సర్వహంగులతో సచివాలయం, శాసన సభ కొత్త భవనాల నిర్మాణం చేపడతామన్నారు. సచివాలయంలో శాఖల తరలింపు ప్రక్రియను వెంటనే చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. కొత్త పురపాలక చట్టం రూపకల్పన, సచివాలయ నిర్మాణం తదితర అంశాలపై సీఎం కేసీఆర్ శనివారం ప్రగతిభవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. దాదాపు ఆరు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో మంత్రులు జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, సీఎం ముఖ్యకార్యదర్శి నర్సింగరావు, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు అధర్ సిన్హా, సునీల్‌శర్మ, స్మితాసబర్వాల్, భూపాల్‌రెడ్డి, గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు పురపాలక చట్టం ముసాయిదాను సీఎంకు అందించారు. దానిని పరిశీలించిన సీఎం.. పేరాల వారీగా వాటిపై చర్చించారు. చట్టంలో చేర్చాల్సిన పలు అంశాలను సూచించారు. (మిగతా 2లో)

మున్సిపల్ ఎన్నికలు ఆగస్టు తొలి వారంలో?

- ఉన్నతాధికారులతో ఈసీ భేటీ
- బందోబస్తుకు సిద్ధమని డీజీపీ వెల్లడి
- ఓటర్ల తుది జాబితాలు 14కు సిద్ధం 3లో

రూ. 50,000 పైబడిన లావాదేవీలపై

పాన్ బదులు ఆధార్

ఖాతాదారులకు వెసులుబాటు

వివరాలు బిజినెస్ పేజీలో

విద్యావనంలో విష వృక్షం

- బాసర ఆర్జీయూకేటీలో హెచ్‌వోడీ లైంగిక వేధింపులు
- మార్కులు వేస్తానంటూ విద్యార్థినులకు ప్రలోభాలు
- బాలికల వసతి గృహంలోనే తిష్ఠ
- పదుల సంఖ్యలో బాధితులు

16లో

కాలువ ద్వారా అన్నారం బ్యారేజీలోకి వెళుతున్న ప్రవాహం

అన్నారానికి అమృతధార..!

- మేడిగడ్డ నుంచి అన్నారానికి చేరిన నీరు
- కాళేశ్వరంలో మరో ముందడుగు

2లో

కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి కాలువలోకి దూకుతున్న జలం ★ అన్నారం బ్యారేజీలోకి చేరుతున్న నీరు

అన్నారానికి అమృతధార..!

- మేడిగడ్డ నుంచి అన్నారానికి చేరిన నీరు
- కాళేశ్వరంలో మరో ముందడుగు

ఈనాడు, హైదరాబాద్ – మహదేవ్‌పూర్, కాళేశ్వరం, న్యూస్‌టుడే ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ బ్యారేజీ నుంచి కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా ఎత్తిపోసిన నీరు అన్నారం బ్యారేజీకి చేరింది. ఒక మోటారుతో ప్రారంభించి మూడు మోటార్ల వరకు పరీక్షిస్తూ నీటిని విడుదల చేశారు. ఇక్కడ ఎత్తిపోసిన నీరు సుమారు 14 కి.మీ గ్రావిటీ కాలువ ద్వారా అన్నారం బ్యారేజీకి చేరింది. అన్నారం బ్యారేజీలో నీటి నిల్వ అవసరమైన మట్టానికి చేరిన తర్వాత అక్కడి పంపుహౌస్‌లోని పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తారు. దీనికి వారం నుంచి పది రోజుల సమయం పట్టే అవకాశముంది. దీని నుంచి సుందిళ్ల బ్యారేజీకి, అక్కడి నుంచి ఎల్లంపల్లికి మళ్లించాల్సి ఉంటుంది.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి గత నెల 21న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోత్సవం చేశారు. అప్పటికి గోదావరిలోగానీ, ప్రాణహిత నుంచి గానీ ప్రవాహం లేదు. బ్యారేజీ వద్ద కొన్ని గేట్లను మూసి పంపుహౌస్ వద్ద నదికి అడ్డుకట్ట వేసి కొంత నీటిని నిల్వ చేసి ఒక పంపు ద్వారా నీటిని బయటకు వదిలారు. అప్పటి నుంచి పంపులను పూర్తిస్థాయిలో నిర్వహించే ప్రయత్నం జరుగుతోంది. అయితే, ప్రాణహిత నుంచి వరద రాగానే నీటిని మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, ఈ సీజన్‌లో మధ్యమానేరు వరకు నీటిని మళ్లించాల్సిందేనని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టంచేయడంతో మేడిగడ్డ పంపుహౌస్ నుంచి అన్నారం రిజర్వాయర్‌కు నీటిని మళ్లించడానికి ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. కాళేశ్వరం ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.కృష్ణారెడ్డి, సంబంధిత ఇంజినీర్లు గత మూడు రోజులుగా మేడిగడ్డ పంపుహౌస్ వద్దే మకాం వేసి శుక్రవారం రాత్రి ఒకటి, ఆరో మోటార్ల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ నీరు కాలువ ద్వారా అన్నారం బ్యారేజీలోకి చేరింది. శనివారం సాయంత్రం వరకు ఒక పంపును, తర్వాత రెండు పంపులను నడిపారు. శనివారం రాత్రి మూడు పంపులను నడుపుతామని సంబంధిత ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇక్కడ ఒక్కొక్కటి 40 మెగావాట్ల సామర్థ్యంతో 11 పంపులున్నాయి. ఒక్కో పంపు ద్వారా 2,200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తిపోస్తారు. అన్నారం బ్యారేజీలో తగిన నీటిమట్టం రాగానే. . పంపుహౌస్ నిర్వహణ మొదలవుతుంది. మరోవైపు క్రమంగా ప్రాణహిత నుంచి గోదావరికి వచ్చి చేరే ప్రవాహం పెరుగుతోంది. శనివారం ఉదయం 18 వేల క్యూసెక్కుల వరకు ఉండగా.. అది ఇంకా పెరుగుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్ఈ సుధాకర్‌రెడ్డి, ఈఈ రమణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రకాశ్ తదితరులు పంపుహౌస్ నుంచి నీటి మళ్లింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. మరో మూడురోజుల్లో ఆరుపంపులు వెట్‌రన్ పూర్తిచేసి గ్రావిటీ కాలువలో నీటిని ఎత్తిపోసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీలో 85 గేట్లకుగాను శనివారం సాయంత్రం వరకు 30 గేట్లను మూసివేసి నీటిని ఒడిసిపడుతున్నారు.

మూల మూలల శ్లోకాలు వెదకొద్దు!

1869 - 2019 మహాత్ముడి 150వ జయంతి వేడుకలు

1921లో ఆంధ్ర ప్రాంత పర్యటనకు వచ్చిన గాంధీజీ ఏప్రిల్ 6న గుడివాడ పట్టణానికి చేరుకున్నారు. ఆయన కోసం ఉదయం ఆరున్నరకే దాదాపు 3 వేల మంది ఎదురు చూస్తుండటంతో ఆశ్చర్యపోయి.. మీలో పంచములు ఎంత మంది ఉన్నారో చేతులెత్తమని కోరారు. ఎక్కువ మంది సభకు వెలుపలే ఉన్నా సభలో కూడా దాదాపు 100 మంది ఉండటం చూసి సంతోషించిన ఆయన.. ఆనాడు చేసిన ప్రసంగం నుంచి...

"నేనిక్కడికి ముఖ్యంగా ఆదిమాంధ్రుల కోసమే వచ్చాను. అస్పృశ్యత అనే పాపానికి ఒడిగట్టకుండా మీరు కలిసి కూర్చున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. తోటి మానవులను అంటరానివారిగా చూడటం కంటే మహాపాతకం, దైవద్రోహం మరోటి ఉండదు. నేను సనాతన ధర్మానుష్ఠానపరుడినే. హిందూ ధర్మశాస్త్రాలను కొంత వరకూ పరిశోధించిన వాడిని కూడా. కానీ మానవుడిని అస్పృశ్యుడిగా చూడమని ఎక్కడా విధించి లేదు. మత ధర్మాల పేరుతో జరిగే మహా దుష్టకార్యాలన్నింటినీ సమర్థించటానికి ఏ మూలనో ఒక శ్లోకాన్ని వెదికి పట్టుకోవటం మనకు ఆచారమైపోయింది. ఇది సమర్థనీయం కాదు. చిన్నతనంలో సంస్కృతం చదువుకునేటప్పుడు ఓ చిన్న శ్లోకాన్ని బోధించారు. అందులో గోమాంస భక్షణ ప్రస్తావన ఉంది. అంత మాత్రాన అది హిందూ మతసమ్మతమని ఎవరు చెప్పగలరు? అహంకారపూరితమైన అస్పృశ్యతా పాపం చేస్తున్న అగ్రకులంలో పుట్టటం కంటే రోగిష్ఠిగా పుట్టటానికే నేను ఇష్టపడతాను. మోక్షం సిద్ధించటానికి మరో జన్మ ఎత్తాలంటే నన్ను పంచమునిగానే పుట్టించమని భగవానుడిని ప్రార్థిస్తా"

సెప్టెంబరు తొలి వారంలో గిరిజన వర్సిటీ తరగతులు!

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో మరో కేంద్రీయ విశ్వవిద్యాలయమైన గిరిజన వర్సిటీ ఈ ఏడాదిలోనే ప్రారంభం కానుంది. సెప్టెంబరు మొదటి వారం నుంచి విద్యాసంవత్సర తరగతులు ప్రారంభించేందుకు ఎలాంటి సాంకేతిక అడ్డంకులు లేవని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) కేంద్రానికి నివేదిక పంపింది. ములుగు జిల్లా జాకారంలోని గిరిజన యువజన శిక్షణ కేంద్రంలో 2019-20 విద్యాసంవత్సరానికి తరగతులు ప్రారంభించనుంది. ఈ మేరకు ప్రవేశ ప్రకటన విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.

తెలంగాణ గిరిజన వర్సిటీని ఈ ఏడాదిలోనే ప్రారంభించాలని కేంద్ర మానవ వనరులశాఖ కార్యదర్శి రెడ్డి సుబ్రమణ్యం గతవారం సమీక్షలో ఆదేశించారు. తరగతుల ప్రారంభానికి సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్రానికి అందజేయాలని హెచ్‌సీయూ వీసీని ఆదేశించారు. పూర్తిస్థాయి అధ్యయనం తరువాత తరగతులు ప్రారంభించేందుకు ఎలాంటి సాంకేతిక అడ్డంకులేవని కేంద్రానికి నివేదించారు. సెప్టెంబరు మొదటివారంలో తరగతులు ప్రారంభించేలా నోటిఫికేషన్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

హెచ్‌సీయూ సానుకూలంగా నివేదిక ఇవ్వడంతో గిరిజన వర్సిటీ ప్రారంభానికి అడ్డంకులు తొలగిపోయాయి. ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుకు బిల్లును వచ్చే మంత్రిమండలిలో ప్రవేశపెట్టే అవకాశాలున్నట్లు తెలిసింది. రాష్ట్రానికి చెందిన గిరిజనులకు ఇందులో రిజర్వేషన్లు ఇవ్వాలని ఇప్పటికే తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ విజ్ఞప్తి చేసింది.

తేలిక పాటి వర్షాలే

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో అక్కడక్కడ తేలిక పాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారి రాజారావు తెలిపారు. ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్ ప్రాంతాల్లో 7.6 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఉంది. శనివారం 202 ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి.

గ్రూప్-2&3 SI-PC
TET & GURUKULA LONG TERM
RRB NTPC BATCHES
హోలిస్టిక్ THE BEST అకాడమీ
HANAMKONDA. 8341116915, 83175 31594

New Batch Starts on 7th July for
ECET
Regular / Backlog Subjects
SUB-ENGG.
Regular / Weekend Batches
SAIMEDHA
Koti, Hyd. 9246212138

సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

ముగ్గురు దళ్ సభ్యులు విధానసభలోని స్పీకర్ రమేశ్ కుమార్ కార్యాలయానికి చేరుకున్నారు. స్పీకర్ లేకపోవటంతో వారంతా ఆ విభాగ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సమయంలోనే కాంగ్రెస్ మంత్రి డి.కె.శివకుమార్ స్పీకర్ కార్యాలయానికి చేరుకుని అసమ్మతీయులను సముదాయించినా నిష్ఫలమే అయింది. వారంతా నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ వాజూబాయివాలాకు కూడా తమ రాజీనామాలను అందజేశారు.

ప్రభుత్వ పతనానికి అవసరమైన సంఖ్యపై సరిగ్గా లెక్కలు వేసుకుని మరీ కాంగ్రెస్, జేడీఎస్ సభ్యులు రాజీనామా చేశారు. ఈనెల 1న రాజీనామా చేసిన ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ చెప్పిన కారణం సహేతుకం కాదని సర్దిచెప్పిన కాంగ్రెస్‌కు ఈసారి ఆ అవకాశం లేకుండా చేశారు. పార్టీ నిర్లక్ష్యాన్ని నేరుగా ఎత్తిచూపారు. ప్రభుత్వం తన కర్తవ్యాలను నిర్వహించడం లేదని జేడీఎస్ అసమ్మతీయులు విమర్శించారు. రామలింగారెడ్డి బృందం నిర్ణయాన్ని నేతలు నిలువరించలేకపోయారు.

11 మంది రాజీనామాలను స్వీకరించాం..

రాజ్‌భవన్‌కు వారంతా వెళ్లాక స్పీకర్ తాను 11 మంది ఎమ్మెల్యేల రాజీనామాలను మాత్రమే స్వీకరించినట్లు ప్రకటించటం గమనార్హం. 'నేను వ్యక్తిగత పనులపై స్వగ్రామానికి వెళ్తున్నా. మంగళవారం ఈ రాజీనామాలపై విచారణ చేపడతా'నని స్పీకర్ ప్రకటించారు. ఆదివారం మరో పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసే అవకాశాలున్నాయి. రాజీనామాల ప్రక్రియ ఊపందుకోవడంతో విధానసభలో పార్టీల లెక్కలు తారుమారవనున్నాయి. భాజపా అధికారానికి చేరువయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

అమెరికా నుంచి వస్తున్న సీఎం కుమార

ముఖ్యమంత్రి కుమారస్వామి ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. అక్కడినుంచి ఆదివారం బయలుదేరాల్సిన ఆయన శనివారమే తిరుగుముఖం పట్టారు.

బెంగళూరులో గవర్నర్ వాజూబాయివాలాను కలిసిన కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేల బృందం

విదేశాల్లోనే ఉన్న పీసీసీ అధ్యక్షుడు దినేశ్ గుండూరావు తన పర్యటనను అర్ధంతరంగా ముగించుకుంటున్నారు. మరో వైపు దిల్లీలో కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, గులాంనబీ ఆజాద్ తదితరులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఎమ్మెల్యేల రాజీనామాలను స్పీకర్ ఆమోదిస్తే సంకీర్ణ సర్కారు బలం తగ్గుతుంది. ఈ నెల 12 నుంచి నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో బల నిరూపణకు భాజపా పట్టుబడితే రాజకీయ మార్పు తథ్యం. ఇద్దరు స్వతంత్రులు భాజపాకు మద్దతిస్తారనే వదంతులూ వస్తున్నాయి. సంకీర్ణం స్థానంలో యడ్యూరప్ప నేతృత్వంలో కొత్త ప్రభుత్వం తథ్యమని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

'మోదీ కనుసన్నల్లో ప్రజాస్వామ్య హననం'

ఈనాడు, దిల్లీ: కర్ణాటకలో ఎమ్మెల్యేలను కొనడం ద్వారా ప్రధానమంత్రి మోదీ ప్రజాస్వామ్య హననానికి తెర తీశారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా ధ్వజమెత్తారు. కర్ణాటకలోని పరిణామాలపై కాంగ్రెస్ సీనియర్ నేతలు పి.చిదంబరం, మల్లికార్జునఖర్గే, ఏకే ఆంటోనీ, గులాంనబీ ఆజాద్, అహ్మద్‌పటేల్‌లు సమావేశమై చర్చించారు. సమావేశం అనంతరం పార్టీ అధికార ప్రతినిధి రణ్‌దీప్‌సింగ్ సూర్జేవాలా మాట్లాడుతూ.. ఇదంతా మోదీ, భాజపా అగ్రనాయకత్వం కనుసన్నల్లో జరుగుతోందని ధ్వజమెత్తారు.

ఇంజినీరింగ్‌కు అప్రెంటిస్‌షిప్ తప్పనిసరి

సాంకేతిక విద్యపై బీవీఆర్ మోహన్‌రెడ్డి కమిటీ సూచన

ఈనాడు, హైదరాబాద్: 'ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు బాగా పెరగాలన్నా, పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవాలన్నా అప్రెంటిస్‌షిప్‌ను తప్పనిసరి చేయాలి. దీన్ని వచ్చే అయిదు సంవత్సరాల్లో అందరికీ పూర్తి శాతం అమలుచేయాలి' అని ఐఐటీ హైదరాబాద్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్‌గా ఉన్న బీవీఆర్ మోహన్‌రెడ్డి.. అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ)కి సూచించారు. దేశంలో ఇంజినీరింగ్ విద్య- ప్రభుత్వ ప్రణాళిక ఎలా ఉండాలో సూచిస్తూ నివేదిక ఇవ్వాలంటూ ఆయన ఆధ్వర్యంలో కమిటీని ఏఐసీటీఈ నియమించింది. సూచనలను ఆమోదించింది.

కమిటీ సూచనల్లో ముఖ్యమైనవి..

- దేశవ్యాప్తంగా 2020 నుంచి కొత్త ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదు. అదనపు సీట్లు మంజూరు చేయవద్దు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సీట్ల సంఖ్యపై ఏఐసీటీఈ సమీక్షించి నిర్ణయం తీసుకోవాలి.
- ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఉద్యోగాలు పొందే నైపుణ్యాలు లేవంటే..అందులో అధ్యాపకుల పాత్ర కూడాఉంది. వారికి నాణ్యత అభివృద్ధి కార్యక్రమం (క్యూఐపీ)కింద ఐఐటీ, ఎన్ఐటీ ఆచార్యులతో శిక్షణ ఇప్పించాలి. ఉపాధ్యాయ విద్యపై సర్టిఫికెట్/డిప్లొమా/డిగ్రీ కోర్సు ఉండాలి.
- పరిశ్రమలు- విద్యాసంస్థల మధ్య అనుసంధానం పెంచేందుకు ప్రయోగాత్మకంగా 20 నేషనల్ నాలెడ్జి ఫంక్షనల్ హబ్స్(ఎన్‌కేఎఫ్‌హెచ్) ఏర్పాటు చేయాలి.
- ప్రస్తుతం పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్(ఏటీఎల్) పేరిట ప్రయోగశాలలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తోంది. అదే మాదిరిగా ప్రతి ఇంజినీరింగ్ కళాశాలలోనూ ఉండాలి.
- అంతటాకలిపి 437 పేర్లతో బీటెక్ కోర్సులు ఉన్నాయి. వాటిని 20 ప్రధాన కోర్సులుగా మార్చాలి.

ADMISSION NOTIFICATION
FOR B-CATEGORY SEATS INCLUDING NRI
CHAITANYA BHARATHI INSTITUTE OF TECHNOLOGY (CBIT)
Chaitanya Bharathi P.O., CBIT Campus, Kokapet Village, Ranga Reddy District, Hyderabad - 500 075.
MAHATMA GANDHI INSTITUTE OF TECHNOLOGY (MGIT)
Chaitanya Bharathi P.O., MGIT Campus. Kokapet (Village), Ranga Reddy District, Hyderabad – 500 075
Mobile: 70321-67024 ; 72070-03276 ; 70956-37893
Applications are called for "B" Category Seats for the academic year 2019-20 for admission into B.E./B.Tech Courses in CBIT & MGIT through Online process. Separate Applications and instructions are available on the following Web Sites from 07.07.2019 to 15.07.2019.
1)www.cbit.ac.in (or) cbit.bcategory-admissions2019.com for CBIT
2)www.mgit.ac.in (or) mgit.bcategory-admissions2019.com for MGIT
Applications can be uploaded to the above websites from 8 AM on 07.07.2019 onwards upto 9 PM on 15.07.2019 (or) to submit applications at City Office, H.No. 3-5-925/2b, Narayanaguda, Hyderabad - 029.
Last date for uploading/submission of applications is upto 09:00 PM on 15.07.2019.
Note: Separate applications for CBIT and MGIT should be uploaded / submitted.
Date: 07.07.2019
Sd/-
President, CBIT & Secretary, MGIT.

సుపరిపాలనకు సూచీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణ ఎన్నో అంశాల్లో దేశానికి దిక్సూచిగా ఉంది. మన విధానాలు, పథకాలు, కార్యక్రమాలను కేంద్రం, ఇతర రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయి. పురపాలక చట్టాన్ని ఇదే కోవలో రూపొందిస్తున్నాం. కాలానుగుణంగా పాత చట్టాల్లో మార్పులు చేసుకున్నప్పుడే గుణాత్మక పాలన అందించగలం. చట్టం ద్వారా ప్రభుత్వం పారదర్శకతతోపాటు పౌరులకు మెరుగైన సేవలు అందిస్తుంది. ప్రజాప్రతినిధులకు హక్కులు, బాధ్యతలను తెలియజేస్తుంది. పట్టణాలు, నగరాల అభ్యున్నతికి పటిష్ఠమైన చర్యలు చేపట్టే దిశగా ఉంటుంది. పురపాలక చట్టానికి అవసరమైన అన్ని అంశాలను ఇందులో చేర్చాలి" అని సూచించారు.

సచివాలయ నిర్మాణంపై..

కొత్త సచివాలయం, శాసన సభ నిర్మాణాలపై సమీక్షలో సీఎం చర్చించారు. రెండు భవన సముదాయాల సమూనాలను పరిశీలించారు. వాటిలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలన్నారు. కొత్త నిర్మాణాల దృష్ట్యా సచివాలయంలో ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేతను త్వరగా చేపట్టాలని సీఎం సూచించినట్లు తెలిసింది. కూల్చివేత నిర్ణయం దృష్ట్యా శాఖల తరలింపు ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. శాఖల తరలింపునకు రెండు నెలల వరకు గడువు ఇచ్చిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. అంత సమయం అవసరం లేదని, పక్షం రోజుల్లోనే శాఖల తరలింపు ప్రక్రియ పూర్తి కావాలని సూచించారు. నూతన సచివాలయం, శాసనసభ అనుకున్న గడువు మేరకే పూర్తి కావాలని సీఎం చెప్పారు.

విభజన అంశాలపై..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య విభజన అంశాలపై జరుగుతున్న భేటీలపై సీఎం చర్చించారు. తొమ్మిది, పదో షెడ్యూళ్ల సమావేశాల అనంతరం రూపొందించిన నివేదికను ఈ సందర్భంగా సీఎంకు అధికారులు అందజేశారు. ఏపీలో బడ్జెట్ సమావేశాల అనంతరం ఇద్దరు ముఖ్యమంత్రులు, అధికారుల భేటీ జరుగుతుందని కేసీఆర్ ఈ సందర్భంగా సూచనప్రాయంగా చెప్పారని తెలిసింది. ఆయా అంశాలపై ఆదివారంసైతం సీఎం సమావేశంకొనసాగించనున్నారు.

కరీంనగర్ మేయరుకు సీఎం అభినందనలు

రూపాయికి అంత్యక్రియలు, రూపాయికి రోగనిర్ధారణ పరీక్షల వంటి కార్యక్రమాలను చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కరీంనగర్ నగర పాలక సంస్థ మేయరు సర్దార్ రవీందర్‌సింగ్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించారు. కరీంనగర్ నగర పాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి పనులపై రూపొందించిన 'ప్రగతి నివేదిక'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము
పరిపాలనా భవనము, రాజేంద్రనగర్, హైదరాబాద్ – 500030
2019-20 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సుల ప్రవేశము కొరకు కౌన్సిలింగ్ తేదీల ప్రకటన
ప్రవేశ ప్రకటన నెం. 5502/ఎగ్జామ్స్/డిప్లొమ అడ్మిషన్స్/2019 తేది: 06-07-2019
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లలో మరియు విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రీయ వ్యవసాయ డిప్లొమా కోర్సులకు మరియు మూడు సంవత్సరముల డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సులకు 2019-20 విద్యా సంవత్సరంలో ప్రవేశం కొరకు కౌన్సిలింగ్ తేదీలను, ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.pjtsau.edu.in లో చూడగలరు.
Dr. ఎస్. సుధీర్ కుమార్, రిజిస్ట్రార్.

డాక్టర్ సీటు రాలేదంటే
మీకు రాదని కాదు.. నేర్చుకోవాల్సింది ఇంకా ఉందని.
డాక్టర్స్‌గా మార్చుతోంది న్యూవిజన్.. లాంగ్ టర్మ్ ప్రోగ్రామ్‌తో..
NEET-2020
LONG TERM COACHING
Classes Started on 28-06-2019
మరోసారి నీట్ రాస్తున్నవారికి ఘనవిజయాన్నిస్తున్న అద్భుత ప్రోగ్రామ్
Limited Seats
Appeared for NEET 82 Expected Seats 33
NEW VISION MEDICAL ACADEMY
KHAMMAM. ✆ : 9640920394, 8977432233.

టీఆర్‌టీ అభ్యర్థులకు తీపికబురు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా ఉపాధ్యాయ ఖాళీలు ఉండటంతో ప్రభుత్వం 2017 నవంబరులో 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి(టీఆర్‌టీ) ప్రకటన జారీ చేసింది. పరీక్షల నిర్వహణ సహా ఇతరత్రా ప్రక్రియ 2018-19 విద్యా సంవత్సరంలోనే దాదాపు పూర్తయింది. 2019-20 విద్యా సంవత్సరం ప్రారంభానికి నియామక ఉత్తర్వులు ఇస్తారని అభ్యర్థులు ఊహించారు. అకస్మాత్తుగా విద్యా వాలంటీర్ల నియామకానికి విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆందోళనకు గురైన అభ్యర్థులు నిరసన దీక్షలు చేపట్టారు. ప్రగతి భవన్ ముట్టడికి యత్నించారు.

సంతకం చేసిన నాలుగున్నర నెలలకు జీఓ

విద్యాశాఖ మంత్రిగా జగదీష్‌రెడ్డి ఫిబ్రవరి 21న బాధ్యతలు స్వీకరించారు. అదే రోజు టీఆర్‌టీ నియామకాలపై మార్గదర్శకాల జారీకి సంబంధించిన దస్త్రంపై సంతకం చేశారు. అది జరిగి దాదాపు నాలుగున్నర నెలలు గడిచినా జీఓ విడుదలకు నోచుకోలేదు. దీంతో

అభ్యర్థులు మరింత ఆందోళనకు గురయ్యారు. నిత్యం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లినా నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ పరిణామాలతో త్వరగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రిని ఆదేశించారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి నియామక మార్గదర్శకాలపై శనివారం సాయంత్రం జీఓ జారీ చేశారు.

న్యాయ వివాదాలతో ఆటంకాలు

టీఆర్‌టీ ప్రకటన ప్రకారం 8,792 ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. ఇప్పటివరకు టీఎస్‌పీఎస్‌సీ 7,414 ఖాళీలకు సంబంధించి ఎంపికైన వారి జాబితాను మాత్రమే ప్రకటించింది. కోర్టు వివాదాల కారణంగా మిగిలినవి ప్రకటించలేదు. ఎస్‌జీటీల్లో కొందరు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో రెండింటికీ ఎంపిక కావడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైన నేపథ్యంలో ఆ నియామకాలపై న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈ క్రమంలో న్యాయ వివాదాలు లేని, ముఖ్యంగా స్కూల్ అసిస్టెంట్ల ఖాళీలు దాదాపు 3 వేల వరకు ప్రస్తుతం భర్తీ అయ్యే అవకాశాలున్నాయి.

మార్గదర్శకాలు ఇవీ

- కలెక్టర్ ఛైర్మన్, జేసీ వైస్ ఛైర్మన్, డీఈఓ కార్యదర్శి మరొకరు సభ్యునిగా పూర్వ జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ కౌన్సెలింగ్ నిర్వహించి నియామక ఉత్తర్వులు ఇస్తుంది.
- పాత జిల్లాల వారీగా ఎంపికైన అభ్యర్థులు, రోస్టర్, ర్యాంకు తదితర వివరాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ అందిస్తారు.
- పాత జిల్లా డీఈఓలు, కొత్త జిల్లాల డీఈఓల నుంచి ఖాళీలు, సబ్జెక్టు, మాధ్యమం, ప్రాంతం వారీగా సమాచారం తీసుకోవాలి.
- మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలకు(నాలుగో కేటగిరీ) ప్రాధాన్యం ఇవ్వాలి.
- విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని నియామకాలు జరపాలి.
- ఎంపికైన వారిజాబితాను డీఈఓ వెబ్‌సైట్లో ఉంచాలి.

ఇదీ టీఆర్‌టీ నియామక క్రమం

మొత్తం ఉద్యోగాలు	8792 (అందులో ఎస్‌జీటీ-5415)
టీఆర్‌టీ ప్రకటన:	నవంబరు, 2017
పరీక్ష నిర్వహణ:	2018 ఫిబ్రవరి-మార్చి
పరీక్ష రాసిన వారు:	2,77,574
ధ్రువపత్రాల పరిశీలన:	ఆగస్టు, సెప్టెంబరు, 2018
విడతలవారీగా ఎంపికైనవారి జాబితా వెల్లడి:	2018 సెప్టెంబరు-2019 ఏప్రిల్
ఇప్పటివరకు ఎంపికైన వారి జాబితా:	7414
కోర్టు వివాదాల కారణంగా వెల్లడించని ఖాళీలు:	1378
హైకోర్టు స్టే జారీ చేసింది:	దాదాపు 4,300 ఎస్‌జీటీ నియామకాలపై

గ్రహం అనుగ్రహం

7-7-2019 ఆదివారం

శ్రీ వికారి నామ సం॥రం॥ ఉత్తరాయణం గ్రీష్మ రుతువు; ఆషాఢ మాసం; శుక్ల పక్షం
పంచమి: మ. 2.14 తదుపరి షష్ఠి
పుబ్బ నక్షత్రం: రా.12.39 తదుపరి ఉత్తర
అమృత ఘడియలు: సా.6.41 నుంచి 8.10 వరకు
వర్జ్యం: ఉ.9.45 నుంచి 11.14 వరకు
దుర్ముహూర్తం: సా.4.48 నుంచి 5.40 వరకు
రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు
సూర్యోదయం: ఉ.5-34; సూర్యాస్తమయం: సా.6.32

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
తిరుపతి	38.2	27.9
నెల్లూరు	38.0	30.0
నల్గొండ	37.5	23.0
గుంటూరు	37.0	27.6
ఒంగోలు	36.0	29.5
సూర్యాపేట	36.0	28.8
విజయవాడ	36.0	27.4
కరీంనగర్	36.0	25.0
అనంతపురం	35.9	26.0
నిజామాబాద్	35.4	25.9
కడప	35.0	28.0
కర్నూలు	34.7	26.8
హన్మకొండ	34.4	24.0
ఖమ్మం	34.0	28.0
రామగుండం	33.8	27.0
మహబూబ్‌నగర్	33.0	24.6
ఆదిలాబాద్	32.8	24.2
హైదరాబాద్	30.6	24.1
విశాఖపట్నం	30.2	25.4

తెలంగాణలో భాజపా జెండా ఎగరేద్దాం

- అమిత్‌షా పిలుపు

ఈనాడు - హైదరాబాద్

"తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేద్దాం. ఇక్కడ రాబోయే ప్రభుత్వం మనదే కావాలి. అందరూ గట్టిగా సంకల్పిస్తే ఇది సాధ్యమే "అని భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడ సాధించిన నాలుగు స్థానాలే పునాదిగా.. రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునేంత వరకూ విశ్రమించరాదని పిలుపునిచ్చారు. శంషాబాద్‌లోని కేఎల్‌సీసీ హాలులో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా.. అనంతరం రాత్రి నోవాటెల్ హోటల్‌లో జరిగిన పార్టీ కోర్‌కమిటీ సమావేశంలో అమిత్‌షా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

శంషాబాద్‌లో శనివారం సభ్యత్వ నమోదు ప్రారంభం సందర్భంగా జరిగిన సమావేశంలో భాజపాలోకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రవదన్‌ను ఆహ్వానిస్తున్న పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా ★ అమిత్‌షాకు మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్‌రావు అభివాదం

తెలంగాణలో పాగా వేయాలి

"తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో వచ్చే ఎన్నికల్లో భాజపా గెలుపుబాట పట్టాలి. తెలంగాణలో అతిపెద్ద పార్టీగా భవిష్యత్తులో అవతరించడం ఖాయం. భాజపాకు మణిపూర్‌లో 1.43 శాతం, అసోంలో 4.5 శాతం ఓట్లే ఉండేవి. ఆ రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చాం. పశ్చిమబెంగాల్‌లో ఓట్ల శాతాన్ని 4 నుంచి 40కి పెంచుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో భాజపాకు 20 శాతం ఓట్లు వచ్చాయి. ఇక్కడ బలపడేందుకు పార్టీకి ఇది మంచి తరుణం. 2023 ఎన్నికల్లో 50 శాతం ఓట్లు, మూడింట రెండొంతులు మెజార్టీ (80 సీట్లు) సాధించి, తెలంగాణలో పాగా వేయాల్సిందే. సిద్ధాంతపరమైన పార్టీ భాజపా. ఇక్కడ వారసత్వ రాజకీయాలుండవు. కుటుంబ పాలనకు అవకాశమే ఉండదు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినప్పుడల్లా.. విచ్ఛిన్నం అవ్వడం మనం చూశాం. భాజపా విషయానికి వస్తే.. విజయాన్ని చూసి పొంగిపోకుండా.. ఓటమిని చూసి కుంగిపోకుండా.. దేశహితం కోసం వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాం. భారత్‌ను విశ్వగురువుగా మార్చాలనే సంకల్పంతో అడుగు ముందుకేస్తోంది." అని ఆయన సూచించారు.

కొత్త సభ్యత్వం 20 లక్షలు దాటాలి

"పార్టీని మూరుమూలకు విస్తరించాలి. గ్రామాలు, మండలాలు, ఇలా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి. తెలంగాణలో సభ్యత్వం 12 లక్షలు కాదు.. 18 లక్షలు కాదు.. 20 లక్షలు చేయాలి. మీవల్ల కాకపోతే చెప్పండి.. నేను వచ్చి ప్రతి జిల్లా కేంద్రంలో సమావేశం పెడతా. కొత్త సభ్యులను పార్టీలోకి చేరుస్తా. భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురయ్యే అవకాశముంది. ఎన్ని రోజుల పాటు పార్టీ ఉంటుందో చూద్దామంటూ కాంగ్రెస్ కీలక నాయకులు భాజపాను ఎద్దేవా చేశారు. అడ్వాణీ, వాజ్‌పేయీ మాత్రమే మిగులుతారంటూ జోస్యం చెప్పారు. అలాంటి పార్టీ ఇప్పుడు 16 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. రాష్ట్రంలోనూ ఆ పార్టీ బలహీనంగా మారుతోంది. భాజపాలోకి ఆ పార్టీ నేతలు వరుసకట్టారు. తెలుగుదేశానిదీ ఇదే పరిస్థితి. భాజపాలో ఎదిగేందుకు అందరికీ అవకాశాలు లభిస్తాయి." అని స్పష్టం చేశారు.

పేదల కోసమే బడ్జెట్

"పేదల ప్రయోజనం కోసమే బడ్జెట్‌ను రూపొందించాం. ఇందులో అన్ని వర్గాలకూ పెద్దపీట వేశాం. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. 2024 నాటికి భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో కలిపేందుకు కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రణామం చేస్తున్నా. రజాకార్ల వారసులుగా ఎంఐఎం నేతల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. తెరాస ప్రభుత్వం వాళ్లకు కొమ్ము కాస్తోంది" అంటూ అమిత్‌షా విమర్శించారు.

అధికారికంగా విమోచన దినోత్సవం: లక్ష్మణ్

తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమని భాజపా రాష్ట్రాధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ అన్నారు. "భాజపా జెండాను గోల్కొండ కోటపై ఎగురవేస్తాం. తెరాస తాటాకు చప్పుళ్లకు కార్యకర్తలు బెదిరిపోయేది లేదు. తెరాస ప్రభుత్వం ఎప్పుడైనా అంతర్గత కలహాలతో చతికిలపడటం ఖాయం. తెలంగాణలో అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తాం. ఇక్కడ పార్టీ బలోపేతం అవ్వాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని.. 40 శాతం సభ్యత్వ నమోదు లక్ష్యంగా జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేసింది" అన్నారు. అంతకుముందు భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు, మాజీ మంత్రులు విజయరామారావు, డీకే అరుణ ప్రసంగించారు.

నెలకోసారి తెలంగాణకు వస్తా

పార్టీ బలోపేతం కోసం నెలకోసారి తెలంగాణకు తాను వస్తానని.. నెలకు ఇద్దరు కేంద్ర మంత్రులను రాష్ట్రానికి పంపుతానని కోర్‌కమిటీ సమావేశంలో అమిత్‌షా పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ఇతర నేతలు, కార్యకర్తలపై ప్రభుత్వం కేసులు పెడుతోందని రాష్ట్రాధ్యక్షుడు లక్ష్మణ్ ప్రస్తావించారు. 'భాజపా జాతీయ అధ్యక్షుడిగా చెబుతున్నా. తెరాసతో మెతక వైఖరి లేదు. తెరాస, భాజపా ఒక్కటే నంటూ గతంలో మైండ్‌గేమ్‌కు పాల్పడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలపై కొట్లాడండి. కేసులు పెడుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ సర్కారు కేసులు పెడితే అక్కడి కార్యకర్తలు తెగించి వీధి పోరాటాలు చేశారు. ఇక్కడా అలాగే చట్టబద్ధంగా, ప్రజల పక్షాన పోరాడాలి. అవసరమైతే కార్యకర్తల కోసం నేను వచ్చి పోరాడతా. తెలంగాణలో కుటుంబ పాలన, అవినీతి, ప్రజాసమస్యలపై ఉద్యమాలు చేయండి. రాష్ట్రప్రభుత్వం భాజపాను ఎంత అణిచివేస్తే వారి గొయ్యి అంత తవ్వుకున్నట్లే" అని అమిత్‌షా వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

సీనియర్ల సేవలు ఉపయోగించుకోవాలి

"తెలంగాణలో తెరాసకు మనమే ప్రత్యామ్నాయం. డీకే అరుణ, జితేందర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి వంటి నేతలకు ఎంతో అనుభవం ఉంది. వారి సేవలు ఉపయోగించుకోవాలి. నేతలు ఒక్కొక్కరూ ఒక్కో జిల్లాకు తిరగాలి. పార్టీ సభ్యత్వాన్ని గణనీయంగా పెంచాలి." అని అమిత్‌షా అన్నారు. భాజపాలో ఇటీవల చేరిన కాంగ్రెస్, తెదేపా నేతలు పార్టీలో తమ పాత్ర గురించి ఆయనతో ప్రస్తావించారు. కేంద్ర పథకాలు తెలంగాణలో సరిగా అమలుకావడం లేదని. . అమలైనవాటిని తెరాస ప్రభుత్వం రాష్ట్ర పథకాలుగా చెప్పుకుంటోందని ఒకరిద్దరు పార్టీ నేతలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలపై నెలకోసారి సమాచారం పంపిస్తామని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని బదులిచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికలపై దృష్టి పెట్టాలని అమిత్‌షా సూచించారు. సమావేశంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి మురళీధర్‌రావు, ఎంపీలు గరికపాటి మోహన్‌రావు, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఎమ్మెల్యే రాజాసింగ్, నేతలు ఇంద్రసేనారెడ్డి, డీకే అరుణ, జితేందర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, విజయరామారావు పాల్గొన్నారు.

అమిత్‌షా సమక్షంలో చేరికలు

ఈనాడు, హైదరాబాద్: భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా సమక్షంలో వివిధ పార్టీల నేతలు కమలదళంలో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. సీనియర్ ఐఏఎస్ చంద్రవదన్ సహా కాంగ్రెస్, తెదేపా, తెరాసలకు చెందిన నేతలు భాజపాలో చేరారు. జులై 6 నుంచి దేశవ్యాప్తంగా భాజపా సభ్యత్వ నమోదులో భాగంగా అమిత్‌షా శనివారం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా నాదెండ్ల భాస్కర్‌రావుకు కండువా కప్పి అమిత్‌షా పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి రామమునిరెడ్డి, రామగుండం డిప్యూటీ మేయర్, తెరాస నేత సత్యప్రసాద్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బుక్కా వేణుగోపాల్, సినీ నిర్మాత బెల్లంకొండ రమేష్‌తో పాటు రాఘవకృష్ణ చైతన్య, అప్పిరెడ్డి భాజపాలో చేరారు.

శాంతిభద్రతలు ఎలా ఉన్నాయి?

అధికారులతో చర్చించిన అమిత్‌షా

ఈనాడు డిజిటల్, హైదరాబాద్–శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ భాజపా నేతలు ఘనస్వాగతం లభించింది. గవర్నర్ నరసింహన్, కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ, డీజీపీ మహేందర్‌రెడ్డి, సైబరాబాద్ సీపీ సజ్జనార్, కేంద్రీయ పారిశ్రామిక భద్రత దళం (సీఐఎస్ఎఫ్) అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. సాయంత్రం 3.50 గంటలకు ఏటీసీ టవర్ గేట్-1 నుంచి అమిత్‌షా విమానాశ్రయం బయటకు వచ్చారు.

విమానాశ్రయ పరిరక్షణపై నివేదిక

దేశంలోని విమానాశ్రయాలను పరిరక్షించడానికి సీఐఎస్ఎఫ్ పోషిస్తున్న పాత్రపై విమానాశ్రయ సెక్టార్ అదనపు డైరెక్టర్ జనరల్..అమిత్‌షా, కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డిలకు నివేదిక సమర్పించారు. దేశంలోనే తొలిసారి విమానాశ్రయంలో నెలకొల్పిన ముఖ గుర్తింపు వ్యవస్థ గురించి వారికి వివరించారు. కొత్తగా తీసుకువచ్చిన ఈ విధానం విమాన అధిరోహణ కార్డుగా ఉపయోగపడుతుందన్నారు. ఒక వ్యక్తి తన పరిచయ పత్రాలను నమోదు చేసుకొని, ఫొటోతో కూడిన గుర్తింపు కార్డు కలిగి ఉంటే, త్వరితగతిన విమానాశ్రయంలోకి ప్రవేశించడాన్ని ముఖ గుర్తింపు వ్యవస్థ సుసాధ్యం చేస్తుందంటూ.. దాని పనితీరును వివరించారు.

జొన్నరొట్టె.. పప్పుచారు

- భాజపా జాతీయాధ్యక్షుడికి వడ్డించిన కార్యకర్త సోనీబాయి
- స్వయంగా సభ్యత్వ నమోదు రశీదు అందజేసిన అమిత్ షా

పహాడీషరీఫ్, న్యూస్‌టుడే: భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మహేశ్వరం నియోజకవర్గం.. రంగనాయకుల కాలనీకి విచ్చేయడంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఆయన సీనియర్ మహిళా కార్యకర్త, గిరిజన నేత ఝుతావత్ సోనీబాయి ఇంటికి వచ్చారు. ఆమె గత 20 ఏళ్లుగా భాజపాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో భాజపా సభ్యత్వ నమోదును రంగనాయకుల కాలనీ నుంచి ప్రారంభించాలని నేతలు భావించారు. శనివారం సాయంత్రం భారీ భద్రత నడుమ శంషాబాద్ నుంచి అమిత్‌షా వాహనశ్రేణి నేరుగా రంగనాయకుల కాలనీకి చేరుకుంది. పార్టీ రాష్ట్రాధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి, ఇతర రాష్ట్ర స్థాయి నేతలు ఉన్నారు. అమిత్‌షాకు సోనీబాయి కుటుంబసభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆమె జొన్నరొట్టె, పప్పుచారు, అమిత్‌షాకు తినిపించారు. అనంతరం సోనీబాయి, ఆమె కుటుంబీకులకు అమిత్‌షా పార్టీ సభ్యత్వ రశీదులను అందజేశారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న సోనీబాయిని ఆయన అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. తన చివరి శ్వాస వరకూ భాజపాలోనే కొనసాగుతానన్నారు. కేంద్ర హోంమంత్రి తన ఇంటికి రావడం అదృష్టమని, ఇలాంటివి కేవలం భాజపాలో మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడ్డాకే తాను మరణిస్తానన్నారు. ఆమె మాటలకు కృతజ్ఞతలు తెలిపిన అమిత్‌షా.. పార్టీ పటిష్ఠానికి మరింతగా కృషి చేయాలని కోరారు. సోనీబాయి ఇంటికి అమిత్‌షా వచ్చినపుడు మీడియాను అనుమతించలేదు. దీంతో పలువురు మీడియా ప్రతినిధులు 'అమిత్‌షా రుఖో' అంటూ ఏకవచనంతో పిలుస్తుండటంతో ఆయన కాస్త ఆగ్రహించారు.

ఎవరీ సోనీబాయి..?

కేంద్ర హోంమంత్రి, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఓ గిరిజన మహిళకు పార్టీ సభ్యత్వ రశీదును అందజేయడంతో సదరు మహిళ సోనీబాయి పేరు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సోనీబాయి కుటుంబం కొన్నేళ్ల క్రితం మహేశ్వరం నియోజకవర్గంలోని పహాడీషరీఫ్ దర్గా పక్కనే ఉన్న రంగనాయకుల కాలనీలో స్థిరపడింది. నాడు నిర్మానుష్యంగా ఉన్న ఆ ప్రాంతంలో స్థానికులకు ఇళ్లు ఇవ్వాలని ఆమె పోరాడారు. అప్పటికే భాజపాలో ఉన్న ఆమె అప్పటి వాజ్‌పేయీ హయాంలో ఇళ్ల కోసం పోరాడి సాధించారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తూనే స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.

రాష్ట్రంపై కేంద్రం నిర్లక్ష్యం

- మా వినతులను పూర్తిగా విస్మరించింది
- నిరాశాజనకంగా కేంద్ర బడ్జెట్
- తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర బడ్జెట్ పూర్తిగా నిరాశాజనకంగా ఉందని, తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర విజ్ఞప్తులను విస్మరించిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల్లో కనీసం ఒకదానికి జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదని, మిషన్ కాకతీయ, భగీరథలకు రూ.24 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా, కేంద్రం 24 రూపాయలు కూడా ఇవ్వలేదన్నారు. శనివారం ట్విటర్‌లో ఆయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఏర్పడి అయిదేళ్లు పూర్తయినా విభజన చట్టంలోని హామీలను నెరవేర్చలేదన్నారు. పెట్రోలు, డీజిలు ధరల పెరుగుదల దేశ ప్రజలపైనా పెనుభారం పడుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని ఆవేదన చెందారు. 2012లో గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు మోదీ పెట్రో ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తూ ట్విటర్‌లో చేసిన వ్యాఖ్యలను ఆర్థిక మంత్రికి గుర్తు చేస్తున్నానంటూ... మోదీ ట్వీట్‌ను తన ట్విటర్‌కు కేటీఆర్ జత చేశారు.

కేటీఆర్, భాజపా సూరత్ ఉపాధ్యక్షుని మధ్య ట్విటర్ సంవాదం

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పథకాలైన రైతుబంధు, మిషన్ భగీరథలను ఆదర్శంగా తీసుకొని పీఎం కిసాన్ యోజన, హర్ ఘర్ జల్ యోజన పథకాలను ప్రవేశపెట్టిందని కేటీఆర్ శుక్రవారం ట్విటర్‌లో చేసిన వ్యాఖ్యలపై భాజపా సూరత్ ఉపాధ్యక్షుడు పీవీఎస్‌శర్మ స్పందించారు. "వాటర్ గ్రిడ్ పథకాన్ని అధ్యయనం చేసేందుకు మీరు గుజరాత్‌ను సందర్శించిన విషయం వాస్తవం కాదా? వాటర్‌గ్రిడ్, సబర్మతి నదిలోకి నీళ్లు ఎత్తిపోసే నర్మదా కాలువను మీరు ప్రశంసించలేదా? దాని ఆధారంగానే మీరు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలను చేపట్టలేదా?" అని శనివారం ట్విటర్‌లో కేటీఆర్‌ను ప్రశ్నించారు. దీనికి కేటీఆర్ సమాధానమిస్తూ "మిమ్మల్ని నిరాశపరుస్తున్నందుకు విచారిస్తున్నాను. గుజరాత్ కంటే 12 ఏళ్ల ముందు 1998లో కేసీఆర్ సిద్దిపేటలో చేపట్టిన సమగ్ర తాగునీటి ప్రాజెక్టును స్ఫూర్తిగా తీసుకొని మిషన్ భగీరథ రూపొందించాం.. తప్ప వాటర్ గ్రిడ్‌ను చూసి కాదు. గుజరాత్ మోడల్‌ను అన్ని రాష్ట్రాలు అధ్యయనం చేయాలని ప్రధాని లేఖలో కోరితేనే.. ఆ రాష్ట్రాన్ని నేను సందర్శించాను" అని బదులిచ్చారు.

ప్రశంసలు వచ్చాయ్.. నిధులు రాలేదు: కవిత

రాష్ట్రప్రభుత్వ పథకాలపై కేంద్రం ప్రశంసలు కురిపించినా నిధులు మాత్రం రాలేదని మాజీ ఎంపీ కవిత విమర్శించారు. శనివారం ట్విటర్‌లో ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు అసంతృప్తిని మిగిల్చిందన్నారు.

కొత్త కాలనీలకూ భగీరథ!

- నీటి సరఫరాపై సంబంధిత శాఖ అధ్యయనం
- ప్రస్తుతం పలు గేటెడ్ కమ్యూనిటీల ఎదురుచూపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటవుతున్న కాలనీలకూ త్వరలో భగీరథ ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందే సూచనలు కనిపిస్తున్నాయి. వీటికి నీటిని అందజేసేందుకు సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించాలని ప్రభుత్వం భగీరథ శాఖకు తాజాగా సూచించింది. భగీరథ నీటి కోసం పలు గేటెడ్ కమ్యూనిటీలతో సహా అనేక కాలనీలు ప్రస్తుతం ఎదురుచూస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు నగరాలు, పట్టణాల సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. తాగునీటికి అసలు సమస్యే ఉండబోదని, సమీపంలోని పంచాయతీకి భగీరథ ద్వారా నీళ్లు వస్తున్నందున ఇక కొత్తకాలనీలకూ అవి సులువుగానే సరఫరా అవుతాయని ఆయా వెంచర్ల యజమానులు ఇళ్ల స్థలాల కొనుగోలుదారులకు చెబుతున్నారు. దీంతో స్థలాలు, విల్లాల కొనుగోలుదారులు.. తాగునీటి అంశానికి ఇప్పుడు ఆందోళన చెందకుండానే వెంచర్లలో పెట్టుబడులను పెడుతున్నట్లు సమాచారం. హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో పలు గేటెడ్ కమ్యూనిటీలు ఇప్పటికే ఏర్పాటు కాగా.. మరెన్నో నిర్మాణ దశలో ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రెండు పడక గదుల ఇళ్లతో కాలనీలను నిర్మిస్తోంది. వాటికి సమీపంలో సైతం కొత్త ప్రైవేట్ వెంచర్లు తయారవుతున్నాయి. ప్రధాన పైపు లైనుకు ఆనుకొని ఉండే కాలనీలకు ప్రస్తుతం భగీరథ నీటిని ఇస్తున్నప్పటికీ.. దూరంగా ఉండే వాటిపై మాత్రం ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకోవాల్సివుంది. ఎందుకంటే ఆయా వెంచర్ల వరకు పైపులైన్లను నిర్మించేందుకు చాలానే ఖర్చవుతుంది. ఆ మొత్తాన్ని ఆయా కాలనీల వారి నుంచి వసూలు చేయాలా? లేక ప్రభుత్వమే భరించాలా? అనే అంశాలను భగీరథ శాఖ అధ్యయనం చేసి త్వరలో సర్కారుకు నివేదికను అందజేస్తుందని అధికారవర్గాలు తెలిపాయి. చాలా చోట్ల గురుకులాలు, సాంఘీక సంక్షేమ వసతి గృహాలు, కొన్ని ప్రభుత్వ సంస్థలు ఊరికి దూరంగా ఏర్పాటై ఉన్నాయి. వాటికి భగీరథ నీటిని ఇవ్వాలంటే ఆయా ప్రాంతాల వరకు పైపులైన్లను ఏర్పాటు చేయటం తప్పనిసరి. అయినప్పటికీ అవన్నీ ప్రభుత్వానికి చెందినవి కావటంతో వాటికి నీటి సరఫరాపై ప్రతిపాదనలను పంపాల్సిందిగా భగీరథ కార్యదర్శి స్మితా సబర్వాల్.. తాజాగా ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. వీటికి పైపులైన్లను ఏర్పాటు చేసినప్పుడు సమీపంలోని కాలనీల వారికీ తాగునీటిని ఇవ్వటం సులువవుతుంది.

Ag.BSc
ICAR Eligible College
Near Bangalore. Last Few Seats
More Girls Campus.
CES - TS Call: 9581308243
9581308467

MAROTRAO WADAFALE COLLEGE OF AGRICULTURE
Godhani Road, Yavatmal - 445 001 (M.S)
(Affiliated to Dr. Panjabrao Deshmukh Krushi Vidyapeeth, Akola (M.S)
Admission to B.Sc AGRICULTURE (HONS.)
4 Yrs. DEGREE PROGRAMME
Limited Seats under Management Quota Only
Eligibility:- (Students who submitted application form through on-line are only eligible HSC, Intermediate (Science) Pass and NEET/JEE/MHT-CET(Maha.) Compulsory and Name of Candidate Shown in provisional merit list for Management Quota)
Website: www.maha-agriadmission.in
Last Date: 10/07/2019
Cont: 9421774209, 9420064421, 9975630243

'సమగ్ర వేదిక'కు గవర్నర్ ప్రశంస

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ శాఖల వద్ద వేర్వేరుగా ఉన్న ప్రజల సమాచారాన్ని ఒకే గొడుగు కిందకు తెస్తూ తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సమగ్ర వేదిక ప్రాజెక్టును గవర్నర్ నరసింహన్ అభినందించారు. ప్రాజెక్టును సామాజిక ఆర్థిక సర్వేలో కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ప్రశంసించిన నేపథ్యంలో, వివరాలను ఐటీ నిపుణులు, అధికారుల నుంచి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ-సేవ డైరెక్టర్ జీటీ వెంకటేశ్వర్‌రావుతో పాటు ఆ బృందం శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలుసుకుంది. ప్రాజెక్టు అమలు, మరింత సమర్థంగా నిర్వహించడంపై ఆయన సూచనలిచ్చారు.

'డీయూ కళాశాలల్లో ప్రవేశాలు దక్కేలా చూడండి'

ఈనాడు, దిల్లీ: ఇంగ్లిషును కోర్ సబ్జెక్ట్, తెలుగు, సంస్కృతాలను ఐచ్ఛిక సబ్జెక్ట్‌లుగా పరిగణించాలని దిల్లీ విశ్వ విద్యాలయానికి తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సమాచారం ఇవ్వకపోవడంతో తాము దిల్లీ కళాశాలల్లో ప్రవేశాలు పొందలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్జెక్ట్‌ల విషయంలో సరైన స్పష్టత ఇవ్వకపోవడంతో సీబీఎస్ఈ, ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పోలిస్తే తమకు మార్కుల శాతం తగ్గిపోతోందని వారు వాపోయారు. ఇప్పటికే రెండు కటాఫ్ జాబితాలు పూర్తయినందున రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటర్మీడియట్ బోర్డు వైఖరిపై ఇటీవల దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలచారిని కలిసి వారు వినతిపత్రం అందజేశారు.

మున్సిపల్ ఎన్నికలు ఆగస్టు తొలి వారంలో?

ఈనాడు–హైదరాబాద్: రాష్ట్రంలో పురపాలక ఎన్నికలను ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే సూచనలు కనిపిస్తున్నాయి. ఎప్పుడు నిర్వహించినా బందోబస్తు ఏర్పాట్లకు తాము సిద్ధమేనని ఎన్నికల సంఘానికి డీజీపీ స్పష్టంచేశారు. తొలి షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18న ఓటర్ల తుది జాబితాలను ప్రచురించాల్సి ఉండగా, తాజాగా ఆ గడువు 14వ తేదీకి మారింది. ఓటర్ల జాబితా సవరణ, ప్రచురణలపై కొత్త షెడ్యూల్‌ను ఈసీ శనివారం జారీచేసింది. మున్సిపల్ ఎన్నికలకు కీలకమైన ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియను ఈ నెల 10వ తేదీన మొదలుపెట్టనున్నారు. ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి.. 125 మున్సిపాలిటీలతో పాటు రామగుండం, నిజామాబాద్, కరీంనగర్ నగర పాలక సంస్థల్లో ఏయే తేదీల్లో ఎటువంటి విధులు చేపట్టాలనేది ఉత్తర్వుల్లో వివరించారు. 2019 జనవరి 1వ తేదీనాటికి అసెంబ్లీ ఓటర్ల జాబితా ప్రకారం.. వార్డులు, మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల వారీగా ఓటర్ల జాబితాను వెలువరించాలని షెడ్యూలులో సూచించారు. ఓటర్ల జాబితాల తయారీకి ఎక్కువ రోజులు కేటాయించినట్లు గ్రహించడం వల్లనే, తాజాగా ఆయా తేదీల్లో మార్పులు చేసినట్టు అధికారవర్గాలు 'ఈనాడు'కు తెలిపాయి. ఈ నెల రెండో వారంలో కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తామని, వారి సంసిద్ధత ఆధారంగానే ఎన్నికల తేదీ ఖరారవుతుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

పోలీస్‌కు తప్ప..మిగతావాటికి రూ.50 కోట్ల ఖర్చు

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పోలీస్ మినహా మిగతావాటి ఖర్చులన్నీ కలిపి రూ.50 కోట్ల మేర ఉండనున్నాయి. ఇంత మొత్తాన్ని విడుదల చేసేందుకు రాష్ట్ర ఆర్థికశాఖ అంగీకరించింది. ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి.. శనివారం ఉన్నతాధికారులతో కీలక భేటీ నిర్వహించారు. ఎన్నికలను బ్యాలెట్ బాక్సులతో జరపనున్నందున, సంబంధిత వివరాలను తెలిపారు. బ్యాలెట్ పత్రాలను ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే ముద్రించనున్నప్పటికీ..ఎన్నికలకు అవసరమయ్యే మిగతా ఫారాలు, పుస్తకాలను, తదితరాలను ఈ నెల 20 కల్లా సిద్ధం చేయగలమని ప్రింటింగ్ ప్రెస్ అధికారులు తెలిపారు. మున్సిపాలిటీల వారీగా ఉన్నతాధికారులను పరిశీలకులుగా నియమించేందుకు సీఎస్ సమ్మతించారు. కీలక భేటీలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, పురపాలక శాఖ కమిషనర్ టీకే శ్రీదేవి పాల్గొన్నారు.

సవరించిన షెడ్యూలు

- జులై 10 : మున్సిపాలిటీలు, నగరపాలికల వార్డులవారీగా ముసాయిదా ఓటర్ల జాబితాల తయారీ
- 11 : జిల్లాస

ఈనాడు

వలపు తేనెపాట...

లోకంలో ఎంతటివారికైనా కాముడు ఆవహిస్తే కలవరపాటు తప్పదు. త్యాగరాజస్వామి 'ఎంతవారలైనా...' అన్నదందుకే. అంగీకరిస్తే కోలాహలం, తిరస్కరిస్తే హాలాహలం. ఇందులో ఆడ మగ తేడాలుండవు. శరీరంలోకి యౌవనం ప్రవేశించినంత చులాగ్గా, రహస్యంగా మనసులోకి వలపు చొరబడుతుంది. అల్లకల్లోలం చేస్తుంది. 'కూకుండనీదురా కూసింతసేపు... కుదురుండనీదురా మనసెటుల ఓపు' అనిపించే సతమత మాధుర్యం గుండెల్లో సందడి చేస్తుంది. వలపుజీవుల కులదైవం మన్మథుడు. మదనుడి ప్రభావానికి లోనైన స్త్రీపురుషుల దేహభాషల్లో వచ్చే మార్పులు చిత్రమైనవి. మద్యపానం, వలపుగానం రెండూ దొరికిపోయేలా చేస్తాయని ఆంగ్లసూక్తి. ఆ రెండు- మనిషి దాచిపెట్టలేని విషయాలని దాని తాత్పర్యం. అరవిందం అశోకం చూతం నవమల్లిక నీలోత్పలం అనే అయిదు పదునైన బాణాలు మన్మథుడి ఆయుధాలు. వీటిలో నీలోత్పలం మరీ తీవ్రమైనదంటారు గాని, ఏది తగిలినా మనసుకు లోతైన తీపిగాయం తప్పదు. 'చిలకలు వాలిన చెట్టా... తేనె చినుకులు ముసిరిన పట్టా(తేనెపట్టు)... మధువులు విరిసిన సొగసులు ఎగసిన మదనుని శరముల(బాణాల) గుట్టా... ఆమె నిజమేనా, కనికట్టా!' అంటూ పడుచువాడు కలవరానికి గురి అవుతాడు. కలిసొస్తే వరం అవుతుంది. కాదంటే కలవరంగానే మిగిలిపోతుంది. ఆడపిల్లల సంగతీ అంతేనని మనుచరిత్రలో వరూధిని చెప్పింది. ప్రవరుడు కాదన్నప్పుడు 'ఇక చాలు భవంబు(ఈ జీవితం వద్దు) అనునంత కాకకున్(తాపానికి) పాలయి రాత్రి పంచశరు(మన్మథుడి) బారికి చిక్కితి' అంటూ సతమతమైంది. మాయాప్రవరుడు దక్కేసరికి 'సుఖార్ణో రాశిలో(సుఖసాగరంలో) క్రుంకితిన్, నా నోముల్ ఫలియించె, నా వయసు ధన్యంబయ్యె' అంటూ ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది. కనుక, వయసే ముఖ్యం తప్ప ఆడమగ తేడా కాదు.

ఎక్కడో ప్రవరాఖ్యుడి లాంటివారు తప్ప మదనుడి దాడినుంచి మహా మహావాళ్లే తప్పించుకోలేకపోయారని పురాణాలు ప్రకటించాయి. 'నీవును బ్రహ్మచారి వినీతుడవు ఏనును కన్యకన్... నను పరిగ్రహింపుము' అని దేవయాని కచుణ్ణి నేరుగా ప్రాధేయపడినా- అతడా ప్రలోభానికి లోను కాలేదని నన్నయ చెప్పాడు. అలాంటిది విశ్వామిత్రుడు లాంటి మహర్షి మాత్రం మేనక వలలో, కౌగిలిలో చిక్కి గిలగిలలాడాడు. పుష్కరతీర్థంలో జలకాలాడి నిలువెల్లా తడిబట్టలతో ఆ సురవధూటి సమీపించేసరికి ముని ఆమె జుత్తు తుడవబోయాడు. 'ఆమె వారించి తుడుచుకో, ఆమె తివురు... అతడు వారించి తుడువగా అతడు తివురు... చేతులందీయుచు పెనంగ చివరిదైన ఫలము 'తడి కౌగిలింత'గా పరిణమించె' అన్నారు కల్పవృక్షంలో విశ్వనాథ. ఇంకేముంది? 'పెనకువ తనిసిన తనువులు...' అంటూ భారతం విరాటపర్వం వర్ణించినట్లు కథ కంచికి చేరింది. 'నీ యందు నా చిత్తము అనవరతము నచ్చియున్నది నీ ఆన' అంటూ రుక్మిణి లాంటి పెద్దింటి పిల్ల కృష్ణుడికి కబురు పెట్టిందంటే మదనుడి ప్రభావ తీవ్రతను మనం అర్థం చేసుకోవచ్చు. కృష్ణుడు సరేసరి. సత్యభామ కాస్తంత అలిగి పడకేసేసరికి 'నేను నీ దాసుణ్ణి' అంటూ కాళ్లబేరానికి వచ్చాడు. 'మనంబున నెయ్యపుకిన్క(స్నేహపుటలక) పూని తాచిన, అది నాకు మన్ననయ' అనేసి సరిపెట్టుకున్నాడు. గుండెను వలపు గిలకొట్టి, విరహం తాపం పెంచేసరికి గిరిక తన చెలికత్తెలతో కలిసి 'మాన మథనాయ మదనాయ మధుసఖాయ మనసిజాయ నమోనమో యనుచు మ్రొక్కి' పూవింటి దొరకు ముడుపులు చెల్లించిందని వసుచరిత్రలో రామరాజ భూషణుడు వర్ణించాడు. మానవ బలహీనతను గుర్తించే మన పెద్దలు పూ విలుకాడి పేరిట 'మదన పంచమి'ని నిర్ణయించారు.

కాముడి ప్రభావానికి ఎంతగా లోబడినా, మనసు ఎంత తొందరించినా- సజావుగా పరిష్కరించుకోవాలని తాపత్రయపడ్డారే తప్ప మైన చెప్పుకొన్నవారెవరూ అవతలివారిపై అఘాయిత్యాలకు పాల్పడలేదన్నది గమనించవలసిన విషయం. నచ్చిన పిల్ల చుట్టూ పోరగాళ్లు చేరి భావకవుల మాదిరి 'వెలిగించవే చిన్ని వలపుదీపం... ఎందుకే నామీద అంత కోపం' అంటూ బతిమిలాడుకోవడం ఆడపిల్లలకు నైతం ఎంతో లజ్జగా అనిపిస్తుంది. గుండెను మొదలంటా తొలిచేసిన చక్కని చుక్కను తలచుకొంటూ 'రాసోరింటికైన రంగూదెచ్చే పిల్ల నా సొమ్ము నా గుండె నమిలి మింగిందెల్ల... అమ్మకు చెల్ల' అంటూ కుర్రకారు కూనిరాగాలు తీస్తుంటే ఆడపిల్లలకూ కుశాలుగానే ఉంటుంది. వారికీ గుండె కువకువలాడుతుంది. సమయం చూసుకొని దారికి తెచ్చుకోవడంలోనే మగాడి చాకచక్యం బయటపడుతుంది. పై ఉదంతాలన్నింటి సారాంశం అదే! కావాలనుకోవడానికి కారణాలెన్ని ఉంటాయో కాదనడానికీ అన్నే ఉంటాయి. అవతలివారి హక్కును గౌరవించడంలోనే మనిషి హుందాతనం తెలుస్తుంది. 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను కనుక నీవు అంగీకరించవలసిందే' అంటూ బలవంతం చేసే హక్కు ఎవరికీ లేదని ఇటీవల మద్రాస్ హైకోర్టు తీర్పు చెప్పింది. రేవతీదేవి చెప్పినట్లు 'తనువంతా మనసైన మనసంతా తనువైన నేనైన తనలో పరిపూర్ణమైన మేము' అనిపించే గట్టి నమ్మకం ఇవ్వగలిగితే- 'ఈ ఎలుగు నీదేనురా ఊపిరి నిలిచేదాకా ఈ జనమ కడదాకా' అంటూ ముందుకొచ్చే అవకాశం ఉంటుంది. అంతేగాని యాసిడ్ సీసా చేతపట్టి 'ప్రేమిస్తావా చస్తావా' అనడం ఏపాటి మగతనం? ప్రేమ ఎంతటి ఉదాత్తమైనదో గ్రహించాలని, కాదనలేనంత హుందాగా దాన్ని ప్రకటించాలన్నదే ఆ తీర్పు సారాంశంగా భావించాలి. మొరటుదనం, ప్రేమ ఒకే ఒరలో ఇమిడే కత్తులు కావు మరి!

న్యాయపాలన కొత్త పుంతలు

ప్రతిష్ఠాత్మక షాంఘై సహకార సంఘం (ఎస్‌సీఓ)లో భారతదేశం సభ్య రాలైనందుకు ఎంతో సంతోషంగా ఉంది. దేశాల మధ్య దూరాలు చెరిగి బంధాలు బలపడుతున్న ఈ రోజుల్లో ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకోవడం మనందరినీ పరిపుష్టం చేస్తుంది. నిరంతరం విలువైన ప్రతిపా దనలు చేసుకుంటూ, ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా ఆలకిస్తూ, న్యాయ వ్యవ స్థలోని మౌలిక విలువల పునాదిపై ఏకాభిప్రాయం నిర్మించుకొంటూ ముందుకు సాగితే మన న్యాయపాలన సామర్థ్యం మరెంతో ఇనుమడి స్తుంది. మన నేపథ్యాలు, శిక్షణ విధానాలు వేరైనా సత్వరం, సమర్థంగా న్యాయం అందించాలనే ఆకాంక్ష మనందరినీ కలుపుతోంది. ఇవాళ నా ప్రసంగానికి ఎంచుకున్న అంశానికి పునాదులు ప్రస్తుత సభకు ముందు జరి గిన 13వ ఎస్‌సీఓ షాంఘై సమావేశంలోనే పడినాయి. స్మార్ట్ కోర్టుల సృష్టిపై మన భావాలను ఆ సభలో పంచుకొన్న సంగతి మీకు గుర్తుండే ఉంటుంది. మనం ఇచ్చిపుచ్చుకొన్న భావాలకు నిర్దిష్ట రూపమివ్వడానికి ప్రత్యేక సంఘాలు నెలకొల్పాలని మనవి చేస్తున్నాను. ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకునే ప్రక్రియ నిరంతరం సాగాలని వాంఛిస్తున్నాను.

ఆలస్యంతో అనర్థాలు

భారత రాజ్యాంగం జాతి ఆశల కలబోత. వలస పాలనకు తెర దించి సామాజిక సమానత్వం వెల్లివిరిసే నవయుగంలోకి భారత దేశం సాహసికంగా వేసిన ముందడుగు అది. సరైన విచార ణతో సకాలంలో అందరికీ సమ న్యాయం జరుగుతుందని రాజ్యాంగం భరోసా ఇస్తున్నా, అది పూర్తిగా కార్యరూపం ధరిం చిందని చెప్పలేం. 130 కోట్లకు పైగా జనాభా కలిగిన భారతదే శంలో దీర్ఘకాలం నుంచి కోట్లాది కోర్టు కేసులు అపరిష్కృతంగా ఉండిపోతున్నాయి. దిగువ న్యాయస్థానాల్లో మూడు కోట్లు, హైకోర్టులలో 40 లక్షల కేసులు అపరిష్కృతంగా మిగిలిపోగా, సుప్రీంకోర్టులో 60,000 కేసులు త్రిశంకు స్వర్గంలో వేలాడుతు న్నాయి. ఈ అపరిష్కృత కేసుల పురోగతిపై జాతీయ న్యాయ సమాచార నిధి అనుదినం ఆరా తీస్తోంది.

న్యాయం జరగడంలో ఆలస్యమైతే, అసలు న్యాయం జరగనే లేదని అర్థం. ఆలస్యం ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. దీన్ని నివా రించాలంటే వేగంగా కేసుల పరిష్కారానికి ఒక కాలపరిమితి నిర్ణ యించాలి. దాన్ని నిర్బంధంగా కాకుండా స్వచ్ఛందంగా పాటించాలి. న్యాయ స్థానాలకు నైతిక ఆధిక్యత ఉందనే నమ్మకం ప్రజల్లో చెక్కుచెదరకుండా ఉండా లంటే కేసులను సత్వరం పరిష్కరించాలి. తీర్పు వచ్చేసరికి సమయం మించిపోయిందనే భావన జనంలో కలగకుండా జాగ్రత్త పడాలి. అలా చేసి నప్పుడు తీర్పు చట్టపరంగా, నైతిక పరంగా శిరోధార్యమని వారు అంగీకరి స్తారు. విచారణ ప్రక్రియపట్ల నమ్మకం పెంచుకుంటారు. సత్వర న్యాయం వల్ల సహజసిద్ధంగా చేకూరే ప్రయోజనమిది. దీనికి తోడు ఆర్థిక ప్రయోజ నాలూ సిద్ధిస్తాయి. ప్రస్తుతం కోర్టుల్లో దావాల పరిష్కారానికి ఏళ్లూపూళ్లూ పడుతోంది. దీన్ని అలుసుగా తీసుకుని కక్షిదారులు ఒప్పందాలను సక్రమంగా పాటించడం లేదు. కోర్టు ఖర్చులు అందరికీ తడిసిమోపెడవుతున్నాయి. వ్యాపారంలో పేచీలు ఎంతకూ తెమలకపోవడం వల్ల పెట్టుబడిదారులు ముందుకు రావడం లేదు. ప్రాజెక్టులు ఎక్కడివక్కడ నిలిచిపోతున్నాయి. ఒక్కమాటలో- వ్యాపారం చేయడం ఎంతో కష్టమైన పనిగా మారిపోయింది. ఈ సమస్యలు ఒక్క రోజులో పరిష్కారం కావు కానీ, అందరి సలహాసంప్ర దింపులతో వాటిని అధిగమించడం అసాధ్యమేమీ కాదు.

న్యాయమూర్తుల కొరతతో ఇక్కట్లు

న్యాయ వ్యవస్థలో భాషను, పదాలను కచ్చితమైన అర్థంలో ప్రయోగి స్తారు. అందువల్ల పెండెన్సీ (అపరిష్కృతం), డిలే (అనవసర ఆలస్యం), ఎరియర్ (అకారణ బకాయిలు), బ్యాక్ లాగ్ (పేరుకుపోయిన కేసులు) అనే న్యాయ పారిభాషిక పదాలకు నిర్దిష్ట అర్థాలను తెలుసుకోవాలి. 'పెండెన్సీ' అంటే న్యాయస్థానాల్లో అతీగతీ తెలియక అపరిష్కృతంగా ఉండిపోయిన కేసులు. ఇవి ఎంతకాలం నుంచి అపరిష్కృతంగా ఉన్నాయో లెక్కాపత్రం ఉండదు. 'డిలే' అంటే అవసరమైనదానికన్నా ఎక్కువ కాలం విచారణలో ఉండటం. ఆలస్యమైన ప్రతి కేసునూ 'ఎరి యర్' అనలేం. సాధారణంగా కొన్ని రకాల కేసుల్లో సహేతుక కారణాల వల్ల విచారణ ఆలస్యం కావచ్చు. సరైన కారణం లేకుండా జాప్యం జరి గితే మాత్రం 'ఎరియర్' (అకారణ బకాయి) అంటారు. ఇక పేరుకుపో యిన కేసులు (బ్యాక్ లాగ్) అంటే ఏమిటో చూద్దాం. ఒక కాలావధిలో పరిష్కారమైన కేసులకన్నా ఆ వ్యవధిలో దాఖలైన కేసులు ఎక్కువగా ఉంటే బ్యాక్‌లాగ్‌గా వ్యవహరిస్తారు. అకారణ బకాయిలను (ఎరియర్స్), పేరుకుపోయిన కేసులను (బ్యాక్‌లాగ్స్) తగ్గిస్తే కానీ, న్యాయ సాధనలో ఆలస్యాన్ని అధిగమించలేం.

భారతదేశంలో ప్రతి పది లక్షల జనాభాకు సగటున కేవలం 19మంది న్యాయమూర్తులు ఉన్నారు. మంజూరైన న్యాయమూర్తి పదవుల్లోనూ భర్తీ చేయని ఖాళీలు చాలానే ఉన్నాయి. న్యాయ వ్యవస్థ స్వతంత్ర స్వభావాన్ని కాపాడటానికి భారత్ ఓ అద్వితీయ నియామక పద్ధతిని పాటిస్తోంది. న్యాయమూర్తుల నియామకంలో న్యాయ వ్యవస్థ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తే, ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తోంది. అపరిష్కృత కేసుల (పెండెన్సీ)ను త్వరగా తేల్చడానికి సుప్రీం కోర్టు క్రమం తప్పకుండా ఖాళీ లను భర్తీ చేస్తోంది. మంచి అర్హతలు ఉన్నవారిని తగిన సంఖ్యలో న్యాయ మూర్తులుగా నియమించడానికి ఎదురయ్యే అడ్డంకులను తొలగిస్తోంది.

షాంఘై సహకార సంఘం (ఎస్‌సీఓ) పద్నాలుగో సీని యర్ న్యాయమూర్తుల సదస్సు రష్యాలోని సోచి నగరంలో జరి గింది. సదస్సుకు భారత్ తరఫున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ హాజరయ్యారు. న్యాయపాలనకు సంబంధించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పరం సహకరించుకోవాలని ఎస్‌సీఓ పరిధిలోని ఎనిమిది దేశాల ప్రధాన న్యాయమూర్తులు, సీనియర్ న్యాయమూర్తులు నిర్ణయించారు. ఆ సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ చేసిన ప్రసంగ పారమిది!

'న్యాయ వ్యవస్థలోని వివిధ అంచెల్లో కేసుల విచారణలో జాప్యనివారణ, విచార ణకు ముందే సామరస్యంగా వివాద పరి ష్కారం- ఈ రెండు అంశాల్లో షాంఘై సహకార సంఘం (ఎస్‌సీఓ) సుప్రీం కోర్టులు ఘన విజయం సాధించాయి.'

– జస్టిస్ ఎన్.వి.రమణ (సుప్రీంకోర్టు న్యాయమూర్తి)

మంచి పనితీరు కనబరచడం, కేసుల పరిష్కారానికి గడువులు నిర్ణయిం చడం, సకాలంలో నాణ్యమైన తీర్పులు వెలువరించడం, సాంకేతికత సాయంతో శీఘ్ర న్యాయపాలన సాధించడం- సమర్థ న్యాయ నిర్వహణకు గీటురాళ్లు! వీటిని పాటించగల న్యాయాధికారులను, సుశిక్షిత కేసు మేనేజ ర్లను కోర్టు నిర్వాహకులుగా నియమించాలి. అన్ని రాష్ట్రాల్లో, కేంద్రంలో కిందినుంచి పై అంచె వరకు ఈ ప్రమాణాలను పాటించినప్పుడు న్యాయ ప్రక్రియపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది.

దిగువ న్యాయస్థానాలకు ఎలక్ట్రానిక్ డేటా బేస్‌లను కల్పించి, కోర్టు గదులను నిర్మించి, తగిన సంఖ్యలో సహాయక సిబ్బందిని నియమిస్తే కేసులను వేగంగా పరిష్కరించవచ్చు. కోర్టులు, కేసుల నిర్వహణ సమ ర్థంగా ఉంటే న్యాయప్రక్రియ ఎంతగానో మెరుగు పడుతుంది. అనవసర ఆలస్యాన్ని నివారించాలంటే విచారణ ప్రక్రియలోని వివిధ అంచెలను నిర్దిష్ట కాలావధుల లోపల పూర్తిచేయాలని ఆదేశించే అధికారం న్యాయ మూర్తులకు ఉండాలి. కేసుల నమోదు సమయంలోనే పకడ్బందీగా వ్యవ హరించాలి. న్యాయ ప్రక్రియకు అడ్డంకులు గుర్తించడం, న్యాయస్థానాల్లో వకీళ్లు తప్పనిసరిగా లిఖితపూర్వక నివేదన ఇవ్వాలని ఆదేశించడం, మౌఖిక విచారణకు సమయాన్ని నిర్ణయించడం ద్వారా బ్యాక్‌లాగ్ (పేరు కుపోయిన కేసుల)ను బాగా తగ్గించవచ్చు. ఏకరూప ప్రమాణాలను నిర్దే శించే జాతీయ న్యాయస్థానాల నిర్వహణ నియమావళి అమలులోకి వచ్చాక పరిస్థితి మారుతుంది.

శక్తిమంతమైన దిద్దుబాటు చర్యలు

పైన చెప్పుకొన్న అంశాలను నిరంతర సమన్వయంతో అమలు చేస్తూనే ప్రత్యామ్నాయ పద్ధతుల్లో వివాదాల పరిష్కారానికి (ఏడీఆర్) చొరవ తీసు కోవాలి. ఏడీఆర్ పద్ధతులవల్ల అపరిష్కృత కేసుల (పెండెన్సీ) భారం తగ్గు తుంది. న్యాయస్థానాల సమయం, వనరులు ఆదా అవుతాయి. తమ వివా దాలను తామే పరిష్కరించుకునే వెసులుబాటు కక్షిదారులకు లభిస్తుంది. 2002లో పౌర శిక్షా స్మృతికి చేసిన సవరణ కక్షిదారులను కోర్టు వెలుపల వివాదాలు పరిష్కరించుకొమ్మని ఆదేశించే అధికారాన్ని న్యాయస్థానాలకు కట్టబెట్టింది. వివాదాలను కక్షిదారులు తమకుతామే కానీ, మధ్యవర్తుల సాయంతో కానీ పరిష్కరించుకోవాలని కోర్టులు ఆదేశించవచ్చు. ఈ పద్ధ తుల్లో దాదాపు 20 శాతం దావాలు పరిష్కారమైనట్లు అంచనా. కోర్టు వెలుపల పరిష్కారానికి భారతదేశం లోక్ అదాలత్ అనే ప్రత్యామ్నాయ వేదికను ప్రవేశపెట్టింది. లోక్ అదాలత్ లో వివా దాల పరిష్కర్తలు న్యాయపరమైన పాత్రనేమీ పోషించరు. వారు చట్టబద్ధ సామరస్య సాధకులు మాత్రమే. కక్షిదారులు రాజీ కుదు ర్చుకోవడానికి నిష్పాక్షికంగా తోడ్పడతారు. 2015 సెప్టెంబరుకల్లా దేశవ్యాప్తంగా లోక్ అదాలత్‌ల ద్వారా 8.25 కోట్ల కేసులు పరి ష్కారమయ్యాయి. గ్రామ న్యాయాలయ చట్టం అమలు ద్వారా 5,000 గ్రామీణ న్యాయాలయాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపా దనలు ఉన్నాయి. వీటి ఏర్పాటు వల్ల సులభంగా సత్వర న్యాయం గ్రామీణులకు అందుబాటులోకి వస్తుంది. కోర్టుల వెలు పల వివాదాలు పరిష్కరించుకోవచ్చని చాలామందికి తెలియదు కాబట్టి, వారికి ఆ విషయం తెలియజెప్పడానికి విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.

భారతదేశ న్యాయ వ్యవస్థ విపరీతంగా కాగితాలు వినియోగి స్తోంది. పాత దస్త్రాలను డిజిటలీకరించడంతో పాటు దావాలను కూడా ఎలక్ట్రానిక్ రూపంలో దాఖలు చేయాలని ఆదేశిస్తే, కాగితాన్ని బాగా ఆదా చేయవచ్చు. ఇదే పర్యావరణహితమైన పద్ధతి. దేశంలో 14,948 దిగువ కోర్టులను మూడు దశలుగా కంప్యూటరీకరించి చివరకు కాగి తరహిత న్యాయాలయాలుగా మార్చాలని ఈ-కోర్టులు, ఈ-ఫైలింగ్ ప్రాజెక్టు ప్రతిపాదించింది. ఈ-ఫైలింగ్ ద్వారా డిజిటల్ దస్త్రాలను వేగంగా ఉన్నత న్యాయస్థానాలకు పంపవచ్చు. సమన్లు, నోటీసులను కూడా డిజిటల్ పద్ధతిలోనే పంపిన ట్లయితే వేగం, సామర్థ్యం పెరుగుతాయి. ఈ-ప్రాసెస్ ద్వారా కేసుల పురో గతిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టవచ్చు. న్యాయ కార్యకలాపాలను విస్తృ తంగా డిజిటలీకరిస్తే కక్షిదారుకు, న్యాయవాదులకు, న్యాయస్థానాలకు మధ్య సమాచార సంబంధాలు ఎంతో మెరుగవుతాయి. కేసులు వాయిదాల మీద వాయిదా పడటం తగ్గి పారదర్శకత పెరుగుతుంది. దిగువ కోర్టులు ఇచ్చే ప్రాథమిక తీర్పులు నిర్దేశిత రూపంలో ఉండేట్లు చూడటానికి కృత్రిమ మేధ (ఏఐ) తోడ్పడుతుంది.

'ఆన్‌లైన్' వివాద పరిష్కార యంత్రాంగాలు

కక్షిదారులు ఎక్కడెక్కడ ఉన్నా వారి మధ్య వివాదాలను ఆన్‌లైన్‌లోనే వేగంగా పరిష్కరించే అవకాశాన్ని సమాచార, కమ్యూనికేషన్ సాంకేతికతలు అందిస్తున్నాయి. వినియోగదారుల వివాదాలు, కుటుంబ వివాదాలు, వ్యాపార వివాదాల పరిష్కారానికి ఓడీఆర్ ఎంతో ఉపకరిస్తుంది. ఆన్‌లైన్ వివాద పరిష్కార సేవలు అందించగల సంస్థలు, విభాగాల జాబితాను కేంద్ర న్యాయశాఖ ఇటీవల విడుదల చేసింది. ఈ సేవలను వినియోగిం చుకోవాలని అన్ని ప్రభుత్వ విభాగాలను కోరింది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సభ్యదేశాలు న్యాయ ప్రక్రియలో తాము గడించిన అనుభవాలను పరస్పరం పంచుకోవాలి. ఆ సమష్టి అనుభవంతో న్యాయపరమైన సమస్య లను అధిగమించాలి. ఇందుకు తోడ్పడే సంఘాలను ఎస్‌సీఓ సచివాలయం నెలకొల్పాలని కోరుతున్నాను.

అవినీతినీ ఊడ్చేయాల్సిందే!

'అలాంటి వ్యక్తి రక్తమాంసాలతో ఈ భూమ్మీద తిరుగా డాడంటే భవిష్యత్తరాలు నమ్మడం కష్టం' అని ఆల్‌బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావి సన్నుతులందుకున్న కర్మయోగి మహాత్మాగాంధీ. అహింసా సిద్ధాంతంతో విశ్వశాంతి జయకేతనమై ఎగసిన బాపూ 150వ జయంతి వత్సర మిది! స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతల ప్రయోక్తగా జాతి పితకు 'స్వచ్ఛభారత్' ను నివాళిగా సమర్పించాలని మోదీ ప్రభుత్వం ప్రతినబూనింది. కోట్లాది మరుగుదొడ్ల నిర్మాణంతో స్వచ్ఛతా ఉద్యమాన్ని కదం తొక్కించి గాంధీ జీకి ఘననివాళి అర్పించే మహాసంకల్పం భేషుగ్గా ఉన్నా- సర్కారు కార్యాలయాలే కేంద్రబిందువులుగా అవి నీతి కుళ్ళు కంపు సర్వవ్యాప్తమై సామాజిక అనర్థాలకు అంటుకడుతున్నప్పుడు స్వచ్ఛభారత్ లక్ష్యాలు పరిపూర్తి అయినట్లేనా? ఉన్నతాధికార శ్రేణుల్లోని అవినీతి మోతు బరుల్ని నిష్కర్షగా సాగనంపే ప్రక్రియకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, యూపీలో ఆదిత్యనాథ్ సర్కారు నాందీ వాచకం పలికిన నేపథ్యంలో- స్వచ్ఛపాలన దిశగా తక్కిన రాష్ట్రాలూ ఆ చొరవను అందిపుచ్చుకోవాల్సిన పని లేదా? సగటు పౌరుని మదిని తొలుస్తున్న ప్రశ్నలివి!

పాలన వ్యవస్థ ఉన్నది ఏదో ఒకటి సాధించడానికే గానీ, ఆత్మాశ్రయ ధోరణులతో సంతృప్తి పొందుతూ నిబంధనలు, విధివిధానాల గిరిగీసుకొని ఏకస్తంభం మేడలా కొనసాగడానికి కానే కాదు. దేశ పౌరులు వారి సంక్షేమమే దాని పనిపోకడలకు కొలబద్ధ కావాలి'- 1954 మార్చిలో భారతీయ పౌర పాలన సంస్థను ప్రారంభిస్తూ తొలి ప్రధాని నెహ్రూ చేసిన వ్యాఖ్యలవి. సివిల్ సర్వీసుల అర్థం పరమార్థం- పౌర ప్రభుత్వాల అభివృద్ధి అజెండాకు సారథ్యం వహించడం, పీడనకు తావులేని విధంగా పాలన వ్యవస్థను నడిపించడం! కానీ 'నిబద్ధతగల ఉద్యోగస్వామ్యం' అంటూ ప్రధానిగా ఇందిర చేసిన ప్రబోధాలను తలకెక్కించుకుని, రాజకీయ బాసుల మాటే వేదంగా మీకిది-మాకిది (క్విడ్‌ప్రోకో) అంటూ అడ్డదారులు తొక్కే అవినీతి జలగలతో బ్యూరో క్రసీ లుకలుకలాడుతోందన్నది వాస్తవం! నీతిని నిలబెడ తామంటూ పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తల్లో 'గరమ్ గరమ్' గా ఉండే ఉన్నతోద్యోగ వర్గ శ్రేణులు, కొన్నేళ్లు పోయాక 'నరమ్ నరమ్' గా నీరసించి చివరకు 'బేషరమ్' గా పరువుమాసి నిష్క్రమిస్తున్న తీరుకు ఎన్నో రుజువులు పోగుపడ్డాయి. ఎవరైనా సరే 'తప్పు చేస్తే-తప్పించాల్సిందే' అనేలా కచ్చితంగా వ్యవహరించే ప్రభుత్వాలేవీ ఇప్పటిదాకా లేకపోబట్టి అవినీతి మోతుబరులు ఆడింది ఆటగా రోజులు సాగిపో యాయి. తాజాగా మోదీ ఝళిపిస్తున్న కొర డాతో- తప్పనిసరి పదవీ త్యాగాలు నమోదవు తున్నాయి!



మొదటిసారి అధికారానికి వచ్చిన కొత్తల్లోనే మోదీ-కేంద్ర హోంశాఖ కార్యదర్శి అనిల్ గోస్వామి అనుచిత ప్రవర్తనను ఏ మాత్రం ఉపేక్షించ కుండా సాగనం పారు. రూ.10వేల కోట్ల ప్రజాధనం కైంకర్యం అయిపోయిన శారదా కేసులో కేడస దర్యాప్తు జరుగు తుంటే- మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మాతంగ్ సిన్హాకు వత్తా సుగా అనిల్ గోస్వామి రంగంలోకి దిగారు. తొందరపడి మాతంగ్‌ను అదుపులోకి తీసుకోవద్దని, అతను మర్యాదస్తు డైన రాజకీయ నాయకుడంటూ కేడసను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారు. కీలక దర్యాప్తులో అనుచిత జోక్యం 2015 ఫిబ్రవరిలో అనిల్ గోస్వామి పదవికి ఎసరు తెచ్చింది. 'కొందరి జీవన విధానంగా మారిన అవినీతి దేశాన్ని నాశనం చేసింది... ఆ పాపాన్ని ప్రక్షాళన చెయ్యాలని తొలినాళ్లలోనే చెప్పిన ప్రధాని అధికార శ్రేణు లకు లక్ష్మణరేఖల్ని అప్పట్లోనే నిర్దేశించారు. వాటిని బేఖా తరు చేసిన వారిని శంకరగిరి మాన్యాలు పట్టించే కసరత్తు జోరందుకొంది!పుడు! అవినీతిపరులు లేదా అసమర్థులు అని నిర్ధారించిన అధికారుల్ని ప్రభుత్వం బలవం తంగా ఇంటికి సాగనంపగలిగేలా 56(జె) లాంటి కఠిన నిబంధనలున్నాయి. వాటిని ఉప యోగించి 27 మంది సీనియర్ రెవిన్యూ అధికా రుల్ని ప్రభుత్వం ఇప్పటికే సాగనం పింది. యూపీలో యోగి ఆదిత్యనాథ్ సర్కారు అయితే ఎకాయెకి 200 మంది అవినీతి అధి కారులకు ఉద్వాసన పలికింది. మరో నాలుగొందల మంది జాతకాల్ని పరి శీలిస్తున్నామని, వారివైనా కఠిన దండనలు తప్పవని స్పష్టీకరిస్తోంది. పాలనలో చురుకుదనాన్ని పెంచి అవినీతి కలుపును ఏరిపారేసేలా తక్షణ ప్రక్షాళన చేపట్టా లని దిల్లీ గవర్నర్ అనిల్ బైజాల్ మొన్ననే ఆదేశించారు. ఇలాంటి చర్యలు పాలన సజావుగా సాగడానికి ఎంతో ఉపకరిస్తాయంటూనే అవినీతి చీడపురుగుల ఏరివేత అట్ట డుగు స్థాయి అధికారులకే పరిమితం కాకుండా అత్యున్నత స్థాయిలోనూ చోటుచేసుకున్నప్పుడే సత్ఫలితాలు ఉంటా యని ఉన్నతాధికార గణమే చెబుతోంది. ఉత్తరాఖండ్ సైతం అదేబాటలో కదం తొక్కుతున్న తరుణంలో తక్కిన రాష్ట్రాలేం చేస్తాయో చూడాలి!

పుణ్యభూమి

దాదాపు అరకోటికి చేరుకున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యో గుల జీతభత్యాలు, పింఛన్‌దారులకు చెల్లింపులు కలిపి ఏటా రూ.3.45 లక్షల కోట్లు అవుతున్నాయి. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు పింఛనుదారుల పద్దునూ కలుపుకొంటే ఆ లెక్క ఎన్ని లక్షల కోట్ల రూపాయలకు చేరుతుందో మరి! అదంతా పన్నుల రూపేణా జనం చెల్లిస్తున్న సొమ్మే! సివిల్ సర్వీసు అధికారులకు ప్రత్యే కంగా కల్పించిన ఉద్యోగ భద్రత- నీతి తప్పిన రాజకీయ నేతల వేధింపుల నుంచి రక్షణ కల్పించడానికే! కానీ, రాజకీయ నేతల మోచేతి నీళ్లు తాగుతూ వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దిగమింగుతున్న అధికారు లకు తక్షణం ఉద్వాసన పలకడమే కాదు, అవినీతితో కూడబెట్టిన ఆస్తుల్నీ సత్వరం జప్తు చేసేలా నిబంధ నల్ని కట్టుదిట్టం చెయ్యాలి!

ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్లు, స్థాయిని బట్టి అధికారుల అవినీతి ఎంతగా వెర్రితలలు వేసిందో, అంత ర్జాతీయంగా దేశం పరువును ఎలా తీసిందో అందరికీ తెలిసిందే. రాజకీయ నేతలు- అధికారులు- నేర ముఠాల మధ్య బిగిసిన అక్రమ బాంధవ్యం అత్యంత ప్రమాదక రంగా పరిణమించిందన్న ఎన్.ఎన్. వోరా కమిటీ నివే దికను ప్రభుత్వాలు అటకెక్కించినా, దాని దుష్ఫలితాలు కళ్లకు కడుతున్నవే! 2004 నాటి హోతా కమిటీ సివిల్ సర్వీసుల్లో మెరుగైన ప్రమాణాల కోసం చేసిన సూచన లుగానీ, మొయిలీ సారథ్యంలోని రెండో పరిపాలన సంస్కరణల సంఘం సిఫార్సులుగానీ అమలుకు రానే లేదు. చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగం స్పష్టీకరిస్తున్నప్పుడు- కలుపు మొక్కల్ని ఏరి పారేయడానికి కమిటీలతో పనేముంది? పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకనెక్కాలాడిందన్నట్లుగా పాలన వ్యవస్థ అవినీ తిపరులతో భ్రష్టుపట్టింది. దాన్ని సాంతం ప్రక్షాళించిన ప్పుడే జాతిపిత కలలు

వరద బాధితుల కోసం 'నేను సైతం'!

గతేడాది వరదలతో అతలాకుతలమైన కేరళ నెమ్మదిగా కోలుకుంటోంది. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వంతోపాటు దేశవ్యాప్తంగా దాతలు ముందుకొచ్చారు. దాతలు, లబ్ధిదారుల్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు ఎంతగానో ఉపకరించింది 'ఐ యామ్ ఫర్ అలెప్పి' అనే ఫేస్‌బుక్ పేజీ. అలెప్పీ సబ్ కలెక్టర్, తెలుగువారైన వీఆర్ కృష్ణతేజ ఆలోచన నుంచే ఈ పేజీ పుట్టుకురావడం విశేషం. దీని సాయంతో 500 ఇళ్ల నిర్మాణాన్ని తల

బాధితులకు పంపిణీచేసేందుకు సిద్ధం చేసిన పడవలు. అంతర చిత్రంలో అలెప్పీ సబ్ కలెక్టర్ వీఆర్ కృష్ణతేజ

బాధితుల కోసం రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఇల్లు

పెట్టారు కృష్ణతేజ. వీటిలో 150 ఇళ్లను రామోజీ ఫౌండేషన్ నిర్మిస్తుండగా, 105 నివాసాలు ఇప్పటికే పూర్తయ్యాయి. 'ఐ యామ్ ఫర్ అలెప్పి'లో భాగంగా ఇళ్ల నిర్మాణంతో పాటు పశువులు, వలలు, పడవలు వంటి వాటిని పంపిణీ చేసేలా ప్రాజెక్టు రూపొందించారు. మరోవైపు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో ఇప్పటికే 50 లక్షల మొక్కలు నాటారు.

ఈ టీవీ భారత్
యాప్ స్టోర్ & గూగుల్ ప్లే ద్వారా డౌన్‌లోడ్ చేసుకోండి

ఒక్క బిర్యానీ రూ.40 వేలు!

ఒక్క బిర్యానీ రూ.40 వేలా. అంత ఖరీదా! అని ఆశ్చర్యపోతున్నారా. అయితే ఆ బిర్యానీ వెనకున్న మోసం గురించీ చదవండి. చెన్నైలోని షావుకారుపేటలో ఉండే ప్రియ ఓ కళాశాల విద్యార్థిని. ఆమె సెల్‌ఫోన్ చూస్తుండగా ఓ ఫుడ్ యాప్ నుంచి నోటిఫికేషన్ వచ్చింది. కేవలం రూ.76కే బిర్యానీ అందిస్తామన్నది దాని సారాంశం. ఆ నోటిఫికేషన్‌ని చూసిన వెంటనే ప్రియ.. బిర్యానీ ఆర్డర్ చేసింది. ఎంతసేపు వేచి ఉన్నా బిర్యానీ మాత్రం రాలేదు. దీంతో యాప్ వాళ్లకు ఫోన్‌చేసి.. తన డబ్బులు వెనక్కి ఇవ్వాలని కోరింది. రూ.76 తక్కువ మొత్తం కనుక ఆన్‌లైన్‌లో వెనక్కి ఇవ్వలేమని వాళ్లు చెప్పారు. రూ.5 వేలు నగదు జమచేస్తే.. తిరిగి రూ.5,076 ఒకేసారి పంపిస్తామని నమ్మబలికారు. అది నమ్మిన ప్రియ రూ.5 వేలు పంపింది. అయినా వాళ్లు డబ్బులు పంపించలేదు. మరింత నగదు జమచేయాలని కోరారు. అలా ఆమె నుంచి రూ.40 వేలు దోచుకున్నారు. చివరకు తాను మోసపోయానని తెలుసుకున్న ప్రియ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

తమిళనాడులో 9వ శతాబ్దంలోనే సైకిల్!

ఆలయం స్తంభంపై చెక్కిన సైకిల్ శిల్పం

భారత్‌లో సైకిల్ ఎప్పటి నుంచి వినియోగంలోకి వచ్చింది? ఈ ప్రశ్న ఎవరిని అడిగినా.. 18వ శతాబ్దంలో అని తడబడకుండా చెప్పేస్తారు. అలాంటివారిని.. తమిళనాడులోని తిరుచ్చిలో బయటపడ్డ 9వ శతాబ్దపు సైకిల్ ఆనవాళ్లు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఓ వ్యక్తి సైకిల్ నడుపుతున్న శిల్పాలు పంచవర్ణేశ్వర ఆలయ స్తంభాలపై దర్శనమిస్తున్నాయి. ఈ ఆలయాన్ని 9వ శతాబ్దంలోనే నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. గుర్రాలు, ఎడ్ల బండ్లే కాకుండా భారత దేశంలో సైకిల్ కూడా ప్రాచీన వాహనమేనని నిరూపించేలా ఉన్నాయి అక్కడి స్తంభంపై చెక్కిన సైకిల్ శిల్పాలు. పూర్వం వ్యాపారులు సామగ్రిని మోసేందుకు ద్విచక్ర వాహనాలను తయారు చేసి ఉపయోగించేవారట. అయితే అవి ఇప్పటి సైకిల్‌లాగా చైన్, బ్రేక్‌లు కలిగి ఉండకపోవచ్చునని స్థానికులు చెబుతున్నారు. "అప్పట్లో చెట్టియార్ వర్గానికి చెందిన వారు సైకిళ్లపై వ్యాపారం చేసేవారు. గుడి నిర్మాణ సమయంలో సైకిళ్లు ఉండేవట. అందుకే చరిత్ర తెలిసేందుకు సైకిల్‌ను స్తంభాలపై చెక్కించారు" అని ఆలయ పూజారి తెలిపారు.

నష్టాలకే 'మద్దతు'

మంచిర్యాల జిల్లా చెన్నూరులో పత్తి విత్తనాలు నాటుతున్న కూలీలు

- సాగు ఖర్చులకు భిన్నంగా మద్దతు ధర
- క్వింటా ధాన్యం పండించేందుకయ్యే ఖర్చు రూ.2,685
- కేంద్రం ప్రకటించిన కొత్త మద్దతు ధర రూ.1,815
- క్వింటా పత్తి సాగు వ్యయం రూ.9,502, మద్దతు ధర రూ.5,550

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారిక లెక్కల ప్రకారమే తెలంగాణలో క్వింటా పత్తి సాగు వ్యయం రూ.9,502. కేంద్రం ప్రకటించిన కొత్త మద్దతు ధర రూ.5,550. అంటే క్వింటా సాగుపై నష్టం రూ.3952. తెలంగాణలో ఏ-గ్రేడు వరి ధాన్యం క్వింటా సాగుకయ్యే వ్యయం రూ.2,685. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.1835. అంటే క్వింటా పండిస్తే వచ్చే నష్టం 850.

రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరి, పత్తి, మొక్కజొన్న పంటల సాగు ఖర్చులకు, కేంద్రం ప్రకటించిన కొత్త మద్దతు ధరలకు మధ్య చాలా వ్యత్యాసం ఉండటంతో నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సాగుదారులు వాస్తవంగా పెడుతున్న, పెరుగుతున్న ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా మద్దతు ధరలు ప్రకటించడమే ఈ పరిస్థితికి కారణమని వాపోతున్నారు. దీనికితోడు బడ్జెట్‌లో పెట్రోలు, డీజిల్‌పై సుంకం పెంచడంతో పంటల సాగు వ్యయం మరింత పెరగనుందని, కనీసం పెట్టుబడి ఖర్చు కూడా తిరిగి వచ్చే అవకాశాలు కన్పించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'మద్దతు ధరలు ప్రకటిస్తున్న కేంద్రం కనీసం ఆ ధరలకు పంటలను కొనడానికి ముందుకు రావడం లేదు. ఉదాహరణకు పప్పుధాన్యాలు, నూనె గింజల పంటల దిగుబడిలో 25 శాతం పంటను మాత్రమే మద్దతు ధరకు కొంటామని కేంద్రం నిబంధన పెట్టింది. దీనివల్ల ఎక్కువ శాతం మంది రైతులకు మద్దతు ధర కూడా దక్కే పరిస్థితి ఉండదు. తక్కువ ధరకే స్థానిక వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తప్పడం లేదు" అని నిపుణులు పేర్కొంటున్నారు.

పంట వేయకుంటే రూ.25 వేల మిగులు

కొత్త మద్దతు ధరలను, సాగు ఖర్చులను పోల్చి చూస్తే పంట సాగుచేయకుండా భూములను ఖాళీగా వదిలేస్తే వరి రైతుకు ఖరీఫ్, యాసంగి(రబీ) సీజన్లలో కలిపి రూ.25 వేలు మిగిలే పరిస్థితి కన్పిస్తోంది.

* రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పంటల సాగుకు రైతులు పెట్టుబడిగా పెట్టాల్సిన ఖర్చులు, దిగుబడిపై అధ్యయనం చేసి కేంద్రానికి పంపిన నివేదిక ప్రకారం

- రాష్ట్రంలో ఎకరా విస్తీర్ణంలో వరి సగటు దిగుబడి: 20 క్వింటాళ్లు
- ఏ-గ్రేడ్ వరి ధాన్యం క్వింటా సాగు వ్యయం: రూ.2,685
- ఖరీఫ్‌లో 20 క్వింటాళ్లు పండించేందుకయ్యే ఖర్చు: రూ.53,700
- కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు: 1,835
- దాని ప్రకారం 20 క్వింటాళ్లు మద్దతు ధరకు అమ్మితే వచ్చేది: రూ.36,700
- రైతుకు నికరంగా 20 క్వింటాళ్లకు నష్టం: (53,700-36,700): రూ.17,000
- రబీలో పండే 20 క్వింటాళ్లకు వచ్చే నష్టం: మరో రూ.17,000
- ఖరీఫ్, రబీల్లో మొత్తం 40 క్వింటాళ్లపై నష్టం: రూ.34,000
- పంట సాగుచేసే రైతులకు ప్రోత్సాహకంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు కింద ఏడాదికి ఎకరానికి రూ.10 వేలు ఇస్తోంది. "అది వచ్చినా వరి రైతు ఏడాదికి నికరంగా రూ.24 వేలు నష్టపోవాల్సిన పరిస్థితి ఉంది. భూమిని ఖాళీగా ఉంచితే ఆ నష్టం నుంచి తప్పించుకోవచ్చు కదా?" అని ఆలోచించే తీరులో మద్దతు ధరలు ఉన్నాయని వ్యవసాయాధికారి ఒకరు 'ఈనాడు'కు వివరించారు. కొత్త మద్దతు ధరలకు, రైతుల పెట్టుబడి ఖర్చులకు ఏమాత్రం పొంతన లేదని ఆయన వివరించారు.

రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే 3 పంటల మద్దతు ధరల తీరు(రూ.లలో)

పంట	క్వింటా ఉత్పత్తి వ్యయం	కొత్త మద్దతు ధర
వరి ఏ గ్రేడ్ ధాన్యం	2,685	1,835
పత్తి	9,502	5,550
మొక్కజొన్న	2108	1,760

మద్దతు ధర పెంచాలి, కొనాలి

రైతులు పెడుతున్న ఖర్చులకు అనుగుణంగా కొత్త మద్దతు ధరలను ప్రకటించాలని జాతీయ వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున కోరాం. రైతుల పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని లెక్కలతో సహా నివేదికలిచ్చాం. మద్దతు ధరకు ధాన్యం కొన్న తరహాలో ఇతర పంటలను కూడా కనీసం దిగుబడిలో 50 శాతమైనా కొనాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశాం. వాటిని కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. కేంద్రం నిధులిచ్చి కొనకపోతే రైతులు తక్కువ ధరలకు అమ్ముకుని నష్టపోతారు.

– పార్థసారథి, ముఖ్య కార్యదర్శి, వ్యవసాయశాఖ

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం గూడెం వద్ద ప్రవహిస్తున్న ప్రాణహిత

ఉప్పొంగిన ప్రాణహిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానెపల్లి మండలం గూడెం సరిహద్దులో ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. రెండ్రోజులుగా భారీ వర్షాలు కురవడంతో వరద నీరు భారీగా చేరడంతో ప్రాణహిత తీరం పోటెత్తుతోంది. గూడెం వద్ద నిర్మిస్తున్న అంతర్రాష్ట్ర వంతెన పనులు పూర్తికాకపోవడంతో గుత్తేదారు నిర్మించిన తాత్కాలిక వంతెన నీటి ప్రవాహంలో మునిగిపోయింది. దీంతో తెలంగాణ-మహారాష్ట్ర రెండు రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు నాటు పడవలను ఆశ్రయించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

– న్యూస్‌టుడే, కౌటాల గ్రామీణం

నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేస్తున్నాం

మై హోం గ్రూప్ ప్రకటన

ఈనాడు, హైదరాబాద్: మై హోం గ్రూపు కచ్చితమైన నియమ నిబంధనలు, సిద్ధాంతాలు పాటిస్తూ వ్యాపారం చేస్తుందని ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మై హోం గ్రూపు సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో వివరణ ఇచ్చింది. పన్నులు, నియంత్రణ నియమాలు, ఇతర పాలనా ప్రమాణాలు పాటించడంలో సంస్థకు మంచి పేరు ఉందని పేర్కొంది. బెంగళూరు కేంద్రంగా నడిచే స్థిరాస్తి కంపెనీకి సంబంధించి సమాచారం కోసం ఆదాయపు పన్ను శాఖ అధికారులు.. పలుచోట్ల ద్వితీయ (సెకండరీ) సోదాలు చేశారని తెలిపింది. ఆ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ ద్వారా మై హోం గ్రూపు ఓ ప్రాజెక్టు చేపట్టిందని, దాంతో ఐటీ అధికారులు తగిన సమాచారం అడిగారని, వారు కోరిన సమాచారాన్ని ఇచ్చామని వెల్లడించింది.

నష్టాలు మూటగట్టుకోవాల్సిందే

మా ప్రాంతంలో నీటి వసతి ఉన్న భూమిలో ఒక సీజన్‌లో వరి పంట సాగుకు ఎకరా కౌలు రూ.10 వేలు చెల్లిస్తున్నాం. నాట్లు వేసే దగ్గర్నుంచి, పంట కోసే వరకు అన్ని ఖర్చులు గతం కన్నా పెరిగాయి. ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రూ.2 వేలు చెల్లించాల్సి వస్తోంది. ప్రతి ఖర్చు పెరుగుతున్నా మద్దతు ధర సరిగా పెంచకపోవడంతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోంది.

– వట్టిపల్లి రాజేందరరెడ్డి, పత్తి రైతు, తీగలకుంటపల్లి, సిద్దిపేట జిల్లా

పెట్టుబడి కూడా తిరిగి రావడం లేదు

పత్తి సాగులో ఖర్చులు బాగా పెరిగాయి. గతేడాది ఎకరానికి పెట్టుబడే రూ.50 వేలు అయింది. ఎకరా చేనులో దూది తీసే కూలీలకే రూ.8 వేల దాకా ఖర్చవుతోంది. ఇక దుక్కులు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఇలా... అన్ని ఖర్చులు గణనీయంగా పెరిగాయి. కౌలు రూ.20 వేల వరకు చెల్లించి సాగుచేసే రైతులకు ఏమీ మిగలడం లేదు. గతేడాది కన్నా మద్దతు ధర క్వింటాకు రూ.100 పెంచడం వల్ల రైతులకు ఒరిగేదేమీ లేదు. క్వింటా పత్తికి రూ.10 వేలు మద్దతు ధరగా నిర్ణయిస్తేనే కాస్తయినా ఊరట లభిస్తుంది.

– కోడెల శ్రీకాంత్, పత్తి రైతు, పొక్కూరు గ్రామం, చెన్నూరు మండలం, మంచిర్యాల జిల్లా

రైతన్నల నెత్తిన డీజిల్ పిడుగు!

ఏటా రూ.150 కోట్ల భారం

ఈనాడు, హైదరాబాద్: కేంద్రం పెట్రోలు, డీజిల్‌పై సుంకాల వడ్డింపుతో రైతులపై భారీగా ఆర్థిక భారం పడనుంది. సాగు ఖర్చులు మరింత పెరుగుతాయి. ఇప్పటికే అంతంతమాత్రం ధరలతో గిట్టుబాటు కాక అల్లాడుతున్న రైతులకు సాగువ్యయం పెరుగుదల మరింత నష్టాన్ని మిగల్చనుంది. అన్ని రకాల పన్నులతో లీటరు పెట్రోలుకు రూ.2.60, డీజిల్‌కు రూ.2.56 అదనంగా చెల్లించాలి. రాష్ట్రంలో ఖరీఫ్, రబీ కలిపి సుమారు కోటిన్నర ఎకరాల్లో రైతులు వివిధ పంటలను సాగు చేస్తారు. మొత్తం విస్తీర్ణంలో వరి, పత్తి, మొక్కజొన్నల సాగు విస్తీర్ణం అధికం. ఒక్క ఖరీఫ్ సీజన్‌లోనే ఎకరం వరి సాగుకు సగటున 50 లీటర్ల డీజిల్‌ను రైతులు వినియోగిస్తారన్నది అంచనా. వ్యవసాయ అవసరాలకు దాదాపు 65 కోట్ల లీటర్ల డీజిల్‌ను రైతులు వినియోగిస్తారు. తాజా వడ్డింపుతో సుమారు రూ.150 కోట్ల వరకు రైతులపై అదనపు భారం పడుతుంది. ఇది సీజను ఆరంభం. దుక్కి దున్నటం మొదలు ఎరువుల కొనుగోలు, పంటను విక్రయించేందుకు మార్కెట్ యార్డులకు తరలించేంత వరకు ప్రతి పనిలో ట్రాక్టర్లు, ఇతర యంత్రాలకు డీజిల్ వాడాల్సి ఉంటుంది. కొన్ని పంటలకు భూములను రెండు నుంచి మూడు సార్లు దున్నాలి.

యజమానుల సిండికేట్‌తో ధరల మంట...

గ్రామాల్లో ట్రాక్టర్ల యజమానులు సిండికేటు కావటంతో రైతులకు మరింత ఆర్థిక భారం పడుతోంది. దీనివల్ల దుక్కులు, రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయి. వీరంతా ముందే ఒక ధరను తీర్మానించి అదే వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు సిద్దిపేట జిల్లాలో ఎకరా వరి సాగుకు దుక్కులు దున్నాలంటే ఖరీఫ్‌లో రూ.అయిదు వేలు చెల్లిస్తే కానీ ట్రాక్టర్లు లభించటం లేదని రైతులు చెబుతున్నారు. ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ ఖర్చు రూ.మూడు వేలకు మించి లేదు. ట్రాక్టరు యజమానులు సిండికేట్ కావటంతో వారు కోరినంత మొత్తాన్ని చెల్లించక తప్పని పరిస్థితి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీజిల్ ధర పెరిగిందనే సాకుతో అడ్డగోలుగా ధరలు పెంచుతున్నారు. విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల కంపెనీలు సైతం వాటి ఉత్పత్తుల తయారీ వ్యయం అధికమవుతోందని చెబుతున్నాయి.

చిన్నారికి ఘన నివాళి

కార్పొరేషన్(వరంగల్), న్యూస్‌టుడే: అహాయిత్యం, హత్యకు గురైన 9 నెలల పసికందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లతో సహా వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం నివాళి ఘటించింది. హన్మకొండ ప్రాంతంలోని ఆ బాధిత కుటుంబం ఉంటున్న వీధికి అదే చిన్నారి పేరుపెట్టాలని.. మేయర్ ప్రకాశ్‌రావు అధ్యక్షతన శనివారం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. నేరగాడిని అత్యంత కఠినంగా శిక్షించితీరాలని, అతడి తరపున ఏ ఒక్క న్యాయవాదీ కేసును చేపట్టరాదని వరంగల్ బార్ కౌన్సిల్‌కు లేఖను పంపించనుంది. అలాగే వరంగల్, హన్మకొండ జిల్లాల ఏర్పాటుకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది.

పాలిటెక్నిక్ ఫెయిలైనవారి సర్టిఫికెట్లు పరిశీలించండి

పోలీసు నియామక మండలికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ ప్రక్రియలో పాలిటెక్నిక్ ఫెయిలైన అభ్యర్థుల మార్కుల జాబితాలనూ పరిశీలించాలంటూ పోలీసు నియామక మండలిని హైకోర్టు ఆదేశించింది. తద్వారా అభ్యర్థులు పాలిటెక్నిక్ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించలేదన్న విషయం స్పష్టమవుతుందని తెలిపింది. అన్ని పరీక్షల్లో అర్హత సాధించాక పాలిటెక్నిక్ పరీక్షల్లో ఫెయిలైనందున తమను అనర్హులుగా పరిగణించి సర్టిఫికెట్ల పరిశీలనకు నిరాకరించడాన్ని సవాలు చేస్తూ ఎ.సుమన్ మరో ఆరుగురు హైకోర్టులో పిటిషన్ వేశారు. జస్టిస్ అభినంద్‌కుమార్ షావలి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది రమేశ్ వాదనలు వినిపిస్తూ..పాలిటెక్నిక్ డిప్లొమా ఉన్నవారిని అనుమతిస్తూ తమను సర్టిఫికెట్ల పరిశీలనకు అంగీకరించడం లేదన్నారు. నియామక ప్రక్రియలో పిటిషనర్లు సమర్పించే మార్కుల జాబితాలనూ పరిశీలించాలని పోలీసు నియామక మండలిని న్యాయమూర్తి ఆదేశించారు.

మన్యంలో పోడు... పోరు

- మహిళా రైతుల అడ్డగింత
- అరెస్ట్ చేసిన పోలీస్, అటవీశాఖ అధికారులు

ఇల్లెందు గ్రామీణం, వీర్నపల్లి,న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం కొమరారం రేంజ్ పరిధిలో పోడు... పోరు కొనసాగుతోంది. ఒంపుగూడెం, కోటగడ్డ మన్యం ప్రాంతంలో అటవీశాఖ అధికారుల, పోడు రైతుల మధ్య శనివారం వాగ్వాదం జరిగింది. ఇక్కడ సుమారు 50 ఎకరాల అటవీ భూమి ఉంది. దీంతో మొక్కలు నాటేందుకు ఎఫ్‌డీఓ అనిల్‌కుమార్, ఎఫ్ఆర్ఓ రవికిరణ్ వారి సిబ్బందితో కలిసి వెళ్లారు. పది ట్రాక్టర్లను తీసుకెళ్లి మొక్కలు నాటేందుకు భూమిని చదును చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సుమారు 30మంది రైతులు అక్కడకు వెళ్లి... 'మా శవాల మీద నుంచి ట్రాక్టర్లను పోనివ్వాలని అడ్డుగా పడుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో మహిళా రైతులను బలవంతంగా లాక్కెళ్లి జీపుల్లో ఎక్కించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి సుక్కాకు ఛాతిలో, బీట్ అధికారి సత్యవతి చేతికి, పలువురు మహిళా రైతులకు గాయాలయ్యాయి. పోడు రైతులను ఇల్లెందు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆధారాలు లేకుండా పోడు చేస్తే కేసులు పెడతామని ఎఫ్‌డీఓ అనిల్‌కుమార్ హెచ్చరించారు. పోడు హక్కుపత్రాలున్న, ఇతర పత్రాలు ఉన్న రైతుల జోలికి వెళ్లబోమన్నారు. అటవీశాఖ అధికారులను అడ్డుకున్న 20మంది పోడు రైతులపై కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుచందర్ తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో..

అటవీ భూముల్లో మొక్కలు నాటడంలో భాగంగా గుంతలు తవ్వేందుకు వెళ్లిన అటవీశాఖ సిబ్బందిని గిరిజనులు అడ్డుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం లాల్‌సింగ్ తండా శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... లాల్‌సింగ్ తండా శివారులోని ఐదు హెక్టార్ల విస్తీర్ణం అటవీ భూముల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటించేందుకు అధికారులు గుంతల తవ్వకం చేపట్టారు. ఇటీవల నాలుగు హెక్టార్లలో పనులు పూర్తి చేశారు. శనివారం మిగతా భూమిలో గుంతలు తీయించేందుకు వెళ్లిన అటవీశాఖ బీట్ అధికారి కలీం ఆధ్వర్యంలోని బేస్‌క్యాంపు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందిని తండావాసులు అడ్డుకున్నారు. మహిళలు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. కొన్నేళ్లుగా తాము సాగు చేసుకుంటున్నామని.. ఇప్పుడు వాటిల్లో మొక్కలు నాటితే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న సీఐ రవీందర్ అక్కడికి చేరుకొని తండావాసులను శాంతింపజేశారు.

ట్రాక్టర్ల ముందు అడ్డుగా పడుకున్న మహిళా రైతులు

హాజీపూర్ వ్యవసాయ బావుల పూడ్చివేత

హాజీపూర్ (బొమ్మల రామారం), న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా హాజీపూర్‌లో ముగ్గురు బాలికలను హత్యచేసి వ్యవసాయ బావుల్లో పూడ్చిపెట్టిన ఘటనలో కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసు అధికారులు వాటి పూడ్చివేత పనులు ప్రారంభించారు. హాజీపూర్‌కు చెందిన పాముల శ్రావణి, తిప్పరబోయిన మనీషా, మైసిరెడ్డిపల్లికి చెందిన తుంగని కల్పనలను హత్యచేసి బావుల్లో పూడ్చినట్లు పోలీసుల విచారణలో నిందితుడు శ్రీనివాస్‌రెడ్డి అంగీకరించిన విషయం తెలిసిందే. మూడు నెలల క్రితం బావుల్లో తవ్వకాలు జరిపి మృతదేహాల అస్థిపంజరాలను పోలీసులు వెలికితీశారు. ఆ బావుల్లో మరికొన్ని మృతదేహాలను పూడ్చివేసినట్లు అనుమానించిన పోలీసులు మరోసారి శ్రీనివాస్‌రెడ్డిని విచారించారు. అక్కడ మృతదేహాలు లేవనే నిర్ధారణకు రావడంతో ఆ బావుల రైతుల అనుమతితో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో వాటి పూడ్చివేత పనులు శనివారం ప్రారంభించారు. రెండు మూడ్రోజుల్లో పూడ్చివేత పనులు పూర్తికానున్నాయి.

హాజీపూర్ గ్రామంలో వ్యవసాయ బావులను పూడ్చి వేయిస్తున్న దృశ్యం

EDUCATION
★ SEATS : MBBS/BVSC/LLB www.amaravathieducation.com. 9885087123.
★ Ag. BSc SEATS AVBLE IN ICAR COLLEGES @ (MH). MCAER APP. LAST DATE 10th JULY. 7993680148
★ B.Sc (Agri) Seats Available @ Hyd. 9951664202, 7337393909
★ Admission Guidance - Program MBBS, BDS, BVSC, BSc Agriculture (ICAR & UGC) ✆ 9676010270, 9154097528.
★ టీ-సేవ ద్వారా లక్ష మందికి కంప్యూటర్ శిక్షణ, కంప్యూటర్ ట్రైనింగ్ ప్రాంచైజీ కొరకు అప్లై ✆ 9490010776, www.pacecomputers.org.

B.Sc (Hons) Agri
Recog. by UGC,
Eligi : All Govt., Private Jobs
NO EAMCET, NO DONATION
www.sunagbsc.org
✆ 73821 72172

ADMISSION GUIDANCE-2019
MBBS|BDS|ENGINEERING
Few Seats Available
✆ 9160421988

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ లిమిటెడ్
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
నమోదిత కార్యాలయం: 5-9-56/ఇ, ఐ లంతస్తు, పరిశ్రమ భవనం, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, తెలంగాణ రాష్ట్రం, ఇండియా, ఫోన్: 040-23243117, 23296589, 23235257, ఫ్యాక్స్: 040-23236756
ఇమెయిల్: vcmd.tsidc@telangana.gov.in & tsidcltd@gmail.com
(ఎస్ఎస్‌సిల చట్టం1951 యొక్క సెక్షన్ 29 క్రింద 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే' ప్రాతిపదికన ప్రధాన అస్తుల అమ్మకం)

యూనిట్ పేరు	ఉత్పత్తి రంగం, సామర్థ్యం	అస్తుల సంక్షిప్త వివరము	ప్రారంభ ధర (రూ. లక్షల్లో)	ధరావతు (రూ. లక్షల్లో)	తనిఖీ తేదీ ఉ.11 గం.నుండి సా. 4 గం.ల	టెండర్లు / నెగోషియేషన్ దాఖలు చివరి తేదీ
M/s ఎస్ఎల్‌టి పవర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ (సి) లిమిటెడ్, సర్వే నెం. 542, భూదాన్ పోచంపల్లి (గ్రా మరియు మం), నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం	పౌల్ట్రీ వ్యర్థాల నుండి విద్యుదుత్పత్తి సామర్థ్యం 3000కెడబ్ల్యు	భూమి ఎక. 6.10 గుంటలు మరియు భవనాలు, నిర్మిత విస్తీర్ణం, ప్లాంట్ మరియు యంత్రాలు	511.00 81.00	51.10 8.10	17.07.2019	19.07.2019

1. యూనిట్ తనిఖీకి ముందుగా హైదరాబాద్‌వద్ద చెల్లింపయ్యేలా TSIDC లిమిటెడ్ పేరిట క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్/ నగదు రూపంలో రూ. 2000/- చెల్లించి టెండర్ పారాన్ని పొందవచ్చును. ప్లాంట్ మరియు యంత్రాల కొరకు (వి) కెడయగా మరియు భూమి మరియు భవనాల కెడయగా తెలిపిన అవసరమైన ధరావతును వేర్వేరుగా డిడి/ పేఆర్డర్ ద్వారా చెల్లించవలెను.
2. నిర్ణీత 'టెండరు పారం' లో అందిన టెండర్లు మాత్రమే అంగీకరింపబడును.
3. ధరావతు కొరకు డిడి మరియు గుర్తింపు రుజువు, పోటీలను ఓడ్ కలిగిన కవరు కాకుండా విడి కవరులోఉంచి దాఖలు చేయవలెను.
4. భూమి, భవనాలు మరియు ప్లాంట్, యంత్రాలు కొరకు వేర్వేరు టెండర్లను దాఖలు చేయవలెను.
5. నిర్దిష్ట తేదీన ఉ. 11.00 గం. నుండి సా. 4.00 గం. మధ్య సదరు యూనిట్ తనిఖీకై తెరిచి ఉంచబడును.
6. టెండరు పారానికి జతపరచబడిన అన్ని ఇతర నియమ నిబంధనలకు కట్టుబడి ఉండవలెను మరియు వాటిని అంగీకరించవలెను.
7. టెండర్ దాఖలయి నిర్ణయించిన చివరి తేదీన మ.3.00 గం.లలోగా టెండర్లను దాఖలు చేయవలెను. వేలం మరియు టెండర్ తెరచుట అదే రోజు సా. 4.00 గం.లకు నిర్వహించబడును.
8. టెండరుదారు/ బిడ్డరు ప్రక్రియ సమయంలో లేదా కార్పొరేషన్‌కే అమ్మకం నిర్ధారించబడిన తర్వాత ఏ సమయంలోనైనా విరమించుకున్న పక్షంలో, గతంలో చెల్లించిన మొత్తము (ధరావతు సహా) జప్తుచేసుకోబడును.
9. ఎట్టి కారణాలు తెలుపకనే ఈ స్వీయ చిత్రపట మేరకు నియమ నిబంధనలను మార్చు లేదా టెండర్లు/ బిడ్లను అంగీకరించు/ తిరస్కరించు హక్క

eenadu pellipandiri.net
Seeghrameva Kalyana Praptirastu
ఈనాడు
FIND YOUR LIFE PARTNER
Register for FREE
visit : www.eenadupellipandiri.net
Note : Valid ID Proof is mandatory for registration
040-49051234, 8008928686, 8008938686

ఈనాడు పెళ్లిపందిరి

అనువైన సంబంధాల ఎంపికలో మీ ఆత్మీయ బంధువు

TG

వివాహ శుభ సమయంలో కొత్త జంట మెచ్చే
పెళ్లి కానుక ఈనాడు లో ప్రకటన
వివరాలకు మీ సమీపంలోని 'ఈనాడు' కార్యాలయాన్ని సంప్రదించండి

వధువు కావలెను

వధువు కావలెను బ్రాహ్మణ 40 సం॥ల వయస్సు సొంత ఇల్లు గల వరునకు డిగ్రీలోపు చదివిన వధువు కావలెను. ఫోన్ 9447658262 (A)

మాల : MBBS, MD (Gen. Medicine)/ 5'.9"/ 29Y/ V.Fair/ 10 Cr/ 1 లక్ష జీతంతో జాబ్ చేస్తున్న వరుని కొరకు (అర్జెంట్)గా సంప్రదించండి. ✆ 81214 94810, 92484 94810 (B).

Kapu/ M.Tech, MBA, IIM/ 5.9"/ 26/ 30L PA ★ B.Tech, IIT, MBA, IIM/ 5.8"/ 27/ 24L PA/ 10Cr ★ B.Tech/ 6/ 27/ SBI ★ B.Tech/ 5.8"/ 29/ BSNL. కస్తూరి మ్యారేజెస్ ✆ 81217 95786 (B).

Vysya/ B.Tech/ MBA, IIM/ 5.9"/ 25/12L PA/ 6Cr ★ M.Tech/ 5.7"/ 28/ AE Govt. ★ B.Tech/ 5.8"/ 28/ 24L PA/ 20Cr ★ B.Tech, IIT/ 24/ 18L PA. కస్తూరి మ్యారేజెస్ ✆ 99632 32758 (B).

Padmasali/ B.Tech, IIT/ 5'.8"/ 26/ HPCL/ 24L PA ★ IRS/ 5.9"/27 ★ B.Tech, MBA, IIM/ 5.9"/ 26/ 24L PA ★ B.Tech, IIT/ 5.7"/ 28/ 26L PA. కస్తూరి మ్యారేజెస్ ✆ 98482 17771 (B).

Velama/ B.Tech, BITS, MS / 5'.11"/28/ 150K/ 10Cr ★ B.Tech, MBA, IIM/ 5'.10"/ 26/ 24L PA ★ B.Tech/ 5.10"/ 27/ 10CL/ 18L PA. కస్తూరి మ్యారేజెస్ ✆ 81217 95786 (B).

***Mala/ M.Tech/** 29/ AE, Govt. ★ B.Tech/ 5'.11"/ 27/ SBI ★ B.Tech, MBA, IIM/ 5'.7"/ 26/ 18L PA ★ MD, Genl/ 5'.10"/ 30 ★ కస్తూరి మ్యారేజెస్ ✆ 98482 17771 (B).*

Madiga/ M.Tech, NIT, IES/ 5.11"/ 28 ★ B.Tech/ IIT, MBA, IIM/ 5'.8"/28/ 24LPA ★ B.Tech, 5.10"/ 26/ AEE, Govt. ★ MS, Ortho/ 5'.11"/28. కస్తూరి మ్యారేజెస్ ✆ 99632 32758 (B).

కాపు (డ్రైవర్స్) 32 సం॥ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శాలరీ 80000. ఎత్తు 5.10, OC లేక BC, ఆస్తితో పనిలేదు. నోబ్రోకర్స్. సంప్ర: 98488 43979. (M)

79 Born Engineer from Elite Kamma Naidu Family, Well Settled and Propertied Looking for Elite Bride from Good Family & High Status. For further Enquiries Contact 9600063211 rajtha2006@gmail.com (A)

మాల 25 B.Tech ఫెయిర్ కెనడా టోరంటోలో పర్మనెంట్ ఇంజనీర్ జాబ్ వరునికి USA/ Canada/ ఇండియా వధువు కావలెను SMS 6309071289 (A)

రెడ్డి 1989/ 5'9" BITS Pilani/ MS/ US / 260K ★ 1987/ 5'11" Residency డాక్టర్/ US Citizen / 400K 9505551788/ 9848221166 (A)

రెడ్డి/ 1990/ 5'9" B.Tech/ (C.Govt Job)/ 60 కోట్ల ఆస్తి ★ 1991/5'6" B.Tech/ ADP/ 16L.P.A నవీన్‌రెడ్డి M.B. 8885559579/ 9848221166 (A)

గమనిక

పెళ్లిపందిరి ప్రకటనలకు ప్రతిస్పందించేముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. వధువు/వరుడి హోదా, వయస్సు, ఆదాయం గురించిన వివరాలకు సంబంధించి ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మరియు మీరు చేసుకునే ఆర్థిక లావాదేవీలతో (వధువు/వరుడు పూర్తి వివరాల కోసం డబ్బు డిపాజిట్ చేయడం/ట్రాన్స్‌ఫర్ చేయడం వగైరా) ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధంలేదు. "భవిష్యత్‌లో కలగబోయే సంతానానికి ఎలాంటి జన్యుపరమైన వైకల్యాలు లేకుండా నివారించుకునేందుకు జీవిత భాగస్వామిని ఎంచుకునే ముందు ఆరోగ్యపరీక్ష చేయించవలసినదిగా కూడా సూచించడమైనది". పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెడ్డి/ 1991/5'11" B.Tech/ MS/ US/ 95K ★ 1989/ 6" B.Tech/ MS/ Australia P.R./ 60K/ 10 కోట్ల ఆస్తి ✆ 7893333726/ 9848221166 (A)

గౌడ: కట్నప్రసక్తిలేదు. CA/ చార్టర్డ్ అకౌంటెంట్/ 80,000/-PM 5'11" ఎత్తు 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను ✆ 9908222406 (A)

రజక: కట్నప్రసక్తిలేదు B.Tech/ C.Govt Asst. మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 50,000/-PM 6' ఎత్తు 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9618008271 (A)

ముదిరాజ్: కట్నప్రసక్తిలేదు. B.Tech/ Govt టెక్నికల్ ఆఫీసర్/ ట్రాన్స్‌కో/ 65,000/-PM 5'11" ఎత్తు 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను ✆ 6309319756 (A)

పెద్ద గంగపుత్ర: B.Tech/ C.Govt. Sr.Asst ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept/ 48,000/PM 5'11" ఎత్తు, 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ✆ 9618007652 (A)

క్రిస్టియన్ మాదిగ: B.Tech/ C.Govt సైన్‌టిస్ట్/ ISRO/ 1.2 Lakhs P/M 5'10" ఎత్తు 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను ✆ 9618007823 (A)

పద్మశాలి (కట్నప్రసక్తిలేదు) 27/ 5'10" B.Tech/ MBA/ కెనరా బ్యాంక్ మేనేజర్ 80,000/-PM అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246191907 (A)

కమ్మ 27 5'8" B.Tech Sr SWE Amazon 27 Lakhs PA వెల్‌సెటిల్డ్ వరునికి సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువు కావలెను. 9618483383 (A)

విశ్వబ్రాహ్మణ 26 5'7" B.Tech C.Govt Job ISRO 9 Lakhs PA వరునికి సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువు కావలెను. 9866158793 (A)

రెడ్డి (కట్నప్రసక్తిలేదు) 27/ 5'10" B.Tech/ SWE/ IBM 85,000/-PM అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246171703 (A)

విశ్వబ్రాహ్మణ, 28, 5'8", B.Tech, C.Govt. జాబ్, 50,000/- PM, వరునికి తగిన వధువు కావలెను. కట్నం సమస్య కాదు. ✆ 9676812525, 9030056547 (A)

కాపు, 2వ పెళ్లి, 49Y, 5'10", Govt. Retd. పిల్లలులేరు. మంచి ఆదాయంగల వరుడికి 42Y లోపు 1st/2nd పిల్లలులేని మంచి ఫ్యామిలీ వధువు కావలెను. డైరెక్ట్. ✆ 8185908918 (A)

గౌడ, B.Tech, MBA, C.Govt. డిజైనింగ్ ఇంజనీర్ (HAL), 15 Lakhs PA, 5'9" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9908209244 (A)

మున్నూరుకాపు, M.Tech (IIT), Govt. Asst. మేనేజర్ (TS ట్రాన్స్‌కో) 80,000/-PM, 5'8" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 8096493963 (A)

SC మాదిగ, B.Tech, C.Govt. ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్, 75,000/- PM, 5'9" ఎత్తు, 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ✆ 9642459724 (A)

యాదవ, M.Tech, C.Govt. Asst. మేనేజర్ (SBI), 60,000/- PM, 5'8" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9515755529 (A)

SC మాదిగ, M.Tech, Govt. AE (జెన్‌కో), 1,00,000/- PM, 5'8" ఎత్తు, 29 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 8008653628 (A)

విశ్వబ్రాహ్మణ, కట్నప్రసక్తిలేదు, B.Tech, MBA, C.Govt. JTO (BSNL), 72,000/-PM, 5'10" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 8886512010 (A)

గౌడ, B.Tech, MBA, C.Govt. Asst. మేనేజర్ (రిజర్వ్ బ్యాంక్), 78,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9052296834 (A)

క్రిస్టియన్ మాల, B.Tech, MBA, Govt. AE (AP జెన్‌కో) 72,000/- PM, 5'10" ఎత్తు, 28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9581317506 (A)

పద్మశాలి కన్వర్ట్ క్రిస్టియన్ రెండో పెళ్ళి MS-USA Soft. Eng. Age: 36 Y. వరుడికి వధువు కావలెను. ✆: 80084 63563, 99498 02550 (F)

SC హిందూ మాదిగ (కట్న ప్రసక్తి లేదు) 27/ 5'10" B.Tech/ SWE/ Wipro 85,000/-PM అందమైన వెల్‌సెటిల్డ్ వరుడుకి తగిన వధువుకు కావలెను. ✆ 9246151501. (A)

కమ్మ: V.V. Urgent/ M.Tech (NIT)/ 6'/ 26Y/ 3 కోట్ల ఆస్తి/ నెలకు లక్ష రూపాయల జీతంతో గవర్నమెంట్ జాబ్ చేస్తున్న వరునికై సంప్రదించండి. ✆ 7997762890. (A)

SC మాదిగ 29/ 5'10" B.Tech MBA ఐన్‌కంట్యాక్స్ ఆఫీసర్ 80000 P/M వెల్ సెటిల్డ్ వరుడికి అందమైన సాంప్రదాయక కుటుంబపు వధువు కావలెను. ✆ 9182870836. (A)

మనసుపడ్డవారితోనే మనువుకు మొగ్గు!

ఒకప్పుడు పెద్దలు కుదిర్చిన పెళ్లికే మనదేశంలో జరిగేవి. విభిన్న కులాలు, మతాలకు చెందిన వ్యక్తుల మధ్య ఎంత స్నేహ బాంధవ్యాలు ఉన్నప్పటికీ అవి పెళ్లిళ్ల వరకూ దారితీయడం అరుదు. అప్పట్లో ఇద్దరు వ్యక్తుల మధ్య ఇష్టం కలిగినా కట్టుదిట్టమైన కుల, మత కట్టుబాట్లను ఎదురించి పెళ్లి చేసుకునేందుకు సాహసించేవాళ్లు కాదు. తల్లిదండ్రులు కూడా తమ సంతానం ఎవరినయినా ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంటే అవమానంగా భావించేవారు. ఇదంతా గతం. ఇప్పుడు యువతీయువకులు చదువుకుంటూ, కలసిమెలసి ఉద్యోగాలు చేస్తుండటం ఎక్కువయింది. ఒకప్పటిలా స్త్రీలు ఇంటికే పరిమితం కాకుండా బయటకు వచ్చి పురుషులతో సరి సమానంగా ఉద్యోగవ్యవహారాల్లో పాల్గొంటున్నారు. తద్వారా వారి మధ్య ఇష్టం, ప్రేమలు మొగ్గ తొడిగి పెళ్లిపీటలవైపు అడుగులు పడుతున్నాయి. నేడు కులమతాల పట్టింపు లేకుండా తాము ఇష్టపడ్డవారిని పెళ్లి చేసుకుని, ఎన్నో జంటలు సుఖసంతోషాలతో హాయిగా ఉంటున్నాయి. యువతకు ఆదర్శంగా నిలిచిన సినిమా స్టార్లు, క్రికెటర్లు, ఉన్నతోద్యోగులు కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలను విరివిగా చేసుకుంటున్నారు. ఇప్పుడు గడ్డకట్టిన మంచు కరుగుతోంది. భారతదేశంలో నిదానంగా నైనా కులపునాదులు కదులుతున్నాయని అమెరికాలోని మిచిగన్ విశ్వవిద్యాలయం చేసిన తాజా పరిశోధనలో తేలింది. పెద్దల అభీష్టానికి భిన్నంగా నేటి యువతరం వ్యక్తిగతంగా తమకు నచ్చే భాగస్వామినే కులాల కతీతంగా ఎంపిక చేసుకుంటోందని ఈ పరిశోధన బహిర్గతం చేసింది.

వెల్లడయిన అంశాలు!

ఈ అధ్యయనం ద్వారా కులం గురించి తమ వైఖరిని భారతీయులు మార్చుకుంటున్నారని తెలిసింది. సాధారణంగా గుణం, కులం, విద్య, ఆస్తిపాస్తులు, జాతకం, అందచందాలు మొదలైనవాటిని ప్రాతిపదికగా చేసుకుని పెద్దలు పెళ్లిళ్లను కుదుర్చుతుంటారు. అయితే ఇప్పుడిది తారుమారవుతోంది. కుల పట్టింపులను విస్మరించి యువత తమకు నచ్చిన వారిని చేసుకునేందుకు ముందడుగు వేస్తోంది. వేగంగా సమాజంలో వస్తున్న మార్పుల వల్ల కులం పట్టు సడలుతోందని దీనివల్ల అర్థమవుతోంది. కులాంతర వివాహాలపై మక్కువ పెరగడానికి కారణం- అక్షరాస్యత, ఉద్యోగినులైన తల్లులు, ఇతర కులాలవారిపై సానుకూల దృక్పథం ఏర్పడటమేనట. మనస్తత్వశాస్త్ర విభాగానికి చెందిన రామస్వామి మహలింగం, స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్‌కు చెందిన అశ్విన్ రాజదేశిగన్, డేవిడ్ జర్గన్స్ తమ పరిశోధనలో 'షాది.కామ్' వైవాహిక వెబ్‌సైట్‌లోని 3.13 లక్షల మంది వధూవరుల వివరాలను అధ్యయనం చేశారు.

భారతదేశంలో ఉంటున్నవారే అమెరికాలో ఉంటున్నవారికంటే కులాంతర వివాహాలపై ఎక్కువ సుముఖంగా ఉంటున్నారట. ఉద్యోగార్థులుగా అమెరికా వెళ్లి స్థిరపడ్డ భారతీయులు గుర్తింపు సంక్షోభాన్ని ఎదుర్కోవడం వల్ల తమ కులానికి అంటిపెట్టుకుని ఉంటారట. అయితే అక్కడే పుట్టి పెరిగిన భారతీయుల సంతతికి కుల పట్టింపులు పెద్దగా ఉండవట. మొత్తంగా చూస్తే అమెరికాలోని భారతీయుల్లో 14 శాతం కులాంతర వివాహాలకు మొగ్గు చూపితే, భారతదేశంలో ఇది 23 శాతంగా ఉందని పరిశోధకులు తెలిపారు

అధ్యయనం విశిష్టత!

వెబ్‌సైట్లలో వధూవరులు, వారి కుటుంబసభ్యులే తమ వివరాలను నమోదు చేస్తుంటారు. కాబోయే భాగస్వామి వయసు, చదువు, సంపాదన, ఆస్తిపాస్తులు ఎంత ఉండాలి? అలవాట్లు, వ్యాపకాలు ఏమిటి? కులాంతర, మతాంతర వివాహాలు సమ్మతమేనా? తదితర వివరాలను అందులో స్వచ్ఛందంగా, ఇష్టపూర్వకంగా నమోదు చేస్తుంటారు. అందువల్లే ఈ సమాచారానికి ఎక్కువ విశ్వసనీయత ఉంటుంది.

"వెబ్‌సైట్లలో అభ్యర్థులు తమ గురించి స్వయంగా నమోదు చేసే అభిప్రాయానికి చాలా విశ్వసనీయత ఉంటుంది. ఎందుకంటే తమకు ఎలాంటివారు నచ్చుతారో వాస్తవంగా ఇందులో పేర్కొంటారు" అని రాజ దేశిగన్ అంటారు.

"చాలామంది నిజాయితీగా తమకుతామే తెలియజేసిన అంశాల ఆధారంగా నిర్వహించిన అధ్యయనం కావడంవల్ల ఇదో అద్వితీయమైనది. వెబ్‌సైట్‌లో భాగస్వామి ఎంపికకోసం నమోదయిన విషయాలను పరిగణనలోకి తీసుకోవడం వల్ల నేటి వరకూ కులానికి సంబంధించిన వైఖరుల్లో వస్తున్న మార్పుల గురించి కచ్చితమైన సమాచారం లభిస్తుంది" అని దీన్ని నిర్వహించిన జర్గెన్స్ అన్నారు.

- కె. రఘు

ఈ కథనాలపై మీ అభిప్రాయాలు, సూచనలు **pelli@eenadu.net** కు మెయిల్ చేయండి.

రజక (కట్న ప్రసక్తి లేదు) 27/ 5'10" B.Tech/ MBA/ Sr. SWE/ Deloitte 18L P/A అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. ✆ 9246333320. (A)

కాపు/ డైవర్సీ/ కుల, కట్న ప్రసక్తిలేని/ 41/ 5'7"/ Fr/ MBA/ IIM/ Govt. Job/ Hyd/ 2 లక్షలు PM/ చాలా వెల్‌సెటిల్డ్ వరునికి/ తగిన వధువు కావలెను. అర్జెంట్ ✆ 9966538381 (A)

రజక అబ్బాయి M.Tech/ IIT/ C.Govt రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీర్/ 65000/-P.M. 5'10"/ 29 సం॥ల వరుడికి వధువు కావలెను. ✆ 7286966723 (A)

బ్రాహ్మణ, 36Y, M.Sc, Ph.D, అసిస్టెంట్, ప్రొఫెసర్ / 6'/ 5 Lacs, P.A, సొంత ఇల్లు గల వరుడుకు ఇంటర్/ డిగ్రీ కల సాంప్రదాయ వధువు కావలెను. 9010432846

యాదవ/ 30 సం॥/ 5'10"/ M.Pharm/ M.S. Software ★ మరియు యాదవ/ 26 సం॥/ 5'10"/ B.Tech చదివిన అందమైన వరులకు తగిన వధువులు కావలెను. ✆ 90003 45360. (B)

SC, 28, 5'10" B.Tech, MBA, SWE, 1 Lac PM, వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి కలిగిన వరుడికి తగిన వధువు కావలెను. 9676968974 [వాట్సాప్] 9951049449

వడ్డెర, 23, 5'6", MBBS, ఫెయిర్ గల వరుడుకు తగిన వధువు కావలెను. Contact: 94903 90316. (B)

కమ్మ, 5'7", MS, Australia Job గల వరునకు, B.Tech, M.Tech, MCA చదివిన అందమైన వధువు కావలెను. ✆ 93929 36378. (B)

కాపు 36y 5'10" B.Tech M.S (U.S.A) Divorce కాపు ప్రథమ ద్వితీయ తగిన వధువు కావలెను. యేనుగుల కోటేశ్వరరావు 77319 71097, 99491 78816 (I)

Kamma ★ 25 5'9" BE(IIT) 40L PA 10Cr ★ 27 5'10" MS (CS) $ 250K Amazon 20 Cr ★ 31 6'0" DM (Cardiology) Jipmer 20 Cr Ph: 8143538383 (A)

కాపు: 29, 5'10", B.Tech, IIT, S/W/E, విప్రో, Hyd నెలకు 1 లక్ష జీతంగల వరుడికి సాంప్రదాయమైన వధువు కావలెను. అర్జెంట్. ✆ 8499011133 (A)

30 సం॥ల వయస్సు 5'.11" ఉ॥ ఎత్తు కలిగి, AP Govt, నందు Group-1 ఆఫీసరుగా నియమితుడైన యువకునికి వధువు కావలెను. అబ్బాయి తల్లితండ్రులు ప్రభుత్వ అధికారులు మరియు ఏకైక సంతానము. కులం పట్టింపులు లేవు. సంప్ర॥ (డైరెక్ట్). ✆ 94400 55158 (విత్తూదు).(J)

★ ★ ★

బ్రాహ్మణ 37 సంవత్సరాలు ఇంటర్, గవర్నమెంట్ చిరు ఉద్యోగికి వరుడునకు పేద ఇంటి బ్రాహ్మణ వధువు కావలెను. ✆ 9866887177, 8985381962 (A)

మాల హిందు 28/ 5'7" IOB Scale-2 Officer B.Tech NIT, 70,000/-Any Quali. (నో బోకర్స్) వధువు కావ॥ 9642845018 (A)

★ ★ ★

మున్నూరుకాపు (డైవర్స్) B.Com, ఎత్తు 5.7, Age: 38 Pvt.Job సొంత ఇల్లు గల వరుడికి కుల కట్న ప్రసక్తి లేని చదువుకున్న 1వ, 2వ వధువు కావలెను. (డైరెక్ట్) నో బ్రోకర్స్ 77298 53845 (N).

వరుడు కావలెను

రెండోపెళ్ళి/ కులపట్టింపులేదు/ 55/ 5'2"/ Govt/ 90 వేలు/ ఒకకోటి & 46/ 5'4"/ Govt/ 60 వేలు/ 70 లక్షలు & 34/ 5'1"/ 35 వేలు/ 40 లక్షలు/ " మాసేవ " ✆ 9291503949 (A)

మాదిగ : MBBS, MS (Gynic)/ 5'.3"/ 27Y/ V.Fair/ 1 కోటి ఆస్తి / 1 లక్ష జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు (అర్జెంట్)గా సం॥ ✆ 81065 01199, 75699 05551 (B).

BC : B.Tech (IIT) MBA (IIM) 5'.5"/26Y/ V.Fair/ 10 Cr/ 1 లక్ష జీతంతో జాబ్ చేస్తున్న వధువు కొరకు సం॥ కుల ప్రసక్తి లేదు. ✆ 92484 94810, 92485 37764 (B).

Madiga/ M.Tech, IIT/ 5'.4"/ 24/ ISRO/ 12L PA ★ B.Tech/ 5'.6"/ 25/ Infosis ★ B.Tech/ 5'.3"/ 26/ AEE, Govt ★ B.Tech/ 5'.4"/ 24/ Accent. కస్తూరి మ్యారేజెస్ ✆ 99632 32758 (B).

Kapu/ B.Tech/ 5'.5"/ 24/ Accenture/ 15 Cr ★ B.Tech/ MBA, IIM/ 5'.5"/ 26/ 18L PA ★ MBA/ 5'.3"/ 25/ 50Cr ★ BE, MS/ 5'.5"/ 24/ 90K/ 6Cr. కస్తూరి మ్యారేజెస్ ✆ 81217 95786 (B).

Vysya/ B.Tech/ 5'.3"/ 23/ Accenture/ 1Cr ★ B.Tech/ MBA, IIM/ 5'.4"/ 24/ MNC ★ B.Tech/ 5'.4"/ 23/ BSNL/ 50L ★ MD, Genl./ 5'.5"/ 26. కస్తూరి మ్యారేజెస్ ✆ 99632 32758 (B).

Padmasali/ M.Tech, IIT/ 5'.4"/ 23/ 12L PA ★ BE MS/ 5'.5"/ 24/ 60K ★ M.Tech/ NIT/ 5'.4"/ 23/ MNC ★ B.Tech, BITS/ 5'.3"/ 22/ MNC. కస్తూరి మ్యారేజెస్ ✆ 98482 17771 (B).

Velama/ B.Tech/ 5'.4"/ 25/ Bank PO/ 5Cr ★ Group-II/ 5'.3"/ 25 ★ M.Pharma/ 5'.3"/ 25/ Reddy Labs ★ B.Tech/ 5'.6"/ 24/ CTS. కస్తూరి మ్యారేజెస్ ✆ 81217 95786 (B).

Mala/ M.Tech, IIT/ 25/ 15L PA ★ B.Tech/ 5'.3"/ 23/ HPCL ★ B.Tech/ 5'.7"/ 25/ Amazon/ 10Cr ★ B.Tech, NIT/ 5'.3"/ 26/ 10CL. కస్తూరి మ్యారేజెస్ ✆ 98482 17771 (B).

కాపు, 31/ B.టెక్/ SWE, 10L PA ★ 31/ B.టెక్/ Govt. AE ★ 33/ B.టెక్/ MS/ USA ★ 30/ MBBS/ MD/ 28/ B.టెక్/ 18L PA వరుడు కావాలి. 8978410681. (A)

Yadava 29/ 5'2"/ MBBS/ MS Kurnool, 9440831748 ★ 24/ 5'5"/ MBBS/ MD, Vizag 9440759945 ★ 27/ 5'6" MBBS/ MS/ Hyd. 9441735157. (A)

కుల పట్టింపు లేదు. బ్రాహ్మణ 48Y/ 5'4", 2nd మ్యాచ్. MA/ B.Ed, ఫెయిర్/ Govt. టీచర్ (HM) 80K (PM), సొంత ఇల్లు/ పిల్లలు లేని వధువుకి వరుడు కావాలి. (ఇల్లరికం OK). 7673923884. (A)

కుల పట్టింపు లేదు 25Y/ 5'5" తండ్రి రెడ్డి/ తల్లి బ్రాహ్మణ ఫెయిర్/ Govt. స్కూల్ ఎంప్లాయి/ 65K PM అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. (1st/ 2nd మ్యాచ్ OK) ✆ 8897587959. (A)

రెడ్డి 1993/ 5'4" B.Tech/ Deloit/ 6.5 L.P.A/ Rich ★ 1996/ 5'5" B.Tech/ MBA/ 6L.P.A / 10Cr Fair ✆ 9505551788./ 9848221166 (A)

రెడ్డి 1991/ 5'4"/ B.Tech/ MS/ US Fair ★ 1993/ 5'4" B.Tech/ MS/ US/ 90K / 15 కోట్ల ఆస్తి నవీన్‌రెడ్డి M.B. ✆ 8885559579/ 9848221166 (A)

రెడ్డి/ 1993/ 5'7" MBBS/ Radiology / V.Fair/ 20 Cr ఆస్తి ★ 1995/ 5'5" MBBS/ V.Fair/ 15 కోట్ల ఆస్తి ✆ 7893333726/ 9848221166 (A)

కుమ్మరి: B.Tech/ C.Govt టెక్నికల్ ఆఫీసర్/ BHEL/ 40,000/-PM 5'4" ఎత్తు 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 9908222406 (A)

హిందుమాల: B.Tech/ C.Govt Jr. ఇంజనీర్/ రైల్వేస్/ 60,000/-PM 5'5" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 9966760501 (A)

వడ్డెర: 35 లక్షల ఆస్తి. B.Tech/ Govt Asst ఇంజనీర్/ ఇరిగేషన్ Dept/ 40,000/-PM, 5'5" ఎత్తు 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 9618008271 (A)

పద్మశాలి: B.Tech. Govt.Asst ఇంజనీర్/ RWS/ 45,000/-PM 5'5" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 9618007652 (A)

యాదవ: 50 లక్షల ఆస్తి B.Tech/ C.Govt.Asst మేనేజర్/ SBI బ్యాంక్/ 50,000/-PM 5'5" ఎత్తు 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 8008939651 (A)

హిందుమాదిగ: MA/ C.Govt అకౌంటెంట్ ట్రెజరీ Dept/ 40,000/-PM, 5'4" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 9618007823(A)

పెరిక: 40 లక్షల ఆస్తి. MBA/ C.Govt Asst మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 45,000/PM 5'4" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను ✆ 6309319756 (A)

కాపు ఓన్లీడాక్టర్ 25 5'4" Fr B.Tech SWE Wipro 45,000 PM సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. 9959265078 (A)

SC మాదిగ హిందూ 28/ 5'5" B.Tech/ Govt. ఎంప్లాయి/ HAL/ Hyd వెరివెరి ఫెయిర్ వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 8712865419 (A)

బ్రాహ్మణ/ 23/ 5'2"/ 10th ★ 27/5'3"/10th ★ 30/5'2"/ ఇంటర్ కట్నం ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. పురోహితం అయినా OK. వాట్సప్. 8712244110 (A)

మున్నూరు కాపు/ B.Tech (EEE)/ Govt. A.E (ఇరిగేషన్ Dept)/ 45,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9912280929 (A)

హిందుమాదిగ/ B.Tech/ Govt. Asst. మేనేజర్ (SBI)/ 65000/- PM/ 5'5" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9703978131 (A)

పద్మశాలి/ B.Tech/ Govt. టెక్నికల్ ఆఫీసర్ (NFC)/ 30,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9985395014 (A)

మాదిగ/ ఏకైక కుమార్తె/ B.Tech/ Govt. Jr. Asst (R&B)/ 25,000/- PM/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 8886512010 (A)

ముదిరాజ్, ఏకైక కుమార్తె, B.Tech, Govt. Jr. Asst. (పంచాయతీరాజ్ Dept), 25,000/-PM, 5'4" ఎత్తు, 24 సం॥ల వధువుకు వరుడు కావలెను. ✆ 9052296834 (A)

SC మాదిగ, M.Tech (EEE), Govt. ఎంప్లాయి (పంచాయతీరాజ్ Dept), 50,000/-PM, 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ✆ 9949135700 (A)

అర్యవైశ్య వధువులకు 25/ 5'3" & 24/ 5'4" డిగ్రీ మధ్యతరగతి కుటుంబం వధువులకు బిజినెస్/ Job కలిగిన వరుడు కావలెను. హైద్రాబాద్ ✆ 9440937900 (A)

నాయీబ్రాహ్మణ 24/ 5'5" B.Tech/ SWE/ Wipro 35,000/-PM V.Fair అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9246964555. (A)

రెండో పెళ్ళి/ కుల పట్టింపు లేదు/ ఆస్తి ప్రసక్తి లేదు/ 40/ 5'3"/ డిగ్రీ చాలా అందమైన బ్యూటీఫుల్ వధువుకు వరుడు కావలెను. వాట్సప్. 9949595523. (A)

రెడ్డి/ డైవర్సీ/ 29Y/ 5'4"/ గైనకాలజిస్ట్ డాక్టర్ 15 కోట్ల ప్రాపర్టి గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. ✆ 9121570418. (A)

వడ్డెర 24/ 5'5" B.Tech/ SWE/ TCS 35,000/- PM V.Fair అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. ✆ 9246555529. (A)

కమ్మ/ 23, 5'5" ఫెయిర్ B.Tech (NIT) మేనేజర్ F.C.I. (C. Govt.) 40 వేలు P/M అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు తగిన వరుడు కావలెను. Govt. or any SWE. 8074766368. (A)

వడ్డెర, 25, 5'5', వైట్, B.Tech, SWE, Infosys, 50K, వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. 0877 2280007, 73822 59734 (D)

కాపు: 24Yrs/ 5'5"/ V.Fair/ B.Tech (IT), S/W in Bangalore/ 55,000/- P/M/ 2 Cr. property ఉన్న వధువుకి తగిన వరుడు కావలెను. ✆ 94907 32840 (D)

బ్రాహ్మణ/ 24/ B.Sc/ Wkg/ 2.4L PA / ★ 21/ B.Tech/ SWE/ Infosys/ 4L/ ★ 25/ MBA/ Wkg 2.8L/ ★ 28/ MB/ BEd/ ★ 27/ M.Pharm/ 9440449285 (A)

రెడ్డి, విడో 26Y B.Tech 22 కోట్ల ప్రాపర్టి కలిగి పేరెంట్స్ లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్థికుల పట్టింపు లేదు) Send Photos Whatsapp. Cont: 8121016556 (N)

అర్యవైశ్య/ 22/ 5'3"/ 10th ★ 25/5'2"/ ఇంటర్ ★ 28/ 5'3"/ 10th ★ వధువులకు వరులు కావలెను. బిజినెస్ అయినా OK. వాట్సప్ 7288942198 (A)

కమ్మ/ 23/ 5'6"/ 10th ★ 27/ 5'4"/ ఇంటర్ ★ 30/ 5'4"/ 10th కట్నాలు ఇచ్చుకోలేని వధువులకు వరులు కావలెను. బిజినెస్ అయినా OK. ✆ 7036124319 (A)

బ్రాహ్మణ/ 32/ 5'2"/ ఇంటర్ ★ 37/5'3"/ ఇంటర్ ★ పేదవధువులకు వరులు కావలెను. శాఖబేధం లేదు అన్ని శాఖాలకై ప్రత్యేకం. వాట్సప్: 8374994855 (A)

రెడ్డి/ డైవర్సీ/ కులప్రసక్తిలేని/ 39/ 5'6"/ Fr/ B.Com/ Comp./ USA/ సిటిజన్/ గ్రీన్‌కార్

సీట్లిస్తే.. మంచి వైద్యులను తయారు చేస్తాం

దేశంలోనే ఎక్కువ పడకలున్న కార్పొరేట్ ఆసుపత్రుల్లో 'యశోద' ఒకటి. ఎలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికైనా చికిత్స అందించాలంటే ముందు గుర్తొచ్చే అగ్రశ్రేణి ఆసుపత్రుల్లో ఒకటి యశోద. విదేశాల్లోని తమ్ముడిని భారత్‌కు రప్పించేందుకు అన్న కట్టిన ఈ ఆసుపత్రి అంచెలంచెలుగా ఎదిగింది. విదేశాల నుంచి సైతం హైదరాబాద్‌కు రోగులు వచ్చి చికిత్సలు చేయించుకునేలా మన్ననలు పొందిన ఇది... ముగ్గురు అన్నదమ్ముల కృషి ఫలితం. గోరుకంటి రవీందర్‌రావు, సురేందర్‌రావు, దేవేందర్‌రావులు దీన్ని ఎలా స్థాపించారు? ఎలా ఈ స్థాయికి తీసుకొచ్చారు? వీరి విజయగాథ 'హాయ్'కి ప్రత్యేకం.

యశోదమ్మ

రవీందర్‌రావు : మా తమ్ముడు ఉపాధి కోసం ఇరాన్‌లో డాక్టర్‌గా పనిచేసేవాడు. అతన్ని ఎప్పుడు ఇండియాకు రమ్మన్నా వచ్చేవాడు కాదు. ఒకసారి మాటల్లో అక్కడ ఆసుపత్రి కడితే వస్తానన్నాడు. అందుకే ఈ రంగంలోకి వచ్చాం.

● జిరాక్స్ మిషన్ల వ్యాపారమూ చేశారట!

రవీందర్‌రావు : జిరాక్స్ మిషన్లను అసెంబుల్ చేసి ఇచ్చే వ్యాపారం చేసేవాడిని. దాన్ని బాగా అభివృద్ధి చేశాం. తర్వాత జిరాక్స్ డ్రమ్స్ తయారు చేశాం. దీన్ని విజయవంతం చేశాం.

● మున్సిపాల్టీలో ఉద్యోగం చేస్తూనే జిరాక్స్ కేంద్రం నడిపేవారు. అప్పుడు అనుకోకుండా ఏదో వ్యాపారం చేసి బాగా సంపాదించారట?

రవీందర్‌రావు : అరకు వ్యాలీ దగ్గర బాక్సైట్ వెలికితీతకు సాధ్యాసాధ్యాలపై సర్వే చేసే కాంట్రాక్ట్ అది. దీనికి సంబంధించిన పత్రాలను జిరాక్స్ తీసుకోవడానికి ఒక వ్యక్తి వస్తే వివరాలు తెలుసుకున్నా. అతను ఆ సర్వే బాధ్యతలు తీసుకున్న కాంట్రాక్టరు. అతనితో మాట్లాడి... సర్వే చేయడానికి కావాల్సిన దాంట్లో రూ.60వేల పెట్టుబడి పెట్టడానికి సిద్ధమయ్యాను. 80వ దశకం మొదట్లో ఈ పనికి మాకు లక్షన్నర రూపాయలు మిగిలింది. అప్పట్లో ఇది చాలా పెద్ద మొత్తం.

"ఊర్లోని మా భూములను ప్రభుత్వానికి ఇచ్చాం. లేనోళ్లకు పంచమని చెప్పాం. మా ఇంటిని వ్యవసాయం, కుట్టుమిషన్లు.. వంటి వాటికి శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేశాం."

ప్రభుత్వం ధ్రువీకరించాలి

"జనరిక్ మందుల విధానం అమెరికాలో విజయవంతమైంది. మనదేశంలో జనరిక్ మందుల్లో 10 ఎమ్‌జీ అంటే అంత ఉండటం లేదు. పైగా జనరిక్ మందులు తయారు చేసే కంపెనీలను మీరు చూడండి. అదే రెడ్డీల్యాబ్ వాళ్లు జనరిక్ మందులు ఇస్తే మేం తప్పకుండా కొంటాం. ప్రభుత్వం ముందు ఆ మందులను ధ్రువీకరిస్తే మేమూ వాడటానికి వీలుంటుంది."

స్వల్పకాలిక కోర్సులు అవసరం

"వైద్యాన్ని రెండు మూడేళ్ల స్వల్పకాలిక కోర్సులాగా అందించాలి. వీరికి కొన్ని పరిమితులు పెట్టి... వైద్య సేవలు అందించే అవకాశం ఇవ్వాలి. వీరిని గ్రామీణ ప్రాంతాల్లో ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. శస్త్రచికిత్సలు చేయొద్దని నిబంధనలు విధించి ఈ విధానం అమలు చేస్తే వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయి.

● జీవితంలో ఎదగాలనే స్ఫూర్తి ఎక్కడి నుంచి వచ్చింది?

రవీందర్‌రావు : మాది వరంగల్ జిల్లా మేడిపల్లి. మా అమ్మ యశోదమ్మ కష్టపడేతత్వం నేర్పారు. మమ్మల్ని చదివించడమే కష్టంగా ఉన్న పరిస్థితుల్లో మా ఇంట్లో మరో ఇద్దరు పిల్లలు చదువుకునే వారు. అలా ఇతరులకు సాయపడే తత్వం అమ్మ నుంచి అలవడింది. మాకు క్రమశిక్షణ అలవరిచారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 4 గంటలకు నిద్ర లేపేవారు. బాగా చదివించేవారు. అందుకే నలుగురం పిల్లలం బాగా చదువుకున్నాం.

● ఇరాన్ నుంచి భారత్ వచ్చేటప్పుడు మీ ఆలోచనేంటి?

సురేందర్‌రావు : ముందుగా నేను ఇరాన్ నుంచి ఆస్ట్రియా వెళ్లాను. అక్కడ పీడియాట్రిక్స్ విభాగంలో శిక్షణ తీసుకున్నా. తర్వాత భారత్ వచ్చా. ఇక్కడికి వచ్చాక తెలిసింది అక్కడ తీసుకున్న శిక్షణకు ఇక్కడ సమస్యలకు చాలా తేడా ఉందని. ఈ పరిస్థితులపై అవగాహన కోసం కొన్ని నెలల పాటు నిలోఫర్‌లో పనిచేశాను. దిల్‌సుఖ్‌నగర్లో ప్రాక్టిస్ పెట్టాను. రవీందర్‌రావు ఆసుపత్రి కట్టడం మొదలుపెట్టారు. నిజాయతీగా చేస్తే దేంట్లోనైనా విజయం సాధించవచ్చనే ధైర్యం మాది.

● క్రిటికల్ కేర్ మేనేజ్‌మెంటు అనేది పెద్ద సవాళ్లతో కూడిన పని. దీన్ని ఎలా సమర్థంగా చేస్తున్నారు?

సురేందర్‌రావు : ఆసుపత్రి మేనేజ్‌మెంటులో ప్రత్యేకంగా నేనేమీ స్పెషలైజేషన్ చేయలేదు. అనుభవాల ద్వారానే అన్నీ నేర్చుకున్నా. క్రిటికల్ కేర్ మేనేజ్‌మెంటుకి మనకు సమర్థమైన సిబ్బంది, ఆధునిక యంత్ర సామగ్రి అవసరం. క్రిటికల్ కేర్‌లో ఎప్పుడూ ఒక కార్డియాలజిస్ట్, ఫిజీషియన్, అనస్తీషియన్, క్రిటికల్ కేర్ నిపుణులను అందుబాటులో ఉంచుకోవాలి. ఎంత సీరియస్ కేసులనైనా మేం తీసుకుంటాం. చిత్తశుద్ధితో మా ప్రయత్నం చేస్తాం.

● వైద్యుడిగా స్థిరపడటానికి చాలా సమయం పడుతోంది. దీనివల్ల రోగి, వైద్యుల నిష్పత్తిలో తేడా పెరిగిపోతోంది. ఈ సమస్య పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

సురేందర్‌రావు : రోగి, వైద్యుల నిష్పత్తిలో తేడాను తగ్గించకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు వస్తాయి. దీనిపై ప్రభుత్వం దృష్టిపెట్టాల్సి ఉంది. ఎంత శ్రమ, సమయం పడుతున్నా... ఆసక్తి ఉన్న వారు ఈ రంగంలోకి వస్తూనే ఉన్నారు. ఒక రోగికి బాగైనప్పుడు వైద్యుడికి కలిగే తృప్తి... ఐటీనే కాదు... మిగతా ఏ రంగాల్లోనూ లభించదు. ఇప్పుడు అమ్మాయిలు కూడా గుండె శస్త్రచికిత్సలు చేయడానికి ముందుకొస్తున్నారు.

● చైనాలో సంప్రదాయ వైద్యవిధానాన్ని బతికించుకుంటూనే అలోపతిని అనుసరిస్తున్నారు. మరి మనదేశంలో అలోపతే దిక్కుగా మారింది. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?

సురేందర్‌రావు : చైనాలో సంప్రదాయ వైద్య విధానాలను బాగా పాటిస్తారు. మన దేశంలో దీనిపై చైతన్యం అవసరం. దీనికి ప్రభుత్వమే చొరవ చూపాలి. హోమియో, ఆయుర్వేద వైద్యాలకు కొన్ని పరిమితులున్నాయి. వీటిని ప్రభుత్వం నిర్ధారించాలి. దీనిద్వారా మంచి ఫలితాలు వచ్చే అవకాశముంది. మాలాంటి ప్రైవేటు నిర్వాహకులకు వైద్య కళాశాలల ఏర్పాటులో కొన్ని నిబంధనలు సడలిస్తే... మరింత మందిని వైద్యులుగా తయారుచేసే వీలుంటుంది. దీనివల్ల సేవలు మెరుగవుతాయి.

● వేరే దేశాలతో పోల్చినప్పుడు మనదేశంలో అవయవ దానంపై చైతన్యం ఎలా ఉంది?

సురేందర్‌రావు : స్పెయిన్‌లో తప్పనిసరిగా 100 శాతం అవయవ దానం అమలు చేస్తున్నారు. అమెరికాలో చైతన్యం వల్ల ఎక్కువ మంది ఇస్తారు. అవయవదానంలో ప్రస్తుతం మన హైదరాబాద్ కూడా నంబర్ వన్‌గా మారుతోంది. మనదేశంలో దీనిపై ఇంకా అవగాహన పెరగాలి. ఉత్తర భారతంలో దీనిపై కొంత చైతన్యం తక్కువే. సెలబ్రిటీలు ఈ విషయం చెప్పడం ద్వారా, సదస్సులు నిర్వహించడం ద్వారా చైతన్యం పెంచొచ్చు.

● యశోద ఫౌండేషన్ ద్వారా ఎలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు?

రవీందర్‌రావు, దేవేందర్‌రావు : మా ఆసుపత్రి ఏర్పాటు చేసి పదేళ్లు అయిన సందర్భంగా ఈ ఫౌండేషన్ ప్రారంభించాం. దీనిద్వారా అనాథ శరణాలయాల్లో ఉన్న పిల్లలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణలు ఇప్పిస్తున్నాం. ఉద్యోగాలు చూపిస్తున్నాం. ముఖ్యంగా కంప్యూటర్ కోర్సులు నేర్పిస్తున్నాం. ఇప్పటికే 5000 మందికి ఉపాధి చూపాం. ప్రతీ బ్యాచ్‌కు 50 మందిని తీసుకుంటాం. అనాథ పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నాం. 'మా కుటుంబం' అనే గ్రూప్ పెట్టి పిల్లలందర్నీ కలిపాం. వాళ్లకు ఏ కష్టమొచ్చినా కుటుంబంలోని మిగతా వారు ఆదుకునేలా కో-ఆర్డినేట్ చేస్తుంటాం.

● ప్రతిభతోనే సీట్లు సంపాదించుకోవాలని ఇంట్లో పిల్లలకు ఆదేశాలిచ్చారట ఎందుకు?

రవీందర్‌రావు : వాళ్లు బాగుపడాలనే అలా చేశామండి. నేను కఠినంగా ఉన్నానని వాళ్ల చిన్నాన్నలకు ఫిర్యాదుచేశారు కూడా. అయితే త్వరగా విషయం గ్రహించి బాగా చదువుకున్నారు. మా కుటుంబంలోని పిల్లల్లో పోటీతత్వం అలవడింది. జీవితం, డబ్బు విలువను వారికి చెబుతాం. ఆడంబరాలకు దూరంగానే పెంచుతాం. మా పిల్లలు చదువుకోడానికి ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్లేవారు.

● కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే ఆర్థికంగా చితికిపోతారని, లేనిపోని ఖర్చుల భారంతో జీవితంలో కోలుకోలేకపోతారనే భావన ఉంది. దీనిపై మీరేమంటారు?

సురేందర్‌రావు : ఖర్చు ఎక్కువన్న మాట వాస్తవమే. అయితే ఇక్కడ డబ్బులు పెడితే కచ్చితంగా వైద్యం లభిస్తుంది. వ్యాధులు అనుకోకుండా వస్తాయి. వీటిని ఎదుర్కోవడానికి మన దగ్గర ప్రణాళిక ఉండదు. అందుకే మధ్య తరగతికి చెందిన వారు వైద్య ఖర్చులతో నలిగిపోతారు. అయితే మనం వాడే వైద్య పరికరాలు చాలా ఖరీదైనవి. ఇవి మన దేశంలో తయారు కావు. చివరికి ఆపరేషన్ థియేటర్లో లైట్లను కూడా విదేశాల నుంచి తెచ్చుకోవాలి. అందుకే వైద్యం ఖరీదవుతోంది. పైగా మంచి వైద్యులను నియమించుకోవాలి. నైపుణ్యం, అనుభవం ఉన్న వైద్యులకు ఎక్కువ జీతాలు ఇవ్వాల్సి వస్తోంది. ఇతర దేశాల్లో ఇదే వైద్యానికి రెట్టింపు ఖర్చవుతుంది. దీనికి పరిష్కారం ఏంటంటే... ప్రతి ఒక్కరికి వైద్య బీమా తప్పనిసరి చేయడం. అప్పుడే వైద్య ఖర్చులు మధ్య తరగతి కుటుంబాలకు భారం కావు.

● ఇన్సూరెన్స్ కవర్ లక్ష రూపాయలతో కార్పొరేట్ ఆసుపత్రికొస్తే అవసరం లేకపోయినా తొంభైవేలు బిల్లు చేస్తారంటారు. ఇందులో ఎంత వరకూ నిజముంది?

సురేందర్‌రావు : అది అంత సులభం కాదు. ఇప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి ప్రతినిధి వచ్చి ప్రతి ఒక్కటీ చెక్ చేస్తారు. మేం రిపోర్టు పంపించాక వాళ్లూ దీని గురించి వాకబు చేస్తారు. ఫలానా మందు వాడాలా లేదా అనేది వారే తెలుసుకొని చెబుతారు. ఎక్కడా ఏదీ సరిగ్గా లేకపోయినా వాళ్లు బీమాను తిరస్కరిస్తారు.

● రూ.2కోట్ల వరకూ ఖర్చు పెట్టి వైద్య విద్య నేర్చుకొని వచ్చేవారిలో సేవాభావం ఉంటుందా?

సురేందర్‌రావు : దీనికి పరిష్కారం ఏమంటే సీట్లు పెంచడమే. మాలాంటి ఆసుపత్రులకు వందసీట్లు ఇవ్వండి చాలు, మంచి డాక్టర్లను తయారు చేస్తాం. సీటు దొరక్కనే ఇలా ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి చదువుకోవాల్సి వస్తోంది. 50 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. మెరిట్‌లో సీటు దొరక్క డబ్బు కడుతున్నారు. డబ్బు కట్టి చదివిన వాళ్లకు సేవాభావం లేదని చెప్పలేం.

● ఆసుపత్రులకు రాకుండా ఉండాలంటే ఏం చేయాలి?

సురేందర్‌రావు : మంచినీళ్లను కాచి తాగితే చాలు... చాలా రోగాలు దరిచేరవు. కాలుష్యం తగ్గించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి. వ్యాయామం తప్పనిసరి. ధూమ, మద్యపానాలకు దూరంగా ఉండాలి.

ఆరోగ్యశ్రీ కార్పొరేట్‌కు వద్దు

"ఆరోగ్యశ్రీ, ఉద్యోగశ్రీ వంటి పథకాలను ప్రభుత్వం వైద్య కళాశాలలు, ఆసుపత్రులకే ఇవ్వాలి. ప్రయివేటు ఆసుపత్రులకు ఇవ్వకూడదు. ఒక వేళ తప్పని పరిస్థితులై... అక్కడ కాకపోతేనే మా లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు పంపాలి. అప్పుడు అవీ అభివృద్ధి చెందుతాయి."

పరీక్షలు తప్పవు

"కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షల భారం ఎక్కువగా ఉంటుందనే భావన ఉంది. ఒక మనిషి ఏదైనా వ్యాధితో వచ్చినప్పుడు దానిపై సమగ్ర అవగాహన వైద్యుడికి అవసరం. అప్పుడే అతను సరైన చికిత్స చేయగలడు. అందుకే పరీక్షలు రాయాల్సి వస్తోంది. పరీక్షల్లో ఏమీ తేలకపోతే ఊరికే రాశారు అంటారు. ఒకవేళ పరీక్షలు చేయకుండా కొన్ని రోజులు చికిత్స చేసి... తర్వాత పరీక్షలకు పంపితే, ఈ పని ముందే చేసి ఉండొచ్చు కదా! అంటారు. దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి."

ఇద్దరికీ సినిమా పిచ్చే

కలుద్దామా...? అంటే..! వెంటనే బంజారాహిల్స్‌లోని ఓ కాఫీ షాప్ లొకేషన్ షేర్ చేశాడు ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే. ఆ కాఫీ షాప్ దగ్గరికి దర్శకుడితో పాటు హీరో నవీన్ పోలిశెట్టి వచ్చాడు. ఇద్దరూ బిజీ ట్రాఫిక్‌లో రోడ్డు పక్కన చెట్టుకింద నిల్చొని మాట్లాడుకుంటున్నారు. విచిత్రమేంటంటే.. వాళ్లు కలవాలనుకున్న కాఫీ షాప్‌ను అక్కడ నుంచి తీసేశారు. ఇంతకీ ఈ ప్రస్తావన ఎందుకంటే.. ఏజెంట్.... సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేను ఇలా హైదరాబాద్‌లోని కాఫీ షాపుల్లోనే రాసుకున్నారు వీరిద్దరూ. అందుకే వీళ్లకీ కాఫీషాపులకూ ఇంత అనుబంధం. 'ఏజెంట్...' చిత్రంతో అందరి దృష్టి తనపై నిలుపుకొన్న దర్శకుడు స్వరూప్, తన నటనతో ఎందరి ప్రశంసలో అందుకుంటున్న హీరో నవీన్... 'హాయ్'తో మాట్లాడారు.

? వేర్వేరు దేశాల్లో ఉంటున్న మీరిద్దరూ ఇంతకీ ఎలా కలిశారు?

స్వరూప్ : నేను అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసేవాడ్ని. సినిమాలంటే బాగా పిచ్చి. అది పెరిగి ఉద్యోగం వదులుకొనే స్థాయికి నన్ను తీసుకెళ్లింది. ఎలాగైనా సినిమా తీయాలని ఈ కథ రాసుకున్నా. అప్పటికే నవీన్ యూట్యూబ్‌లో స్టార్. ఫేస్‌బుక్ ద్వారా నవీన్‌కు మెసేజ్ పెట్టా. దాదాపు రెండు నెలల తర్వాత రిప్లై వచ్చింది. స్టోరీని క్లుప్తంగా పంపమన్నాడు. ఒక కోడ్ లాంగ్వేజ్‌లో మెసేజ్ పెట్టాడు. ఆ కోడ్ భాష అర్థమేంటంటే... 'రేపు 10 గంటలకు కాల్ చేస్తా' అని. చెప్పినట్లే కాల్ చేసి మాట్లాడాడు. కథ చర్చలు అలా మొదలయ్యాయి. తర్వాత నేను జాబ్‌కు రిజైన్‌చేసి హైదరాబాద్‌కు వచ్చేశాను.

నవీన్ : నాకు చిన్నప్పటి నుంచి నటనంటే చాలా ఇష్టం. ఎన్ఐటీ భోపాల్‌లో చదువుకునేటప్పుడు నాటకాల్లో నటించాను. లండన్‌లో ఒక సంవత్సరం పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశా. నేను ఇలా ఉద్యోగం చేసుకుంటూ కూర్చొంటే... హీరో ఎలా కాగలను? అని ఆలోచించి, రిజైన్ చేసి ఇక్కడికొచ్చాను. ముంబయిలో ఏఐబీ అనే యూట్యూబ్ ఛానల్‌లో చాలా స్కిట్‌లలో నటించాను. కొన్ని స్కిట్‌లు రాశాను. బెంగళూరు, ముంబయి నగరాల్లో నాటకాలు వేశాను. లైఫ్‌ఈజ్ బ్యూటిఫుల్, ఒన్-నేనొక్కడినే చిత్రాల్లో చిన్న పాత్రలు చేశాను. ఇలా ప్రయాణం సాగుతుండగా... స్వరూప్ నుంచి మెసేజ్ వచ్చింది. రెండు నెలలపాటు నేను సమాధానం ఇవ్వకపోవడానికి కారణం... నేను షూటింగ్‌లతో బిజీగా ఉండటమే. తర్వాత కథ నచ్చి ఇక్కడికే వచ్చేశాను.

? ఇంతకీ మీ ఇద్దరివీ తెలుగు రాష్ట్రాలేనా..?

స్వరూప్ : నెల్లూరులో పుట్టిపెరిగా. ఆ తర్వాత తిరుపతికి షిఫ్టయ్యాం. ఇంజినీరింగ్ చేశాక హైదరాబాద్, బెంగళూరుల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేశాక అమెరికా వెళ్లా. నాకు పెళ్లయ్యింది. ఓ కూతురు. 'జగదేకవీరుడు అతిలోకసుందరి' నేను చూసిన తొలిచిత్రం. సినిమా పిచ్చి మొదలైంది చిరంజీవి వల్లనే.

నవీన్ : హైదరాబాద్‌లో పుట్టిపెరిగాను. నాన్న ఉద్యోగరీత్యా దేశంలో చాలా ప్రదేశాల్లో ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం మీదే ఊరూ అంటే...నెల్లూరు అని చెబుతున్నా(నవ్వులు).

సీన్ బాలేదనిపిస్తే మళ్లీ మళ్లీ చేసేవాళ్లం. షూటింగ్‌లో రెండో రోజు అసలు నేను డైరెక్షన్ చేస్తానా? అని భయమేసింది. సెట్‌లో 80 మంది జనాలు. లొకేషన్ టైం అయిపోతోంది. మా ప్రొడ్యూసర్ పిలిచి 'ఇలాగే ఉంటుంది. భయపడకు' అన్నారు. అది కొండంత ధైర్యమిచ్చింది.

ముంబైకి వెళ్లిన తర్వాత నా కష్టాలు దేవుడికెరుక. నాటకాలేస్తుంటే డబ్బులు వచ్చేవి కావు. ఒక్కోసారి మూడుపూట్ల భోజనం వద్దనుకొని మధ్యాహ్నం ఆలస్యంగా నిద్రలేచేవాడ్ని. పగలు ఆడిషన్స్‌కి వెళ్లి.. సాయంత్రం రెస్టారెంట్లకు బ్రౌన్‌రైస్ సరఫరా చేస్తుండేవాడ్ని.

? సినిమాల్లోకి వెళ్తామంటే ఇంట్లో వాళ్లు ఏమన్నారు?

స్వరూప్ : అమ్మానాన్న వద్దన్నారు. సినిమాలు మనకు పడవన్నారు. నా భార్య మీనాక్షి ప్రోత్సహించింది. నేను సినిమా తీస్తానో లేదో అని నాకే నమ్మకం లేనప్పుడు... నా భార్య నన్ను నమ్మింది. మా చెల్లి కూడా నన్ను ఎంతో ఎంకరేజ్ చేసింది. ఏజెంట్.... చిత్రం చూశాక.. మీనాక్షి ఆనందభాష్పాలు రాల్చింది.

నవీన్ : ఇంటర్లోనే నాకు నటనంటే ఇష్టమని ఇంట్లో చెప్పాను. 'సరే..రా... ముందు ఇంజినీరింగ్ పూర్తిచెయ్యి తర్వాత నీ ఇష్టమన్నారు' నాన్న. అది పూర్తయ్యాక... 'ఒక్క సంవత్సరం ఉద్యోగం చేయి తర్వాత నీ ఇష్టమ'న్నారు. అలా ఉద్యోగం చేయడం మొదలుపెట్టాను. కానీ నా మనసు నటన మీదే ఉండేది. లండన్ నుంచి వచ్చి వర్క్ ఫ్రం హోం అని నాన్నకు చాలా రోజులు అబద్ధం చెప్పాను. తర్వాత నా ప్యాషన్ చూసి ఆయన ఏమీ అనలేకపోయారు.

? కథ రాసుకోవటానికి హైదరాబాద్‌లో మీరు పడ్డ పాట్లు ఏంటి?

స్వరూప్ : స్క్రిప్టు రాసుకున్నాకే నిర్మాతల దగ్గరికి వెళ్దామనుకున్నాం. ఇంట్లో రాయటం కుదరదు. దీంతో మేం కాఫీ షాప్‌ని ఇంటిగా మార్చుకున్నాం. జస్ట్.. గూగుల్‌లో తక్కువ రేటింగ్ ఉండే షాపులు ఎంపిక చేసుకున్నాం. ఏదో ఒక కాఫీ షాపుకెళ్లి ఓ కాఫీ ఆర్డరిచ్చి అక్కడే రోజంతా తిష్టవేసేవాళ్లం. హైదరాబాద్‌లోని సగం కాఫీషాపుల్లో వారికి మా సినిమా కథ తెలుసు.

నవీన్ : ఒక్కకాఫీ ఆర్డరు ఇస్తే.. వైఫై, ఏసీ ఉచితం. మేం పెద్ద కాఫీ షాపులకెళ్తే.. డబ్బు వృథా. పైగా ప్రతీ ఐదు నిమిషాలకు 'ఆర్డర్ సర్' అంటూ నవ్వుతూ అడుగుతారు. మాకంత సీన్‌లేదు. ఎవరూ రాని దుకాణాల్లో మేముంటే.. మమ్మల్ని చూసి వేరే ఎవరైనా వస్తారనేది వాళ్ల ఆశ. అలా వాళ్లకి మేం మార్కెటింగ్ చేసేవాళ్లం (నవ్వులు).

రాళ్లపల్లి రాజావలి, ఫొటో : రాజమౌళి

ఈనాడు సినిమా

సింబా రాజ్యంలో వినిపించేది వీళ్లే!

ఆ అడవి ప్రత్యేకమైనది. అందులో జంతువులు మాట్లాడతాయి. ఒక దానిపై మరొకటి ప్రేమని కురిపిస్తాయి. స్నేహానికి నిలువెత్తు నిదర్శనంలా కనిపిస్తాయి. అదంతా ఆ అడవికి రారాజు అయిన సింబా అనే సింహం వల్లే. ఏదయినా జంతువు కనిపించగానే మరో ఆలోచన లేకుండా వేటాడి తినే సింహాలకి భిన్నం సింబా. తన రాజ్యంలో ఏ జంతువుకి సమస్య వచ్చినా తానున్నా అంటూ ముందుకొస్తుంది సింబా. తన శక్తియుక్తులన్నీ ధారబోసి తోటి జంతువుల్ని కాపాడుతుంది. అదే డిస్నీ ప్రపంచం సృష్టించిన అడవి ప్రత్యేకత. కార్టూన్ ప్రియులకి ఎంతో సుపరిచితమైన ఈ అడవి, ఇందులో జంతువులు ప్రేక్షకులకి సరికొత్త అనుభూతిని పంచబోతున్నాయి, ఈ నెల 19న విడుదల కానున్న 'ది లయన్ కింగ్' చిత్రంతో! 2016లో విడుదలైన 'ది జంగిల్ బుక్' సంచలన విజయం సాధించడంతో, ఆ వెంటనే డిస్నీ సంస్థ 'ది లయన్ కింగ్'ని తెరకెక్కించనున్నట్టు ప్రకటించింది. 1990వ దశకంలో యానిమేటెడ్ సినిమాగా ప్రేక్షకుల్ని అలరించిన 'ది లయన్ కింగ్' ఈసారి త్రీడీ యానిమేటెడ్ సాంకేతికతతో సరికొత్తగా ముస్తాబైంది. 'ది జంగిల్‌బుక్'ని తెరకెక్కించిన జాన్ ఫావ్రియు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇందులో సింబాతో పాటు ముఫాసా, స్కార్, జాజు, టిమోన్, పుంబా, నల, సరాబి, షెంజి తదితర పాత్రలుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా పలు ముఖ్య భాషల్లో విడుదలవుతుండటంతో, ఆయా భాషలకి చెందిన ప్రముఖ నటులు ఇందులోని పాత్రలకి డబ్బింగ్ చెప్పారు.



సింబాగా నాని

రారాజు పాత్ర అయిన సింబా అనే సింహానికి ప్రముఖ యువ కథానాయకుడు నాని గొంతునిచ్చారు. ఇందులో నాని సింహగర్జన చేస్తారన్నమాట. ఈ పాత్రకి హిందీలో షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పారు. తమిళంలో అయితే కథానాయకుడు సిద్ధార్థ్ సింబాగా వినిపిస్తారు.

ముంగిస పాత్రకి అలీ

టిమోన్ అనే ముంగిస పాత్ర కూడా ఇందులో ప్రధానం. ఆ పాత్ర కోసం తెలుగులో ప్రముఖ హాస్య నటుడు అలీ గళాన్నిచ్చారు. హిందీలో శ్రేయాస్ తల్పడే, తమిళంలో సింగం పులి డబ్బింగ్ చెప్పారు.

బ్రహ్మీ... పుంబా కామెడీ

కథానాయకుడు, ప్రతి నాయకుడే కాదు, హాస్య ప్రధానమైన పాత్రలు కూడా ఇందులో ఉంటాయి. అందులో పుంబా అనే అడవి పంది పాత్ర ఒకటి. ఆ పాత్రకి తెలుగులో ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం గొంతునిచ్చారు. తమిళంలో ఆ పాత్రలో రోబో శంకర్, హిందీలో సంజయ్ మిశ్రా గొంతులు వినిపిస్తాయి.

ముఫాసాగా రవిశంకర్

సింబాకి తండ్రిగా కనిపించే పాత్ర ముఫాసా. వృద్ధ సింహం అన్నమాట. ఆ పాత్రకి తెలుగు, తమిళంలో గొంతునిచ్చారు రవిశంకర్. హిందీలో ప్రముఖ కథానాయకుడు షారుఖ్‌ఖాన్ ముఫాసాకి గొంతునివ్వడం విశేషం.

స్కార్‌గా జగపతిబాబు

ఈ సినిమాలో విలన్ కూడా ఉంటుంది. ఆ పాత్ర పేరు స్కార్. దానికి ప్రముఖ నటుడు జగపతి బాబు గొంతునిచ్చారు. ముఫాసాకి సోదరుడిగా స్కార్ కనిపిస్తుంది. ఈ పాత్రకి తమిళంలో అరవింద్ స్వామి, హిందీలో ఆశిష్ విద్యార్థి డబ్బింగ్ చెప్పారు.

నల పాత్రకి లిప్సిక

సినిమాలో రారాజు సింబకి భార్యగా కనిపించే పాత్ర నల. తెలుగులో ఆ పాత్ర కోసం గాయని, డబ్బింగ్ కళాకారిణి లిప్సిక గాత్రం అందించారు. ఈ పాత్రకి తమిళంలో కథానాయిక ఐశ్వర్య రాజేష్, హిందీలో నేహా గార్గవ డబ్బింగ్ చెప్పారు.

వెండితెర హరియాణా హరికేన్



రణ్‌వీర్‌సింగ్

ప్రపంచమంతా క్రికెట్ వరల్డ్ కప్ సందడిలో ఉంది. ఈసారి టీమ్ ఇండియా కప్పు గెలవాలని యావత్ భారతావని కోరుకుంటోంది. 1983లో కపిల్‌దేవ్ నాయకత్వంలో భారత్ క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలిచిన క్షణాల్ని మర్చిపోలేం. ఆ జ్ఞాపకాల్ని '83'గా వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు దర్శకుడు కబీర్‌ఖాన్. కపిల్‌దేవ్‌గా బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్‌సింగ్ నటిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రంలో కపిల్‌గా తన ఫస్ట్‌లుక్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు రణ్‌వీర్. "నాకెంతో ఇష్టమైన రోజున హరియాణా హరికేన్ కపిల్‌దేవ్‌ను పరిచయం చేస్తున్నాను"అని రాశారు రణ్‌వీర్. ఈ లుక్‌లో రణ్‌వీర్ అచ్చు గుద్దినట్టు కపిల్‌లానే ఉన్నాడంటూ సినీ ప్రముఖులు, నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ "'83' కోసం పనిచేయడం మొదలుపెట్టినప్పటి నుంచీ కపిల్‌గా నా మనసులో ఉన్నది రణ్‌వీరే. కపిల్‌దేవ్ లాంటి గొప్ప క్రీడాకారుడిగా నటించడానికి కావల్సిన క్రమశిక్షణ రణ్‌వీర్‌లో ఎంతో ఉంది. ఎండలో గంటల తరబడి క్రికెట్ ఆడేటప్పుడు ప్రోస్థటిక్స్ మేకప్‌తో ప్రయోజనం ఉండదు. అందుకే సహజంగానే రణ్‌వీర్‌ను కపిల్‌లా చూపెట్టే ప్రయత్నం చేశాం. '83'లో రణ్‌వీర్ లుక్‌ను కపిల్‌సార్‌కు చూపించగానే ఆయన చాలా సంతోషించారు. రణ్‌వీర్ అచ్చం నాలాగే ఉన్నాడంటూ స్నేహితులకు చూపించి సంబరపడిపోయారు" అని చెప్పారు. 2020 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈసారి తుపాకీతో పోరాటం

'ధాకడ్'లో కంగన

కంగనా రనౌత్

నాయికా ప్రాధాన్య చిత్రాలకు స్టార్ హోదా తెచ్చిన నాయిక కంగనా రనౌత్. 'మణికర్ణిక'తో విజయాన్ని అందుకున్న ఆమె నుంచి వస్తోన్న తాజా చిత్రం 'ధాకడ్'. తాజాగా ఈ చిత్రంలో కంగనాకు సంబంధించిన పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'మణికర్ణిక'గా కత్తి యుద్ధాలు చేసిన కంగన ఈసారి తుపాకీతో రంగంలోకి దిగింది. రెండు చేతుల్లోనూ తుపాకులతో అగ్ని జ్వాలల ముందు ధైర్యంగా నిల్చొన్న కంగనా పోస్టర్ ఆకట్టుకుంటోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి రజనీష్ రజీ ఘాయ్ దర్శకుడు. కంగనా మాట్లాడుతూ "ధాకడ్... నా కెరీర్‌కే కాదు భారతీయ చిత్రపరిశ్రమకే మైలురాయి లాంటి చిత్రం. భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ థ్రిల్లర్ దీపావళికి వస్తే చక్కగా సరిపోతుంది. ఈ సినిమా హిట్ అయితే భారతీయ చిత్ర పరిశ్రమలోని మహిళలు మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోనక్కర్లేదు" అంటోంది.

కొత్త కథతో 'సవారి'

నందు, ప్రియాంక శర్మ

నందు, ప్రియాంక శర్మ జంటగా నటించిన చిత్రం 'సవారి'. సాహిత్ మోత్‌కూరి దర్శకుడు. సంతోష్ మోత్‌కూరి, నిశాంక్ రెడ్డి కుడితి నిర్మాతలు. హైదరాబాద్‌లో టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. దర్శకుడు తరుణ్‌భాస్కర్, నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందు మాట్లాడుతూ "నేను ఎన్ని చిత్రాలు చేసినా... వాటిలో సవారీ ఉత్తమం అని భావిస్తున్నా. దర్శకుడు సాహిత్ ఈ చిత్రంతో కొత్త రకమైన కథని చెప్పబోతున్నారు. ఇందులో నా పాత్ర, హావభావాలు కథకి తగ్గట్టుగా కుదిరాయ"న్నారు. "నిర్మాణ విలువలతో తీసిన ఈ సినిమాలో అన్ని పాటలూ బాగుంటాయి" అన్నారు సంగీత దర్శకుడు శేఖర్‌చంద్ర. కార్యక్రమంలో ప్రియాంక శర్మ, టి.ఎన్.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తదనం చూపించాల్సిందే

ఎస్.కె.ఎన్

"వినోదానికి ప్రత్యామ్నాయాలు చాలానే దొరుకుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రేక్షకులు థియేటర్లకి రావాలంటే.. సినిమాల్లో కొత్తదనాన్ని చూపించాల్సిందే" అంటున్నారు నిర్మాత ఎస్.కె.ఎన్. 'ఈరోజుల్లో'తో ప్రయాణం మొదలుపెట్టిన ఆయన ఇటీవల 'టాక్సీవాలా'తో మరో విజయాన్ని అందుకొన్నారు. ఆదివారం ఎస్.కె.ఎన్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయన శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

● "దాదాపు పదిహేనేళ్లకు పైగా చిత్రసీమతో నా అనుబంధం కొనసాగుతోంది. చిన్నప్పటి నుంచి నేను చిరంజీవి అభిమానిని. నా వ్యక్తిత్వం, పని నచ్చి నన్ను పీఆర్‌వోగా నియమించుకొన్నారు అల్లు అర్జున్. ఆయన అండతోనే దర్శకుడు మారుతి, నిర్మాత బన్నీ వాసు, నేను కలిసి తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని చిత్రాల్ని పంపిణీ చేశాం. మారుతిని దర్శకుడిగా పరిచయం చేస్తూ తక్కువ బడ్జెట్‌లో 'ఈరోజుల్లో'ని నిర్మించి విజయాన్ని అందుకున్నా. నిర్మాతలకి అసలు సవాల్ కథలు ఎంపిక చేసుకోవడంలోనే ఉంటుంది. వైవిధ్యమైన కథలను కమర్షియల్ హంగులతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం నాకు ఇష్టం".

● "'టాక్సీవాలా' తర్వాత చాలా కథలు విన్నా. కొత్త కథల కోసం జాగ్రత్తగా అడుగులు వేస్తున్నా. ప్రస్తుతం రెండు కథలు స్క్రిప్ట్ దశలో ఉన్నాయి. వాటితో ఇద్దరు కొత్త దర్శకుల్ని చిత్ర సీమకు పరిచయం చేస్తున్నా. ప్రస్తుతం మారుతి - సాయిధరమ్ తేజ్ కలయికలో వస్తున్న 'ప్రతిరోజు పండగే'కు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నా. ప్రస్తుతానికి నా దృష్టంతా సినిమా నిర్మాణంపైనే ఉంది. తెలుగులో కొత్త ఆలోచనలతో, సరికొత్త కథలు తీసుకొస్తున్న దర్శకులు చాలా మందే కనిపిస్తున్నారు".

ఆత్రేయ చిత్రాలు వస్తూనే ఉంటాయి!

రాహుల్, నవీన్, స్వరూప్‌రాజ్

"రెండున్నరేళ్ల కష్టం మా సినిమా. ఒక సినిమాని తెలుగు ప్రేక్షకులు ప్రేమించినట్టుగా మరెవ్వరూ ప్రేమించలేరు" అన్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ'. స్వరూప్‌రాజ్ దర్శకుడు. రాహుల్ యాదవ్ నక్కా నిర్మాత. ఇటీవలే ఈ చిత్రం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విజయోత్సవాన్ని నిర్వహించింది. నవీన్ మాట్లాడుతూ "ప్రేక్షకుల నుంచే కాకుండా, పరిశ్రమ నుంచీ ప్రోత్సాహం లభించింది. విజయ్ దేవరకొండ, కె.రాఘవేంద్రరావు అల్లు అర్జున్ లాంటి ప్రముఖులు అభినందించార"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "నవీన్‌తోనే చేయాలని ఈ కథ రాసుకొన్నా. దీనికి కొనసాగింపు చిత్రం ఎప్పుడని అంతా అడుగుతున్నారు. మేం ఉన్నంత కాలం ఈ సినిమాకి కొనసాగింపుగా చిత్రాలు వస్తూనే ఉంటాయ"న్నారు. నిర్మాత మాట్లాడుతూ "మా చిత్రం అన్ని కష్టాల్నీ దాటుకొని మూడో వారం కూడా ప్రదర్శితమవుతుండడం ఆనందంగా ఉంది" అన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, విశ్వేశ్వర్‌రావు, సుహాస్, మార్క్ కె.రాబిన్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు స్నేహితుల కథ

కె.వెంకట్రామ్‌రెడ్డి

"సినిమాకి ఎంత ఖర్చు చేస్తున్నామన్నది కాదు... కథని బట్టే ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది" అన్నారు కె.వెంకట్రామ్‌రెడ్డి. ఆయన నిర్మించిన చిత్రం 'కె.ఎస్. 100'. సమీర్‌ఖాన్, సునీతా పాండే, శైలజాతివారి, ఆశి రాయ్, శ్రద్ధాశర్మ, అక్షిత మాధవ్ ప్రధాన పాత్రధారులు. షేర్ దర్శకుడు. ఈ నెల 12న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

● "24 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో ఉన్నా. ఇదివరకు ఆంగ్ల చిత్రాల్ని తెలుగులో డబ్ చేసి విడుదల చేసేవాణ్ని. ఇప్పటి వరకు 25 సినిమాల్ని విడుదల చేశా. తర్వాత నిర్మాతగా 'టైమ్‌పాస్', 'మోడ్రన్ గర్ల్' చిత్రాల్ని నిర్మించా. 'కె.ఎస్.100' నా మూడో చిత్రం. కుమార్, స్వామి అనే ఇద్దరు స్నేహితుల కథ ఇది. అందుకే కె.ఎస్ అని పేరు పెట్టాం. తమిళంలో డబ్బింగ్ కోసం హక్కులు కూడా తీసుకొన్నారు".

● "మా సంస్థలో తదుపరి షేర్ దర్శకత్వంలోనే మరో సినిమా చేయబోతున్నాం. 'ది డైమండ్' అనే పేరుతో ఆ చిత్రం తెరకెక్కబోతోంది. వచ్చే నెల నుంచి రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభమవుతుంది".

ఆరు నెలలకోసారి ఆట

పృథ్వీరాజ్, శ్రీకాంత్, తరుణ్, సుధీర్‌బాబు, సందీప్‌కిషన్

"కొన్నేళ్లుగా సమాజానికి ఏదో ఒక మేలు జరగడమే లక్ష్యంగా క్రికెట్ ఆడుతున్నాం. ఇకపై ఆరు నెలలకోసారి విదేశాల్లో మ్యాచ్‌లు ఆడబోతున్నామ"న్నారు హీరో శ్రీకాంత్. టాలీవుడ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 17న హ్యూస్టన్‌లో సినీ తారలు క్రికెట్ మ్యాచ్ ఆడబోతున్నారు. చిన్నారుల విద్యకి తోడ్పాటుని అందించడమే లక్ష్యంగా ఈ మ్యాచ్‌ని నిర్వహించబోతున్నారు. ఈస్ట్ వెస్ట్ ఎంటర్‌టైనర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఆ విశేషాల్ని తెలియజేయడానికి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. తరుణ్ మాట్లాడుతూ "ఇటీవల దక్షిణాఫ్రికాలో క్యాన్సర్ బాధితుల కోసం క్రికెట్ ఆడాం. ఇదివరకు అంధులకి సహాయం చేయడం కోసం ఆడాం. వచ్చే ఐదేళ్లు ప్రతి ఆర్నెళ్లకోసారి మ్యాచ్‌లు ఆడతాం. తదుపరి న్యూజెర్సీ, ఫ్లోరిడాతో పాటు అమెరికాలోని పలు ప్రాంతాల్లో క్రికెట్ ఆడతామ"న్నారు. హీరో సందీప్‌కిషన్ మాట్లాడుతూ "మన దేశంలో కాకుండా ఇతర దేశంలో ఆడటం మంచి అనుభవాన్నిస్తోంది" అన్నారు. ఈ కార్యక్రమంలో కథానాయకుడు సుధీర్‌బాబు, పృథ్వీరాజ్, ఖయ్యూమ్, భూపాల్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

వారసత్వం ఒక బాధ్యత

"చిన్నప్పట్నుంచే నాన్నతో కలిసి చిత్రీకరణలకి వెళ్లేదాన్ని. పాఠశాల రోజుల్లోనే ఎప్పటికైనా సినిమా రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకొన్నా. ఆ రకంగా నేను కథానాయికని కావడానికి మా నాన్న స్ఫూర్తిగా నిలిచార"న్నారు శివాత్మిక. ప్రముఖ నటులు రాజశేఖర్, జీవితల తనయ శివాత్మిక. 'దొరసాని' చిత్రంతో తెరకు పరిచయమవుతోంది. విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. కె.వి.ఆర్.మహేంద్ర దర్శకత్వం వహించారు. ఈ నెల 12న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా శివాత్మిక శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

శివాత్మిక

"తల్లిదండ్రుల నట వారసత్వం అందిపుచ్చుకొని సినీ రంగ ప్రవేశం చేశా. వారసత్వం బాధ్యతని పెంచుతుందే తప్ప అది బరువుగా భావించి ఎప్పుడూ ఒత్తిడికి గురికాలేదు. ఆడిషన్స్ తర్వాతే ఈ చిత్రం కోసం నన్ను ఎంపిక చేశారు. 1980ల కాలంలో తెలంగాణలోని ఓ ప్రాంతం నేపథ్యంలో సాగే ఓ యథార్థ ప్రేమకథగా దీన్ని రూపొందించారు. నేను ఆ ప్రాంతం దొర కూతురు దేవకిగా కనిపిస్తా. ఇల్లే ప్రపంచంగా బతికే ఈ దొరసాని.. రాజు అనే ఓ సామాన్య యువకుడిని ఎలా ప్రేమించింది? ఆ తర్వాత వారి ప్రేమకు ఎదురైన అడ్డంకులేమిటి? అనే విషయాలు ఆసక్తికరం.".

● "ఇది చాలా సహజమైన ప్రేమకథ. మొత్తం స్క్రిప్ట్‌లో నా డైలాగ్‌లు పదికి మించి ఉండవు. ఎక్కువగా కళ్లతోనే భావాలను పలికించాల్సి వచ్చింది. నా దృష్టిలో మహేంద్రను తెలుగు సంజయ్ లీలా భన్సాలీ అని చెప్పొచ్చు. కథను ఎంత వాస్తవికంగా రాశారో... అంతే నిజాయితీగా తెరపైకి తీసుకొచ్చారు. నటనలో ఎవరినీ అనుకరించే ప్రయత్నం చేయలేదు. కాస్ట్యూమ్స్, పాత్ర గెటప్ కోసం అమ్మను అనుసరించా. ఇలాంటి పాత్రలే చేయాలి అని నియమమేదీ పెట్టుకోలేదు."

● "నా చిన్నతనం అంతా నాన్న సెట్స్‌లోనే గడిచింది. కాబట్టి ఆ వాతావరణం కొత్తగా ఏమీ అనిపించలేదు. కానీ, తొలిసారి కెమెరా ముందుకి వెళ్లిన క్షణాలు ఆసక్తికరంగా అనిపించాయి. ఆనంద్ దేవరకొండతో తెర పంచుకోవడం సంతోషంగా ఉంది. సెట్లోకి వెళ్లిన కొద్దిరోజుల్లోనే ఇద్దరం మంచి స్నేహితులైపోయాం. రాజు పాత్రలో ఉన్న అమాయకత్వం ఆనంద్‌లో సహజంగానే ఉంది. ప్రస్తుతానికి నా దృష్టంతా 'దొరసాని'పైనే. కొత్తగా నాలుగు కథలు చర్చల దశలో ఉన్నాయి. మా కుటుంబమంతా కలిసి ఓ సినిమా చేయాలనే ఆలోచన ఉంది. దర్శకత్వం వైపు వెళ్లాలని లేదు. అంత పెద్ద బాధ్యతని నేను మోయలేను. నిర్మాణ వ్యవహారాలపై మాత్రం ఆసక్తి ఉంది"

Eenadu epaper

ఉద్యోగావకాశాలు చెప్పే ఛానల్

నెట్‌లో... 3

అదో యూట్యూబ్ ఛానల్. ఉద్యోగార్థులు, విద్యార్థుల కోసం పని చేస్తుంది. పోటీ పరీక్షలకు సంబంధించిన విలువైన సమాచారం అందిస్తుంది. దీన్ని ప్రారంభించింది విజయవాడకు చెందిన ప్రియాంక. ఆ ఛానల్‌ని విజయంతంగా నిర్వహిస్తున్నందుకు ఇటీవల సోషల్ మీడియా స్టార్ అవార్డు సైతం అందుకుంది. ఆ విశేషాలేంటంటే...

ప్రియాంక ఎంఏ పూర్తి చేసింది. చదువైపోగానే రేపల్లెకు చెందిన సాయి రమేష్‌తో పెళ్లైంది. వెంటనే బాబు. పీజీ పూర్తి చేసినా ఎటువంటి ఉద్యోగం చేయలేకపోతున్నానని ఎప్పుడూ నిరాశ చెందేది ప్రియాంక. ఉద్యోగం చేయాలనే ఆలోచనను తరచూ భర్తతో చర్చించేది. ఆమె భర్త డిజిటల్ మార్కెటింగ్ చేసేవాడు. అతనికి బ్లాగింగ్, యూట్యూబ్‌లో వీడియోల అప్‌లోడ్‌పై అవగాహన ఉంది. అది ప్రియాంకకు నేర్పించాడు. అదే సమయంలో కొందరు ఆమెను తరచూ పోటీ పరీక్షలకు సంబంధించిన సమాచారం అడిగేవారు. అడిగినవాళ్లకే కాదు, ప్రతిఒక్కరికీ ఆ విజ్ఞానం అందించాలనే ఉద్దేశంతో 'ఎడ్యుటైన్‌మెంట్ అకాడమీ' పేరుతో ఒక యూట్యూబ్ ఛానల్ ప్రారంభించింది. ఇందులో విద్యావకాశాలు, ఉద్యోగ సమాచారం ఉంటుంది. ప్రస్తుతం ఈ ఛానల్‌కు 89,489 మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. దీని ద్వారా కొంత ఆదాయాన్ని సైతం పొందుతోందామె. 'ఒకప్పుడు ఎటువంటి ఉద్యోగం చేయలేకపోతున్నానని బాధపడేదాన్ని. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యే వారికోసం మార్గదర్శకంగా ఉండేలా వీడియోలు రూపొందిస్తున్నా...' అని చెబుతుందామె.

కొత్తగా నాడ్దాం

బూట్లను హత్తుకుంటుంది

ఈ కాలంలో బూట్లు వేసుకుని వర్షంలోకి వెళ్తే... అవి తడిసిపోయి బూట్లు పాదం నుంచి జారిపోవచ్చు. ఈ సమస్య ఎదురుకాకుండా అన్ని రకాల బూట్లకు సౌకర్యంగా ఉండేలా సాక్సులాంటివి అందుబాటులోకి వచ్చాయి ఇప్పుడు. అవే సోల్ హగ్గర్స్ సీక్రెట్ 2.0. బూట్లు వేసుకునే ముందు వీటిని తొడుక్కోవాలి. సాక్సుల్లానే ఉన్నా... బయటకు కనిపించవు. వీటికి మడమలు, అరికాళ్లు, కాలి వేళ్లను పట్టి ఉంచేలా సిలికాన్ గ్రిప్ ఉంటుంది. అరికాళ్ల దగ్గర దూదిలాంటిది ఉంటుంది. ఇది బూటు లోపల ఏర్పడే చెమటను పీల్చుకుంటుంది. ఇవి ఆన్‌లైన్‌లో దొరుకుతున్నాయి. చెప్పుల్లానే సైజులవారీగా ఉంటాయి.

వసుంధర

అంతా నలభై ప్లస్ మహిళలు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగాలతో క్షణం తీరికలేని జీవితాలు. అయితేనేం... వయసురీత్యా వచ్చే మార్పుల్ని లెక్కచేయకుండా పరుగును మొదలుపెట్టారు. తాజాగా జరిగిన జాతీయ మహిళల మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తమ సత్తా చాటారు. ఇంతకీ వాళ్లెవరూ... ఏం చేశారో వివరిస్తున్నారు ఆ సభ్యుల్లో ఒకరైనా జాక్వెలిన్ బబితా జేవియర్.

అవును... మేమంతా నలభైఏళ్లు దాటినవాళ్లమే. మాకందరికీ చిన్నప్పటినుంచీ పరుగు అంటే ఇష్టం. అదే మమ్మల్ని కలిపింది. ఇప్పటివరకూ ఖాళీ దొరికినప్పుడల్లా మారథాన్‌లలో పాల్గొనేవాళ్లం. ఇప్పుడు జాతీయ పోటీలకు వెళ్లి అందరం పతకాలు అందుకున్నాం. ఈ గెలుపు మాలో ఆత్మవిశ్వాసాన్నే కాదు, ఇంకా సాధించాలనే స్ఫూర్తినీ పెంచింది. త్వరలో జరిగే అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొనబోతున్నాం. దానికి ఇప్పటినుంచే సాధన మొదలుపెట్టాం. అసలు మా ప్రయాణం అనుకోకుండా మొదలైంది. మా అందరిదీ హైదరాబాదే. నేను ఫిట్‌నెస్ ట్రైనర్‌ని. నాకు ముందునుంచీ ఫిట్‌నెస్, ఇలాంటి పోటీలంటే ఇష్టం. ఏ మాత్రం ఖాళీ దొరికినా మారథాన్‌లలో పాల్గొనేదాన్ని. అలా వెళ్లినప్పుడే నాలుగేళ్ల క్రితం రేఛల్ ఛటర్జీ పరిచయం అయ్యింది. ఇద్దరం కలిసి ఎన్నో మారథాన్లకు వెళ్లాం. ఆ అనుభవంతోనే ఇద్దరం పలు మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నాం. మిగిలిన నలుగురికీ మారథాన్‌లలో పాల్గొన్న అనుభవం ఉంది. కిందటేడాది వాళ్లూ మాస్టర్స్ పోటీలకు వచ్చారు. ఈ ఏడాది మహిళలకు మొదటిసారి ఇలా పోటీలు నిర్వహించడంతో అందరం వెళ్లడానికి సిద్ధమయ్యాం. ఇది మేం అనుకున్నంత సులువుగా సాధ్యం కాలేదు. మమల్ని మేం మెరగుపరుచుని ఎంతో సాధన చేసి... విజయం సాధించగలిగాం.

40+లో పరుగో పరుగు

సవాళ్లు తప్పలేదు...

జాతీయ పోటీలకు వెళ్లడం కాదు... కచ్చితంగా గెలవాలని అనుకున్నాం. మాకు ఎదురైన మొదటి సవాలు మా వయసే. మాకందరికీ యుక్తవయసు ఉన్న పిల్లలున్నారు. ఎంత మారథాన్‌లలో పాల్గొన్నా... ఇలాంటి పోటీలకు వెళ్లాలంటే శరీరం దృఢంగా ఉండాలి. అది సాధ్యం కావాలంటే వ్యాయామాలతోపాటు, ఆహారపరంగానూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంత కష్టమైనా సరే.. మేం అవన్నీ చేశాం. రెండో సవాలు కుటుంబ బాధ్యతలు, మా ఉద్యోగాలు, వృత్తులు. వాటన్నింటినీ సమన్వయం చేసుకోవడం కొద్దిగా కష్టమైంది. నేను తెల్లవారుజామున మూడున్నర గంటలకు లేచి సాధన చేసేదాన్ని. మిగిలిన వారూ దాదాపు ఇదే చేశారు. మళ్లీ మా పనుల్లో మునిగిపోయేవాళ్లం. నాకు థైరాయిడ్ సమస్య ఉంది. పరుగెత్తేటప్పుడు ఆయాసం వచ్చేది. గాయాలపాలైన సందర్భాలూ ఉన్నాయి. దాంతో తరచూ డాక్టర్లను సంప్రదించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చించేదాన్ని. తెలిసిన వాళ్లు, బంధువులు ఈ ప్రయత్నం గురించి విని 'ఈ వయసులో ఇలాంటివి అవసరమా' అని విమర్శించేవాళ్లు. కుటుంబసభ్యులు మాత్రం అన్ని రకాల సహకారాలు అందించారు. మిగిలిన అయిదుగురూ... దాదాపు ఇలాంటి సవాళ్లను ఎదుర్కొన్నవారే. చివరకు మేమంతా గోవాలో జరిగిన జాతీయ మహిళా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు వెళ్లాం. ఇది జూన్ నెలాఖరులో జరిగింది. దీనికి పదిహేడు రాష్ట్రాలకు చెందిన దాదాపు 700 మంది మహిళలు వచ్చారు. ఇక్కడ కేవలం పరుగు మాత్రమే కాకుండా ఇతర పోటీలూ జరిగాయి. పరుగులో మేం అనుకున్నట్లుగా అందరం పతకాలు సాధించుకుని తిరిగి వచ్చాం. నేను 800 మీటర్స్‌లో రజత పతకం తెచ్చుకున్నా. ఇప్పుడు ఫేస్‌బుక్‌లో ఆ ఫొటోలను పెట్టా. మమ్మల్ని చూసి మరికొందరు మహిళలు మారథాన్‌లలో పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆ వివరాలూ అడుగుతున్నారు. ఒక వయసు దాటాక పరుగెత్తడం, ఇతర పోటీల్లో పాల్గొనడం మాటల్లో చెప్పినంత సులువు కాదు. వీటికితోడు ఇతర పనులూ ఉంటాయి. ఎన్ని ఉన్నా... మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ ఉండదు. ఓ లక్ష్యం పెట్టుకుని కష్టపడాలి. దానికోసం ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధపడాలి.

మిగిలిన ఐదుగురు ఎవరంటే...

దివ్యారెడ్డి - సంస్థలో డైరెక్టర్

ఈమె మారథాన్ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చింది. ఈ వయసులో కుటుంబ బాధ్యతలు చూసుకోవడం తప్ప అభిరుచులకు సమయం కేటాయించుకునే అవకాశం ఉండదు. అయినా సరే... దివ్యారెడ్డి ప్రయత్నించింది. పోటీలకు ఎనిమిది నెలల ముందు నుంచి సాధన మొదలుపెట్టింది. శరీరం సహకరించదని, గాయాల పాలైతే ఇబ్బందులు ఎదురవుతాయని బంధువులు హెచ్చరించినా భయపడలేదు. కోచ్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంది. ఉదయం పరుగు సాధన చేస్తూ, సాయంత్రం వ్యాయామాలు చేసేది. 1500 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం సాధించింది. 400, 800 మీటర్ల పోటీల్లో రెండు బంగారు పతకాలు అందుకుంది.

ఇందు హరికుమార్- టీచర్

మొదటినుంచీ వ్యాయామం చేయడం ఈమెకు అలవాటు. అందులో భాగంగా పరుగెత్తేది. వేగంగా కవాతు చేయడం, రోజూ ఈత కొట్టడం, తోట పని చేయడం.. ఇవే ఇందు ఫిట్‌నెస్ రహస్యాలు. ఆ అనుభవంతోనే పోటీలకు వెళ్లింది. 4 X 100 రిలేలో రజత పతకం సాధించింది. 1500 మీటర్లలో బంగారు పతకం అందుకుంది. 400 మీటర్లలో కాంస్య పతకం అందుకుంది.

రేఛల్ చటర్జీ- రిటైర్డ్ అయ్యేఎస్ అధికారిణి

ఈమె వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందింది. తీరిక దొరికినప్పుడల్లా మారథాన్లలో పాల్గొనేది. జాతీయ మహిళా అథ్లెటిక్స్ పోటీల గురించి నెలరోజుల ముందే తెలుసుకున్న ఆమె.. అప్పటినుంచీ సాధన మొదలుపెట్టింది. రన్నింగ్ ట్రాక్ మీద పరుగెత్తడం అనేది ఒక సవాలైనా సాధించింది. 1500, 800, 400 మీటర్లలో పాల్గొని బంగారు పతకాలు అందుకుంది.

కృతి కడాకియా - వ్యాపారవేత్త

ఈమెకు ఇంటిబాధ్యతలు, వ్యాపార నిర్వహణలో క్షణం తీరిక లేకపోయినా పోటీలకు వెళ్లింది. ఇప్పటి వరకూ ఆమెకు ఇలాంటి పరుగుపోటీల్లో పాల్గొన్న అనుభవం లేదు. కేవలం రెండు వారాల శిక్షణ మాత్రమే తీసుకుంది. వ్యాయామంపై దృష్టిపెట్టింది. 4 X 100 రిలే పోటీల్లో పాల్గొని రజతపతకం అందుకుంది. వయసు అనేది కేవలం సంఖ్య మాత్రమే. శ్రమ, క్రమశిక్షణ, అంకితభావం ఉంటే గెలుపు అదే వస్తుందని చెబుతుంది కృతి.

సుమ - ఆర్థో డెంటిస్ట్

వైద్యురాలిగా అనుక్షణం పేషెంట్లతో తీరిక లేని జీవితం ఈమెది. చదువుకునేటప్పుడు పరుగు పోటీలకు వెళ్లేది. ఆ తరువాత పరుగుకు విరామం ఇచ్చినా... ఉన్న సమయంలోనే సాధన చేసి... చివరకు 4 X 100 రిలే పరుగులో పాల్గొని రజత పతకం అందుకుంది.

దిద్దేముందు ఒక్కక్షణం...

అప్పుడప్పుడూ కనుబొమల్ని త్రెడింగ్ చేయించుకోవడం మనలో చాలామంది చేసేదే. దాంతోపాటు అవి నిండుగా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకుని చూడండి.

- కనుబొమల్ని పల్చగా ఉన్నా... ఒకసారి షేప్ చేయించుకున్నాక... రోజూ ఐబ్రో పెన్సిల్‌తో వాటిని దిద్దుకుంటే నిండుగా కనిపిస్తాయి. ఆ తరువాత వీటి కోసం ప్రత్యేకంగా ఉండే బ్రష్‌తో దువ్వినట్లు చేయాలి.
- ముఖంపై పేరుకున్న మృతకణాలు పోవడానికి రకరకాల స్క్రబ్‌లు వాడుతుంటాం కదా... అదే విధంగా ముఖం శుభ్రం చేసుకున్నాక కనుబొమల చుట్టూ... మృతకణాల క్రీం కొద్దిగా రాసి మర్దన చేయాలి. పెట్రోలియం జెల్లీ రాసినా ఫరవాలేదు. కనుబొమల భాగం పొడిబారకుండా ఉంటుంది.
- కనుబొమలు పల్చగా ఉంటే... వీటికోసం ప్రత్యేకంగా ఉండే సీరమ్‌ని రాసుకోవచ్చు. ఇంట్లోనూ ఆముదం, కొబ్బరినూనె వంటివి రాసినా ఫలితం ఉంటుంది.
- స్నేహితులు, హీరోయిన్లను చూసి వాళ్లలా కనుబొమల్ని షేప్ చేయించుకునే ప్రయత్నం వద్దు. మీ ముఖాకృతికి ఏది నప్పుతుందో దాన్ని ఎంచుకోవడమే మంచిది. ఇంట్లో చాలా మితంగా ప్లకింగ్ చేయాలి. అదేపనిగా తొలగిస్తే... అవి మళ్లీ పెరగకపోవచ్చు. వాటి ఆకృతి దిద్దినట్లుగా ఉంటే... అంచుల్ని మాత్రం కత్తిరించే ప్రయత్నం చేయండి.

బంగారం వెండి

6న ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	35,570	36,200	34,100	36,130
ఆర్నమెంట్	33,170	32,850	31,600	33,450
వెండి (కిలో)	38,900	39,180	39,000	39,400

	ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం	
బంగారం(24క్యా)	34,200	34,200	35,570	36,150
ఆర్నమెంట్	31,570	31,340	32,810	33,190
వెండి (కిలో)	38,800	38,500	38,900	39,200

	విశాఖపట్నం		తమిళనాడు	
బంగారం(24క్యా)	35,300	35,750	-------	-------
ఆర్నమెంట్	32,830	33,250	3,281	3,319 గ్రా
వెండి (కిలో)	39,000	39,500	40.61	40.30 గ్రా

ఒత్తిడికి యోగనిద్ర

మారుతున్న జీవనశైలి వల్ల నిద్రలేమి సమస్య చాలామందిని ఇబ్బంది పెట్టడం సహజమే. దీనికి పరిష్కారమే యోగ నిద్ర.

గాఢనిద్రలో పొందే విశ్రాంతిని అతి తక్కువ సమయంలో ఇస్తుంది యోగనిద్ర. దీన్ని ఎవరైనా ఇంటివద్దనే ప్రయత్నించొచ్చు. అలసిన శరీరానికి, మనసుకు తక్షణమే ఉపశమనాన్ని, పునరుత్తేజాన్ని అందించే ఈ నిద్రను సాధారణంగా యోగాసనాల తరువాత ప్రయత్నించొచ్చు. ఇంటివద్దా ఎటువంటి ఆరోగ్య స్థితిలో ఉన్నా, ఏ వయసు వారైనా, ఏ సమయంలోనైనా దీనిని చేయొచ్చు. భోజనం పూర్తయిన వెంటనే కాకుండా కొద్ది విరామం పాటించి యోగనిద్రలోకి వెళ్లాలి. నిద్రలేమితో బాధపడుతున్న వారికి ఇది దివ్య ఔషధంలా పనిచేస్తుంది. పదిహేను... ఇరవై నిమిషాల యోగనిద్ర, రెండు గంటల పూర్తి నిద్రకు సమానమైన విశ్రాంతిని, ఉపశమనాన్ని ఇస్తుంది. మానసిక సమస్యలు, ఒత్తిళ్లు, తీవ్ర బావోద్వేగాలతో బాధపడుతున్నవారికి ఇది సరైన పరిష్కారం.

ఎలా చేయాలంటే... శవాసనంలో పూర్తి విశ్రాంతితో పడుకోవాలి. శవాసనం అవకాశం లేని చోట విశ్రాంతిగా కూర్చునీ ప్రయత్నించొచ్చు. కొద్దిసేపు దీర్ఘంగా శ్వాస తీసుకోవాలి. ఆ తరువాత శరీరంలోని ఒక్కో భాగం మీద ఒక క్రమ పద్ధతిలో ధ్యాసను రెండు మూడు శ్వాసల కాలం నిలిపి గమనించుకోవాలి. అంటే... ఆ భాగాన్ని అనుభూతి పొందడం లేదా ఆ భాగాన్ని తలుచుకోవాలి. మొదట్లో ఇది కాస్త కష్టమైనా... నెమ్మదిగా అలవాటు అవుతుంది. ఒకసారి నిపుణుల పర్యవేక్షణలో నేర్చుకుంటే... తరువాత సులువుగా యోగనిద్రలోకి వెళ్లొచ్చు.

– ప్రార్థన, శిక్షకురాలు
బోధి యోగ అకాడమీ

నజరానా

కప్పు నీటిలో రెండు పెద్దల చెంచాల వెనిగర్ కలపాలి. ఈ నీటిలో స్పాంజి ముంచి టీవీ, ల్యాప్‌టాప్, కంప్యూటర్, ఫోన్ తెరలను తుడిస్తే... వాటిపై ఉన్న మరకలు పోతాయి.

ఆహా! .. ఏమి రుచి
aha@eenadu.in
ఈనాడు కరీంనగర్
ఆదివారం జులై 7, 2019

వంటింట్లో వైద్యశాల!

చిటపట చినుకులు పడుతూ ఉంటే.. ఉరుములు పెళపెళ ఉరుముతు ఉంటే.. కరకరలాడే పకోడి తింటే.. చెప్పలేని ఆ హాయి ఎంతో రుచిగా ఉంటుందోయ్! కాలక్షేపానికో.. జిహ్వ చాపల్యానికో.. వానల్లో తినే చిరుతిళ్లకు కొదవే ఉండదు. కానీ, చిరుజల్లుల వేళ నాలుక్కి ఇంత అల్లం పచ్చడి అంటించి చూడండి.. ఆహా అనాల్సిందే! వేడివేడి అన్నంపై అలా చెన్నంగాకు పొడి చల్లుకొని చూడండి.. పంచభక్ష్యాలున్నా కన్నెత్తి చూస్తే ఒట్టు!! రోగనిరోధకశక్తి సన్నగిల్లే వర్ష రుతువులో.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించేవెన్నో ఉంటాయి. వాటితో చేసుకునే వెరైటీలు మీ కోసం..

జలుబా... దగ్గా... జ్వరమా? గుటకాయ స్వాహా!

జలుబు, దగ్గు... జ్వరం. కాలం మారితే ఎదురయ్యే ఇబ్బందులే ఇవన్నీ. చినుకుపడే వేళ... కరకరలాడే పకోడీలు, నోరూరించే బజ్జీలు, ఘాటైన మసాలాకూరలు రుచిగానే ఉంటాయి కానీ వ్యాధి నిరోధకశక్తిని ఏమాత్రం పెంచలేవు. ఈ కాలంలో దొరికే ఆకుకూరలు, ఇతర పదార్థాలపై ఓ కన్నేయండి. వాటితో అద్భుతమైన వంటకాలు వండేయండి. అలాగని రుచితో రాజీ పడాలనుకుంటున్నారేమో... ఆ అవసరం లేదు. రుచికి రుచి... ఆరోగ్యానికి ఆరోగ్యం.

దానిమ్మ షోర్బా

దానిమ్మ గింజలతో చేసే షోర్బా వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, జ్వరం, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేస్తుంది. జీర్ణశక్తిని పెంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

కావాల్సినవి: దానిమ్మ గింజలు- కప్పు, వెల్లుల్లిరేకలు- ఆరు, మిరియాలు- చెంచా, జీలకర్ర- అరచెంచా, ధనియాలు- అరచెంచా, కొత్తిమీర తరుగు- చెంచాన్నర, ఉప్పు- తగినంత

తయారీ: ఒక పాత్రలో రెండు లీటర్ల నీటిని తీసుకుని మరిగించుకోవాలి. దీనిలోనే దానిమ్మ గింజలు, వెల్లుల్లి, దంచిన మిరియాలు, జీలకర్ర, ధనియాలు, ఉప్పు వేసి పది నిమిషాల పాటు మరగనిచ్చి నీటిని వడకట్టి పక్కన పెట్టుకోవాలి. వడకట్టిన వాటిని మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరిగించి పెట్టుకున్న నీళ్లకు కలిపి మరో ఐదు నిమిషాల పాటు మరగనిచ్చి దానిమ్మ గింజలు, కొత్తిమీరతో అలంకరించుకోవాలి.

చెన్నంగాకు పచ్చడి

జ్వరం వచ్చి నోరు చేదుగా అయిన వాళ్లకి ఈ పచ్చడి తిరిగి రుచి తెలిసేలా చేస్తుంది.

కావాల్సినవి: చెన్నంగి ఆకులు- కప్పు, చింతపండు- నిమ్మ కాయంత, వెల్లుల్లి పలుకులు- చెంచా, అల్లం తురుము- అరచెంచా, జీలకర్ర- చెంచా, నూనె- రెండు చెంచాలు, ఎండు మిరపకాయలు- ఆరు, ఉప్పు- తగినంత

తాలింపు కోసం: ఆవాలు- అరచెంచా, జీలకర్ర- చెంచా, కరివేపాకు- రెండు రెబ్బలు, మినప్పప్పు, సెనగపప్పు- చెంచా చొప్పున

తయారీ: చింతపండుని ఒక గిన్నెలో నీళ్లు పోసి నానబెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె పోసుకుని అందులో ఎండుమిర్చిని వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే నూనె కడాయిలో జీలకర్ర, అల్లం, వెల్లుల్లి, చెన్నంగి ఆకులు వేసుకుని ఓ పది నిమిషాలపాటు వేయించుకుని పొయ్యి కట్టేసుకోవాలి. నానబెట్టిన చింతపండు, వేయించిన ఎండుమిర్చి, చెన్నంగి ఆకు మిశ్రమాన్ని వేసి మిక్సీ పట్టాలి. ఈ మిశ్రమానికి తాలింపు వేసుకుంటే సరి. రుచికరమైన చెన్నంగి ఆకు పచ్చడి సిద్ధం.

అల్లం కూర

అల్లంలోని యాంటీ బ్యాక్టీరియా గుణాలు సాధారణ జలుబు, జ్వరాల నుంచి రక్షణ కల్పిస్తాయి. గొంతులో కిచకిచ నుంచి ఉపశమనం అందిస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచి జ్వరం రాకుండా చేస్తాయి.

కావాల్సినవి: అల్లం- 200గ్రా, ఉల్లిపాయలు- రెండు, పచ్చిమిర్చి- ఐదు, కారం- రెండు చెంచాలు, మెంతులు- చెంచా, ఇంగువ- అరచెంచా, చింతపండు- నిమ్మకాయంత, బెల్లం- 50గ్రా, కరివేపాకు- మూడు రెబ్బలు, ఆవాలు- అరచెంచా, జీలకర్ర- అరచెంచా, ఎండు మిరపకాయలు- నాలుగు, నూనె- 50గ్రా, ఉప్పు- రుచికి తగినంత

తయారీ: శుభ్రం చేసి తరిగిన అల్లాన్ని నూనెలో దోరగా వేయించుకోవాలి. చల్లారిన అల్లాన్ని మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. చింతపండుని నానబెట్టుకోవాలి. అడుగు మందంగా ఉండే కడాయిలో నూనె వేసి మెంతులు, జీలకర్ర, ఆవాలు వేసి చిటపటలాడేంతవరకూ వేయించుకోవాలి. ఎండు మిరపకాయలు, ఉల్లిపాయముక్కలు కూడా వేసి వేయించుకోవాలి. చివరిగా పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మంట తగ్గించుకోవాలి. దీనికి చింతపండుగుజ్జు, కారం, ఇంగువ కలిపి కలియబెడుతూ రుబ్బి పెట్టుకున్న అల్లం, ఉప్పు, బెల్లం కూడా కలిపి మరో పదిహేను నిమిషాలపాటు ఉడికించుకోవాలి. ఇది అన్నంలోకి, దోసెల్లోకి బాగుంటుంది.

ఉల్లిపారక పచ్చడి

ఈ పచ్చడి శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచుతుంది. దీనిలో విటమిన్ సితోపాటు క్యాల్షియం కూడా ఉండటంతో జలుబు రాకుండా ఉంటుంది. పీచు పుష్కలంగా ఉంటుంది. పొటాషియం, కాపర్, క్రోమియం, మాంగనీస్, ఐరన్ వంటి సూక్ష్మపోషకాలు కూడా అందుతాయి.

కావాల్సినవి: తరిగిన ఉల్లిపారక- కప్పు, టమాటాలు- రెండు, పచ్చిమిర్చి లేదా ఎండుమిర్చి- ఎనిమిది, మినప్పప్పు- చెంచా, కొబ్బరికోరు- అరకప్పు, చింతపండు- నిమ్మకాయంత, ఉప్పు- తగినంత, నూనె- రెండు చెంచాలు

తాలింపుకోసం: నూనె- చెంచా, ఆవాలు- అరచెంచా, మినప్పప్పు- అరచెంచా, ఇంగువ- పావుచెంచా

తయారీ: ఉల్లిపారక, టమాటాలు తరిగి పెట్టుకోవాలి. చింతపండుని నీటిలో నానబెట్టుకుని ఉంచుకోవాలి. స్టౌ వెలిగించి కడాయిలో రెండు చెంచాల నూనె వేసి వేడి చేసుకోవాలి. ఇందులో ఇంగువ, మినప్పప్పు వేసి వేయించుకోవాలి. ఇందులోనే తరిగిన ఉల్లిపారక, టమాటాలు, పచ్చిమిర్చి, కొబ్బరికోరు, ఉప్పు వేసి వేయించుకోవాలి. స్టౌ కట్టేసి వాటిని చల్లార్చుకుని నానబెట్టిన చింతపండు కూడా వేసి మెత్తగా రుబ్బుకోవాలి. దీనికి ఇంగువ తాలింపు వేసుకుంటే రుచిగా ఉంటుంది.

చింతాకు కొబ్బరి పచ్చడి

చింతచిగురు లేదా లేత చింతాకులో బోలెడు పోషకాలు ఉంటాయి. పీచు, పొటాషియం, ఇనుము, క్యాల్షియం అధికంగా ఉండే చింతాకు మరిన్ని పోషకాలుండే కొబ్బరితో కలిస్తే సూపర్‌ఫుడ్‌గా మారిపోవడం ఖాయం.

కావాల్సినవి: చింతచిగురు- కప్పు, కొబ్బరికోరు- కప్పు, పచ్చిమిర్చి- ఎనిమిది, ఉప్పు- రుచికి తగినంత

తాలింపుకోసం: ఆవాలు- అరచెంచా, ఇంగువ- అరచెంచా, కరివేపాకు- రెండు రెబ్బలు, మినప్పప్పు- అరచెంచా, నూనె- రెండు చెంచాలు

తయారీ: కొబ్బరికోరు, చింతచిగురు, పచ్చిమిర్చి, ఉప్పు వీటన్నింటిని మిక్సీలో వేసి రుబ్బుకోవాలి. అవసరం అనుకుంటే రెండుమూడు చెంచాల నీళ్లు పోసుకోవచ్చు. మినప్పప్పు లేదా సెనగపప్పుతో ఇంగువ వేసి తాలింపు పెట్టుకోవాలి. వేడివేడి అన్నంలో నెయ్యి వేసుకుని ఈ పచ్చడితో తింటే జలుబూ గిలుబూ బలాదూర్.

టీలో అల్లం చితక్కొట్టి వేస్తే జలుబు, దగ్గు రాకుండా ఉంటాయి. డికాషన్‌లో కాసిని తులసి ఆకులు వేసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం కలుగుతుంది.

– చెఫ్ పవన్ సిరిగిరి

పక్కాలోకల్

బోడసొత్తు... కిలో రూ.1200

దట్టంగా మబ్బులు పట్టి.... మేఘాలు గర్జించే వేళ గుగ్గిలం చెట్ల కింద మొలుచుకొస్తుంది 'బోడసొత్తు'. ఈ పేరే కొత్తగా ఉంది కదూ! పేరే కాదు దీని రుచి కూడా మహా అద్భుతంగా ఉంటుంది. అందుకే దీని ఖరీదు కిలో 1200 రూపాయల పైమాటే! ఆషాఢంలో మాత్రమే దొరికే ఆహారం ఇది....

ప్రకృతి అందాలకు నెలవైన ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మాత్రమే ఈ బోడసొత్తు దొరుకుతుంది. వర్షాకాలం మొదలయిన తర్వాత మూడు నెలలపాటు దొరికినా.. ఈ ఆషాఢంలో దొరికే రుచికరమైన బోడసొత్తు కోసం జనాలు ఎగబడతారు. ఎంత ఖరీదయినా పెట్టి కొనుక్కోవడానికి సిద్ధంగా

ఉంటారు. మబ్బులు పట్టినప్పుడు పుట్టగొడుగులు మొలకెత్తడం గురించి తెలుసు. మరి బోడసొత్తు ఏంటా అని ఆలోచిస్తున్నారా? వర్షం రావడానికి ముందు గుగ్గిలం చెట్ల కింద ఇవి మొలుచుకొస్తాయి. పుట్టగొడుగుల్లా పూర్తిగా పైకి కనిపించవు. స్థానికులు వీటిని గుర్తించి భూమిలోంచి తవ్వి తీస్తారు. ఈ సమయంలో దొరికే బోడసొత్తు లేతగా, రుచిగా ఉంటుంది. ఖరీదు కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఈ ఏడాది కిలో రూ.1200 వరకూ పలికింది. బోడసొత్తు స్వచ్ఛమైన శాకాహారమే అయినా రుచిలో మాంసం మాదిరిగా ఉండటం వల్ల సీజన్‌లో కనీసం పావుకిలో అయినా కొనుగోలు చేసి తినాల్సిందే అంటారు స్థానికులు. అవిభక్త కోరాపుట్టు జిల్లాలో గల కోరాపుట్టు, రాయగడ, మల్కాన్‌గిరి, నవరంగపూర్ జిల్లాల్లో ఈ ఆహారం దొరుకుతుంది. ఆషాఢం దాటిన తర్వాత దొరికినా ఇవి రాను రాను ముదరడం వల్ల ధర తగ్గుముఖం పడుతుంది. ముదిరిపోయిన తరువాత వీటిని తినడం అంత శ్రేయస్కరం కాదని స్థానికులు అంటుంటారు. ఆలుగడ్డల ఆకారంలో ఉండే వీటిని మసాలా పెట్టి చికెన్ వండినట్టుగానే వండుతారు.

– వైశ్యరాజు ఉదయ్‌కుమార్
మాచ్‌ఖండ్, ఒడిశా

పాఠక వంట

క్యాబేజీ అట్లు!

కావాల్సినవి: క్యాబేజి తురుము- కప్పు, బంగాళాదుంపలు - రెండు, క్యారెట్లు- రెండు, క్యాప్సికమ్- ఒకటి, కోడిగుడ్లు - మూడు, గోధుమపిండి- కప్పు, పచ్చిమిర్చి- రెండు, వంటసోడా - చిటికెడు, కారం - టీస్పూన్, మిరియాలపొడి - కొద్దిగా, అల్లంపేస్ట్ - టీస్పూన్, ఉల్లిపాయ- ఒకటి, పసుపు- కొద్దిగా, నూనె- కొద్దిగా, ఉప్పు- తగినంత.

తయారీ: క్యారెట్, బంగాళాదుంపలు, క్యాప్సికమ్, ఉల్లిపాయలను తురుముకోవాలి. ఒక గిన్నెలో గోధుమపిండి వేసి దాంట్లో కోడిగుడ్లను పగులగొట్టి వేయాలి. ఈ పిండిలో కారం, ఉప్పు, వంటసోడా, మిరియాల పొడి, సన్నగా తరిగిన పచ్చి మిర్చి, తురుమి పెట్టుకున్న కూరగాయ ముక్కలు, క్యాబేజీ తురుము వేసి నీటితో కాస్త జారుగా కలపాలి. తర్వాత పాన్ తీసుకుని కొద్దిగా నూనె వేసి కలుపుకొన్న పిండి మిశ్రమాన్ని దోసెలా వేయాలి. దీన్ని చిన్న మంట మీద ఉడికించాలి. తయారైన క్యాబేజీ అట్లను టమాటా సాస్‌తో తింటే చాలా రుచిగా ఉంటుంది.

– ఎస్. గౌతమి,
బెంగళూరు

తోడు పెట్టని.. పెరుగు

పెరుగుని దేంతో తయారుచేస్తారు? చదవేస్తే ఉన్నమతి పోయినట్టు ఇదేం ప్రశ్న అనుకోవద్దు. పెరుగుని పాలుకాచి తోడు వేసి తయారు చేస్తారనేది పాత జవాబు. పెరుగుని పండ్లు, గింజలతో తయారు చేస్తారనేది నయా జవాబు..

పాలల్లో ఉండే లాక్టోజ్ సరిపడక కొందరు... వేగాన్ డైట్ అనుసరిస్తూ పాలు, పాల ఉత్పత్తులకు దూరమై కొందరు పెరుగుకు దూరం అవుతున్నారు. నిజానికి పెరుగులో జీర్ణప్రక్రియకు అవసరమైన ప్రొబయాటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే పాలు వాడకుండా చేసే ఈ 'లాక్టోజ్ ఫ్రీ' లేదా 'ఫ్రూట్ ఫ్లేవర్డ్' పెరుగుకి డిమాండ్ పెరుగుతోంది. పెరుగుతో తినకుండా భోజనం సంపూర్ణం కాదని భావించే వాళ్లే మన దేశంలో అధికంగా ఉంటారు. ఆ లోటుని తీర్చడానికి ఇలా వివిధ రకాల పండ్లు, గింజల రుచులతో చేసిన 'ఆర్టిషనల్ యోగర్ట్' లేదా 'ప్రత్యేక రుచుల పెరుగులు' మార్కెట్‌లో బాగా సందడి చేస్తున్నాయి. వేరుసెనగతో చేసిన పీనట్ యోగర్ట్, సోయా, జీడిపప్పు పాలతో చేసిన కాజూ యోగర్ట్, పండ్లతో చేసిన బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ వంటివి కొబ్బరి, చాకొలెట్‌తో చేసిన రుచులని పిల్లలూ, పెద్దలు కూడా ఇష్టపడి తింటున్నారు.

Eenadu epaper

ఎస్సీ వర్గీకరణను తొక్కిపెట్టలేరు

- ప్రక్రియ తుది దశకు వచ్చింది
- మోదీ, షా ప్రాథమికంగా అంగీకరించారు
- ఎమ్మార్పీఎస్‌కు పాతికేళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ఈనాడు-ఈటీవీ'తో మంద కృష్ణమాదిగ

ఈనాడు డిజిటల్ - అమరావతి

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చివరి దశకు వచ్చిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ వెల్లడించారు. జాతీయ స్థాయిలో బీసీ కులాల వర్గీకరణ దిశగా ముందుకెళ్తున్న భాజపా ప్రభుత్వం, ఎస్సీ వర్గీకరణను ఇంకెంతో కాలం తొక్కిపెట్టలేదని అభిప్రాయపడ్డారు. తమ పోరాటానికి విస్తృత మద్దతు లభిస్తున్నందున బీసీలతో పాటు, ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలని ప్రధాని మోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసిందన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి పాతికేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో మంద కృష్ణ 'ఈనాడు-ఈటీవీ'తో శనివారం మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో "మాదిగల ఆత్మగౌరవ జాతర" పేరుతో ఆదివారం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పోరాటానికి మద్దతుగా అన్ని శక్తుల్ని కూడగట్టడం, రాజకీయ పార్టీల వైఖరి తెలుసుకోవడానికే సభ నిర్వహిస్తున్నామని.. అనంతరం కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ముఖాముఖి ముఖ్యాంశాలివీ..

పాతికేళ్లుగా సహనం కోల్పోలేదు

ఎస్సీల వర్గీకరణ ఉద్యమం 1994లో ప్రారంభమైంది. 1999లో చంద్రబాబు హయాంలో వర్గీకరణ పూర్తయి 2004 వరకూ దాని ఫలాలు అనుభవించాం. ఫలితంగా మాదిగ ఉపకులాలకు చెందిన 22 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు, వేలమందికి ఉన్నత విద్య అవకాశాలొచ్చాయి. వర్గీకరణను అడ్డుకోవాలన్న కుట్రతో కొందరు స్వార్థపరులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. వర్గీకరణ పార్లమెంటు తీసుకోవాల్సిన నిర్ణయమని సుప్రీం తీర్పు నిచ్చింది. నిర్ణయం కేంద్ర పరిధిలో ఉన్నా పాతికేళ్లుగా సహనం కోల్పోకుండా పోరాడాం. ఇప్పుడు పరిస్థితులు మారి అనుకూలంగా అడుగులు పడుతున్నాయి. యూపీలో ఎస్సీ వర్గీకరణ చేయనున్నట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

అనుకూలంగా నాడు జగన్ లేఖ

వర్గీకరణ ప్రత్యేకహోదా లాంటి అంశమే. కేంద్ర పరిధిలోని అంశాలపై వైకాపా ఏ తరహాలో పోరాడుతుందో వర్గీకరణపైనా అదే విధానాన్ని అనుసరించాలి. ఏపీ సీఎం జగన్ గతంలో ఎంపీగా ఉన్నప్పుడు వర్గీకరణ చేయమని నాటి ప్రధానికి లేఖ రాశారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు వర్తింపజేయాలని రాజ్యసభలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రైవేటు బిల్లు పెట్టారు. అదే తరహాలో వర్గీకరణ కోసం ఒత్తిడి పెంచాలి. సంక్షేమంలోనూ మా వాటా మాకు దక్కాలి. వైకాపా వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఇలా చేయడం ఎస్సీలను వర్గీకరించినట్లే కదా?

వెంకయ్యనాయుడే మా పెద్ద దిక్కు

ఎన్ని రాజకీయ విభేదాలున్నా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాకెప్పుడూ పెద్దదిక్కుగానే ఉన్నారు. కేంద్ర మంత్రిగా ఎస్సీ వర్గీకరణ కోసం మోదీని ఒప్పించేందుకు ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారు. ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఇటీవల ఆయన్ను కలిసినప్పుడు రాజ్యసభలో వర్గీకరణ అంశాన్ని లేవనెత్తడం, పార్టీల మద్దతు కూడగట్టడంపై ఓ నిర్ణయానికి వద్దామని చెప్పారు. ప్రధాని, మంత్రుల్ని ఒప్పించే బాధ్యత కిషన్‌రెడ్డి తీసుకోవాలనే ప్రాథమిక నిర్ణయమూ జరిగింది.

కులం పేరుతో సంఘమే వద్దన్నారు

25 ఏళ్ల ప్రస్థానంలో మా ఆత్మగౌరవాన్ని నూటికి నూరుపాళ్లు సాధించాం. మాదిగ అనే పేరుతో సమితి ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు చాలా మంది వద్దన్నారు. కులం పేరు ఇతరులకు తెలిస్తే చిన్నచూపు చూస్తారనే ఆత్మన్యూనతతో వద్దన్నారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఉద్యమ రూపంలో తెలుగు రాష్ట్రాలను ప్రభావితం చేస్తూ బలమైన ముద్ర వేస్తున్నాం. వర్గీకరణ ఇప్పుడో జాతీయాంశంగా మారింది.

ఒక్క కరపత్రం వేయలేదు

ఏపీలో మాదిగలు తక్కువగా ఉన్నారనే దుష్ప్రచారంతో పాలక, ప్రతిపక్షాలు వర్గీకరణ అంశాన్ని పక్కనపెట్టాయి. ఆదివారం సభతో ఆంధ్రప్రదేశ్‌లో మా ఉనికిని బలంగా చాటుతాం. ఈ సభ ప్రచారం కోసం ఒక్క కరపత్రం, గోడపత్రిక కూడా ముద్రించలేదు. ఆత్మగౌరవం కోసం అందరూ స్వచ్ఛందంగా రావాలన్నదే మా అభిమతం.

బుచ్చిలింగం కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

బుచ్చిలింగం కుటుంబ సభ్యులకు చంద్రబాబు పరామర్శ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్ కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బుచ్చిలింగం కుటుంబ సభ్యులను శనివారం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు పరామర్శించారు. హైదరాబాద్ కేపీహెచ్‌బీకాలనీ 9వ ఫేజ్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన చంద్రబాబు ముందుగా బుచ్చిలింగం చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బుచ్చిలింగం భార్య, కుమారులు, ఇతర కుటుంబసభ్యులతో మాట్లాడారు. బుచ్చిలింగం ఎంతో మంచి వ్యక్తి అని ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రబాబు రాక సమాచారం తెలుసుకున్న తెదేపా నేతలు, కార్యకర్తలు అక్కడికి భారీగా తరలివచ్చారు. చంద్రబాబు వెంట తెదేపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, నందమూరి సుహాసిని తదితరులు ఉన్నారు.

తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ముందు జాగ్రత్తలకు ప్రభుత్వ ఆదేశాలు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుతం వర్షాలు ఆశించినంత మేర లేనందున, అవసరమైన ప్రాంతాల్లో తాగునీటికి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖ ప్రభుత్వ కార్యదర్శి స్మితా సబర్వాల్ ఆదేశించారు. భగీరథ ప్రాజెక్టు ద్వారా నీళ్లు సరఫరా కాని చోట్ల మాత్రమే ఇటువంటి చర్యలు అవసరమవుతాయన్నారు. ఇంజినీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్ సహా పలువురు ఉన్నతాధికారులతో శనివారం ఆమె సమీక్ష నిర్వహించారు. మంచినీళ్లు సరఫరా అవుతున్న కొన్ని గ్రామాల్లో ఉపరితల నిర్మాణ పనులన్నీ ఈ నెలాఖరుకు పూర్తికావాలని స్పష్టంచేశారు.

రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ ఉండాల్సిందే

రైల్వేమంత్రికి మాజీ ఎంపీ వినోద్ లేఖ

ఈనాడు, హైదరాబాద్: వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రైల్వేశాఖకు ప్రత్యేక బడ్జెట్ ఉండాలని కేంద్ర రైల్వేమంత్రి పీయూష్ గోయల్‌ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. సాధారణ బడ్జెట్‌తో కలిపి ఉండటం వల్ల రైల్వేలకు సంబంధించిన కేటాయింపులు, ఇతర సమాచారం ప్రజలకు తెలియడం లేదని, విడిగా బడ్జెట్ ఉంటేనే దేశానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు మంత్రికి శనివారం ఆయన లేఖ రాశారు. 'మూడేళ్ల క్రితం ప్రభుత్వం రైల్వేబడ్జెట్‌ను కేంద్ర బడ్జెట్‌లో విలీనం చేసినప్పుడు ఆ శాఖకు న్యాయం జరుగుతుందని భావించాం. అంతా భిన్నంగా జరిగింది. తాజాగా బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రైల్వే గురించి ప్రస్తావించనే లేదు. బడ్జెట్ సమర్పించిన 24 గంటల తర్వాత కూడా ఆయా జోన్లు, డివిజన్లలో కేటాయింపుల గురించి వివరాలేవీ తెలియని స్థితి దురదృష్టకరం. అందుకే విడిగా రైల్వేబడ్జెట్ ప్రతిపాదనను ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి ఆమె తీసుకెళ్లాలి' అని కోరారు.

డిస్కంలకు రూ.400 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల్లో అదనపు పెట్టుబడుల కింద రూ.400 కోట్లను విడుదల చేస్తూ ఇంధన శాఖ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. రాయితీ కోటా కింద ప్రతి నెల ఇచ్చే రూ.415 కోట్లకు అదనంగా వీటిని విడుదల చేసింది.

బోధన ఫీజులు, ఉపకారవేతనాలకు 10 నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో 2019-20 విద్యాసంవత్సరానికి బోధన ఫీజులు, ఉపకారవేతనాలకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థుల నుంచి ఎస్సీ సంక్షేమశాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈనెల 10 నుంచి సెప్టెంబరు 30 వరకు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. ఈ విద్యాసంవత్సరానికి కొత్తగా కోర్సుల్లో చేరిన, ఇప్పటికే కోర్సులు చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

ఎంపీఎస్‌వో, ఏఎస్‌వో పోస్టుల సవరణ జాబితా

ఈనాడు, హైదరాబాద్: హైకోర్టు ఉత్తర్వులకు లోబడి మండల ప్రణాళిక గణాంక అధికారి(ఎంపీఎస్‌వో), సహాయ గణాంక అధికారి (ఏఎస్‌వో) పోస్టులకు సవరణ జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ జాబితాను వెబ్‌సైట్లో పొందుపరిచినట్లు పేర్కొంది. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు స్వచ్ఛందంగా వదులుకోదలిస్తే ఈనెల 11 లోగా వెబ్‌సైట్ ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరింది.

60 శాతం సబ్సిడీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీ, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు నిర్మించుకోవడానికి 60 శాతం సబ్సిడీని మంజూరు చేయనున్నట్లు గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి బెనహర్ మహేష్ దత్ ఎక్కా తెలిపారు. శనివారమిక్కడ సచివాలయంలో జరిగిన సమావేశంలో దాదాపు 15 ప్రతిపాదనల్ని ఆమోదించారు. ఒక్కో యూనిట్ కింద 60 శాతం సబ్సిడీ, 30శాతం బ్యాంకు రుణం అందుతుందని, మిగతా పదిశాతం రైతు సంఘం భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల అంతర్రాష్ట్ర బదిలీ

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లను అంతర్రాష్ట్ర బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. నల్గొండ జిల్లా రామన్నపేట సబ్‌రిజిస్ట్రార్ రాఘవేంద్ర ప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్‌కు, కృష్ణా జిల్లా విస్సన్నపేట సబ్‌రిజిస్ట్రార్ కలువ మహేందర్‌ను తెలంగాణకు పరస్పర కారణాల దృష్ట్యా బదిలీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు.

బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష: షబ్బీర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తగినన్ని నిధులు కేటాయించలేదని మాజీ మంత్రి షబ్బీర్‌అలీ పేర్కొన్నారు. భాజపా ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిర్లక్ష్యం, వివక్ష చూపిందని విమర్శించారు. కేంద్రం నుండి తగిన సహాయం లేనప్పుడు రాష్ట్ర ఆర్థిక అవసరాలు ఎలా తీరుస్తారో ముఖ్యమంత్రి కేసీఆర్ వివరించాలన్నారు. 2014 నుంచి తెలంగాణకు కేంద్రం నిధులపై, రాష్ట్ర వాస్తవ ఆర్థిక స్థితిగతులపై సీఎం శ్వేతపత్రం విడుదల చేయాలని షబ్బీర్‌అలీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఏపీలో ఉద్యోగులకు 27 శాతం మధ్యంతర భృతి

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఈ ఏడాది జులై ఒకటి నుంచి 27శాతం మధ్యంతర భృతి ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థల ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి గ్రాంట్‌ఇన్ ఎయిడ్ పొందే సంస్థల ఉద్యోగులు, వర్క్‌ఛార్జుడు ఉద్యోగులు, 2015 వేతన సవరణ ప్రకారం జీతాలు పొందుతున్న కంటింజెన్సీ ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఆయా ఉద్యోగుల మూలవేతనంపై 27శాతం మధ్యంతర భృతిగా లభిస్తుంది. ఈ ఏడాది జులై ఒకటినుంచి వేతనంతో కలిపి ఈ ప్రయోజనం చెల్లిస్తారు.

వేగంతోపాటు నాణ్యతా ముఖ్యమే

- నూతన సాంకేతికతతో అద్భుతాలు
- జాతీయ సదస్సులో వక్తలు

సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి. పక్కన మోహన్ కందా, ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: ప్రజా రవాణా కోసం నిర్మిస్తున్న కొత్త వంతెనలు, రోడ్ల నిర్మాణాలలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటే అద్భుతాలు ఆవిష్కరించ వచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు. వేగంతోపాటు నాణ్యతా ముఖ్యమన్నారు. శనివారమిక్కడ ఐఏసీ (ఇండియన్ కాంక్రీట్ ఇన్‌స్టిట్యూట్) హైదరాబాద్ కేంద్రం, అల్ట్రాటెక్ సిమెంట్ ఆధ్వర్యంలో 'కాంక్రీటు నిర్మాణాల్లో నూతన సాంకేతికత' అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి మోహన్ కందా, హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఐసీఐ సభ్యులు మన్మోహన్ కల్గాల్, ఐఐటీ మద్రాసు విశ్రాంత ఆచార్యులు కె. గణేష్‌బాబు, ఐసీఐ కార్యదర్శి ఎన్.మావూల్‌రావు హాజరయ్యారు. నూతన కట్టడాల్లో వినియోగించాల్సిన సాంకేతికత, నిర్మాణాల్లో ఆర్.ఎం.సి వినియోగం, మన్నికకు ఇంజినీర్లు అవలంబించాల్సిన విధానాలను వివరించారు.

కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టండి: కిషన్‌రెడ్డి

నిర్మాణరంగంలో ప్రతి ఇంజినీరు కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని కేంద్ర సహాయ మంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మూస పద్ధతిలో సాగే నిర్మాణ ప్రణాళికలకు చరమగీతం పాడాలన్నారు. అందుకు కేంద్రం తరపున సహకరిస్తామన్నారు.

సాధించలేమన్నారు: ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణానికి ప్రణాళికలు చేసినప్పుడు చాలా మంది ఇంజినీర్లు, అధికారులు విమర్శించారని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ భారీ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్మించడం అసాధ్యమన్నారని గుర్తుచేశారు. ఆధునిక సాంకేతికతతో అత్యద్భుతంగా మెట్రోను నిర్మించి వారి వాదనలను తప్పని నిరూపించామన్నారు. ప్రజారవాణా నిర్మాణాల్లో ఇప్పుడు రూపుదిద్దుకుంటున్న రోడ్లు, వంతెనలు తక్కువ కాలంలోనే పాడవుతున్నాయని ఐఐటీ మద్రాస్ విశ్రాంత ఆచార్యులు గణేష్‌బాబు, ఐసీఐ ఛైర్మన్ పి.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం..

నిర్మాణ రంగంలో వినూత్న ఆవిష్కరణలు చేసిన ఇంజినీర్లకు ఏటా అందించే 'కాంక్రీట్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2019' నామినేషన్లకు సంబంధించిన గోడపత్రికను కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా విడుదల చేశారు. ఆసక్తి ఉన్న ఇంజినీర్లు ఐసీఐ వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

మలేరియాకు మన మందు!

- కొత్త ఔషధాన్ని ఆవిష్కరించిన హెచ్‌సీయూ బయోకెమిస్ట్రీ విభాగం

పరిశోధనలో పాల్గొన్న హెచ్‌సీయూ బృందం

ఈనాడు, హైదరాబాద్: మలేరియాపై జరుగుతున్న యుద్ధంలో మన దగ్గరి నుంచే ఓ ప్రత్యామ్నాయ ఔషధం ఆవిష్కృతమవుతోంది. వ్యాధి కారక 'ప్లాస్మోడియం ఫాల్సిపారమ్' అనే పరాన్నజీవి ఇప్పటికే ఉన్న ఔషధాలను తట్టుకొని.. మొండిగా తయారైంది. ఈ నేపథ్యంలో ఆ పరాన్నజీవిని పూర్తిగా చంపేందుకు 'బీఓ2' అనే మందును హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) బయోకెమిస్ట్రీ విభాగం కనుగొంది. వర్సిటీ బయోకెమిస్ట్రీ విభాగాధిపతి మ్రిణాల్‌కాంతి భట్టాచార్య పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థులు ప్రతాప్ వైద్యం, డిబుయేందు దత్తా, నిరంజన్ సూత్రంతోపాటు బయోటెక్నాలజీ విభాగం ఫ్యాకల్టీ సునందా భట్టాచార్య పరిశోధనలో పాలుపంచుకున్నారు. ఈ ఆవిష్కరణ వివరాలు అమెరికాకు చెందిన ప్రతిష్ఠాత్మక జర్నల్ ఆఫ్ బయోలాజికల్ కెమిస్ట్రీలో ప్రచురితమయ్యాయి.

మలేరియా ఎలా వస్తుంది ?

ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ అనే ప్రోటోజోవా పరాన్నజీవితో మలేరియా వస్తుంది. ఆడ ఎనాఫిలస్ దోమ కుడితే ఇది మనషుల రక్తంలోకి ప్రవేశిస్తుంది. తొలుత కాలేయం, ఆ తర్వాత ఎర్ర రక్తకణాల్లోకి చేరుతుంది. దీని కారణంగా ఎర్ర రక్తకణాలు నిర్వీర్యమై వ్యాధి తీవ్ర పెరుగుతుంది. చికిత్స ఆలస్యమైతే పి.ఫాల్సిపారమ్ మెదడుకు చేరి ప్రాణాపాయం ఏర్పడుతుంది.

ప్రస్తుతం ఉన్న ఔషధాలు..

ప్రస్తుతం మలేరియాను తగ్గించడానికి క్లోరోక్విన్, ఆర్టిమిసినిన్ అనే రెండు రకాల ఔషధాలు అందుబాటులో ఉన్నాయి. వ్యాధిగ్రస్థులు ఈ మందులు వేసుకుంటే పి.ఫాల్సిపారమ్ డీఎన్‌ఏను విచ్ఛిన్నం చేస్తాయి. అలా వ్యాధి కారకం చనిపోతుంది. కానీ, ఇటీవలికాలంలో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మందులు అంతగా పని చేయడం లేదు. వ్యాధికారక జీవి ఆ ఔషధాలను తట్టుకొని.. విచ్ఛిన్నమైన తన డీఎన్‌ఏను తిరిగి బాగుచేసుకుని బతుకుతోంది. దీన్నే వైద్య పరిభాషలో 'హోమోలొగస్ రీ కాంబినేషన్'గా వ్యవహరిస్తారు. దీంతో వ్యాధి ముదురుతోంది. ఫాల్సిపారమ్‌లో ఉండే 'ఆర్ఏడీ51' అనే ఎంజైమ్ కారణంగా డీఎన్‌ఏ తిరిగి బాగవుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. విచ్ఛిమైన డీఎన్‌ఏ రిపేర్ కాకుండా చేయగలిగితే వ్యాధి తగ్గుతుందని భావించిన హెచ్‌సీయూ పరిశోధక బృందం నాలుగేళ్లపాటు శ్రమించి ఈ ఔషధాన్ని కనిపెట్టింది.

బీఓ2 పనితీరు ఇలా..

పరాన్నజీవి నమూనాను సేకరించి దానిపై ప్రస్తుతం ఉన్న ఔషధాలు ప్రయోగించారు. వ్యాధికారకం డీఎన్‌ఏ విచ్ఛిన్నమై.. తిరిగి రిపేర్ చేసుకునే క్రమంలో బీఓ2 మందును ప్రయోగించారు. దీంతో విచ్ఛిన్నమైన డీఎన్‌ఏను బాగు చేసుకునే శక్తిని అది కోల్పోయింది. క్రమంగా వ్యాధి తగ్గింది. బీఓ2 వల్ల ఇతర అవయవాలపై ఎలాంటి దుష్ప్రభావం ఉండదని తేలినట్లు పరిశోధకులు తెలిపారు.

భగ్గుమన్న ఇంధన ధరలు

దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో పెట్రోల్, డీజిల్‌పై సుంకాలను పెంచుతున్నట్లు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇంధన చార్జీలపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్, రహదారుల పన్నులను లీటర్‌కు రూ.2 చొప్పున పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు దిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.2.45 పెరిగి రూ.72.96కి, డీజిల్ ధర లీటరుపై రూ.2.36 పెరిగి రూ.66.69కి చేరింది. ముంబయిలో రూ.2.42 పెరిగి లీటరు ధర రూ.78.57 కి పెరిగింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర లీటరుకు రూ.2.40 పెంచి రూ.75.15కి విక్రయిస్తుండగా, చెన్నైలో రూ.2.57 పెంచి రూ.75.76 కి అమ్ముతున్నారు. స్థానిక పన్నులు, రవాణా ఛార్జీల కారణంగా ధరల్లో స్వల్ప వ్యత్యాసం ఉంటుంది. 2014 నుంచి ఇప్పటి వరకూ ఇంధనంపై ఎక్సైజ్ సుంకాన్ని రెండు సార్లు తగ్గించి పదిసార్లు పెంచారు. తాజాగా విధించిన పన్ను కారణంగా కేంద్రానికి ఏటా రూ.28వేల కోట్ల వరకూ ఆదాయం సమకూరే అవకాశం ఉంది. కేంద్రం విధించే పన్నులతోపాటు రాష్ట్రాలు అదనంగా వ్యాట్ పేరుతో కూడా పన్నులు వసూలు చేస్తున్న విషయం తెలిసిందే.

దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర	రూ.72.96,
ముంబయిలో	రూ.78.57
చెన్నైలో	రూ.75.76
హైదరాబాద్‌లో (రూ.లలో)	
పెట్రోలు ప్రస్తుతం	77.48
పాత ధర	74.88
డీజిల్ ప్రస్తుతం	72.62
పాత ధర	70.06

మతోన్మాదమే భాజపా ఎజెండా

- అదే సూత్రంతో బలపడింది
- సీపీఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో సీతారాం ఏచూరి

సమావేశంలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి. పక్కన తమ్మినేని వీరభద్రం, ప్రకాశ్ కారాట్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా మతోన్మాదమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లి బలపడిందని సీపీఎం జాతీయ నాయకులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ సహా పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళ రాష్ట్రాల్లోనూ మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే ఆ పార్టీ లబ్ధిపొందిందనే నిర్ణయానికి వచ్చారు. హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో శనివారం నిర్వహించిన సీపీఎం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో సీసీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారాట్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల కేంద్ర కమిటీలో సమీక్షించిన అంశాలను జాతీయ నేతలు వివరించారు. గతంలో పార్టీ బలంగా ఉన్న రాష్ట్రాల్లోనూ దెబ్బతినడానికి గల కారణాలను విశ్లేషించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ముస్లిం ఓట్లను ఆకట్టుకోవడంతో సఫలం కాగా, హిందూ ఓట్లను తనవైపు తిప్పుకొని భాజపా లబ్ధిపొందిందని, ఆ రాష్ట్రంలో రెండు పార్టీలు మతపరమైన అంశాల ప్రాతిపదికనే ప్రచారం నిర్వహించాయని అభిప్రాయపడ్డారు. కేరళలో శబరిమలై ఉదంతం మతపరమైన ఓట్ల చీలికకు దారి తీసిందని, అందుకే అక్కడ భాజపా ఓట్ల శాతాన్ని మెరుగు పరచుకోగలిగిందని పేర్కొన్నారు. త్రిపురలో సీపీఎం కార్యాలయాలపై దాడులు చేయడం, కార్యకర్తలను భయాందోళనలకు గురి చేయడం ద్వారా నిర్బంధ వైఖరి ఏర్పడిందని, ఇక్కడ కూడా భాజపా మతపరమైన విభజనకే ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. త్రిపురలో కాంగ్రెస్ గిరిజన ఓట్లను ఆకట్టుకోడంలో భాగంగా తమ అభ్యర్థిగా ఆ తెగను చెందిన రాజును నిలబెట్టారని, ఫలితంగా కాంగ్రెస్ కూడా సీపీఎం కంటే మెరుగైన ఓట్లను సాధించిందని చెప్పారు. తమిళనాడులో డీఎంకే ప్రాబల్యం కారణంగా సీపీఎం రెండు సీట్లను దక్కించుకోగలిగిందన్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో తెరాస, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ ఏర్పడినా.. తెరాస తన సీట్ల సంఖ్యను కోల్పోయిందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సీపీఎం సంప్రదాయ ఓట్లకు గండి పడిన నేపథ్యంలో పార్టీ పునర్మిర్మాణంపై తక్షణమే దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్ణయించారు.

రాంమాధవ్‌తో పవన్ భేటీ

రాజకీయ పరిస్థితులపై అమెరికాలో చర్చ

ఈనాడు, అమరావతి: భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌లు శనివారం వాషింగ్టన్ డీసీలో భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీరి భేటీపై ఆసక్తి ఏర్పడింది. జాతీయ, తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి తదితర అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. తెలుగుదేశంలోని తాజా పరిణామాలపై కూడా వీరు మాట్లాడుకున్నట్లు సమాచారం. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు, వైకాపా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వీరు చర్చించారని తెలిసింది. రాష్ట్ర విభజన తర్వాత పర

ఈనాడు బిజినెస్ వారాంతం

రూ.50,000 పైబడిన లావాదేవీలపై

పాన్ బదులు ఆధార్ ఉపయోగించుకోవచ్చు

దిల్లీ: ఇకపై రూ.50,000 పైబడిన లావాదేవీలపై పాన్‌కు బదులుగా ఆధార్‌ను ఉపయోగించుకోవచ్చని రెవెన్యూ కార్యదర్శి అజయ్ భూషణ్ పాండే పేర్కొన్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలు ఆ ప్రకారం.. పాన్ తప్పనిసరి ఉన్న లావాదేవీలకు ఆధార్‌ను అనుమతించడానికి తగిన ఏర్పాటు చేసుకుంటాయని శనివారమిక్కడ పేర్కొన్నారు. పాన్ బదులుగా ఆధార్‌ను ఉపయోగించుకోవచ్చని బడ్జెట్‌లో ప్రతిపాదించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. 'ప్రస్తుతం ఆధార్‌కు 22 కోట్ల పాన్ కార్డులు అనుసంధానమయ్యాయి. అయితే 120 కోట్ల మందికి ఆధార్ ఉంది. పాన్ కావాల్సినవారు ఆధార్‌ను ఉపయోగించుకుని పాన్‌ను తెప్పించుకుంటున్నారు. కానీ ఇపుడు ఆ అవసరం లేద'న్నారు. రూ.50,000కు మించి బ్యాంకులో జమ లేదా ఉపసంహరణ చేసిన పక్షంలో ఆధార్‌ను ఉపయోగించుకోవచ్చా అన్న ప్రశ్నకు సమాధానంగా 'అవును.. అటువంటి సమయాల్లోనూ ఆధార్‌ను ఉపయోగించుకోవచ్చ'ని అన్నారు. అయితే కొంత మంది పాన్‌ను ఉపయోగించుకోవడాన్ని సౌకర్యవంతంగా భావిస్తారు కాబట్టి ఆధార్, పాన్ రెండూ ఉంటాయి. కొంత మంది ఆధార్‌ను, కొంత మంది పాన్‌ను ఇష్టపడవచ్చు. అయితే ప్రతీ పాన్‌కు ఆధార్ ఉంటుంద'ని అన్నారు.

ఎన్‌బీఎఫ్‌సీ సంక్షోభం కొలిక్కి వస్తున్నట్లే!

- ఇంతకంటే అధ్వాన స్థితి రాకపోవచ్చు
- ప్రభుత్వం, ఆర్‌బీఐలు సమీక్షిస్తున్నాయ్
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

దిల్లీ: బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ) సంక్షోభం చివరి దశకు చేరినట్లేనని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆర్‌బీఐతో కలిసి ప్రభుత్వం పరిస్థితిని సమీక్షిస్తోందని.. ఈ రంగాన్ని సమస్యల నుంచి బయటకు తీసుకువస్తామని ఆమె పేర్కొన్నారు. 'ఎన్‌బీఎఫ్‌సీలకు ఎదురవుతున్న సవాళ్ల విషయంలో గరిష్ఠ స్థాయిని చేరింది. ఇక ఇంతకంటే అధ్వాన స్థితికి చేరే అవకాశం లేదు. ఆర్‌బీఐతో కలిసి మేం దాన్ని పరిశీలిస్తున్నాం. సరిగ్గా చెప్పాలంటే.. ఇక ఆ సమస్యకు పరిష్కారం లభించినట్లే'నని చెప్పారు. ఈ రంగ సమస్యలను తీర్చడం కోసం బడ్జెట్‌లో సీతారామన్ పలు చర్యలు ప్రకటించిన సంగతి తెలిసిందే. గృహ రుణ సంస్థలను నేషనల్‌హౌసింగ్ బ్యాంక్ పరిధి నుంచి ఆర్‌బీఐకి తీసుకురావాలని సైతం ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం విదితమే. అయితే కొంత సమయం గడిస్తే పరిస్థితి మారుతుందని.. అంత మాత్రాన సమస్య ముగిసినట్లు మేం చెప్పమని ఆమె అన్నారు.

ద్రవ్యోల్బణం అదుపులోనే..: ద్రవ్యోల్బణాన్ని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుందని ఆమె అన్నారు. పెట్రోలు, డీజిల్‌పై సుంకాలను పెంచడం వల్ల ధరల పరిస్థితి అదుపు తప్పుతుందన్న భావనలను ఆమె కొట్టిపారేశారు. పెట్రోలు, డీజిల్‌లపై సుంకాన్ని ప్రకటించిన నేపథ్యంలో మెట్రో నగరాల్లో కనీసం అవి వరుసగా రూ.2.4; రూ.2.36 చొప్పున పెరిగాయి. కాగా, 2014లో ప్రభుత్వం పగ్గాలు చేపట్టినపుడు ద్రవ్యోల్బణం రెండంకెలుగా ఉండగా.. దానిని 4 శాతం లోపునకు తీసుకువచ్చినట్లు ఆమె వివరించారు.

కోడిగుడ్లు

6న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)			
హైదరాబాద్	429	వరంగల్	432
చిల్లరగా (ఒక గుడ్డు)	4.90	విశాఖపట్నం	444
బెంగళూరు	455	చెన్నై	475
7వ తేదీకి		చిత్తూరు	468
విజయవాడ/గోదావరి	424	నమక్కల్	465

"స్టాక్ మార్కెట్లో నమోదైన కంపెనీల్లో సాధారణ మదుపరుల వాటా పెంచే విషయాన్ని పరిశీలించటానికి ఇది సరైన సమయం. ప్రస్తుతం ఉన్న 25 శాతం పరిమితిని 35 శాతానికి పెంచే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవలసిందిగా నేను సెబీని అడిగాను."

- బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.

ప్రమోటర్లు వాటా తగ్గించుకుంటే

- స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి?
- అప్రమత్తంగా అమలు ప్రక్రియ
- పారదర్శకత పెరుగుతుంది...
- సెబీ నిర్ణయం కీలకం

ప్రస్తుతం మనదేశంలో స్టాక్ మార్కెట్లో నమోదైన (లిస్టెడ్) కంపెనీల్లో కనీసం 25 శాతం వాటా సాధారణ మదుపరులకు ఉండాలి. ప్రమోటర్లకు 75 శాతం వరకూ వాటా ఉండవచ్చు. ఈ నిబంధన త్వరలో మారుతుందని, ప్రమోటర్ల వాటా 65 శాతానికి పరిమితమై, సాధారణ మదుపరుల చేతుల్లో 35 శాతం షేర్లు ఉండే విధంగా నిబంధనల్లో మార్పు రాబోతోందని కేంద్ర ఆర్థిక మంత్రి ఇచ్చిన సంకేతాలను బట్టి స్పష్టమవుతోంది. ఈ మార్పు అమల్లోకి వస్తే లిస్టెడ్ కంపెనీలకు సంబంధించిన అత్యంత కీలకమైన పరిణామం అవుతుంది. అంతేగాక దీని ప్రభావం కూడా స్టాక్ మార్కెట్‌పైన, ఆయా కంపెనీల షేర్ల ధరలపైన ఉంటుందని సంబంధిత వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు కాకపోయినా నెమ్మదిగా కొన్ని కంపెనీల షేర్ల ధరలు పెరిగేందుకు, మరికొన్ని కంపెనీల షేర్ల ధరలు తగ్గేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నాయి.

దాదాపు అయిదో వంతు

దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైన కంపెనీల సంఖ్య దాదాపు అయిదు వేల వరకూ ఉంటుంది. వీటిలో 65 శాతానికి మించి ప్రమోటర్ల వాటా ఉన్న కంపెనీలు అయిదో వంతు వరకూ ఉంటాయని అంచనా. 'సెంట్రమ్ వెల్త్ రీసెర్చ్' లెక్కల ప్రకారం ఇటువంటి కంపెనీలు 1,174 ఉన్నాయి. ప్రమోటర్ల వాటా తగ్గింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయాన్ని ప్రకటిస్తే ఈ కంపెనీల ప్రమోటర్లు అందరూ కొంతమేరకు తమ షేర్లను మార్కెట్లో విక్రయించాల్సి వస్తుంది. వాటా తగ్గించుకునే నిమిత్తం ప్రమోటర్లు విక్రయించాల్సిన షేర్ల విలువ రూ.4 లక్షల కోట్ల మేరకు ఉంటుందని అంచనా. ఇందులో దేశీయ కంపెనీలతో పాటు బహుళజాతి సంస్థల భారతీయ అనుబంధ కంపెనీలు కూడా ఉన్నాయి. బడ్జెట్ రోజున స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి ఎదురవడానికి ప్రమోటర్ల వాటా తగ్గింపు వ్యవహారం కూడా ఒక కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

నిఫ్టీలో 5 కంపెనీలు

- నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ అయిన నిఫ్టీలో ఉన్న 50 కంపెనీల్లో అయిదింటిలో ప్రమోటర్లకు 65 శాతం కంటే ఎక్కువ వాటా ఉంది. ఈ కంపెనీలు: విప్రో, టీసీఎస్, కోల్ ఇండియా, హిందూస్థాన్ యునిలీవర్, భారతీ ఎయిర్‌టెల్.
- టీసీఎస్‌లో ప్రమోటర్లకు ప్రస్తుతం 72.05 శాతం వాటా ఉంది. దీన్ని 65 శాతానికి తగ్గించుకోవాలంటే దాదాపు రూ.60,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించాల్సి ఉంటుంది.
- 'బీఎస్ఈ 500' కంపెనీల్లోని దాదాపు 100 కంపెనీల్లో ప్రమోటర్లకు 65 శాతం కంటే ఎక్కువ వాటా ఉంది. ఈ కంపెనీల ప్రమోటర్లు తమ తమ వాటా తగ్గించుకునేందుకు షేర్లు విక్రయించాల్సి వస్తుంది. లేదా తమ వాటా తగ్గే విధంగా అదనంగా ఈక్విటీ షేర్లు జారీ చేసి మూలధనాన్ని సమీకరించవచ్చు.
- 'లిస్టెడ్ కంపెనీల్లో ప్రమోటర్లు తగ్గి, సాధారణ మదుపరుల వాటా పెరిగే పక్షంలో ఎంఎస్‌సీఐ, ఎఫ్‌టీఎస్‌ఈ వంటి ప్రపంచ సూచీల్లో మనదేశానికి ప్రాధాన్యం (వెయిటేజీ) పెరుగుతుందని కొందరు నిపుణులు పేర్కొంటున్నారు. దీనివల్ల అధికంగా విదేశీ సంస్థాగత మదుపరుల సొమ్ము దేశీయ స్టాక్ మార్కెట్లోకి వస్తుంది.
- ప్రమోటర్ల వాటా తగ్గి, సాధారణ మదుపరుల వాటా పెరిగిన పక్షంలో కంపెనీల పాలనా వ్యవహారాల్లో ప్రమోటర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించటం వీలుకాదు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుందని, ప్రమోటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి వస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

గడువు ఉంటుంది?

ప్రమోటర్ల వాటా తగ్గింపు వ్యవహారం ఇప్పటికిప్పుడు అమల్లోకి వచ్చే అవకాశం మాత్రం కనిపించటం లేదు. ఒకవేళ సెబీ, ఆపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకున్నప్పటికీ దాన్ని అమలు చేయటానికి తగినంత గడువు ఇచ్చే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో ఒకేసారి అమ్మకాల ఒత్తిడి ఎదురై మార్కెట్లు కుప్పకూలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. అసలు ఇంత పెద్ద మొత్తంలో అమ్మకానికి వచ్చే ఈక్విటీ షేర్లను కొనుగోలు చేయటానికి అవసరమైన నిధులు మదుపరుల వద్ద ఎక్కడ ఉంటాయనే సందేహాన్ని కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన కంపెనీలకు చెందిన ప్రమోటర్ల షేర్లను కొనుగోలు చేసేందుకు మదుపరులు ఆసక్తి చూపుతారు కానీ అంతగా లాభదాయకం కాని కంపెనీల ప్రమోటర్ల షేర్లను విక్రయించటం సులువైన పనికాదని పేర్కొంటున్నారు. అందువల్ల అటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఈ వ్యవహారాన్ని సామరస్యంగానే ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని ఇక్కడి స్టాక్ మార్కెట్ వ్యవహారాల నిపుణుడు ఒకరు వివరించారు.

- ఈనాడు, హైదరాబాద్

ప్రస్తుతం ప్రమోటర్ల వాటా 65 శాతానికి పైగా ఉన్న కొన్ని ముఖ్యమైన కంపెనీలు...

కంపెనీ	ఈక్విటీ షేర్ మార్కెట్ విలువ (రూ.కోట్లలో)	ప్రమోటర్ల వాటా (%)	తగ్గించుకోవలసిన షేర్ల శాతం
టీసీఎస్	8,40,450	72.1	7.1
విప్రో	1,70,099	73.9	8.9
అవెన్యూ సూపర్‌మార్ట్స్	88,491	81.2	16.2
బంధన్ బ్యాంక్	66,312	82.3	17.3
హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌ఇన్సూరెన్స్	98,166	76.1	11.1
ఐడీబీఐ బ్యాంకు	28,779	97.5	32.5
కోల్ ఇండియా	1,52,928	71.0	6.0
జనరల్ ఇన్సూరెన్స్	41,658	85.8	20.8
హిందుస్థాన్ యునిలీవర్	3,91,694	67.2	2.2
హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్	42,903	82.7	17.7
ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్	63,033	74.9	9.9
హిందుస్థాన్ ఏరోనాటిక్స్	24,178	90.0	25.0
ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్	57,654	75.0	10.0
బ్యాంక్ ఆఫ్ ఇండియా	26,013	87.1	22.1
న్యూ ఇండియా అష్యూరెన్స్	25,907	85.4	20.4

కొన్ని ప్రధాన షేర్లు - ప్రభావం

కంపెనీల్లో ప్రమోటర్ల వాటా తగ్గించాలన్న ప్రతిపాదన బడ్జెట్ రోజున మార్కెట్‌ను నష్టాలపాలు చేసింది. అయితే కొన్ని రంగాలకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు కావచ్చు.. ఇతరత్రా ప్రతిపాదనలు కావచ్చు ఆయా షేర్లపై ప్రభావం చూపించొచ్చని అంటున్నారు. ముఖ్యంగా వినియోగ ఆధారిత, నిర్మాణ రంగ కంపెనీల షేర్లు రాణించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయాలు పెరిగే అవకాశం ఉండటం, మౌలిక వ్యయాల కేటాయింపులను పెంచడం లాంటివి ఈ రంగ షేర్లకు సానుకూలతను తెచ్చిపెట్టవచ్చని అంటున్నారు. ఈ నేపథ్యంలో బడ్జెట్ నిర్ణయాలు సెన్సెక్స్, నిఫ్టీ సూచీల్లోని కొన్ని ప్రధాన కంపెనీల షేర్లపై ఎటువంటి ప్రభావం చూపనున్నాయో.. విశ్లేషకుల అంచనాలు ఏమిటో ఓసారి చూద్దాం.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, కోటక్ బ్యాంక్

విద్యుత్ వాహనాల కొనుగోలు నిమిత్తం తీసుకునే రుణాలపై చెల్లించే వడ్డీకి ఆదాయపు పన్ను మినహాయింపులు, జీఎస్‌టీ తగ్గింపు లాంటివి వాహన రంగానికి రుణాలిచ్చే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లకు సానుకూలాంశంగా చెబుతున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు ప్రభుత్వ బాండ్ల ప్రతిఫలాలు తగ్గడం వల్ల కూడా ప్రయోజనం కలుగుతుందని అంటున్నారు. అందుబాటు గృహాల రుణాలపై వడ్డీ మినహాయింపు పరిమితి పెంపు ప్రతిపాదన కూడా ఇండస్‌ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు రాణించేందుకు కొంత వరకు తోడ్పడొచ్చని అంటున్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ, బజాజ్ ఫైనాన్స్

గృహరుణ వడ్డీపై పన్ను మినహాయింపును అదనంగా రూ.1.5 లక్షలు పెంచడం స్థిరాస్తి రంగానికి మేలు చేకూర్చే పరిణామం. అదే సమయంలో గృహ రుణాల సంస్థలకు కూడా. ఈ ప్రతిపాదన వల్ల ఎక్కువగా లబ్ధి పొందే సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ ముందు వరుసలో ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పరిణామం షేరు రాణించేందుకూ దోహదం చేయొచ్చని అంటున్నారు. బజాజ్ ఫైనాన్స్ షేరు పైనా ఈ ప్రతిపాదన సానుకూల పరిణామం చూపించే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

హెచ్‌యూఎల్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్

గ్రామీణ ఆదాయాలు పెంచడంపై ప్రభుత్వం ప్రాధాన్యాన్ని ఇవ్వడం దీర్ఘకాలానికి హిందుస్థాన్ యునిలీవర్ లాంటి ఎఫ్‌ఎమ్‌సీజీ షేర్లకు సానుకూల అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు. సిగరెట్లపై ఎక్సైజ్ సుంకం పెంపు ఐటీసీ షేరుకు ప్రతికూల అంశమైనప్పటికీ.. ప్రభావం పరిమితంగానే ఉండొచ్చని అంటున్నారు. ఏషియన్ పెయింట్స్ షేరుపై బడ్జెట్లో తీసుకున్న నిర్ణయాలు ప్రత్యక్షంగా ప్రభావం చూపకపోవచ్చు. అయినప్పటికీ 2021-22 కల్లా 1.9 కోట్ల గృహ నిర్మాణం నిమిత్తం చేసిన ప్రతిపాదన కొంత మేర పెయింట్ల కంపెనీలకు సానుకూలతను తెచ్చిపెట్టవచ్చు.

ఇన్ఫీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్

డిజిటల్ వ్యయాల కేటాయింపులు మినహా ఐటీ రంగ షేర్లపై ప్రభావం పడేంతలా బడ్జెట్లో పెద్దగా నిర్ణయాలేవీ లేవు. అందువల్ల అంతర్జాతీయ పరిణామాలు, రూపాయి కదలికలు, కాంట్రాక్టులు లాంటి అంశాలే ముమ్ముందు ఈ రంగ షేర్లకు దిశానిర్దేశం చేస్తాయి. ఏప్రిల్- మార్చిలో ఈ రంగ కంపెనీల్లో ఆదాయాల్లో మెరుగైన వృద్ధిని నమోదుచేయొచ్చని అంచనా. అదే సమయంలో ఉద్యోగుల జీతభత్యాలు, డిజిటల్‌కు ప్రాధాన్యం పెంచే ఉద్దేశంతో వెచ్చిస్తున్న వ్యయాలు, ఇతరత్రా మూలధన ఖర్చుల కారణంగా నిర్వహణ మార్జిన్లు ఒత్తిడికి లోనుకావొచ్చని విశ్లేషిస్తున్నారు.

ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్

అందుబాటు గృహాల రుణాలపై వడ్డీ మినహాయింపు పరిమితిని పెంచడం ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లపై సానుకూల ప్రభావం చూపించొచ్చు. వీటి రిటైల్ రుణాల వృద్ధి పుంజుకునేందుకు ఈ పరిణామం దోహదం చేయొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఎంఅండ్ఎం, మారుతీ

దేశంలో విద్యుత్ వాహనాల తయారీ విషయంలో ఎంఅండ్ఎం మిగతా కంపెనీల కంటే ఒక అడుగు ముందే ఉందని చెప్పొచ్చు. అందువల్ల ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలతో ఈ కంపెనీ లబ్ధి పొందే అవకాశం ఎక్కువగా ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఈ పరిణామం ఆ కంపెనీ షేరుకూ సానుకూలతను తెచ్చిపెట్టవచ్చు. మరోవైపు ఇంకా సంప్రదాయ వాహనాల తయారీకే పరిమితమవడంతో ఈ పరిణామం మారుతీ, బజాజ్ ఆటో షేర్లపై ప్రతికూల ప్రభావం చూపించొచ్చని అంటున్నారు.

భారతీ ఎయిర్‌టెల్

టెలికాం రంగానికి సంబంధించి బడ్జెట్లో ఎలాంటి కీలక ప్రతిపాదనలేవీ లేవు. ప్రజల ఆదాయాలు, వినియోగం పెరిగే దిశగా ప్రభుత్వం చేపట్టనున్న చర్యలు మాత్రమే కొంతలో కొంత ఈ రంగ షేర్లపై సానుకూల ప్రభావం చూపించే అవకాశం ఉంది.

ఎల్‌అండ్‌టీ

వచ్చే ఐదేళ్లలో ఏడాదికి రూ.20 లక్షల కోట్లు చొప్పున మొత్తంగా రూ.100 లక్షల కోట్లను మౌలిక రంగ వ్యయాల కోసం కేటాయిస్తున్నట్లు చేసిన ప్రతిపాదన ఎల్‌అండ్‌టీ లాంటి మౌలిక రంగ కంపెనీల షేర్లు రాణించేందుకు తోడ్పడుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

హీరో మోటోకార్ప్

గ్రామీణ ఆదాయాలు పెంచేందుకు బడ్జెట్లో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం హీరో మోటోకార్ప్ షేరుకు కలిసొచ్చే అంశంగా చెప్పొచ్చు. ఇప్పటికే ఎలక్ట్రిక్ స్కూటర్ల దిశగా అడుగులు వేయడంతో విద్యుత్ వాహనాలకు ప్రోత్సాహకాలు ప్రకటించడం షేరు రాణించేందుకు తోడ్పడుతుందని భావించవచ్చు.

రిలయన్స్ ఇండస్ట్రీస్

భారత్‌ను 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించుకోవడం వల్ల దేశీయంగా పెట్రోలియం, పెట్రో రసాయనాల వినియోగం పెరిగేందుకు తోడ్పడొచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఈ పరిణామం ఆర్‌ఐల్ ఆదాయ వృద్ధికి దోహదం చేయొచ్చు. అదే సమయంలో కంపెనీ షేరుకూ సానుకూలతను తెచ్చిపెట్టవచ్చు.

ఎస్‌బీఐ

గృహరుణ వడ్డీపై పన్ను మినహాయింపును అదనంగా రూ.1.5 లక్షలు పెంచడం, ప్రభుత్వ సెక్యూరిటీల ప్రతిఫలాలు తగ్గడం లాంటివి ఎస్‌బీఐ షేరుకు సానుకూల పరిణామంగా చెబుతున్నారు.

పరీక్షకు ఒక నిమిషం ఆలస్యంగా వెళ్లినందుకు చాలామంది ఒక ఏడాది కోల్పోయి ఉండొచ్చు.
1000 మీటర్ల రేసులో ఒక నిమిషం వెనకబడినందుకు బంగారు పతకానికి దూరం అయిఉండొచ్చు.
ఒకే ఒక్క నిమిషం రైల్వే స్టేషనుకు ఆలస్యంగా వెళ్లినందుకు రైలును అందుకోలేకపోయి ఉండొచ్చు.

అయితే.. ఒక నిమిషం బ్యాంకుకు ఆలస్యంగా వెళ్లిన ఒక అతను ఒక గొప్ప ఆవిష్కరణకు పునాది వేశాడంటే నమ్మగలరా.. ఆలస్యమైనందువల్ల వచ్చిన ఆలోచనతో మనం ఇపుడు ఉపయోగిస్తున్న ఏటీఎమ్‌ను రూపొందించాడు అతడు.

అలా ఏర్పాటైన తొలి ఏటీఎమ్ ఈమధ్యే ఇటీవలే 52 వసంతాలను పూర్తి చేసుకుంది. ఏటీఎం పుట్టుక భలే ఆసక్తికరం. అదేంటో మీరే చదవండి..

ఆ ఒక్క నిమిషం.. రాత మార్చేసింది

ఉత్తర లండన్‌లోని ఎన్‌ఫీల్డ్ వద్ద నెలకొల్పిన తొలి ఏటీఎం. దీన్ని ఇటీవలే ఆధునికీకరించారు

అనగనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక వ్యక్తి. అతని పేరు జాన్ షెఫర్డ్ బ్యారన్. అది 1965వ సంవత్సరం. సాధారణంగా తను ప్రతి శనివారం బ్యాంకుకు వెళ్లి డబ్బు తెచ్చుకుంటుంటాడు. అయితే ఆ వారాంతంలో ఒక నిమిషం ఆలస్యంగా వెళ్లాడు. అప్పటికే బ్యాంకు తలుపులు మూసుకుపోయాయి. దీంతో ఇష్టమైన వారాంతం చప్పగా గడిచిపోయింది. దిగాలుగా బాత్‌టబ్‌లో పడుకుని అన్యమనస్కంగా స్నానం చేస్తున్నాడు. అతని ఆలోచనలన్నీ బ్యాంకు చుట్టూనే ఉన్నాయి. అసలు డబ్బుల కోసం బ్యాంకు లోపలికి ఎందుకెళ్లాలి. అదికూడా పరిమిత వేళల్లోనే అంటే ఎలా..?. అత్యవసరమైనపుడు ఇబ్బంది కదా..? 24 గంటల్లో ఎప్పుడైనా డబ్బులను విత్‌డ్రా చేసుకునే అవకాశమే లేదా? అనుకుంటూ ఆలోచిస్తున్నాడు.

సరిగా అపుడే ఒక ఆలోచన పుట్టుకొచ్చింది.

అనుకున్నదే తడువుగా ఆ బ్యాంకుకెళ్లాడు. ఆ బ్యాంకు పేరు బార్‌క్లేస్ బ్యాంక్. చీఫ్ జనరల్ మేనేజర్‌ను కలిశాడు. అపుడు అతను భోజనం చేస్తున్నాడు. 90 సెకన్ల సమయం ఇస్తే ఒక క్యాష్ మెషీన్ గురించి తనకొచ్చిన ఆలోచన చెబుతాను అన్నాడు. మేనేజర్ దగ్గరకు పిలిచాడు. చెప్పమన్నాడు. బ్యాంకు వెలుపల ఒక మెషీన్ పెట్టి ఒక స్లాటులో కార్డు పెడితే నిర్దిష్ట మొత్తం వచ్చేలా చేస్తే.. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని చెప్పాడు. మేనేజర్‌కు ఆ ఆలోచన నచ్చింది. ఒక ఆరు నగదు యంత్రాలను తయారుచేయమని చెప్పాడు. అలా తయారు చేసిన వాటిలో తొలి ఏటీఎమ్‌ను ఉత్తర లండన్‌లోని ఎన్‌ఫీల్డ్ వద్ద ఉన్న బ్యాంకు శాఖ బయట జూన్ 27, 1967న ఏర్పాటు చేశారు. అలా పుట్టిందన్న మాట ఏటీఎమ్.

భారత్‌తో సంబంధం: ఏటీఎమ్ పుట్టుకకు కారణమైన షెఫర్డ్ బారన్ భారత్‌లోని షిల్లాంగ్‌లో 1925లో పుట్టారు. భారత ఆర్మీలో సేవలందించారు కూడా. భారత ఆర్మీలో పనిచేసినపుడు తనకున్న బ్యాడ్జ్ నంబరును దృష్టిలో పెట్టుకుని ఏటీఎమ్ పిన్‌ను కనిపెట్టారాయన. అయితే ముందుగా ఆరు అంకెలతో పిన్ నంబరును రూపొందించాలని భావించారు. అయితే ఆయన భార్య అందుకు ఒప్పుకోలేదు. ఆరు అంకెలయితే గుర్తుపెట్టుకోవడానికి కష్టమవుతుంది. నాలుగు అయితే మంచిదని సూచించింది. అలా ఇప్పటికీ నాలుగు అంకెలే పిన్ నంబరుగా ఉంది. ఆయన భార్య అప్పుడు వ్యతిరేకించి ఉండకపోతే ఇపుడు మనకు ఆరు అంకెల పిన్ ఉండేదేమో.

శ్రీనివాస రామానుజన్ వల్లే

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గురించి అందరికీ తెలిసిందే. అయితే ఆయన రూపొందించిన విభజన సిద్ధాంతమే ఈ ఏటీఎమ్ మెషీన్ రూపకల్పనకు సహాయపడింది. మనం డెబిట్ కార్డును మెషీన్‌లో ఉంచినపుడు అది మనకు డబ్బులు ఇచ్చేందుకు రూపొందించిన సాఫ్ట్‌వేర్ ఈ విభజన సిద్ధాంతం ద్వారానే తయారు చేశారు. ఆ సిద్ధాంతం వల్లే మనకు సరైన నగదును ఏటీఎమ్ మెషీన్లు అందజేయగలుగుతున్నాయి.

2,25,000 భారత్‌లో ఉన్న ఏటీఎమ్‌ల సంఖ్య.

30 లక్షలకు పైగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఏటీఎమ్‌ల సంఖ్య

90 కోట్లు మన దేశంలోని ఏటీఎమ్‌లలో గతేడాది జరిగిన లావాదేవీల సంఖ్య. 2013లో ఇది 50 కోట్లుగా మాత్రమే ఉంది.

22 భారత్‌లో ప్రతీ లక్ష మందికి ఉన్న ఏటీఎమ్‌ల సంఖ్య. ఈ సంఖ్య రష్యా(164), బ్రెజిల్(107), చైనా(81), దక్షిణాఫ్రికా(68)లలో ఈ సంఖ్య ఎక్కువగా ఉంది.

నెట్టింట మునగొద్దు!

తాళాలు పగలగొట్టి.. ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు.. ఒకప్పుడు బాగా వినిపించే మాట ఇది. ఆధునిక కాలంలో ఇది తగ్గిపోయింది.. దొంగలు మోసగాళ్ల అవతారం ఎత్తారు. ఆధునిక సాంకేతికత.. మన బలహీనతలే వారికి ఆయుధాలుగా మారాయి. ఇటీవల కాలంలో డబ్బు నష్టపోయిన ఎంతో మంది ఇలాంటి మోసగాళ్ల బారినపడ్డవారే.. ఆధునిక మోసాలు ఎలా జరుగుతున్నాయి.. వాటి నుంచి మనం నేర్చుకోవాల్సిన పాఠాలేమిటి? మన డబ్బును ఎలా కాపాడుకోవాలి? తెలుసుకుందాం...

గ్రాఫిక్: సుధాకర్

మోసపోతున్న వారున్నంత వరకూ మోసం చేసేవారు ఉంటూనే ఉంటారు. రోజుకో కొత్త తరహా మోసం గురించి వింటూనే ఉన్నా.. ఏమో.. అది నిజమేమో అనుకుంటూ.. చాలామంది మోసగాళ్ల వలలకు చిక్కుతున్నారు. మనం చేసే చిన్న పొరపాట్లే.. పెద్ద కష్టాలకు కారణమవుతుంటాయి.

ఫ్యాన్సీ నెంబర్ల మోజులో..

❑ **మోసం తీరు..:** సైబర్ నేరగాళ్లు గతంలో బ్యాంకు అధికారుల పేరుతో ఖాతాదారులకు ఫోన్లు చేసి డెబిట్‌కార్డు, పిన్, సీవీవీ సంఖ్యలను తెలుసుకునేవారు. అనంతరం ఖాళీ డెబిట్ కార్డులను కార్డు రీడర్‌లో రీడ్ చేసి అసలైన ఖాతాదారుల వివరాలతో నకిలీ డెబిట్‌కార్డు సృష్టించేవారు. ఈ క్లోనింగ్ ప్రక్రియను నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. తొలుత కొన్ని ఈ-కామర్స్, టికెట్ బుకింగ్‌లాంటి సైట్లు, యాప్‌లలోకి వెళ్లి బ్యాంకు ఖాతాదారుల నెంబర్లను నాటకీయంగా కనిపెడుతున్నారు. సాధారణంగా కొన్ని బ్యాంకుల డెబిట్‌కార్డులకు గల 16 అంకెల్లోని తొలి 6 అంకెలు(బ్యాంకు ఐడెంటిఫికేషన్ నంబరు) ఏకరీతిలో ఉండటంతో మిగిలిన పది అంకెలను అంచనా కొద్దీ నమోదు చేస్తున్నారు. ఒకవేళ 16 అంకెలు సరిగ్గా నమోదు చేస్తే సదరు యాప్‌లో చెల్లింపుల ప్రక్రియకు దారితీస్తుంది. అలా జరిగితే ఆ సంఖ్య ఓ డెబిట్‌కార్డు ఖాతాదారుడిగా గుర్తిస్తారు. తర్వాత ఏకంగా బ్యాంకుల కాల్‌సెంటర్లకు ఫోను చేస్తున్నారు. ఆ సమయంలో డెబిట్‌కార్డు నంబరుతోపాటు పిన్ నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది. అప్పటికే డెబిట్‌కార్డు నంబరు తెలిసి ఉండటంతో నేరగాళ్లు నాలుగు అంకెలను అలా ర్యాండమ్‌గా నమోదు చేస్తున్నారు. ఉదాహరణకు 1234, 0000, 1122, 9999.. తరహా ఫ్యాన్సీ నంబర్లనే ఎక్కువ మంది ఖాతాదారులు తమ పిన్‌గా నమోదు చేసుకొని ఉంటుండటంతో అలాంటి సంఖ్యలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. పలు విడతల ప్రయత్నాల అనంతరం ఆ అంకెలు కలిసిపోతే చాలు కాల్ సెంటర్‌కు కనెక్ట్ అవుతుంది. అలా బాధితుడి ఖాతాలో ఉన్న నగదు నిల్వను తెలుసుకుంటున్నారు. అనంతరం క్లోనింగ్ ప్రక్రియ ద్వారా బాధితుడి డెబిట్ కార్డు నంబరు, పిన్ వివరాలతో నకిలీ కార్డుల్ని సృష్టిస్తున్నారు. అనంతరం ఏటీఎంల్లో డెబిట్ కార్డుల ద్వారా నగదును ఉపసంహరిస్తున్నారు. తాజాగా జార్ఖండ్ రాష్ట్రం జాంతారా జిల్లాకు చెందిన సైబర్ నేరగాళ్ల ముఠా రూ.3కోట్లను ఓ ప్రముఖ ప్రైవేటు బ్యాంకు ఖాతాల నుంచి కొట్టేసింది. కేవలం 3 వేల కార్డుల వివరాలు తెలుసుకునేందుకు 3లక్షల సార్లు ప్రయత్నించిందా ముఠా.

➤ **జాగ్రత్త ఇలా..:** డెబిట్ కార్డులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్యాన్సీ సంఖ్యలను పిన్‌గా పెట్టుకోవద్దు. వాహనం నంబర్లను, పుట్టిన తేదీలనూ వాడకూడదు. అలాగే పిన్‌నూ తరచూ మార్చుకోవాలి. అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే బ్యాంకుకు ఫిర్యాదు చేయండి.

యాప్‌లతో జాగ్రత్త...

❑ **మోసం తీరు ఇది..:** ప్రస్తుత ఆన్‌లైన్ శకంలో ఎక్కువ శాతం బ్యాంకు లావాదేవీలు మొబైల్ యాప్‌ల ద్వారానే జరిగిపోతున్నాయి. బ్యాంకులకు వెళ్లి గంటల తరబడి క్యూ కట్టే అవస్థలను ఈ సదుపాయం తప్పించింది. కానీ సైబర్ నేరగాళ్లు మాత్రం ఈ సదుపాయాన్ని తమ మోసాలకు అనువుగా మలుచుకుంటున్నారు. ఆయా బ్యాంకు లావాదేవీల్ని అత్యంత సులభంగా పూర్తి చేసేందుకు ఒకే యాప్ ఉపకరిస్తుందని, దాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలని బ్యాంకు అధికారుల పేరుతో ఖాతాదారులకు ఫోన్లు చేస్తున్నారు. లేదంటే సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నారు. దాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలని మోసగాళ్లు సూచిస్తుండటంతో బాధితులు నమ్మేస్తున్నారు. ఒకసారి గనక ఆ యాప్‌ను చరవాణిలో నిక్షిప్తం చేసుకునేందుకు ఖాతాదారు ఒప్పుకుంటే నిండా మునిగినట్లే. అలా యాప్‌ను నిక్షిప్తం చేసుకునే సమయంలో నేరగాళ్లు తొమ్మిది అంకెల సంఖ్యను ఖాతాదారుడికి సంక్షిప్త సందేశం(ఎస్ఎంఎస్) రూపంలో పంపిస్తున్నారు. నేరగాళ్లు సూచించిన విధంగా ఆ నంబరును చరవాణిలో నమోదు చేసిన వెంటనే చరవాణి వశం తప్పిపోతుంది. రిమోట్ కంట్రోల్ అంతా నేరగాళ్ల చేతిలోకి వెళ్లిపోతోంది. ఒకరకంగా బ్యాంకు లావాదేవీల వ్యవహారాన్ని సదరు నేరస్థుడికి అప్పగించేందుకు చేజేతులా అంగీకరించినట్లే. అనంతరం చరవాణి ద్వారా ఆన్‌లైన్‌లో బ్యాంకు లావాదేవీలు నేరస్థులకు ఎప్పటికప్పుడు తెలిసిపోతాయి. అలా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్, ఓటీపీ అన్నీ నేరగాళ్లకు ఇట్టే తెలిసిపోతాయి కాబట్టి ఖాతాలో ఉన్న డబ్బులను సొంతం కొట్టేస్తారు.

➤ **జాగ్రత్త ఇలా..:** బ్యాంకు అధికారుల మాదిరిగా ఫోన్ చేసి ఖాతా వివరాల్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పొద్దు. అసలు బ్యాంకు అధికారులెవరూ ఇలా ఫోన్లు చేసి వివరాలు అడగరు అని గుర్తుంచుకోవాలి. అలాగే 'ఎనీ డెస్క్' యాప్ అత్యంత ప్రమాదకారి అని మరిచిపోవద్దు.

నైజీరియన్ల మ్యాట్రి'మనీ' మోసాలు

❑ **మోసం తీరు ఇది..:** అసలు సైబర్ నేరాలు అంటే మొదలుపెట్టిందే నైజీరియన్లు. తొలినాళ్లలో వీరి మోసాలను '411 ఫ్రాడ్స్'గా వ్యవహరించేవారు. ప్రస్తుతం ఉత్తరాది ముఠాల నుంచి సైబర్ మోసాల్లో వీరికి గట్టి పోటీ ఎదురవుతోంది. ఈనేపథ్యంలో నైజీరియన్ నేరగాళ్లు పంథా మార్చారు. ఎక్కువగా మ్యాట్రిమోనీ మోసాలకు ఎంచుకుంటున్నారు. ప్రముఖ మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో పేర్లు నమోదు చేసుకొన్న వధువులకు వలేస్తున్నారు. వెబ్‌సైట్‌లలో తమ పేర్లు నమోదు చేసుకుంటూ వధువుల వివరాల్ని తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా అప్పటికే విడాకులు పొంది రెండో పెళ్లి కోసం ఎదురు చూస్తున్న మహిళల్ని లక్ష్యంగా చేసుకొంటున్నారు. తమను తాము విదేశాల్లో ప్రముఖ వైద్యులుగా లేదంటే పారిశ్రామికవేత్తలుగా పరిచయం పెంచుకుంటున్నారు. మాయమాటలతో నమ్మకం కలిగించిన తర్వాత తన ప్రతినిధిని హైదరాబాద్ పంపుతున్నామని చెబుతున్నారు. ఎలాగూ కొద్ది రోజుల్లో పెళ్లి చేసుకోబోతున్నాం కాబట్టి విలువైన ఆభరణాల్ని, వజ్రాల్ని, బహుమతులతో కూడిన గిఫ్ట్‌ప్యాక్‌ను ఫలానా రోజు పంపిస్తున్నానని ఎర వేస్తున్నారు. సరిగ్గా ఆ ఫలానా రోజే దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం కస్టమ్స్ అధికారి పేరుతో బాధితురాలికి ఫోన్ వస్తోంది. ఖరీదైన గిఫ్ట్‌ప్యాక్ తీసుకొచ్చిన విదేశీయుడు కస్టమ్స్ తనిఖీల్లో పట్టుకున్నామని చెబుతున్నారు. విదేశీ మారక పన్ను కడితే అతడితోపాటు గిఫ్ట్‌ప్యాక్‌ను పంపిస్తామనేది ఫోన్ కాల్ సారాంశం. మరికొద్ది సేపట్లో లక్షల డాలర్ల విలువైన గిఫ్ట్‌ప్యాక్ తమ సొంతం అవుతుందనే భ్రమలో ఉన్న బాధితురాలు.. నేరగాళ్లు అడిగిన మొత్తాన్ని వారు సూచించిన ఖాతకు బదిలీ చేసేస్తోంది. అలా మొదలయ్యే బురిడీ పర్వం యాంటీ టెర్రరిస్ట్ ఫండ్, ఆర్‌బీఐ సుంకం, జీఎస్టీ.. ఇలా వీలైన రకాల పన్నుల పేరుతో బాధితురాలిని పీల్చి పిప్పి చేసే వరకు కొనసాగుతోంది. తర్వాత షరామామూలుగానే మురాసభ్యుల సెల్ ఫోన్లు స్విచ్‌ఆఫ్ అయిపోతున్నాయి.

➤ **జాగ్రత్తలు ఇలా..:** పెళ్లి సంబంధాల విషయంలో ప్రత్యక్షంగా చూసిన తర్వాతే సంప్రదింపులు జరపడం ఉత్తమం. ఒకవేళ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నా.. సుంకాల పేరుతో బ్యాంకులో డబ్బు జమ చేయాలని ఏ కోశానా డిమాండ్ చేయరు. అలా చేశారంటే వంద శాతం సైబర్ నేరస్థుల పనే అని గ్రహించాలి.

'ఈ-కామర్స్' బురిడీ

❑ **మోసం తీరు ఇది:** ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న సైబర్ మోసాలివి. సాధారణంగా పాత వస్తువులను అమ్మేందుకు, కొనేందుకు ఇప్పుడు చాలా వేదికలు అందుబాటులోకి వచ్చాయి. వీటిని వినియోగించుకునే వారి సంఖ్యా బాగా పెరిగింది. సరిగ్గా ఈ అవసరాన్నే సైబర్ నేరగాళ్లు తమకు అనువుగా మలుచుకుంటున్నారు. ఖరీదైన కార్లను తక్కువ ధరకే విక్రయిస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో కీలక స్థానాల్లో ఉన్న తమకు అత్యవసరంగా వేరే ప్రాంతానికి బదిలీ కావడం వల్లే తక్కువకు అమ్మేస్తున్నామంటూ పేర్కొంటూ అందినకాడికి దోచుకుంటున్నారు. చాలా రోజుల నుంచి ఈ తరహా మోసాలపై ప్రచారం జరగడంతో నేరగాళ్లు నయా ఎత్తుగడల్ని అనుసరిస్తున్నారు. బాధితుల్ని సులభంగా నమ్మించేందుకు బీఎండబ్ల్యూ లాంటి ఖరీదైన కార్ల ఫొటోలే కాకుండా సంబంధిత పత్రాల్ని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అధికారిగా తెలిపే గుర్తింపుకార్డుల ఫొటోల్ని ఆయా ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నారు. అయితే ఇవన్నీ నకిలీవని తెలియని బాధితులు నేరగాళ్ల బుట్టలో సులభంగా పడిపోతున్నారు. ఒకవేళ బాధితులు తమ గాలానికి చిక్కితే నేరగాళ్లు చకచకా వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కొంత ధరావత్తు చెల్లిస్తే కారును నేరుగా ఇంటికే పంపిస్తామని నమ్మబలుకుతున్నారు. అలా వీలైనంత మేరకు దండుకొని ఫోన్‌నంబరు స్విచ్‌ఆఫ్ చేస్తున్నారు. దాదాపు 5వేలకు మందికి పైగా ఈ తరహా మెసాలకు బాధితులు అయ్యారు.

➤ **జాగ్రత్త ఇలా:** మోసగాళ్లయితే సాధారణంగానే ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో ఊరించే స్థాయిలో ప్రకటనలను ఉంచుతుంటారు. వాటిని చూసి వస్తువు అందకముందే డబ్బు చెల్లించడం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. పేరు మోసిన ఈ-కామర్స్ వెబ్‌సైట్ నిర్వాహకులైతే వస్తువు వినియోగదారుడికి చేరిన తర్వాతే డబ్బు చెల్లించే వెసులుబాటు కల్పిస్తారని గుర్తుంచుకోవాలి.

- ఎం.సత్యం, ఈనాడు, హైదరాబాద్

చదువుల ఖర్చులను తట్టుకోవాలంటే..

మా పాప ప్రస్తుతం ఎల్‌కేజీ చదువుతోంది. తన స్కూలు ఫీజుకు రూ.లక్ష వరకూ ఖర్చవుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే.. తను ఇంటర్, ఇంజినీరింగ్‌కు వచ్చేసరికి ఖర్చులు ఎలా ఉంటాయో అని భయం వేస్తోంది. నేను నెలకు రూ.5,000 వరకూ పెట్టుబడి పెట్టగలను. ఇది సరిపోతుందా? 15 ఏళ్ల పాటు మదుపు చేస్తే ఎంత రావచ్చు? - భారతి

ప్రస్తుతం దేశంలో విద్యా ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతోంది. ఇది దాదాపు 10శాతం వరకూ ఉంది. ఒకప్పుడు ఎల్‌కేజీ నుంచి పీజీకి అయ్యే ఖర్చు.. ఇప్పుడు ఎల్‌కేజీకే అవుతోంది. మధ్యతరగతి వారు సంపాదించే మొత్తంలో దాదాపు 25 శాతం వరకూ పిల్లల చదువులకే వెళ్లిపోతోంది. ఇప్పటినుంచే సరైన ప్రణాళిక లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. మీరు నెలకు రూ.5వేలను.. 11శాతం రాబడి అంచనాతో మదుపు చేస్తే.. 15 ఏళ్ల తర్వాత రూ.20,64,321 అయ్యే వీలుంది. ఇది మీ పాప ఉన్నత చదువులకు సరిపోకపోవచ్చు. మీ పాప చదువుల ఖర్చుకు ఇప్పుడు మీరు పెడుతున్న ఖర్చును లెక్కలోకి తీసుకుంటే.. దాదాపు నెలకు రూ.20వేల వరకూ మదుపు చేయాల్సి ఉంటుంది.

తుమ్మ బాల్‌రాజ్, సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి, స్కీమ్‌కి సంబంధించిన డాక్యుమెంట్లు జాగ్రత్తగా చదవండి.

వడ్డీ వస్తే.. పన్ను పడుతుంది!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ రూ.40వేలు దాటితే పన్ను వర్తిస్తుంది. అంటే ఈలోపు వచ్చినప్పుడు మూలం వద్ద ఎలాంటి పన్ను కోత (టీడీఎస్) విధించరన్నమాట. ప్రస్తుతం బ్యాంకులో 7శాతం వరకూ వడ్డీ వస్తోంది. ఈ లెక్కన రూ.5,50,000 వరకూ ప్రత్యేక టర్మ్ డిపాజిట్ చేస్తే మొదటి ఏడాది రూ.39,522 వడ్డీ వస్తుంది. కాబట్టి, ఈ ఏడాది టీడీఎస్ ఉండదు. రెండో ఏడాది చక్రవడ్డీ కారణంగా రూ.42,362 వడ్డీ వస్తుంది. కాబట్టి, రెండో ఏడాది టీడీఎస్ ఉంటుంది. ఓ కుటుంబంలో భార్య, భర్త, మేజర్లు అయిన ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు మొత్తం ఆరుగురు ఉంటే, వారి పేర్లతో విడివిడిగా రూ.5,00,000 వరకూ డిపాజిట్ చేసుకుంటే టీడీఎస్ ఉండదు. వారి ఆదాయాలను బట్టి పన్ను చెల్లించాల్సి ఉంటే ఆదాయపు పన్ను రిటర్నులలో వడ్డీని కూడా కలిపి చూపించాల్సి ఉంటుంది.

బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినప్పుడు వచ్చిన వడ్డీ పరిమితి దాటినప్పుడు ఆదాయపు పన్ను వర్తిస్తుంది. మరి దీనిని ఎలా లెక్కిస్తారు? పన్ను భారం లేకుండా డిపాజిట్ చేయాలంటే.. ఏం చేయాలి?

✤ సీనియర్ సిటిజన్‌ల డిపాజిట్‌పై వడ్డీ ఏడాదికి రూ.50,000 దాటితే టీడీఎస్ వర్తిస్తుంది.

✤ టీడీఎస్‌కు ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకూ ఉండే ఆర్థిక సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు. ఉదాహరణకు 2019 అక్టోబర్ ఒకటిన డిపాజిట్ చేసిన మొత్తానికి ఏడాదికి రూ.50,000 వచ్చినా 2019-20 ఆర్థిక సంవత్సరంలో జమయ్యే వడ్డీ రూ.40,000 లోపు ఉంటుంది కాబట్టి, ఈ ఏడాదికి డిపాజిట్‌పై వడ్డీకి టీడీఎస్ ఉండదు.

✤ బ్యాంకు డిపాజిట్ వడ్డీ ఏడాదికి రూ.40,000 దాటినా.. ఓ వ్యక్తి ఇతర ఆదాయం, బ్యాంకు డిపాజిట్‌పై వచ్చే ఆదాయం మొత్తం ఏడాదికి రూ.5లక్షల లోపు ఉంటే కూడా టీడీఎస్ లేకుండా వడ్డీ తీసుకోవచ్చు. ఇందుకోసం బ్యాంకులో డిపాజిట్ చేసినప్పుడు ఫారం- 15జి లేదా ఫారం-15హెచ్ బ్యాంకులో సమర్పించాలి. డిపాజిట్‌ను పునరుద్ధరించుకునేప్పుడు ప్రతి సంవత్సరం ఏప్రిల్‌లో ఈ ఫారాలు సమర్పించాలి. పాన్ నెంబరు ఉంటేనే ఈ ఫారాలను బ్యాంకులు స్వీకరిస్తాయి.

✤ 60 ఏళ్లలోపు వయసున్న వారు ఫారం-15జి సమర్పించాలి. 60 ఏళ్లు పై వయసున్న వారు 15హెచ్‌లను ఇవ్వాలి.

✤ మీకు పన్ను కట్టేంత ఆదాయం లేదు. అయినా మీ డిపాజిట్‌పై వడ్డీ నుంచి బ్యాంకు పన్ను మినహాయిస్తే, ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించి ఆదాయపు పన్ను నిబంధనల మేరకు టీడీఎస్ అయిన మొత్తాన్ని తిరిగి పొందవచ్చు.

✤ డిపాజిట్‌లపై వడ్డీని బ్యాంకులు మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తాయి. మీరు డిపాజిట్ చేసినప్పుడు ఫారం15జి లేదా హెచ్‌లను సమర్పించడం మర్చిపోయినా, తర్వాతైనా ఈ ఫారాలను సమర్పించవచ్చు. అయితే, అప్పటికే టీడీఎస్ అయిన పన్నును బ్యాంకు ప్రభుత్వానికి చెల్లించి వేసి ఉంటుంది. కాబట్టి, ఆ పన్నును బ్యాంకులు తిరిగి ఇవ్వలేవు. ఈ ఫారాలు సమర్పించాక చెల్లించే వడ్డీలకు టీడీఎస్ లేకుండా వడ్డీ ఇస్తారు.

✤ పన్ను కట్టేంత ఆదాయం లేనివారు మాత్రమే ఫారం -15జి లేదా హెచ్‌లను సమర్పించాలి. పన్ను కట్టేంత ఆదాయం ఉన్నవారు బ్యాంకు డిపాజిట్‌లకు తమ పాన్‌ను జోడిస్తే 10శాతం పన్నును బ్యాంకులు మినహాయించి ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లిస్తాయి. పాన్ ఇవ్వకుంటే 20శాతం పన్నును బ్యాంకులు మినహాయిస్తాయి.

✤ మైనర్ పిల్లల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తంపై వడ్డీ నెలకు ఒకసారిగానీ, 3 నెలలకు ఒకసారిగానీ మీ ఖాతాలో జమ అవుతుంది. మొదటి ఆరు నెలల్లో మీకు చెల్లించిన వడ్డీ రూ.40,000లోపే ఉందనుకున్నాం. ఆరు నెలల తర్వాత చెల్లించే వడ్డీ కలిపితే ఏడాదికి చెల్లించే వడ్డీ రూ.40,000 దాటితే.. మొదటి ఆరు నెలల్లో చెల్లించిన వడ్డీకి కూడా పన్ను మినహాయిస్తారు. అప్పటికే.. మీరు వడ్డీ వాడేసుకున్నారు. కాబట్టి, పన్ను మొత్తాన్ని అసలులో నుంచి మినహాయిస్తారు.

✤ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లలో వడ్డీని మూడు నెలలకు ఒకసారి లెక్కించి ఇస్తారు. డిపాజిట్‌పై వడ్డీని స్వల్పకాల వ్యవధిలో (ఒక నెల, 3, 6, నెలలకోసారి) తీసేసుకోవాలంటే.. బ్యాంకులు టర్మ్ డిపాజిట్ రిసీట్ (టీడీఆర్) ఇస్తాయి. వడ్డీని తీసుకోకుండా వడ్డీపై వడ్డీ (చక్రవడ్డీ)ని గడువు తర్వాత (6 నెలలు, అంతకు మించి) తీసుకోవాలి అనుకుంటే.. స్పెషల్ టర్మ్ డిపాజిట్ రిసీట్ (స్పెషల్ టీడీఆర్)లను ఇస్తాయి. స్పెషల్ టర్మ్ డిపాజిట్లలో వడ్డీ ఏటా మీ చేతికి రాకపోయినా, ఏడాదిలో స్పెషల్ టర్మ్ డిపాజిట్‌లో జమైన వడ్డీని లెక్కించి దానిపై టీడీఎస్‌ను బ్యాంకులు మినహాయిస్తాయి.

✤ ఫారం 15జి, హెచ్‌లు మన దేశంలో ఉండే భారతీయులకు మాత్రమే వర్తిస్తాయి. ప్రవాస భారతీయులకు వర్తించవు.

✤ పొదుపు ఖాతాలో వచ్చే వడ్డీకి రూ.10,000 వరకు మాత్రమే ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80టీటీఏ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. ఖాతాలో వడ్డీ రూ.10,000 దాటినా టీడీఎస్ చేయరు. కానీ, వడ్డీని మొత్తం ఆదాయంలో కలిపి చూపించి, రిటర్నులు దాఖలు చేయాలి.

✤ రికరింగ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీకి టీడీఎస్ నిబంధనలు వర్తిస్తాయి. పన్ను ఆదా ఫిక్స్డ్ డిపాజిట్లకూ ఇదే నిబంధన వర్తిస్తుంది. పోస్టాఫీసు, కో ఆపరేటివ్ బ్యాంకు డిపాజిట్లకూ టీడీఎస్ నిబంధనలు వర్తిస్తాయి.

✤ ఒకే బ్యాంకులో వేర్వేరు శాఖల్లో డిపాజిట్ చేసినా.. వాటన్నింటిపై వచ్చే వడ్డీ మొత్తానికి కలిపి టీడీఎస్ నిబంధనలు వర్తిస్తాయి. ఉదాహరణకు ఎస్‌బీఐ హైదరాబాద్, వరంగల్, విజయవాడ శాఖల్లో రూ.3లక్షల రూపాయల చొప్పున రూ.9లక్షలు డిపాజిట్ చేస్తే.. అన్నింటికీ కలిపి రూ.9లక్షల టీడీఎస్ మినహాయిస్తారు. ఆ రూ.9లక్షలను వేర్వేరు బ్యాంకులలో (ఆంధ్రా బ్యాంక్, ఎస్‌బీఐ, కెనరా బ్యాంకులలో) విడివిడిగా డిపాజిట్లు చేస్తే వాటన్నింటినీ కలిపి బ్యాంకులు టీడీఎస్ విధించవు. వివిధ బ్యాంకులలో లభించే వడ్డీని కలిపి ఆదాయపు పన్ను రిటర్నులలో ఖాతాదారే వ్యక్తిగతంగా చూపించాలి.

✤ మీ బ్యాంకు డిపాజిట్‌పై వచ్చిన వడ్డీపై 10శాతం పన్ను మినహాయించారు. కానీ, మీరు 30శాతం పన్ను శ్లాబులో ఉంటే.. మిగిలిన 20శాతం పన్నును కూడా చెల్లించాలి.

వంగా రాజేంద్ర ప్రసాద్
సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్

ప్రపంచకప్‌లో ఆడడం ప్రతి క్రికెటర్ కల. ఒక్క సెంచరీ అయినా కొట్టాలన్నది ప్రతి బ్యాట్స్‌మన్ తపన. అలాంటిది కనీ వినీ ఎరుగని రీతిలో ఒక్క టోర్నీలోనే అయిదు సెంచరీలు కొట్టేశాడు రోహిత్ శర్మ. కళాత్మక బ్యాటింగ్‌తో అభిమానులు అలరిస్తూ, నాకౌట్‌కు ముందు జట్టు ధీమాను పెంచుతూ సంగక్కర (4)ను అధిగమించి ఒక ప్రపంచకప్‌లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాట్స్‌మన్‌గా చరిత్ర సృష్టించాడు. అతడికి తోడు రాహులూ శతక్కొట్టడంతో తన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్.. శ్రీలంకను చిత్తు చేసింది. 265 పరుగుల లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదేసింది. అద్భుత ఫామ్‌తో నాకౌట్ సమరానికి సిద్ధమైంది.

చాంపియన్

"టోర్నీలో బాగా ఆడాలనుకున్నాం. ఈ స్థాయిలో ఆడతామని అస్సలు ఊహించలేదు. నిలకడైన ప్రదర్శనల వల్లే ఇది సాధ్యమైంది. జట్టు ప్రదర్శన పట్ల గర్విస్తున్నా"
– కోహ్లి

1 ఓ ప్రపంచకప్ మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు చేయడం ఇదే తొలిసారి.

సెమీస్‌లో ఎవరితో ఎవరు?

భారత్ × న్యూజిలాండ్
మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి
(మాంచెస్టర్‌లో)

ఆస్ట్రేలియా × ఇంగ్లాండ్
గురువారం మధ్యాహ్నం 3 నుంచి
(బర్మింగ్‌హామ్‌లో)

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	టై/ర	పా	నె.రేట్
భారత్	9	7	1	1	15	+0.809
ఆస్ట్రేలియా	9	7	2	0	14	+0.868
ఇంగ్లాండ్	9	6	3	0	12	+1.152
న్యూజిలాండ్	9	5	3	1	11	+0.175
పాకిస్థాన్	9	5	3	1	11	−0.430
శ్రీలంక	9	3	4	2	8	−0.919
దక్షిణాఫ్రికా	9	3	5	1	7	−0.030
బంగ్లాదేశ్	9	3	5	1	7	−0.410
వెస్టిండీస్	9	2	6	1	5	−0.225
అఫ్గానిస్థాన్	9	0	9	0	0	−1.322

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, పా: పాయింట్లు, నె: నెట్ రన్‌రేట్

ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక భాగస్వామ్యం. గత మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 180 పరుగులతో తామే నెలకొల్పిన రికార్డును రోహిత్, రాహుల్ బద్దలు కొట్టారు.

189

రోహిత్
103

వీరుడా వందనం

రోహిత్‌కు రాహుల్ అభివాదం

రోహిత్ అయిదో సెంచరీ

సెమీస్ ముంగిట శతక మోత

- రాహుల్ ఖాతాలోనూ ఓ వంద
- శ్రీలంకపై భారత్ ఘనవిజయం

లీడ్స్

సెమీఫైనల్ సమరానికి ముందు టీమ్‌ఇండియా ఉత్సాహాన్ని పెంచే విజయం. ఓపెనర్లు రోహిత్ శర్మ (103; 94 బంతుల్లో 14×4, 2×6), రాహుల్ (111; 118 బంతుల్లో 11×4, 1×6) అలవోకగా శతకాలు బాదేయడంతో శనివారం భారత్ 7 వికెట్ల తేడాతో శ్రీలంకను చిత్తు చిత్తుగా ఓడించింది. 265 పరుగుల లక్ష్యాన్ని మరో 39 బంతులు మిగిలి ఉండగానే సునాయాసంగా చేదించింది. మాథ్యూస్ (113; 128 బంతుల్లో 10×4, 2×6) పోరాటపటిమతో మొదట శ్రీలంక 7 వికెట్లకు 264 పరుగులు చేసింది. బుమ్రా (3/37) సూపర్ బౌలింగ్‌తో లంకకు కళ్లెం వేశాడు. రోహిత్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

అలవోకగా..: లక్ష్యం మరీ చిన్నదేమీ కాదు. కానీ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన భారత ఓపెనర్లు రోహిత్, రాహుల్ లంక బౌలర్లకు చిన్న అవకాశం కూడా ఇవ్వలేదు. ఆ జట్టు ఏ దశలోనూ పోటీలో లేదు. ఎప్పటిలాగే రోహిత్ దూకుడుగా ఆడితే.. రాహుల్ అతడికి చక్కని సహకారాన్నిచ్చాడు. రజిత ఓవర్లో రెండు ఫోర్లతో దాడిన మొదలెట్టిన రోహిత్ ఏ దశలోనూ తగ్గలేదు. ముచ్చటైన షాట్లతో అలరిస్తూ, స్కోరు బోర్డును వేగంగా నడిపిస్తూ సాగిపోయాడు. గత మ్యాచ్‌ల కంటే సాధికారికంగా కనిపించిన అతడు. చక్కని డ్రైవ్స్, ఫ్లిక్స్, కట్స్ ఆడాడు. ముఖ్యంగా మలింగ (1/82) బౌలింగ్‌లో ఎన్ని కట్స్ ఆడాడో లెక్కేలేదు. మణికట్టును ఉపయోగిస్తూ బంతిని పదే పదే మిడ్‌వికెట్ ప్రాంతంలోకి కొట్టిన రోహిత్.. కవర్స్, పాయింట్ మధ్య ప్రాంతంలోకీ బంతిని పంపిస్తూ అభిమానులకు కనువిందు చేశాడు. అతడు కొట్టిన 14 ఫోర్లూ, రెండు సిక్స్‌లూ మళ్లీ మళ్లీ చూడాలనిపించేవే. డిసిల్వా బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్‌లో సిక్స్‌తో అర్ధశతకం పూర్తి చేసుకున్న రోహిత్... అదే ఓవర్లో ముందుకొచ్చి బౌలర్ తలమీదుగా బంతిని స్టాండ్స్‌లో పడేశాడు. మరోవైపు క్రమంగా వేగం పెంచిన రాహుల్ కూడా వీలైనప్పుడు బంతిని బౌండరీ దాటించాడు. 67 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. లంక కెప్టెన్ ఎంత మంది బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. ఉదాన బౌలింగ్‌లో రెండు ఫోర్లు కొట్టి 89కి చేరుకున్న రోహిత్.. మలింగ బంతినీ బౌండరీ దాటించాడు. 98 వద్ద రజిత బంతిని పుల్ షాట్‌తో బౌండరీ దాటించి ఒక ప్రపంచకప్‌లో ఐదు శతకాలు సాధించిన తొలి బ్యాట్స్‌మన్‌గా చరిత్ర సృష్టించాడు. ఇక మరిన్ని కళ్లు చెదిరే షాట్లు చూడొచ్చనుకుంటుండగా రజిత బౌలింగ్‌లో ఔటయ్యాడు. అప్పటికి భారత్ విజయం ఖాయమైంది. మిగిలిన ఆసక్తి రాహుల్ శతకం చేస్తాడా లేదా అన్నదే. కోహ్లి (34 నాటౌట్)తో రెండో వికెట్‌కు 55 పరుగులు జోడించిన రాహుల్ ఆ క్రమంలో శతకం పూర్తి చేసుకున్నాడు. రాహుల్, పంత్ (4) ఔట్ కాగా.. పాండ్య (7 నాటౌట్)తో కలిసి కోహ్లి లాంఛనం పూర్తి చేశాడు.

పోరాడిన మాథ్యూస్: 55/4. 12వ ఓవర్లో శ్రీలంక పరిస్థితి. బౌలర్ల జోరు చూస్తే.. ఆ జట్టు ఇన్నింగ్స్ త్వరగానే ముగిసేలా కనిపించింది. కానీ మాథ్యూస్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మొదట తిరిమానె (53; 68 బంతుల్లో 4×4)తో ఐదో వికెట్‌కు 124 పరుగులు జోడించి జట్టును కష్టాల నుంచి బయటపడేసిన అతడు.. ధనంజయ డిసిల్వా (29 నాటౌట్)తో ఆరో వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యంతో జట్టు స్కోరును 250 దాటించాడు. టాప్ ఆర్డర్ కుప్పకూలితే ఇన్నింగ్స్‌ను ఎలా నిర్మించాలో చూపించిన 32 ఏళ్ల మాథ్యూస్, చక్కటి బ్యాటింగ్‌తో అలరించాడు. జట్టు కష్టాల్లో ఉండడంతో మొదట జాగ్రత్తగా ఆడిన అతడు.. ఆ తర్వాత తనవైన షాట్లతో చెలరేగాడు. భారత బౌలర్లు బుమ్రా మరోసారి గొప్పగా బౌలింగ్ చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకను తన పదునైన పేస్‌తో ఆరంభంలోనే గట్టి దెబ్బతీశాడు. ఓపెనర్లు కరుణరత్నె (10), కుశాల్ పెరీరా (18)లు ఇద్దరినీ వెనక్కి పంపాడు. ఆఖర్లోనూ అత్యంత కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు జడేజా (1/40) చాలా పొదుపుగా బౌలింగ్ చేశాడు. కుల్‌దీప్ (1/58) తిరిగి జట్టులోకి వచ్చినా పెద్దగా మెరుగుపడలేదు. భువనేశ్వర్ (1/73) ధారాళంగా పరుగులిచ్చాడు. కానీ ఆఖరి ఓవర్లలో కాస్త పొదుపుగా బౌలింగ్ చేయగలిగాడు. ఈ మ్యాచ్‌కు చాహల్, షమీలకు విశ్రాంతినిచ్చిన భారత్.. కుల్‌దీప్, జడేజాలను తీసుకుంది.

2 కోహ్లి తర్వాత వన్డేల్లో వరుసగా మూడు శతకాలు సాధించిన రెండో భారత క్రికెటర్ రోహిత్.

వన్డేల్లో వేగంగా 100 వికెట్లు పడగొట్టిన భారత రెండో బౌలర్ బుమ్రా (57 ఇన్నింగ్స్). షమి (56) ముందున్నాడు.

3 వన్డేల్లో మాథ్యూస్‌కిది మూడో శతకం. ఈ మూడు సెంచరీలూ భారత్‌పైనే సాధించడం విశేషం.

4 ఒక ప్రపంచకప్‌లో తొలి వికెట్‌కు అత్యధిక శతక భాగస్వామ్యాలు. ఈ ఘనత భారత జట్టుదే. రాహుల్‌తో కలిసి మూడుసార్లు భాగస్వామ్యాల్ని వంద దాటించిన రోహిత్.. ధావన్‌తో ఒకసారి వందకు పైగా పరుగులు జోడించాడు.

91 వన్డేల్లో ఓ జట్టుపై అత్యధిక విజయాలు. శ్రీలంకపై భారత్‌కిది 91వ గెలుపు. ఆస్ట్రేలియా (కివీస్‌పై) పేరిటున్న రికార్డును టీమ్‌ఇండియా సమం చేసింది.

నీ దాహం తీరనిది!

గత ప్రపంచకప్‌లో కుమార సంగక్కర నాలుగు శతకాలు బాదేస్తే ఔరా అనుకున్నాం. ఈ రికార్డు బద్దలు కాదనుకున్నాం. కానీ ఈసారి లీగ్ దశ ముగిసేసరికే రోహిత్ శర్మ.. సంగ రికార్డును చరిత్రలో కలిపేశాడు. 8 ఇన్నింగ్స్‌ల్లోనే అయిదో శతకంతో అబ్బురపరిచాడు. ఎప్పుడూ కోహ్లీలో మాత్రమే ఇలాంటి శతకాల దాహం చూస్తుంటాం. కానీ ప్రస్తుత టోర్నీలో విరాట్ ఒక్కసారీ మూడంకెల స్కోరు అందుకోకపోవడం ఆశ్చర్యం. కానీ రోహిత్ మాత్రం ఏకంగా అయిదు శతకాలు బాదేశాడు. బంగ్లాదేశ్ ఆటగాడు షకిబ్.. శుక్రవారం అర్ధశతకంతో అత్యధిక పరుగుల వీరుడిగా ఉన్న రోహిత్‌ను దాటాడు. కానీ అతడికి ఆ ఆనందాన్ని ఒక్క రోజుకే పరిమితం చేస్తూ.. మళ్లీ టాప్‌స్కోరర్‌గా మారాడు రోహిత్. న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం వల్ల రద్దు కాకుంటే.. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా 2003 నుంచి నిలిచి ఉన్న సచిన్ (673) రికార్డును లీగ్ దశలోనే బద్దలు కొట్టేవాడేమో! సచిన్‌కు రోహిత్ ఇంకో 26 పరుగుల దూరంలోనే ఉన్న నేపథ్యంలో మాస్టర్ రికార్డు బద్దలయ్యే అవకాశాలే ఎక్కువ. సచిన్ ఆరు ప్రపంచకప్‌లు ఆడి, 44 ఇన్నింగ్స్‌ల్లో ఆరు శతకాలతో రికార్డు నెలకొల్పితే.. రెండో ప్రపంచకప్ ఆడుతూ 16 ఇన్నింగ్స్‌లోనే ఆ రికార్డును రోహిత్ సమం చేయడాన్ని బట్టి ఈ టోర్నీలో అతడి పరుగుల ప్రవాహం ఏ స్థాయిలో సాగుతోందో అర్థం చేసుకోవచ్చు.

ఏడాది వ్యవధిలో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లు

1. గంగూలీ-2200 (1999 మార్చి-2000 మార్చి)
2. సచిన్-2077 (1998 డిసెంబరు-1999 డిసెంబరు)
3. రోహిత్-2063 (2018 జులై-2019 జులై)

అతడు సాధించాడు

ధావన్ నష్టం.. రాహుల్ లాభం. ప్రపంచకప్ చూస్తున్న ఎవరికైనా ఇదే అభిప్రాయం కలుగుతుంది. ధావన్ గాయంతో నిష్క్రమించడంతో అనూహ్యంగా నాలుగు నుంచి ఓపెనింగ్ వచ్చిన రాహుల్ అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. ఒక్క ఇంగ్లాండ్‌తో పోరులో తప్ప దాదాపు అన్ని మ్యాచ్‌ల్లోనూ రాణించాడు. కానీ మరో ఓపెనర్ రోహిత్ చెలరేగుతున్న వేళ భారీ ఇన్నింగ్స్ వెలితి మాత్రం అలాగే ఉంది. 26, 11*, 57, 30, 48, 0, 77. . శ్రీలంకతో మ్యాచ్ ముందు వరకు రాహుల్ స్కోర్లివి. నాకౌట్ సమరానికి ముందు అతడు చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. శతకంతో భారీ ఇన్నింగ్స్ లోటును పూడ్చుకున్న అతడు.. వేగాన్నీ పెంచాడు. రజిత బౌలింగ్‌లో బ్యాక్‌ఫుట్‌పై కవర్స్‌లో చక్కని షాట్‌తో తన తొలి బౌండరీ సాధించిన రాహుల్.. మలింగ ఓవర్లోనూ రెండు ఫోర్లు బాదాడు. రజిత బౌలింగ్‌లో ర్యాంప్ షాట్‌తో వికెట్ కీపర్ తలమీదుగా బంతిని బౌండరీ దాటించి ఆహా అనిపించాడు. డిసిల్వా బౌలింగ్‌లో ముందుకొచ్చి లాంగాఫ్‌లో ముచ్చటైన సిక్స్ కొట్టాడు. 89 వద్ద ఉన్నప్పుడు రజిత వేసిన బౌన్సర్‌ను స్క్వేర్ లెగ్‌లో ఖాళీ నుంచి అలవోకగా బౌండరీకి తరలించాడు రాహుల్. మలింగ బౌలింగ్‌లో సింగిల్‌తో ప్రపంచకప్‌లో తొలిసారి మూడంకెల స్కోరును అందుకున్నాడు. చివరికి మలింగ షార్ట్ బంతిని ఆడే ప్రయత్నంలో రాహుల్ ఔటైనా.. నాకౌట్‌కు సిద్ధమవుతున్న భారత్‌కు మరింత విశ్వాసాన్నిస్తూ సగర్వంగా వెనుదిరిగాడు.

భారత్ సెమీస్ ప్రత్యర్థి కివీస్

దక్షిణాఫ్రికా చేతిలో ఆసీస్ ఓటమి

మాంచెస్టర్: ప్రపంచకప్‌లో భారత్ సెమీఫైనల్ మ్యాచ్ ఎప్పుడో, ప్రత్యర్థి ఎవరో తేలిపోయింది. మంగళవారం టీమ్‌ఇండియా.. న్యూజిలాండ్‌తో సెమీస్ ఆడనుంది. టోర్నీ చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా.. దక్షిణాఫ్రికా చేతిలో ఓడి, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి పరిమితమైంది. భారత్‌కు అగ్రస్థానం ఖరారవడంతో.. నాలుగో స్థానంలో ఉన్న న్యూజిలాండ్‌తో సెమీస్ ఖరారైంది. ఆసీస్.. మూడో స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌తో గురువారం సెమీఫైనల్లో తలపడుతుంది. శనివారం ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 10 పరుగుల తేడాతో ఆసీస్‌పై నెగ్గింది. 326 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్.. 49.5 ఓవర్లలో 315 పరుగులకు ఆలౌటైంది. వార్నర్ (122), కేరీ (85) గొప్పగా పోరాడినా ఫలితం లేకపోయింది. మొదట డుప్లెసిస్ (100), వాండర్‌డసెన్ (95) రాణించడంతో దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది.

గౌల్డ్ వీడ్కోలు

లీడ్స్: ఇయాన్ గౌల్డ్ (ఇంగ్లాండ్) అంపైరింగ్‌కు వీడ్కోలు చెప్పాడు. ప్రపంచకప్‌లో భారత్-శ్రీలంక పోరే గౌల్డ్‌కు ఆఖరి మ్యాచ్. కెరీర్‌లో 74 టెస్టులు, 140 వన్డేలకు బాధ్యతలు చేపట్టిన గౌల్డ్‌కు అంపైర్‌గా ఇది నాలుగో ప్రపంచకప్. 2011 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ సెమీఫైనల్‌కు కూడా గౌల్డ్ అంపైర్‌గా పని చేశాడు. క్రికెటర్ కూడా అయిన గౌల్డ్.. 1983 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌కు వికెట్‌కీపర్‌గా సేవలందించాడు.

శ్రీలంక ఇన్నింగ్స్: కరుణరత్నె (సి) ధోని (బి) బుమ్రా 10; కుశాల్ పెరీరా (సి) ధోని (బి) బుమ్రా 18; ఫెర్నాండో (సి) ధోని (బి) పాండ్య 20; కుశాల్ మెండిస్ (స్టంప్డ్) ధోని (బి) జడేజా 3; మాథ్యూస్ (సి) రోహిత్ (బి) బుమ్రా 113; తిరిమానె (సి) జడేజా (బి) కుల్‌దీప్ 53; డిసిల్వా నాటౌట్ 29; తిసార పెరీరా (సి) పాండ్య (బి) భువనేశ్వర్ 1; ఉదాన నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 15 **మొత్తం:** (50 ఓవర్లలో 7 వికెట్లకు) **264; వికెట్ల పతనం:** 1-17, 2-40, 3-53, 4-55, 5-179, 6-253, 7-260; **బౌలింగ్:** భువనేశ్వర్ 10-0-73-1; బుమ్రా 10-2-37-3; హార్దిక్ పాండ్య 10-0-50-1; రవీంద్ర జడేజా 10-0-40-1; కుల్‌దీప్ యాదవ్ 10-0-58-1

భారత్ ఇన్నింగ్స్: రాహుల్ (సి) కుశాల్ (బి) మలింగ 111; రోహిత్ శర్మ (సి) మాథ్యూస్ (బి) రజిత 103; కోహ్లి నాటౌట్ 34; పంత్ ఎల్బీ (బి) ఉదాన 4; హార్దిక్ పాండ్య నాటౌట్ 7; ఎక్స్‌ట్రాలు 6 **మొత్తం:** (43.3 ఓవర్లలో 3 వికెట్లకు) **265; వికెట్ల పతనం:** 1-189, 2-244, 3-253; **బౌలింగ్:** మలింగ 10-1-82-1; రజిత 8-0-47-1; ఉదాన 9.3-0-50-1; తిసార పెరీరా 10-0-34-0; డిసిల్వా 6-0-51-0

వృద్ధి పరుగులో దేశం ముందంజ

- రూ.350 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం సాధ్యమే
- నిరాశావాదులకే అనుమానాలు: మోదీ

వారణాసి: అభివృద్ధి పరుగులో దేశం ముందంజలో ఉందని, రానున్న అయిదేళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల (రూ.350 లక్షల కోట్ల) ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యం అసాధ్యమని కేవలం 'పేషీవర్ నిరాశావాది' వ్యక్తులు (నిరాశే వృత్తిగా కలవారు) మాత్రమే అంటున్నారని వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సొంత నియోజకవర్గమైన వారణాసిలో భాజపా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీ సిద్ధాంతకర్త శ్యామా ప్రసాద్ ముఖర్జీ 118వ జయంతి సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రూ.350 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ అన్న లక్ష్యాన్ని తప్పకుండా సాధించి తీరుతామన్న విశ్వాసం ఉందని తెలిపారు. కేవలం నిరాశావాదులు మాత్రమే ఇంత భారీ లక్ష్యాన్ని ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నిస్తున్నారని అన్నారు. "అలాంటివారికి సామాన్య మానవులతో సంబంధాలు ఉండవు. ఏదైనా సమస్యను సామాన్యుని ముందు ఉంచితే అతడు దానికి పరిష్కారం చూపిస్తాడు. అదే ఓ పరిష్కారమార్గాన్ని నిరాశావాది ముందు పెడితే దాన్ని అతడు సమస్యగా మారుస్తాడు" అని వ్యాఖ్యానించారు.

వారణాసిలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం సందర్భంగా పూజచేస్తున్న ప్రధాని మోదీ

నవ భారతం కోసమే భారీ లక్ష్యాలు

బడ్జెట్‌లోని కేటాయింపులను మోదీ ప్రస్తావిస్తూ అవి నవభారత నిర్మాణానికి దోహదపడేవని చెప్పారు. ఎదురవుతున్న సవాళ్లన్నీ దేశాభివృద్ధికి సహకరించే అవకాశాల్లాంటివని అన్నారు. "పేదలు, ధనవంతులు..నవభారతానికి రెండు చేతుల్లాంటి వారు. గతంలో దేశం అడుగులు వేసింది. ఇప్పుడు పరుగులు తీస్తుంది. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి ప్రజలకు ఉంది. గతాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకొండి. దేశంలో ఆహార సంక్షోభం నెలకొన్నప్పుడు అప్పటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్, జై కిసాన్ నినాదం ఇచ్చారు. రైతులు స్పందించి దేశంలోని గోదాములను ఆహార ధాన్యాలతో నింపేశారు" అన్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం వద్ద లాల్ బహదూర్ శాస్త్రి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆనంద కానన్ పేరుతో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ప్రధాని మోదీ వారణాసిలోని వర్చువల్ ఎక్స్పీరిమెంటల్ మ్యూజియంను సందర్శించారు. ఈ మ్యూజియంను మోదీ గత ఫిబ్రవరిలో ప్రారంభించారు.

శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళులు

శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ప్రధాని నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు నివాళులు అర్పించారు. సిద్ధాంతాల కోసం ఆయన జీవించారని, మరణంలోనూ వాటిని విడచిపెట్టలేదంటూ ఉపరాష్ట్రపతి ట్వీట్ చేశారు.

సత్యనారాయణ వ్రత కథ ప్రస్తావన

పేదరికం గురించి మాట్లాడుతూ సత్యనారాయణ వ్రత కథను ప్రధాని ప్రస్తావించారు. "ఓ పేద బ్రాహ్మణుని కథతో ఆ వ్రతం ప్రారంభమవుతుంది. పేదరికాన్ని వదలి ఐశ్వర్యాలు పొందాడు. దారిద్ర్యం కూడా ఓ సద్గుణమని మనం భావిస్తున్నాం. అది సరికాదు. అందరూ ఎందుకు పేదరికంలో మగ్గాలి?' ' అని ప్రశ్నించారు. పేదరిక నిర్మూలనకే భారీ లక్ష్యాలను పెట్టుకున్నట్టు తెలిపారు.

దేశవ్యాప్తంగా వర్షాభావం

- సాధారణం కంటే తక్కువగా నమోదు
- జోరు తగ్గిన వ్యవసాయ పనులు

ఈనాడు, దిల్లీ: వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా దేశంలో అనేక ప్రాంతాల్లో సాధారణ స్థాయిలో కూడా వర్షాలు నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జులై తొలివారం ముగిసే నాటికి కురవాల్సిన వర్షాల కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. ఉత్తరకర్ణాటక, గోవా, తూర్పురాజస్థాన్ మినహా మిగిలిన ఏ రాష్ట్రంలోనూ సాధారణంకంటే ఎక్కువ వర్షం కురవలేదు. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌ల్లో సాధారణ వర్షపాతం కంటే 50% తక్కువగా వర్షాలు పడ్డాయి. దేశరాజధాని దిల్లీ, పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌ల్లో దేశంలోనే అతి తక్కువగా పడ్డాయి. ఇక్కడ సాధారణం కంటే 67% తక్కువగా వానలు పడ్డట్లు వాతావరణశాఖ తెలిపింది. జులై తొలివారాంతానికి కోస్తాంధ్రలో 35% రాయలసీమలో 25శాతం, తెలంగాణలో 31% తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారులు ధ్రువీకరిస్తున్నారు. ఫలితంగా వ్యవసాయపనులు జాప్యమవుతున్నాయి. వ్యవసాయపనులు ప్రారంభం కావాల్సిన భూముల్లో 27% మేర నాట్లు పడలేదు.

వేధించినా పోరాటం ఆగదు: రాహుల్

- మరో కేసులో బెయిల్

పట్నా: రాహుల్‌గాంధీకి మరో పరువునష్టం కేసులో బెయిల్ మంజూరైంది. ఆర్ఎస్ఎస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ దాఖలైన కేసులో కొద్ది రోజుల కిందటే ముంబయి న్యాయస్థానం ఆయనకు బెయిల్ ఇచ్చింది. ఈ క్రమంలోనే... బిహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మోదీ దాఖలుచేసిన పరువు నష్టం కేసు శనివారమిక్కడ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కుమార్ గుంజన్ ముందుకు వచ్చింది. విచారణకు రాహుల్‌గాంధీ హాజరు కాగా... న్యాయమూర్తి ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ తదుపరి విచారణను ఆగస్టు 8కి వాయిదా వేశారు. లలిత్ మోదీ, నీరవ్ మోదీ తదితరులపై కేసుల నేపథ్యంలో... 'దొంగలందరి ఇంటి పేరు మోదీ'యే అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు తనను బాధించాయంటూ సుశీల్‌కుమార్ మోదీ ఈ కేసును దాఖలు చేశారు. విచారణ అనంతరం పిటిషనర్ తరపు న్యాయవాది విలేకరులతో మాట్లాడారు. "మీరు అనుచిత వ్యాఖ్యలు చేశారా? అని న్యాయమూర్తి అడగ్గా... లేదని రాహుల్ చెప్పారు. బెయిల్ మంజూరుకు మేము అభ్యంతరం చెప్పలేదు" అని ఆయన వెల్లడించారు.

కిక్కిరిసిన కోర్టు ప్రాంగణం

రాహుల్ రాక సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, విలేకరులతో కోర్టు ప్రాంగణం కిక్కిరిసిపోయింది. విచారణకు ముందు, అనంతరం కూడా ఆయన వారితో మాట్లాడారు. "నరేంద్ర మోదీ సర్కారుకు, భాజపా-ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. భిన్నాభిప్రాయం వ్యక్తం చేసేవారిపై కేసులు బనాయించి, రాజకీయ కక్షతో వేధిస్తున్నారు. అయినా పేదలు, రైతులు, కార్మికుల పక్షాన నా పోరాటం ఆగదు" అని రాహుల్ అన్నారు.

పట్నాలో న్యాయస్థానానికి వచ్చిన రాహుల్‌గాంధీ

సాధారణ ప్రేక్షకుడిగా థియేటర్‌కు!

దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రాహుల్... గత బుధవారం సాయంత్రం దిల్లీలోని పీవీఆర్ చాణక్య థియేటర్‌కు వచ్చారు. సామాన్య ప్రేక్షకునిగా 'ఆర్టికల్ 15' సినిమాను తిలకించారు. తన పక్కన కూర్చున్న వ్యక్తితో మాట్లాడుతూ, పాప్‌కార్న్ తిన్నారు. ఇందుకు సంబంధించిన ఓ వీడియో సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా చక్కర్లు కొడుతోంది.

బడ్జెట్ భేష్.. అమెరికా పారిశ్రామికవేత్తలు

వాషింగ్టన్, దిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను అమెరికా పారిశ్రామిక రంగం స్వాగతించింది. విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించేదిగా ఉందని తెలిపింది. భారత్‌లో మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా సహకరిస్తుందని యూఎస్ ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరం అధ్యక్షుడు ముఖేశ్ ఆఘి అభిప్రాయపడ్డారు. సంస్కరణలే ధ్యేయంగా బడ్జెట్‌ను రూపొందించారని యూఎస్ ఇండియా వ్యాపార మండలి అధ్యక్షురాలు నిషా దేశాయి బిస్వాల్ అన్నారు. అయితే భారత్- అమెరికాల మధ్య నెలకొన్న పన్నుల వివాదం పరిష్కారమయ్యేలా బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనలు వెలువడలేదని వ్యూహాత్మక, అంతర్జాతీయ అధ్యయన కేంద్రానికి చెందిన రిక్ రోస్సో అభిప్రాయపడ్డారు.

అంకుర సంస్థల సమస్యలు తీరాయి: సీబీడీటీ

అంకుర సంస్థలు (స్టార్ట్ అప్‌లు) పన్ను అధికారుల గురించి భయపడడం మాని, వ్యాపారంపై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఛైర్మన్ పి.సి.మోదీ అభిప్రాయపడ్డారు. 'ఏంజిల్ ట్యాక్స్'ను రద్దు చేయడంతో వాటి సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని తెలిపారు. ఇకపై వాటి సమస్యలను ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షిస్తారని అన్నారు.

రాయితీలు ఇవ్వలేం: నీతి ఆయోగ్

ప్రతి బడ్జెట్‌లోనూ మధ్యతరగతికి రాయితీలు ఇవ్వలేమని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్ అన్నారు. ఆరు నెలల క్రితం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనే ఆదాయపన్ను పరిమితిని రూ.5లక్షలకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. నిధుల కోసమే బంగారంపై సుంకం పెంచాల్సి వచ్చిందని తెలిపారు.

ఉన్నతమైన అభివృద్ధికి మార్గం: జైట్లీ

దేశం ఉన్నతమైన అభివృద్ధి సాధించేలా బడ్జెట్ మార్గం వేసిందని కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి అరుణ్ జైట్లీ అభిప్రాయపడ్డారు. దూరదృష్టిగల ఆర్థిక విధానాలను అమలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయని నిరూపితమయిందని తెలిపారు. మౌలిక రంగానికి ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు.

ఆవిష్కరణల దిశగా ముందుకెళ్లాలి

యువతకు వెంకయ్యనాయుడి పిలుపు

ఈనాడు, దిల్లీ: ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరిచే, సంపద సృష్టించే వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణల దిశగా యువత ముందుకెళ్లాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. దిల్లీలో గాంధియన్ యంగ్ టెక్నలాజికల్ ఇన్నోవేషన్-2019 అవార్డులను శనివారం ఆయన ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. సవాళ్లను ఎదుర్కొనేందుకు స్వల్ప వ్యయంతో ఆవిష్కరణలు చేయాలని యువ శాస్త్రవేత్తలకు సూచించారు. తెలంగాణకు చెందిన ఆసు యంత్రం సృష్టికర్త చింతకింద మల్లేశం గురించి ఆయన ప్రస్తావించారు. కార్యక్రమంలో భాగంగా 21 మంది అవార్డు గ్రహీతల ఆవిష్కరణలతో ఏర్పాటుచేసిన ప్రదర్శనను ఉపరాష్ట్రపతి తిలకించారు. బెంగళూరుకు చెందిన 11వ తరగతి విద్యార్థి రిత్విక్ పాపాని టీకాల తేదీలను గుర్తుచేసే యాప్‌ను రూపొందించారు. వెంకయ్యనాయుడు రిత్విక్‌ను ప్రశంసించారు.

ప్రపంచ వారసత్వ ప్రదేశంగా జైపుర్

దిల్లీ: చరిత్రాత్మక జైపుర్ నగరాన్ని ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేరుస్తున్నట్లు ఐరాస అనుబంధ సంస్థ యునెస్కో ప్రకటించింది. అజర్‌బైజాన్‌లోని బాకులో జరుగుతున్న ప్రపంచ వారసత్వ కమిటీ 43వ సదస్సులో ఏడు ప్రాంతాలకు ఈ గుర్తింపునిచ్చారు. దీనిపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "జైపుర్.. గొప్ప సంస్కృతి, ధైర్యసాహసాలతో ముడిపడింది. అద్భుతమైన, ఉత్సాహభరితమైన అక్కడి ఆతిథ్యం పర్యాటకులను ఆకర్షిస్తోంది" అని ట్వీట్ చేశారు. ఈ గులాబీ వర్ణపు నగరాన్ని ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించడం గర్వకారణమని రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్ తెలిపారు. సవాయ్ జైసింగ్-2 ఆధ్వర్యంలో 1727లో జైపుర్ ఏర్పాటైంది. ప్రస్తుతం రాజస్థాన్ రాష్ట్రానికి రాజధాని. పట్టణ ప్రణాళిక, నిర్మాణశైలిలో అసాధారణ స్థాయిని పరిగణనలోకి తీసుకొని ఈ జాబితాలోకి నామినేట్ చేసినట్లు దిల్లీలోని యునెస్కో కార్యాలయం తెలిపింది.

బతుకుతామని అనుకోలేదు!

- ప్రవాస భారతీయ మోటెల్ యజమానులు
- కాలిఫోర్నియాలో 7.1 తీవ్రతతో భూకంపం

లాస్ ఏంజెలెస్: అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాను భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై తీవ్రత 7.1గా నమోదైంది. ఈ భూకంపం వల్ల ఎవరూ తీవ్రంగా గాయపడినట్లు, మరణించినట్లు సమాచారం అందలేదు. కొన్ని భవనాలు కూలిపోవడం, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగడం లాంటి ఘటనలు సంభవించాయి. అగ్నిప్రమాదాలూ చోటుచేసుకున్నాయి. శ్వేతసౌధం నుంచి సాయం కావాలని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ కోరారు. రిడ్జ్‌క్రెస్ట్ నగరంలో సూపర్8 మోటెల్ యజమానులైన పింకీ పాంచాల్, నికేత్ అగర్వాల్ తమకెదురైన అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. "ఉదయం 8.05 గంటలకు ఓ అతిథి రావడంతో గది ఇస్తున్నాను. అంతలో కుదుపులా రావడంతో బయటకు వెళ్లాను. భవనం కూలిపోతుందేమో అనిపించింది. జనం రోడ్లమీద పరుగెడుతున్నారు. మోటెల్ ఊగిపోతోంది. పైకప్పు పడిపోతుందేమో అనిపించి ఏడిచేశాను. బతుకుతామని అనుకోలేదు" అని పింకీ పాంచాల్ మీడియాకు తెలిపారు.

★ అమెరికా ఫ్లోరిడాలోని ఓ షాపింగ్ మాల్‌లో శనివారం గ్యాస్ లీక్ కారణంగా సంభవించిన శక్తిమంతమైన పేలుడులో 20 మంది గాయపడ్డారు.

భూకంపం కారణంగా ఓ సూపర్‌మార్కెట్‌లో కింద పడిపోయిన సీసాలు, డబ్బాలు

నేడు ప్రయోగవేదికకు చంద్రయాన్-2

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లో చంద్రయాన్-2 ప్రయోగ సందడి నెలకొంది. బెంగళూరులోని యూఆర్‌రావు ఉపగ్రహ కేంద్రం శాస్త్రవేత్తలు 15 రోజుల నుంచి షార్‌లో ఉంటూ ఆర్బిటర్, రోవర్, ల్యాండర్‌కు పరీక్షలు నిర్వహించి, అమరిక చేపట్టారు. అనుసంధానం చేసిన వాటిని గురువారం వ్యాబ్‌కు తీసుకెళ్లి జీఎస్ఎల్‌వీ- మార్క్ 3 వాహక నౌకలో అనుసంధానం చేశారు. శనివారం జీఎస్ఎల్‌వీ- మార్క్3 రాకెట్‌కు వ్యాబ్‌లో తుది పరీక్షలు నిర్వహించారు. ల్యాండర్, ఆర్బిటర్, రోవర్ పనితీరు తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం ఆరు గంటలకు జీఎస్ఎల్‌వీ- మార్క్ 3 వాహక నౌకను రెండో ప్రయోగ వేదికకు తీసుకురానున్నారు. వాహక నౌక 8గంటలకు రెండో ప్రయోగ వేదికకు చేరుతుంది. ప్రయోగ వేదికపైనే వారం రోజుల పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహించిన తర్వాత ఈ నెల 15వ తేదీన తెల్లవారుజామున 2.51 గంటలకు చంద్రయాన్-2 ఉపగ్రహం నింగిలోకి దూసుకెళ్లనుంది.

అమర్‌నాథ్‌కు బయలుదేరిన ఏడో బృందం

జమ్ము: కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,124 మందితో కూడిన ఏడో యాత్రికుల బృందం 226 వాహనాల్లో శనివారం భగవతీనగర్ బేస్ క్యాంప్ నుంచి అమర్‌నాథ్‌కు బయలుదేరింది. గత ఆరు రోజుల్లో 81,630 మంది యాత్రికులు హిమ లింగాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. జమ్ము నగరంలో బసచేసే అమర్‌నాథ్ యాత్రికుల కోసం సంచార సహాయ కేంద్రాన్ని సీఆర్పీఎఫ్ ప్రారంభించింది. మరోవైపు.. అమర్‌నాథ్ యాత్రికులు ప్రయాణిస్తున్న రెండు బస్సులు ప్రమాదానికి గురయ్యాయి. శ్రీనగర్-జమ్ము జాతీయరహదారిపై తుర్కీ సమీపంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో రాజస్థాన్‌కు చెందిన 12 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

వ్యర్థాల ఉత్పత్తిలో అమెరికాదే అగ్రస్థానం

న్యూయార్క్: ప్రపంచంలోనే ఎక్కువగా వ్యర్థాలు ఉత్పత్తిచేసే దేశాల్లో అమెరికా మొదటిస్థానంలో ఉంది. అక్కడ ప్రపంచ సరాసరి కన్నా మూడు రెట్లు ఎక్కువగా తలసరి చెత్త వెలువడుతున్నట్లు 'వేస్ట్ జనరేషన్ ఇండెక్స్' అధ్యయనంలో వెల్లడైంది. గమనించిన నాలుగు అంశాల్లోనూ అమెరికా పౌరులు, అక్కడి వ్యాపారసంస్థలే చెత్త సమస్యకు అతిపెద్ద కారకులుగా వెల్లడైనట్లు వివరించింది. అమెరికాలో తలసరి వ్యర్థాలు 773 కిలోల మేర ఉన్నాయి. ప్రపంచజనాభాలో 4% వాటాయే ఉన్నా.. 12% మేర మున్సిపల్ ఘనవ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. వ్యర్థాల రీసైక్లింగ్‌లోనూ అగ్రదేశాలన్నింటిలో అమెరికా చాలా వెనుకబడి ఉందని తెలిపింది.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు నక్సల్స్ మృతి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ధంతరీ జిల్లా ఖల్లారి, మెచక గ్రామాల మధ్య అడవుల్లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సల్స్ మృతిచెందారు. వీరిలో ముగ్గురు మహిళలు. ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నప్పుడు ఈ ఘటన జరిగిందని రాష్ట్ర డీఐజీ (నక్సల్ ఏరివేత విభాగం) సుందర్‌రాజ్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో గత 42 నెలల్లో భద్రతాదళాలతో ఎన్‌కౌంటర్ల అనంతరం మొత్తం 370 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ అవస్థి చెప్పారు.

'జైశ్రీరామ్' కోల్‌కతా సంస్కృతి కాదు: అమర్త్యసేన్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ఇటీవల ప్రతిధ్వనిస్తున్న 'జై శ్రీరామ్' నినాదం స్థానికమైనది కాదని, కోల్‌కతా నగర సంస్కృతిలో ఎన్నడూ అది భాగం కాదని ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ అన్నారు. కోల్‌కతాలోని జాదవ్‌పుర్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అమర్త్యసేన్ వ్యాఖ్యలపై పశ్చిమబెంగాల్ భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. 'అమర్త్యసేన్ విదేశాల్లో ఉంటారు. క్షేత్ర స్థాయి పరిస్థితులు తెలియవు. ఆయన విదేశాల్లో ఉంటేనే అందరికీ మంచిది' అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ ఘోష్ అన్నారు. మరోవైపు.. 'జై శ్రీరామ్' అన్నందుకు తమ పార్టీ కార్యకర్త కృష్ణదేబ్‌నాథ్ (26)ను టీఎంసీ సానుభూతిపరులు హత్య చేశారని బెంగాల్ భాజపా నేతలు ఆరోపించారు. ఈ ఆరోపణను టీఎంసీ ఖండించింది.

మద్యం సీసాలపై గాంధీ బొమ్మ తొలగింపు

దిల్లీ, అహ్మదాబాద్: మద్యం సీసాలపై మహాత్మాగాంధీ బొమ్మ ముద్రించిన ఇజ్రాయెలీ సంస్థ ఉత్పత్తిని నిలిపివేసిందని, ఇప్పటికే మార్కెట్లో ఉన్న నిల్వలను కూడా వెనక్కి తెప్పించే ప్రయత్నాలు చేస్తోందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జయ్‌శంకర్ తెలిపారు. సదరు సంస్థ భారతదేశానికి, ప్రజలకు క్షమాపణ కూడా చెప్పిందన్నారు. గుజరాత్ నుంచి రాజ్యసభ సభ్యునిగా గెలిచిన తర్వాత తొలిసారి జయ్‌శంకర్ అహ్మదాబాద్ వెళ్లారు.

పాక్ కాల్పుల్లో భారత సైనికులకు గాయాలు

జమ్ము: జమ్మూకశ్మీర్ రజౌరీ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు గాయపడినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. గాయపడిన సైనికులను హుటాహుటిన సైనిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు చెప్పారు.

స్వాతంత్ర్య ప్రసంగంలో 'ట్రంపుల తడక'!

వాషింగ్టన్: చూసి చదివే అలవాటు అంతగాలేని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... టెలీప్రాంప్టర్‌లో లోపం కారణంగా తప్పులో కాలేశారు! జులై 4న తన 'అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం'లో పలు చారిత్రక విషయాలను ఆయన తప్పుగా పేర్కొన్నారు. విమానాశ్రయాలు ఇంకా పురుడు పోసుకోని కాలంలోనే... జార్జ్ వాషింగ్టన్ సేనలు ఎయిర్‌పోర్టులను దిగ్బంధించినట్టు అర్థం వచ్చేలా మాట్లాడారు.

భార్యను ఎత్తుకోవడంలో నేనే మొనగాడిని!

చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు విటావ్‌టాస్ కిర్క్లియౌస్కాస్. భుజాలపై ఉన్నది ఆయన భార్య నిరింగా. ఫిన్‌లాండ్‌లోని సోంకాజార్వీలో జరిగిన భార్యను ఎత్తుకుని పరుగులు పెట్టే పోటీలో పలువురిని వెనక్కి నెట్టి విటావ్‌టాస్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. పోటీల్లో విజేతలుగా ప్రకటించిన తర్వాత లిథువేనియాకు చెందిన ఈ దంపతులు ఇలా పోజులిచ్చారు

ఛాంపియన్

అందులో రోహిత్ దిట్ట

కృష్ణమాచారి శ్రీకాంత్

టీమ్‌ఇండియా శక్తిమంతంగా ఉండనడంలో సందేహం లేదు. రోహిత్ అసాధారణ బ్యాటింగ్‌తో జట్టుకు మరింత బలాన్నిస్తున్నాడు. గణాంకాలను పెద్దగా పట్టించుకోను. కానీ అవి అబద్ధం చెప్పవు. రోహిత్ 50 పరుగులు సాధించిన పది ఇన్నింగ్స్‌ల్లో కనీసం ఆరు సార్లైనా దాన్ని శతకంగా మలుస్తున్నాడు. అతనికున్న ఆ సామర్థ్యమే మెరుగైన జట్లపై కూడా భారత విజయాలకు ముఖ్యకారణం. కోహ్లితో కలిసి జట్టును ఉత్తమ స్థానంలో నిలుపుతున్నాడు. అత్యుత్తమ టాప్‌ఆర్డర్ ఉండడం జట్టు అదృష్టం. పరిస్థితులకు అనుగుణంగా గేర్లు మార్చడంలో రోహిత్ దిట్ట. గొప్పగా ఇన్నింగ్స్ ఆరంభించకపోయినా కూడా ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాడంటే సులభంగా పరుగులు రాబడతాడు. శతకం అందుకున్నాడంటే మళ్లీ గేరు మారుస్తాడు. 50 బంతులు ఎదుర్కొనేదాకా క్రీజులో ఉన్నాడంటే అతని కంటే గొప్ప విధ్వంసకారుణ్ని చూడలేం. నాకౌట్లోనూ రోహిత్ ఇదే జోరు కొనసాగించాలని దేశం మొత్తం కోరుకుంటోంది.

12థ్ మ్యాన్- అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడతాడు
FRANKLIN TEMPLETON
లిక్విడ్ ఫండ్స్ పెట్టుబడులు - అత్యవసరాల కోసం మెరుగైనవి
9010340000కి మిస్స్ కాల్ ఇచ్చి iPhone X మరియు ఇతర ఉత్తేజభరితమైన కానుకలు గెలుచుకునే అవకాశాన్ని పొందండి*

ధోని భారత క్రికెట్ ముఖచిత్రాన్ని మార్చాడు

లీడ్స్: అంతర్జాతీయ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు ధోని. ప్రపంచకప్‌లో భారత్ ఆడే ఆఖరి మ్యాచే అతడికి చివరిది కావచ్చు. ఇదే సమయంలో మహి పుట్టిన రోజు (ఆదివారం) కూడా వచ్చింది. ఈ నేపథ్యంలో అతడి గొప్పదనాన్ని చాటుతూ ఐసీసీ ఒక ప్రత్యేకమైన వీడియో రూపొందించడం విశేషం. "భారత క్రికెట్ ముఖచిత్రాన్ని మార్చిన పేరది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిలో స్ఫూర్తి రగిలించిన పేరది. మహేంద్రసింగ్ ధోని అనేది కేవలం పేరు కాదు" అన్న వ్యాఖ్యతో ఈ వీడియోను ఐసీసీ ట్విటర్లో పెట్టింది. ఈ వీడియోలో టీమ్‌ఇండియా కెప్టెన్ కోహ్లి, పేసర్ బుమ్రా, ఇంగ్లాండ్ వికెట్ కీపర్ బట్లర్ తదితరులు ధోని గొప్పదనం గురించి మాట్లాడారు. ప్రపంచకప్ సందర్భంగా ధోని బ్యాటింగ్ దృశ్యాలతో ఈ వీడియో సాగింది.

ఈసారి భారత్‌కు వ్యతిరేకంగా..

లీడ్స్: ప్రపంచకప్‌లో మరోసారి రాజకీయ నినాదాలు దుమారం రేపాయి. భారత్, శ్రీలంక మ్యాచ్ మధ్యలో భారత్ వ్యతిరేక నినాదాలతో కూడిన బ్యానర్లు ఉన్న విమానాలు చక్కర్లు కొట్టాయి. మ్యాచ్ ఆరంభమైన కొన్ని నిమిషాలకే 'కశ్మీర్‌కు న్యాయం కోసం' అనే బ్యానర్‌తో కూడిన విమానం మైదానం పైనుంచి వెళ్లింది. అరగంట తర్వాత ' భారత్ మూక హత్యలను ఆపాలి. కశ్మీర్‌కు స్వేచ్ఛ ప్రసాదించాలి' అనే అర్థం వచ్చే మరో బ్యానర్‌తో విమానం కనిపించింది. ప్రపంచకప్ మ్యాచ్ మధ్యలో ఇలా జరగడం ఇది రెండో సారి. ఇంతకుముందు అఫ్గాన్, పాక్ మ్యాచ్‌లో కూడా "బలోచిస్థాన్‌కు న్యాయం కోసం" అనే బ్యానర్లు ఉన్న విమానం మైదానం పైనుంచి వెళ్లిన సంగతి తెలిసిందే. దాంతో ఇరు దేశాల అభిమానుల మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది.

షాన్ మార్ష్ ఔట్

మాంచెస్టర్: ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ షాన్ మార్ష్ ప్రపంచకప్ నుంచి తప్పుకున్నాడు. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా అతడి మోచేతి కింది భాగానికి గాయమైంది. వెంటనే కోలుకునే అవకాశం లేకపోవడంతో అతను టోర్నీకి దూరమయ్యాడు. మార్ష్ స్థానంలో పీటర్ హ్యాండ్స్‌కాంబ్‌ను ఎంపిక చేశారు. ఈ ప్రపంచకప్‌లో రెండు మ్యాచ్‌లే ఆడిన మార్ష్ 23, 3 పరుగులే చేశాడు.

ప్రిక్వార్టర్స్‌లో సెరెనా

ఫెదరర్, నాదల్, బార్టీ కూడా

లండన్: మాజీ ఛాంపియన్ సెరెనా విలియమ్స్ వింబుల్డన్‌లో ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మూడో రౌండ్లో విలియమ్స్ 6-3, 6-4తో జూలియా జార్జెస్ (జర్మనీ)పై గెలిచింది. ఈ మ్యాచ్‌లో సెరెనా ఏడు ఏస్‌లతో పాటు పదకొండు విన్నర్లు కొట్టింది. టాప్‌సీడ్ అష్లె బార్టీ (ఆస్ట్రేలియా) కూడా ప్రిక్వార్టర్స్ చేరింది. ఆమె

విద్యావనంలో విష వృక్షం

- బాసర ఆర్జీయూకేటీలో హెచ్‌వోడీ లైంగిక వేధింపులు
- మార్కులు వేస్తానంటూ విద్యార్థినులకు ప్రలోభాలు
- బాలికల వసతి గృహంలోనే తిష్ఠ
- పదుల సంఖ్యలో బాధితులు

బాసర – న్యూస్‌టుడే

విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ అధ్యాపకుడు సభ్య సమాజం తలదించుకునేలా చేశాడు. వసతి గృహంలో ఉన్న విద్యార్థినులకు గురువుగా మార్గదర్శకంగా ఉంటూ, తల్లిదండ్రుల వలే సంరక్షించాల్సింది పోయి వారిని లైంగికంగా వేధించాడు. మార్కులు వేస్తానంటూ, ప్రశ్నపత్రం లీక్ చేస్తానంటూ ప్రలోభపెట్టి చాలాకాలంగా విద్యార్థినులను వేధిస్తున్నాడు. బాధిత విద్యార్థినులు పదుల సంఖ్యలో ఉన్నట్లు తెలిసింది.

నిర్మల్ జిల్లాలోని బాసర ఆర్జీయూకేటీలోని ఓ విభాగాధిపతి అకృత్యాలు తాజాగా వెలుగుచూశాయి. ఓ విద్యార్థినికి అసభ్య సందేశాలు పంపి అధికారులకు దొరికిపోయాడు. ఆర్జీయూకేటీలో చదువుతున్న ఓ

బాసర ఆర్జీయూకేటీ

విద్యార్థిని కొన్ని రోజుల కిందట రెమీడియల్ (సప్లిమెంటరీ) పరీక్షల నిమిత్తం విద్యాలయానికి వచ్చింది. శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు ఔట్‌పాస్ నిమిత్తం మహిళా అధికారిణి (చీఫ్ వార్డెన్) దగ్గరకు వెళ్లగా, బయటకు వెళ్లాలంటే తల్లిదండ్రుల అనుమతి కావాలని, వారితో మాట్లాడిస్తే ఔట్‌పాస్ ఇస్తానన్నారు. దీంతో ఆ విద్యార్థిని తన తల్లికి ఫోన్ చేసి వ్వగా.. చీఫ్‌వార్డెన్ మాట్లాడుతున్న సమయంలో సెల్‌ఫోన్‌కు అసభ్య సందేశాలు వచ్చాయి. పరీక్షలో పాస్‌కావాలంటే రాత్రికి నిజామాబాద్‌లోని తన ఇంటికి రావాలని, రుతుక్రమం తదితర అంశాలతో అసభ్యకర సందేశాలు రాగా.. గమనించిన ఆ అధికారిణి విద్యార్థినిని విచారించారు. ఎవరి సెల్‌ఫోన్ నుంచి ఈ సందేశాలు వచ్చాయో గుర్తించిన ఆ అధికారిణి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు విద్యార్థినిని ఆర్జీయూకేటీ మహిళా సెల్‌కు అప్పగించారు. వారు ఆమెను తమ అధీనంలో ఉంచుకుని ఫోన్‌ను సీజ్ చేశారు. శనివారం ఉదయం విద్యార్థిని తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో మరోసారి విచారించారు. దీంతో సదరు అధ్యాపకుని లీలలు బయటపడ్డాయి.

చాలా కాలంగా ఆరోపణలు

"అధ్యాపకుడిపై చాలాకాలంగా పై ఆరోపణలు ఉన్నప్పటికీ దొరక్కుండా తప్పించుకున్నాడు. మార్కులు వేస్తానంటూ, ప్రశ్నపత్రం ముందుగానే ఇస్తానంటూ మైనర్ (పీయూసీ 1, పీయూసీ 2) విద్యార్థినులను లోబరుచుకునేవాడు. ఔట్‌పాస్ పేరిట విద్యార్థినులను బయటకు పంపి రెండు, మూడు రోజులపాటు తనతో బయటకు తీసుకెళ్లేవాడు. సెలవుల్లో సైతం విద్యార్థినులను ఇంటి నుంచి రప్పించుకునేవాడు. ఈ విషయాలు అధికారుల దృష్టికి వచ్చినా ఉదాసీనంగా వ్యవహరించడంతో అతడి ఆగడాలు మరింత శృతిమించాయి. గతంలోనే అతనిపై ఫిర్యాదులు అందినా సరైన ఆధారాల్లేక చర్యలు తీసుకోలేకపోయారు" అని పలువురు విద్యార్థుల ద్వారా తెలియవచ్చింది. తాజాగా అతడి చీకటి పనులు బయటపడటంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఓ కమిటీని నియమించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

బాలికల వసతి గృహమే అడ్డా..

విభాగ అధిపతిగా తన అధికారాన్ని ఉపయోగించి సదరు అధ్యాపకుడు బాలికల వసతి గృహంలోనే తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. మిగతా వారికి అక్కడ కార్యాలయాలు కేటాయించినా ఎవరూ వాటిని వినియోగించరు. తరగతి గదుల్లోనే ఎక్కువ సమయం ఉండి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తారు. అనంతరం ఇళ్లకు వెళ్లిపోతారు. కానీ ఈ అధ్యాపకుడు మాత్రం బాలికల వసతిగృహంలోని తన క్యాబిన్‌లోనే ఎక్కువసేపు గడిపేవాడు. చుట్టూ ఎప్పుడు విద్యార్థినులతో తరగతి గదుల్లో కన్నా క్యాబిన్‌లోనే అధికసమయం గడిపేవాడు. మరి కొందరు విద్యార్థినులను శనివారం సుదీర్ఘంగా విచారించిన అధికారులు వారి వాంగ్మూలాలను సైతం నమోదు చేసుకున్నారు.

ఫోన్లో వేధింపులు నిజమే: విద్యాలయ ఏవో శ్రీహరి

విద్యార్థినులకు వేధింపుల విషయమై విద్యాలయ పరిపాలన అధికారి శ్రీహరి వివరణ కోరగా.. విద్యార్థినిని తన ఇంటికి రమ్మని ఆమె సెల్‌ఫోన్‌కు రసాయనశాస్త్ర విభాగాధిపతి రవి వరాల సందేశాలు పంపాడని, పరీక్షల్లో మార్కులు వేసేందుకు డబ్బులు తీసుకున్నాడని తమ విచారణలో తేలిందన్నారు. మరికొందరు విద్యార్థినులను విచారిస్తామని తెలిపారు. సమగ్ర విచారణకు కమిటీని నియమించామని చెప్పారు. కమిటీ నివేదిక మేరకు అధ్యాపకునిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాధితుడు ★ వైద్యులు వెలికితీసిన పురుగు

రోగి కడుపులో 6.3 అడుగుల పురుగు!

కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తికి శస్త్రచికిత్స చేసిన వైద్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. బాధితుడి పేగుల నుంచి సుమారు 6.3 అడుగుల పొడవైన పురుగు బయటపడడమే ఇందుకు కారణం. హరియాణాలోని కైతల్ జిల్లా జింద్ నగరంలో నివసించే ఓ వ్యక్తి చాలా రోజుల నుంచి జ్వరం, కడుపునొప్పితో బాధపడేవారు. చాలా చోట్ల చికిత్స చేయించుకున్నా నొప్పి తగ్గలేదు. దీంతో జింద్‌లోని జైపుర్ ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు.. పొట్ట నుంచి సజీవ పురుగులను తొలగించారు. అందులో ఓ పురుగు ఏకంగా 6.3 అడుగుల పొడవు ఉంది. "హారం నుంచి ఏమీ తినాలనిపించేది కాదు. 3 రోజులు తర్వాత కడుపులో నొప్పిగా అనిపించింది. వైద్యులు శస్త్రచికిత్స చేసిన తరువాత పురుగు బయటకు వచ్చింది. ముందుగా చిన్నగానే కనిపించింది. తరువాత తీస్తున్న కొద్దీ వస్తూనే ఉంది. పురుగును మొత్తం తొలగించారు" అని బాధితుడు తెలిపారు. ఈ కీటకం శాస్త్రీయ నామం 'టినియా సోలియం' అని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. పచ్చి మాంసం, కూరగాయలను కడగకుండా తినడం వల్ల ఈ పురుగు కడుపులోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు.

-ఈటీవీ భారత్

ఇంటర్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

- అఖిలపక్ష నేతల భిక్షాటన

చార్మినార్, న్యూస్‌టుడే: ఇంటర్‌బోర్డు అవకతవకల మూలంగా ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఎలాంటి స్పందన లేనందుకు నిరసనగా శనివారం చార్మినార్ వద్ద అఖిలపక్ష నేతలు భిక్షాటనకు ఉపక్రమించారు. కాంగ్రెస్, తెదేపా, సీపీఐ, తెజస నేతలు, కార్యకర్తలు చార్మినార్ నుంచి భిక్షాటన ప్రారంభించారు. దీనికి ముందు గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందడి అంజన్‌కుమార్‌యాదవ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం భిక్షాటన చేపట్టారు. అప్పటికే అక్కడి చార్మినార్ పరిసరాలకు సీపీఐ ప్రధాన కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, గ్రేటర్ కార్యదర్శి ఈటీ నర్సింహ, తెజస అధ్యక్షుడు కోదండరాం, తెదేపా నేతలు ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు వచ్చారు. వీరు భిక్షాటనకు ఉపక్రమించడంతో చార్మినార్ పోలీసులు అనుమతిలేని కార్యక్రమాన్ని నిర్వహించరాదని వారిని అడ్డుకున్నారు. అఖిలపక్ష నేతలు, పోలీసులకు మధ్య కొద్ది సేపు తోపులాట జరిగింది. 53 మంది అఖిలపక్ష నేతలు, కార్యకర్తలను చార్మినార్ ఏసీపీ అంజయ్య ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, పోలీసు సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వీరిని వదిలిపెట్టారు. అరెస్టుకు ముందు చార్మినార్ వద్ద అఖిల పక్షనేతలు మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు, గ్లోబరీనా తప్పిదాల మూలంగా తెలంగాణలో 27 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. విద్యార్థుల బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెలించి ఆదుకోవాలని కోరినా ప్రభుత్వ ఇంటర్ బోర్డు నుంచి స్పందన కరవైందని విమర్శించారు. బాధిత ఇంటర్ విద్యార్థులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో భిక్షాటన చేసి వారిని ఆదుకోవాడానికి అఖిలపక్ష నేతలు ముందుకొచ్చారని తెజస అధ్యక్షుడు కోదండరాం స్పష్టం చేశారు.

భిక్షాటనకు యత్నించిన కోదండరాం, చాడ వెంకట్‌రెడ్డి, రమణలను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఉద్యోగుల వెనకున్న కుటుంబాలను పట్టించుకోరా?: ట్రెసా

ఈనాడు, హైదరాబాద్: తహసీల్దారు, డిప్యూటీ కలెక్టర్ అంటే వారొక్కరే కాదు. వారిపై ఆధారపడిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చదువుతున్న పిల్లలు ఉంటారు. వారి సంగతేంటనేది ఆలోచించరా.. ఎన్నికల విధుల కోసం 9నెలల క్రితం బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగి పాత స్థానాలకు ఎప్పుడు బదిలీ చేస్తారు.. అంటూ తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ట్రెసా) ఉన్నతాధికారులను ప్రశ్నించింది. శనివారం సంఘం కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశమై పరిస్థితిని చర్చించింది. సోమవారం లోగా బదిలీలపై నిర్ణయం తీసుకోకుంటే జిల్లా కార్యవర్గాలతో కలిసి చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి ప్రకటించారు. ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పుడల్లా బదిలీలు రేపు మాపు అంటూ చెబుతున్నారని, ఆచరణలో మాత్రం పెట్టడం లేదన్నారు. దీంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంకోవైపు ఏపీలో బదిలీలు జరగడంతో ఉద్యోగుల నుంచి ఉద్యోగ సంఘాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందన్నారు. ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోతే సోమవారం భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

ముగ్గుర్ని మింగిన నీటికుంట

- పాఠశాల నుంచి వెళ్లి అదృశ్యమైన ముగ్గురు విద్యార్థులు
- మొరం తవ్వగా ఏర్పడిన కుంటలో మృతదేహాలు
- నమాజ్ కోసమని వెళ్లి మృత్యువాత
- నిజామాబాద్ జిల్లాలో విషాదం

మృతులు అర్బాజ్‌ఖాన్ ★ షేక్ షోయబ్ ★ మహమ్మద్ అజార్ (పాత చిత్రాలు)

నిజామాబాద్ నేరవార్తలు, న్యూస్‌టుడే: పాఠశాల నుంచి నమాజ్ కోసమని వెళ్లిన ముగ్గురు విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందారు. నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం జరిగిన ఘటన శనివారం వెలుగుచూసింది. నిజామాబాద్ నగర శివారులోని నాగారం ఉర్దూ మాధ్యమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అర్బాజ్ ఖాన్(4వ తరగతి), షేక్ షోయబ్, మహమ్మద్ అజార్(మూడో తరగతి) చదువుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో నమాజ్ చదివేందుకు వెళ్తున్నామని చెప్పి ముగ్గురూ పాఠశాల నుంచి వెళ్లారు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఇళ్లకు వెళ్లి ఉంటారని ఉపాధ్యాయులు భావించారు. పాఠశాల వేళలు ముగిసినా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఆరా తీశారు. వారిచ్చిన సమాచారం మేరకు కాలనీ వాసులతో కలిసి చుట్టుపక్కల గాలించారు. పిల్లల ఆచూకీ లభ్యం కాకపోవడంతో చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ పిల్లలు తప్పిపోవటం వెనుక పాఠశాల సిబ్బంది తప్పిదం ఉందని ఆరోపిస్తూ అర్ధరాత్రి వరకు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు జోక్యం చేసుకుని వారికి సర్దిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

మృతదేహం పైకి తేలడంతో..

పాఠశాలకు కొద్ది దూరంలోని గుట్ట పక్కనున్న నీటి కుంటలో ఓ బాలుడి మృతదేహం ఉండటాన్ని స్థానికులు శనివారం ఉదయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అది షోయబ్ మృతదేహంగా గుర్తించిన పోలీసులు, మిగిలిన ఇద్దరు కూడా కుంటలోనే పడి ఉంటారని భావించి గాలింపు చర్యలు చేపట్టారు. మిగిలిన ఇద్దరి మృతదేహాలు అక్కడే లభ్యమవడంతో తల్లిదండ్రులు, బంధువుల కన్నీటిపర్యంతమయ్యారు. "పిల్లలు కాలకృత్యాలు తీర్చుకునేందుకు కుంట వైపు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి ఉండొచ్చని" ఐదో పట్టణ ఠాణా ఎస్సై జాన్‌రెడ్డి తెలిపారు. గుట్టల మధ్య మట్టి తవ్వకాల కారణంగా కుంట ఏర్పడిందని, దాని లోతు అంచనా వేయలేక పిల్లలు మృత్యువాత పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు.

పది సప్లిమెంటరీ పరీక్షల్లో 53.59% ఉత్తీర్ణత

ఈనాడు, హైదరాబాద్: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 53.59శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు సుధాకర్ శనివారం ఫలితాలను విడుదల చేశారు. 2018 సప్లిమెంటరీ ఫలితాల్లో 45.79 శాతం మంది ఉత్తీర్ణులుకాగా ఈసారి 7.8 శాతం ఉత్తీర్ణత పెరిగింది. జగిత్యాల జిల్లా 96.50 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా.. 34.08 శాతం ఉత్తీర్ణతతో హైదరాబాద్ చివరి స్థానంలో ఉంది. సప్లిమెంటరీ పరీక్షల్లో తప్పిన వారు పునఃలెక్కింపు కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.500చొప్పున, పునఃపరిశీలనకు రూ.1000చొప్పున చెల్లించాలి. ఈనెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలి.

ఫలితాలు...గణాంకాలు

- పరీక్షకు దరఖాస్తు చేసిన వారి సంఖ్య: 61,436
- పరీక్ష రాసిన వారి సంఖ్య: 50,192
- ఉత్తీర్ణులైన వారి సంఖ్య: 26,898(53.59 శాతం)
- పాసైన బాలురు, బాలికలు: 15,785, 11,113

9న శ్రీవారి ప్రత్యేక దర్శనం టికెట్ల విడుదల

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లకు సంబంధించి అక్టోబరు కోటాను ఈ నెల 9వ తేదీన విడుదల చేయనున్నట్లు తితిదే తెలిపింది. ఆన్‌లైన్, ఈ-దర్శన్ కౌంటర్లు, ఎంపిక చేసిన తపాలా కార్యాలయాల ద్వారా రూ.300 వెచ్చించి.. ఈ టికెట్లను కొనుగోలు చేసుకోవచ్చు.

రాష్ట్రంలో విద్యుత్తుకు లోటు లేదు: ప్రభాకర్‌రావు

హుస్నాబాద్, న్యూస్‌టుడే: దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా నిరంతరాయంగా 24 గంటలూ వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఘనత తెలంగాణదేనని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు అన్నారు. రాష్ట్రంలో విద్యుత్తుకు లోటు లేదన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో శాసనసభ్యుడు సతీశ్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లలో విద్యుత్తు ఉత్పాదనకు రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నీటిపారుదల శాఖ పనుల కన్నా మేమే ముందంజలో ఉన్నామన్నారు. కాళేశ్వరం విద్యుత్తు సరఫరాకు సంబంధించి సీఎం కేసీఆర్ ఇచ్చిన గడువు కన్నా ముందుగానే పనులు పూర్తి చేశామన్నారు. ప్రాజెక్టు లిఫ్టులకు 5 వేల మెగావాట్ల విద్యుత్తు అవసరం ఉండగా ఇప్పటి వరకు 3 వేల మెగావాట్లు సమకూర్చామని, మిగిలిన 2 వేల మెగావాట్లను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

పరస్పర సహకారంతోనే అభివృద్ధి

ఈనాడు, హైదరాబాద్: ఎవరూ పనులను ఒక్కరిగా చేయలేరని, ఇతరులకు సహకరించి సహకారం పొందితేనే పురోగతి సాధ్యమని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సహకార యూనియన్ కార్యాలయంలో శనివారం 'సహకార సంస్థలు-సముచిత అభివృద్ధి' అంశంపై ఏర్పాటైన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చైనాలో సహకార సంస్థలు ఉత్పత్తిచేసే వస్తువులకే అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ క్రమంగా విశ్వవిద్యాలయ స్థాయికి ఎదగాలన్నారు.

10న ఎంసెట్ సీట్ల కేటాయింపు!

మొదటి రోజు ఆప్షన్లు ఇచ్చుకున్న 18,902 మంది

ఈనాడు, హైదరాబాద్: ఎంసెట్ మొదటి విడత సీట్లను ఈనెల 10వ తేదీన కేటాయించడానికి ఎంసెట్ ప్రవేశాల కమిటీ కసరత్తు చేస్తోంది. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైన విద్యార్థులు ఈనెల 8వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు ఆప్షన్లు ఇచ్చుకోవడానికి గడువుంది. ఈ క్రమంలో 10వ తేదీన సీట్లు కేటాయించవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. ఆప్షన్ల ప్రక్రియ శనివారమే ప్రారంభంకాగా మొదటి రోజు 18,902 మంది ఐచ్ఛికాలు ఇచ్చుకున్నారు. విద్యార్థులు ప్రాధాన్యం ప్రకారం సాధ్యమైనన్ని ఎక్కువ కళాశాలలు, బ్రాంచీలను ఎంచుకోవాలని, లేదంటే మంచి ర్యాంకు ఉన్నా కొన్ని సార్లు సీటు దక్కదని ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ నవీన్ మిత్తల్ తెలిపారు. మరో వైపు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) 88 ఇంజినీరింగ్ కళాశాలలతోపాటు ఫార్మసీ కళాశాలలకు సాధ్యమైనంత త్వరగా రుసుములు నిర్ధారించేందుకు కసరత్తు చేస్తోంది. రెండో విడత కౌన్సెలింగ్ నాటికి శాశ్వత రుసుములను నిర్ణయించాలని భావిస్తోంది.

నేటి నుంచి ఎంబీబీఎస్, బీడీఎస్ వెబ్ కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో కన్వీనర్ కోటా కింద ప్రవేశాల తొలివిడత వెబ్ కౌన్సెలింగ్‌కు కాళోజీ యూనివర్సిటీ ప్రకటన విడుదల చేసింది. కన్వీనర్ కోటా సీట్ల కోసం ధ్రువీకరణ పత్రాలతో హాజరైన అభ్యర్థులు ఈనెల 7 ఉదయం 9 గంటల నుంచి 10వ తేదీ మధ్యాహ్నం 2 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని కోరింది. తుది మెరిట్ జాబితాలోని అభ్యర్థులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రాధాన్యక్రమంలో వీలైనన్ని ఎక్కువ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ పేర్కొంది. దివ్యాంగ అభ్యర్థుల మెరిట్ జాబితాను వెబ్‌సైట్లో పొందుపరిచామని, తొలివిడత వెబ్ కౌన్సెలింగ్‌లో ఆప్షన్లు నమోదు చేసుకోవాలంది. ప్రత్యేక కేటగిరీలైన ఎన్‌సీసీ, క్యాప్, ఈడబ్ల్యూఎస్ కోటాకు మరో ప్రకటన వెలువరిస్తామంది. వివరాలకు www.knruhs.in , www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్లు సందర్శించాలని సూచించింది.

వ్యవసాయ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు ప్రకటన

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివి తెలంగాణ ఎంసెట్ 2019 ఉత్తీర్ణులైన విద్యార్థులకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, ఫిషరీస్ సైన్స్‌లలో డిగ్రీ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని ఆరు వ్యవసాయ కళాశాలల్లో బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చర్‌లో 432 సాధారణ సీట్లు, 75 పేమెంట్ సీట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని 2 కళాశాలల్లో బీఎస్సీ ఆనర్స్, హార్టికల్చర్‌లో 130 సాధారణ సీట్లు, 20 పేమెంట్ సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని 3 కళాశాలల్లో బీఎస్సీ అండ్ యానిమల్ హజ్బెండరీలో 158 సీట్లు ఉన్నట్లు వివరించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు, ఆంధ్రప్రవేశ్‌లోని నెల్లూరు జిల్లా ముత్తుకూర్‌లలోని ఫిషరీస్ సైన్స్ కళాశాలల్లోని బీఎఫ్ఎస్సీలో 36 సీట్లలో ప్రవేశాలు కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారు ఈ నెల 27లోగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేయాలని సూచించారు. తెలంగాణ ఎంసెట్ 2019 ర్యాంక్ ఆధారంగా రిజర్వేషన్లకు లోబడి ఈ సీట్ల భర్తీ ఉంటుందని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చరల్‌లో 25 సీట్లు ఎన్ఆర్ఐ/ ఎన్ఆర్ఐ స్పాన్సర్స్ కోటా కింద భర్తీ చేయనున్నామని వాటికి ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సుధీర్‌కుమార్ వివరించారు. వివరాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయం 'వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.పీజీటీఎస్ ఏయూ.ఈడీయూ.ఐఎన్' చూడవలసిందిగా రిజిస్ట్రార్ సూచించారు.

12,820 రైతుల కుటుంబాలకు రూ.641 కోట్ల బీమా పరిహారం

ఈనాడు, హైదరాబాద్: గత ఆగస్టు 14 నుంచి ఇప్పటివరకు కన్నుమూసిన 12,820 మంది రైతుల కుటుంబాలకు రైతు బీమా పథకం కింద రూ.641 కోట్ల పరిహారం అందజేసినట్లు వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి తెలిపారు. జిల్లాల వ్యవసాయ, ఉద్యాన అధికారులతో శనివారం ఆయన సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గ్రామాల్లో రైతుబీమా పథకంలో నమోదుకాని వారిలో అర్హులుంటే వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. పీఎం కిసాన్ పథకం కింద ఈ నెలలోనే మొదటి విడతగా రూ.2వేల చొప్పున రైతుల ఖాతాల్లో వేస్తారని తెలిపారు. అర్హులైన రైతుల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను సహకార సంఘాల్లో నిల్వ చేయాలని పాయింట్ ఆఫ్ సేల్(పాస్) యంత్రాల ద్వారా మాత్రమే వీటిని విక్రయించాలని సూచించారు. విత్తనాలనూ ఆన్‌లైన్ విధానంలోనే అమ్మాలన్నారు. పత్తికి బీమా ప్రీమియం చెల్లింపు గడువు ఈనెల 15తో ముగుస్తున్నందున రైతులతో కట్టించాలని చెప్పారు.

కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల కోసం కేవలం రూ.800 కోట్లను మాత్రమే కేటాయించి, అన్యాయం చేసిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీసీలను భాజపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఇప్పటి వరకు బీసీలకు అనుకూలంగా ఒక్క నిర్ణయం తీసుకోలేదజ్జన్నారు. ఇప్పటి వరకు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదన్నారు. భాజపా ప్రభుత్వం ఇకనైనా తమ ధోరణిని మార్చుకోవాలని జాజుల కోరారు.

సాట్స్‌పై నివేదిక

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి తమ సంస్థ కార్యకలాపాలపై రూపొందించిన నివేదికను శనివారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌కు అందించారు. క్రీడాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎనిమిది నెలల వేతన బకాయిలను విడుదలపై తెలంగాణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) రిసోర్స్ పర్సన్లు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆర్పీల రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్, సంఘం అధ్యక్షురాలు ఎం.సునీత, కార్యనిర్వాహక అధ్యక్షురాలు విజయ, ఆర్పీలు పాల్గొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామన్నారు.

అమ్మో.. పాము

హైదరాబాద్ జేఎన్‌టీయూ ప్రాంగణంలో శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఓ పాము సిబ్బందిని భయాందోళనకు గురి చేసింది. ఎటు వెళ్లాలో దిక్కుతోచక చెట్లపై ఆకులు, రాళ్లపై కాసేపు తిరగాడింది. ఎట్టకేలకు అది అక్కడి నుంచి వెళ్లిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

-ఈనాడు, హైదరాబాద్

సంచార ఇంటర్‌నెట్ సేవలు

ఉన్నత విద్య చదివాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నించినా రాలేదు. అంతటితో నిరాశ చెందలేదు. ముద్ర రుణం పొంది వినియోగదారుల వద్దకే వెళ్లి ఇంటర్‌నెట్, జిరాక్స్ సేవలు అందిస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన అలీష్‌బాబు ఎంటెక్ చదివి ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయంగా ఉపాధి పొందుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. తాను ఏర్పాటు చేసుకున్న వాహనానికి రూ.6.50 లక్షలు ఖర్చు కాగా ముద్ర రుణం కింద రూ.2లక్షలు తీసుకున్నాడు. ఆ వాహనంలో కరెంటు నెటప్, ఒక కంప్యూటర్, ల్యాప్‌టాప్, 3 జిరాక్స్ మిషన్‌లు, ల్యామినేషన్ మిషన్ ఏర్పాటు చేసుకున్నాడు. కౌన్సెలింగ్ కేంద్రాలు, ఉద్యోగ మేళాల వద్దకువెళ్లి వినియోగదారులకు తక్షణ సేవలు అందిస్తూ ఉపాధి పొందు